
CP03U114
C

నాలో నేను

1559
3I



920
G65

ఆవుల గోపాలకృష్ణమూర్తి
ఎం.ఎ./ఎమ్.ఎల్.సి

Blank page

CP03 D144

నాతో నేను

రచయిత:

ఆవుల గోపాలకృష్ణమూర్తి

ఎం. ఎ., ఎల్. ఎల్. బి.

ప్రసాద్ పబ్లికేషన్స్

ఏలూరు రోడ్ :: విజయవాడ 2

ప్రచురణ : 1

ముద్రణ : సెప్టెంబరు 1979

ప్రభవ ఆర్టు ప్రింటర్స్

విజయవాడ - 2

వెల : రూ. 8/- లు

చిత్రాలంకరణ : బాలి

ప్రతులకు :-

సరళా పబ్లికేషన్స్

బోసురోడ్డు, తెనాలి - 522201

ప్రజాస్వామ్య ప్రచురణలు

9, ఎం. ఇ. జి. హెచ్. కాలనీ

హైదరాబాద్ - 500028

దర్పణం

1. మానవేంద్రనాథ్‌రాయ్	....	5
2. ఎల్సెన్‌రాయ్	..	10
3. రాయ్ దంపతులు	....	12
4. డా॥ అంబేత్కర్	....	15
5. బాబూ రాజేంద్రప్రసాద్	....	17
7. నెహ్రూ మరణం – ఒకశకాంతం	....	18
7. లాల్‌బహదూర్‌శాస్త్రి	....	22
8. చర్చిల్ శకం	....	24
9. రవీంద్రనాథటాగూర్	....	26
10. కవిబ్రహ్మ – ఏటుకూరి	....	28
11. మనకవి కాటూరి	....	30
12. అనారిక్రస్టు గోరా	....	31
13. గోపీచంద్	....	33
14. నే నెరిగిని రంగా	....	35
15. మన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి	....	39
16. నార్ల	....	41
17. నెహ్రూ పీఐనామా	....	44

వ్యాసాలు :

1 నాలో నేను 45

2. నవ్యమానవవాద సూత్రాలు 47

3. రాడికల్ హ్యూమనిజం 53

4. మనలో మనం 57

5. సిద్ధాంత వైషమ్యం 58

6. బ్రిటన్, అమెరికాల్లో పార్టీవ్యవస్థలు 62

7. పార్టీలులేని ప్రజాస్వామ్య మహాసభలు 63

8. నెహ్రూ సెక్యులరిజానికి తిలోదకాలు 65

9. అధికారభాషగా ఇంగ్లీషే ఉత్తమం 67

10. వన్నెలరాజ్యం : మన స్వరాజ్యం !! 72

11. లెక్కలు తెచ్చిన చిక్కులు 75

12. మారణ అణ్వాయుధాల్ని నిషేధించాలి 77

13. సంప్రతింపుల రాజకీయాలు 81

14. "మహాయుద్ధానికి స్వాగతం" 82

15. కమ్యూనిస్టు సామ్రాజ్యవాద చైనా 85

16. మద్యనిషేధం – పౌర స్వేచ్ఛ 88

17. "నూరుపూలు విరికాయి" 91

18. మన సరిహద్దు యుద్ధాలు 94

19. వ్యాఖ్యల్లో వార్తలు 97

20. నా చుట్టూ ప్రపంచం 113

V

ఏ. జి. కె. మరి నాలుగు కాలాలపాటు ఉండి ఉంటె...

B S R KRISHNA
33 Loganathan Colony Mylapoore Madras 600 004 Phone 76937

మనిషి మనిషిగా బ్రతకాలి. మనిషి మనిషిగా ఎదగాలి. మనిషిమధ్య కృత్రిమ నిర్బంధంగా వికసించాలి. మనిషికీ మనిషికి మధ్య తెరలు, తడికెలు, గోడలు అడ్డుపెట్టే ధర్మం ఏధర్మమైనా అదిఅధర్మమే. అటువంటి పద్ధతులను, ఆచారాలను సమర్థించే ఏ తర్కమైనా, కుతర్కమే. అటువంటి అధర్మాన్ని, కుతర్కాలను అధిక్షేపించి వాటిని మార్చిచేందుకు మహాపురుషులు మనదేశచరిత్రలో అయాకాలాలలో అప్పుడప్పుడు ఉద్యమిస్తూ వచ్చారు. బుద్ధుడి మొదలు రామస్వామి ద్వయం వరకూ, చార్వాకుడు మొదలు, ఎ.జి.కె వరకూ, ఎందరో తార్కిక దృష్టి గల కింపురుషులు ఇటువంటి సత్ప్రయత్నాలు చేస్తూ కిందా మీదా పడుతూవచ్చారు. మామూలు మాటలలో చెప్పాలంటే వారందరి ఈ ప్రయత్నాలు అయాకాలాలలో జరిగిన నవ మానవతా ఉద్యమాలు. వీరందరిప్రయత్నాలు ఫలించాయని కాదు. కాని సమాజంమీద సామాజిక ధోరణుల మీద అంతో ఇంతో ఆ ఉద్యమాల ప్రభావం ప్రసరించింది, ప్రసరిస్తున్నది; ప్రసరిస్తుంది.

మనందరం "ఎ. జి. కె." అని ఆప్యాయంగా పిలుచుకుంటుండే ఆవుల గోపాలకృష్ణమూర్తి తెలుగుదేశంలో అటువంటి నవమానవతావాద ప్రసారకులలో, ప్రచారకులలో చెప్పుకోదగిన మేధావి. ఎం ఎన్. రాయ్ ప్రభావం, త్రిపురనేని రామస్వామి చౌదరి ఉద్యమ ప్రభావమూ ఆయన ఆలోచనలమీద చెరగని ముద్రవేశాయి. తెలుగు దేశంలో ఆ ఇరుపురి ఉద్యమాల వ్యాప్తికి ఈయన అనన్యసామాన్యమైన కృషి చేశారు.

జాలువాలున ఈడటంతేలికే. ఏటికెదురీదటానికైతేనే పిక్క-బలమూ, గుండెడిటవ్రూ కావాలి. శతాబ్దాలుగా వేరూనుకొని, జనుల నరనరాలలో జీర్ణించిన ఆలోచనలను, ఆచారాలను, ధర్మాలను (లేదా అధర్మాలను) మార్చటానికి పూనుకొనటం కొండను ఢీకొనటంవంటి

దే. అయినా స్థిరమైన ఆత్మ విశ్వాసంతో ఉద్యమించి ముందుకు పోవటానికి యత్నించటమే సంస్కరణోద్యమాల నిర్వాహకుల కర్తవ్యం. అయన ఉన్నంతకాలం ఎ. జి. కె. ఆపనే చేశారు. అందుకే అయన ఈ ఉద్యమానికి నాయకుడయినాడు, అధికార రాజకీయ ఉద్యమాల కున్నట్టు ఈ సంస్కరణ ఉద్యమాల వెనుక జన బాహుళ్యం ఉండదు. కనుక ఈ రకమైన ఉద్యమాలు పైకి కొట్టవచ్చినట్టు కనపడవు, ఇటువంటి ఉద్యమాలు నడిపే వారు ప్రతి ఒక్కరు మరొక్కరిని ప్రభావితం చేయగలిగినా ఆ ఉద్యమం ఫలిస్తున్నట్లే.

ఇట్లాచూచినప్పుడు ఎ. జి. కె. తెలుగు నాట పలువురిని ప్రభావితుల్ని చేశారు మరి నాలుగు కాలాలపాటు ఆయన ఉండి ఉంటే ఇంకింతమందిని మూఢనమ్మకాల, అధర్మాల ప్రభావం నుంచి తప్పించి ఉండేవారు. కనుకనే ఆయనను ఈ ఉద్యమానికి నాయకుడుగా గుర్తించటం జరిగింది.

ఎ జి. కె. న్యాయవాదిగా, రాజకీయ వాదిగా, మేధావిగా తాను పరిశీలించిన ప్రతి విషయాన్ని ఈ నవమానవతా వాదదృక్కోణం నుంచే పరిశీలించారు, అందుకు ఈ సంకలనంలో ఆయన వ్రాసిన కలంచిత్రాలు (ఆయా వ్యక్తుల పరిశీలన) స్థానిక జాతీయ, అంతర్జాతీయ విషయాలపై ఆయన వ్రాసిన వ్యాఖ్యలు నిదర్శనం. ఈ చిన్నపుస్తకంలోని 37 రచనలలో ప్రతి ఒక్కదాని లోను ఏ.జి.కే. ని మనం చూడగలుగుతాము.

ఏ.జి.కె. ఉద్యమ ప్రభావం బలమైనది, ప్రబలమైనది అనటానికి ఈ పుస్తక ప్రచురణే తార్కాణం. ఆయనపట్ల, ఆయన ఉద్యమంపట్ల అభిమానంతో కాకపోతే చేతులు కాల్చుకొనతప్పని ఇటువంటి విషయ ప్రచురణకు ఈ ప్రచురణ కర్తలు పూనుకొని ఉండేవారేకాదు. ఇటువంటి పుస్తకాల ప్రచురణకు నవమానవతా వాద ఉద్యమాభిమానమూ, భావావేశమూ మాత్రమే వీరిని ప్రేరేపించి ఉండాలి కనుక నవమానవతా వాద అభిమానులూ నవసమాజం, సమసమాజం కావాలనుకునే వారైనా ఈ పుస్తకం కొని ప్రచురణ కర్తల వ్యయ భారాన్ని కొంతవరకైనా తగ్గించటం సబబు.

— బి. ఎస్. ఆర్. కృష్ణ

ఆ ముఖం

శ్రీ ఆవుల సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

ఫోన్ 52202

"సాహితీ"

జడ్జెస్ కాలనీ,

మలక్‌పేట, హైదరాబాదు-500 036

గోపాలకృష్ణమూర్తి ఆలోచనా పరంపరకు ఈ సంకలనం అద్దంలాంటిది ఆయన కన్నుమూసి ఇప్పటి కప్పుడే పదమూడేండ్లు దాటిపోయింది. అప్పటి సమాజం, దాని నడవడి, మనుగడ, వాటిని ప్రభావితంచేసిన భావాలు, ఉద్యమాలు, వ్యక్తులు, ఈ వ్యాస సంపుటికి రచనావస్తువులు. ఎంత కప్పిపుచ్చుదామను కున్నప్పటికీ, వ్యక్తుల ప్రభావాలు సంఘంమీద, దానిపోకడమీద చాలా బలీయంగా ఉంటాయి. వారిని కాదని సమాజాన్ని అర్థంచేసుకోపోతే, నేలవిడిచి సాముచేసినట్లుగా ఉంటుంది గాంధీని మరిచి మనస్వాతంత్ర్యోద్యమాన్ని అవగాహన చేసుకోగలమా? మానవేంద్రనాథరాయ్‌ని కాదని నవ్యమానవతా వాదానికి నిర్వచనం చెప్పుకోగలమా? జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిత్వాన్ని తెలుసుకోకుండా స్వతంత్ర భారతావని మొదటి రెండు దశాబ్దాల చరిత్రకు అర్థంచెప్పుకోగలమా? అలా చెయ్యడానికి ప్రయత్నిస్తే, వాస్తవాన్ని చూడలేము. శాస్త్రీయపరిశీలన చెయ్యలేము.

పరిశీలన గోపాలకృష్ణమూర్తికి ఉన్న గొప్పలక్షణాలలో ఒకటి. వక్తగా, రచయితగా, మూర్తి గొప్పగా రాణించడానికి ఆయనలోని నిశితమైన పరిశీలనాశక్తి మెండుగా ఉపకరించింది. అందులోనూ ఆ పరిశీలనాపరిధి చాలా విస్తృతమైంది. అనేకరంగాలకు, వివిధ ఉద్యమాలకు విస్తరించింది. కనుకనే ఆ పరిశీలనలో, ఉద్యమాలు, ప్రముఖసంఘటనలు మాత్రమేకాక, వాటికి కారకులైన వ్యక్తులు కూడా వస్తువులైనారు. అందువల్లనే గోపాలకృష్ణమూర్తి ఏ విషయాన్ని గురించి మాట్లాడినా, దేన్నిగురించి వ్రాసినా ప్రజలు గొప్పగా మెచ్చుకున్నారు. ఊరికే మెచ్చుకొవడమేకాదు. చాలా ప్రభావితులైనారు.

సమాజం పురోగమించాలంటే, దాని సమస్యల్ని, పరిస్థితుల్ని, దాన్ని వడుపుతున్న నాయకుల్ని సక్రమంగా అవగాహన చేసుకోవాలి. ఈ అవగాహనలో చారిత్రికదృష్టి, శాస్త్రీయదృక్పథం ఉండాలి. ముందుచూపుండాలి విశ్లేషణ ఉండాలి. స్పష్టతఉండాలి. నిష్పక్షపాతం ఉండాలి. వీటికితోడు నిర్మొగమాటమూఉండాలి. ఈ గుణాలన్నీ గోపాలకృష్ణమూర్తిలో కోకొల్లలుగా ఉన్నాయి - అందుకనే అంతగా రాణించాడు, మన్ననపొందాడు. ఇవన్ని ఈ వ్యాససంపుటిలో కొటవచ్చినట్లు కన్పిస్తాయి. వ్యక్తుల చిత్రీకరణ లేకుంటే, ఇందులోని భావ చిత్రీకరణ అసంపూర్ణంగా ఉండేది. ఈ రెండూ ఒకదానివెంట మరొకటి ఉండడం చేత, ఈ సంకలనం గోపాలకృష్ణమూర్తి ఆలోచనలకు అద్దం పట్టడమేకాక, అప్పటి సాంఘిక చరిత్రకుకూడా దర్పణం పడుతున్నది. ఒక ప్రముఖ మేధావినీ, తాను నివసించి, కృషిచేసిన సమాజాన్నీ, విశదంగా ఆవిష్కరించే ఈ వ్యాసమాల చాలా విలువైంది. పరిశోధకులకు అమూల్యమైంది.

గోపాలకృష్ణమూర్తి వ్రాసినా, పలికినా, పదుకులో పదును ఉండేది. ఆశ్చర్యమేమిటంటే, ప్రతి పదమూ లలితంగా, సుకుమారంగా ఉంటూనే, భావాన్ని వేడిగా, వాడిగా అందిస్తుంది. మూర్తి తన స్వంతం చేసుకున్న శక్తులలో ఇది ఒకటి. ఈ లక్షణం ఈ వ్యాస సంకలనంలో ప్రతివాక్యంలోనూ, తరంగ విన్యాసంతో కని పిస్తూనే ఉంటుంది. అందుకనే దాన్ని మొదలుపెట్టిన తరువాత, చదవటం మధ్యలో ఆపలేము.

ఒక మహామేధావి ఆంతర్యాన్ని, ఆ కాలం నాటి సామాజికస్థితిని పూస గుచ్చినట్లు చూపిస్తున్న ఈ ముత్యాలసరాన్ని నేర్పుతో కూర్చి, ప్రేమతో తెలుగు వారికి అందిస్తున్న మిత్రుడు మండవ శ్రీరామమూర్తిని మనసారా అభినందిస్తున్నాను.

— ఆవుల సాంబశివరావు

భూమిక

Sri B. VENKATARAM,
Minister for Education, &
Caltural Affairs
Govt. of Andhra Pradesh

HYDERABAD

Date 20 - 9 - 79

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి తెలుగువారు గర్వించదగిన మేధావి. ఆయన తెనాలి మునిసిపాలిటీని వదలి రాష్ట్ర స్థాయిలోనో, దేశస్థాయిలోనో కృషిచేసివుంటే ఎంత రాణించేవాడో ఊహించడం కష్టం. మన మధ్యలోవున్న సమకాలీనుడి ప్రతిభను గుర్తింపు రావడం దుర్లభం.

ఎ. జి. కె. అకాల మరణం చెందారు. 60 సంవత్సరాలు నిండకముందే ఆ మనీషి ని కోల్పోవటం తీరనిలోటు. గోపాలకృష్ణమూర్తి ఏ విషయాన్నైనా అవలీలగా గ్రహించేవాడు. అరటిపండు ఒలచి చేతిలోపెట్టినట్టు చెప్పేవాడు మౌలిక సూత్రాలలో ఎవరితోనూ రాజీపడేవాడు కాడు; కాని అంగీకారానికి వచ్చే విషయాలలో అరమరికలు లేకుండా కలసి పనిచేసేవాడు.

వ్యక్తుల్ని అంచనా వేయడంలో, స్థానికంనుండి అంతర్జాతీయం వరకూ మదింపు వేయడంలో ఎ. జి. కె. ప్రత్యేక శైలిని పెంపొందించారు.

తెలుగులో, ఇంగ్లీషులో ఆయన వాగ్ధోరణి రమణీయంగా ఉండేది. ఆయన ఉపన్యాసాలు శిక్షార్థులకేసివుంటే ఈ తరంవారికి ఎంతో ఉపయోగంగా వుండేది.

ఎ. జి. కె. రచనలు "హ్యూమనిజం", "సాహిత్యంలో జౌచిత్యం" పేరిట లోగడ మిత్రులు శ్రీ ఎన్. ఇన్నయ్య, శ్రీ యు. శ్రీరామమూర్తి తెలుగులోనికి తెచ్చారు. అందుకు వారు అభినందనీయులు.

ఎ. జి. కె. రచనలు అందరికీ అందుబాటులోకి రావాలి. అటువంటి కృషి "నాలో నేను" గ్రంథంలో జరిగింది. ముఖ్యంగా విద్యారంగంపై ఆయన అభిప్రాయం పరిశీలనాత్మకాలు.

— భవనం వెంకట్రామ్

Blank page

ప్రేరణ

శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి హేతువాది; మానవతావాది; భావ విప్లవవాది; రాజకీయ వ్యాఖ్యాత; సాహిత్య విమర్శకుడు; వక్త; సాంస్కృతిక సంస్కర్త; నిశితమైన మేధావి — యిన్ని లక్షణాలు గల మనిషిగా యీ సంపుటిలోగల రచనల్లో స్పుటంగా కనబడుతుంది. ప్రతిభ, చైతన్యం నిండుగా కలిగి మూడు దశాబ్దాల పాటు ఆంధ్ర దేశంలోని విజ్ఞాన, వికాస ఉద్యమాలకు ఆటపట్టుగా మసిలాడు. ఎ.జి.కె. జీవితం రెండు వైపులా పెరిగించిన కొవ్వొత్తిలా హరింప చేసుకొని, ఏభై సంవత్సరాలు నిండకనే 1986లో కన్నుమూశారు. ఆంధ్రదేశ వైతాళికులలో ఏ.జి.కె ఒకరు—తియన సాహిత్యవ్యాప్తి, భావప్రచారం, సాంఘికసంస్కరణాశక్తి మనకెంతగానో అవసరం. ఆ కృషిలో భాగమే యీ సంపుటి ప్రచురణ.

అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపై 1963 లో ఏ.జె.కె. హాలెండ్ జర్మనీ, ఫ్రాంసు దేశాలు తిలకించి, పరిశీలించి తదను భూతుల్ని విలక్షణమైన రీతిలో "నా అమెరికా పర్యటన" గ్రంథంగా అందించారు. భాషలో - భావంలో కొత్తరీతులు చూపి మార్గాన్వేషణ చేసి "రాడికల్ హ్యూమనిస్టు" 'సమీక్ష' పత్రికల్లో 'వాఖ్యల్లో వార్తలు' శీర్షికద్వారా, "వాహిని" వారపత్రికలో "నాచుట్టూ ప్రపంచం" ద్వారా తెలుగు పత్రికా రంగానికి సుపరిచితులు. సంఘసేవకులు, రాజకీయవాదుల, సిద్ధాంత ప్రవక్తల మార్గాలను నిశితంగా పరిశీలించి ప్రత్యేకసంచికలకు కొన్ని రచనలు అందించారు. అక్షరార్చనలోన తన బ్రతుకంత కపురముచేసిపోయిన తనిస్మృతికి యీసంపుటి అక్షరాంజలి. 'శైలి వ్యక్తి యొక్క గుర్తు' అను నానుడికి ఏ.జి.కె. రచనలు పర్యాయ పదాలు.

'హాస్యావతారం' 'సాహిత్యంలో ఔచిత్యం' పేరిట ఎ. జి. కె. రచనలు శ్రీ యస్ ఇన్నయ్య, శ్రీ యం. శ్రీరామమూర్తి సమకూర్చారు. హేతువాద ప్రముఖులు శ్రీ యం. వి. రామమూర్తి, శ్రీ పోగంటి రాధాకృష్ణమూర్తి. శ్రీ గుదిజాల సీతారామయ్య, శ్రీ పి. అచ్యుతరామ్ తదితర మిత్రులు మరికొన్ని రచనలను వెలుగులోకి తెచ్చారు. వారి సేవలు మూల్యములు.

ఈ గ్రంథ ప్రచురణకు సహకరించిన ఎ. జి. కె. సతీమణి శ్రీమతి హేమలత గారికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

సంపుటిలోని రచనలను అందజేసిన శ్రీ జి. విశ్వనాథం (వాహిని) శ్రీ యమునుల వెంకటేశ్వర్లు (కుజాల), ప్రముఖజర్నలిస్టు శ్రీ నర్రా వుల సుబ్బారావు, శ్రీ యస్, ఇన్నయ్య. శ్రీ పోలు సత్యనారాయణ గారలకు కృతజ్ఞతలను అక్షరరూపం ఇచ్చి వారి సహృదయానికి లెక్క కట్టలేకపోతున్నాము

'నాల్గో మేను' కు 'ఎ. జి. కె. మరి నాలుగు కాలాలపాటు ఉండివుంటే ..', 'ముఖం', 'భూమిక' అంతరించిన శ్రీ బి యస్. ఆర్. కృష్ణ, గ్రంథవసీయులు శ్రీ అవుల సాంబశివరావు, శ్రీ భవనం వెంకట రామిరెడ్డి గార్లకు మనఃపూర్వక అభినందనములు.

— వి. ప్రసాదరావు

ఎం. శ్రీరామమూర్తి

మేధావి, సాహసికుడు, విప్లవకారుడు

మానవేంద్రనాథ్ రాయ్

నరేంద్రనాథ భట్టాచార్యుడు 1887 ఏప్రిల్‌లో తల్లిగారి గ్రామమైన ఆర్బాలియాలో జన్మించాడు. తండ్రి దీనబంధు భట్టాచార్యుడు; తల్లి బసంత కుమారి: రాయ్ ద్వితీయకళత్రపు సంతానం. బెంగాలులోని యిరువదినాలు పరగణాలనే జిల్లా అది. తండ్రి 1906లో, తల్లి 1908లో మరణించారు. అమెరికాలో లాలాజపతిరాయ్ నరేంద్రనాథ భట్టాచార్య నామకరణాన్ని మానవేంద్రనాథరాయ్. (యమ్. యన్. రాయ్)గా మార్చాడు.

1901 వాటికే: తన 14వ యేట, రాయ్ హరికుమార్ చక్రవర్తి, అమరేంద్రనాథ్ ఛటర్జి జతీన్ముఖర్జీ లు నడుపు పెరరిస్టు వుద్యమంలో ప్రవేశించాడు. వివేకానందుని రచనలు చిన్నతనంలో రాయ్‌ని ఆకర్షించినవి: బ్రహ్మబంధ్ ఉపాధ్యాయ రచనలు రాయ్‌ని ఉత్తేజపరచినవి. వినాయక సావర్కర్‌మీద రాయ్‌కి మోజు కలిగింది. తండ్రి మరణం, బెంగాల్ విభజన ఒకేసారి జరగడంతో రాయ్ తీవ్రంగా రాజకీయాల్లో దూకిపోయాడు.

కలకత్తాకు 12 మైళ్ళ దూరంలోని చింగిపోత అన్నచోట 1907లో రాయ్ నాయకత్వాన మొదటి లూటీ జరిగింది. అరెస్టు చేయబడినా, పిల్లవాడని మేజస్ట్రేట్ రాయ్‌ని వదిలివేచాడు. బెంగాల్ విభజనోద్యమ ఫలితంగా యేర్పడ్డ 'జాతీయ కళాశాల'లో ప్రవేశ పరీక్ష విద్యార్థి రాయ్. 1908 నుంచి 1915దాకా రహస్యరాజకీయరంగాల్లో విశేషంగా రాయ్ పాల్గొన్నాడు.

1910లో హౌరాకుట్రకేసులో అరెస్టు కాబడినాడు. కేసుకొట్టివేశారు. 1910లో 'గారెస్‌రీచ్' దోపిడీ కేసులో తిరిగి అరెస్టు చేశారు. ఆ రోజుల్లోనే బ్రిటిషువారిమీద తిరుగుబాటుకు, జాతీయస్థాయిలో కృషి ప్రారంభించాడు. జర్మనీ వారితో కలిసి, ఆయుధాలు సంపాదించి, బ్రిటిష్‌వారిమీద తిరుగుబాటుకు, స్వాతంత్ర్య సముపార్జనకు ప్రయత్నించాడు.

1915 ఎప్రిల్‌లో రాయ్ 'జావా' వెళ్ళి, జర్మనీవారితో సంప్రదించి, ఆయుధాల్ని సేకరించ ప్రయత్నించాడు. మొదట్లో కుదరక జూన్‌లో తిరిగివచ్చాడు. ఆగస్టులో మరలి జావా వెళ్ళి ప్రయత్నించాడు. 1915 సెప్టెంబరులో జతీన్ ముఖర్జీ బెరరిస్టు దాడుల్లో మరణించగా, వుద్యమం దెబ్బతిన్నది.

రాయ్, ఉబి తెలిసి యిండియాకు తిరిగిరాక, చైనావెళ్ళిడా. సన్‌యట్ సేన్‌ను కలిశాడు, జపాన్ చేరాడు. ఇండియా విముక్తి వుద్యమానికి సహాయంకోసం ఆ ప్రాంతంలో తిరుగాడాడు ఫాదర్ మార్టిన్ అనుపేరుతో 1916లో అమెరికా చేరాడు. కాలిఫోర్నియాలో కొన్నాళ్ళు గడిపాడు ఎల్ విన్ అన్న విద్యార్థిని కలిసి, ఆమెను తరువాత వివాహమాడాడు. ఆమె 1925-26 వరకు రాయ్‌తో కలిసి వుంది.

అక్కడ తిరిగి జర్మనీయులతో కలిసి యిండియాకు సహాయంకోసం ప్రయత్నిస్తూవుండంగా, అమెరికన్ పోలీసులు రాయ్‌ని అరెస్టు చేశారు; తప్పించుకొని మార్చి 1917లో మెక్సికోకి పరారయినాడు.

మెక్సికోలో సోషలిస్టు వర్గాలను కలసి, ఆధ్యక్షుడు కరంజాకు ఆంతరంగీకుడైనాడు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని పఠించి, స్పానిష్ భాషలో గ్రంథాల్నివ్రాసి 1918లో మెక్సికన్ సోషలిస్టు పార్టీ మహా సభాధ్యక్షుడైనాడు. బోరాడిన్‌తో పరిచయం కలిగింది. 1919 ఆగస్టులో మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీని రాయ్ స్థాపించి, నవంబరులో ఎగ్రేషియాఅన్న మారుపేరుతో లెనిన్ ఆహ్వానంమీద రష్యా ప్రయాణం కట్టాడు. మెక్సికోలో ఉండగా 'ఎల్ హెరాల్డో' అన్న స్పానిష్‌పత్రికకు సంపాదకుడుగా వున్నాడు.

దారిలో జర్మనీలో ఆగి, అక్కడి కమ్యూనిస్టుపార్టీ పెద్దలయిన ఆగష్టు తాలిమీర్, హీన్‌రిచ్ బ్రాండ్లర్, రోజాలగ్జంబర్గ్ గార్లతో పరిచయంచేసి కొన్నాడు. రష్యా చేరగానే, ద్వితీయ ప్రపంచ కాంగ్రెస్‌లో మాస్కోలో 1920 ఆగస్టులో ప్రధాన పాత్రవహించాడు. 'వలస రాజ్య కమీషన్'లో సభ్యుడైనాడు. రాయ్‌కి లెనిన్‌తో అభిప్రాయభేదం వలసరాజ్య సమస్యమీద వచ్చింది. లెనిన్ సిద్ధాంతానికి ప్రత్యామ్నాయంగా మరో సిద్ధాంతాన్ని రాయ్ ప్రతిపాదించాడు.

రాయ్ అంతర్జాతీయ కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యుడుగా యెన్నికవటమే గాక, రష్యాలోని 'పొలిట్‌బ్యూరో'లో కేంద్రకూడలిలో పనిచేశాడు. కేంద్ర ఆసియా బ్యూరో సభ్యుడైనాడు. 1924 ఏప్రియల్‌లో 'కమ్యూనిస్టు విశ్వ విద్యాలయా'నికి ప్రెసిడెంట్‌లో వుపాధ్యక్షుడైనాడు. 1922లో, నాల్గవ పార్టీ కాంగ్రెస్‌లో కేంద్రసంఘ సభ్యుడుగానూ, 1924లో సోవియట్ ప్రెసిడియం సభ్యుడుగానూ యెన్నికైనాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘానికి కార్యదర్శి సభ్యుడుగూడా అయినాడు. 'వాన్‌గార్డ్', 'మాసెస్' అన్న పత్రికకు సంపాదకుడైనాడు. యెన్నో గ్రంథాలు వ్రాశాడు. తూర్పు దేశాల్లో కమ్యూనిస్టు వుద్యమవ్యాప్తికి పోర్టుఫోలియో లేని మంత్రిగా వ్యవహరిస్తూ, యిండియాలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించి, దానికి ప్రణాళికల్ని అందించాడు.

రాయ్ కృషి బాగా అనుపానులు చేకూర్చుకొంటున్న రోజుల్లో, బ్రిటిష్ ప్రభుత్వం కాన్పూర్ కుట్రకేసు పెట్టింది. అది 1924 ఫిబవరిలో రాయ్ పరోక్షంగా మొదటి ముద్దాయిగా చేర్చబడ్డాడు.

1924 జపవరి రాయ్‌ని జర్మనీ నుండి బహిష్కరించారు. రాయ్ తన కృషి కేంద్రాన్ని జూరిచ్, జనీవ్, పారిస్ పట్టణాలను తరలిస్తూ వుండవలసి వచ్చింది. 1924 జూన్‌లో అయిదవ కమ్యూనిస్టు క్రాంగెస్‌లో, కేంద్రసంఘ పూర్తిసభ్యునిగా ప్రెసిడియం సభ్యునిగా, స్టాలిన్‌తోపాటు వలసరాజ్య కమీషన్‌లో సభ్యునిగా యెన్నుకొన్నారు. 1925 జనవరిలో పారిస్‌లో అరెస్టు చేయబడి, దేశ బహిష్కారం పొందాడు. యిండియాలోని కమ్యూనిస్టు వుద్యమాన్ని తన అదుపు ఆజ్ఞల్లో వుంచుకోజూచిన బ్రిటిష్ పార్టీతో, రాయ్‌కి వివాదు వచ్చింది.

1927 ప్రారంభంలో రాయ్‌ని చైనాకు పంపిన రాయబారవర్గాధినేతగా యెన్నుకున్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీకి సలహాకోసం పంపారు కూమింటాంగును బలపరచటమా, లేక వ్యావసాయక విప్లవానికి కృషి చేయటమూ అన్న విషయం తేలని కిష్ట సమస్యకాగా, రాయ్‌ని పంపారు. 926 దిశంబరులో జరిగిన కేంద్రసంఘ సమావేశంలో రాయ్ తన అభిప్రాయాన్ని మాస్కోలో వ్యక్తం చేశాడు. ఇండియాలో వలెనే, చైనాలోగూడా, బూర్జువాల సహకారంతో సామ్రాజ్య వాదంమీద ఐక్య సంఘటనలు పనికిరావన్నాడు బూర్జువాల సహాయం హానికరమన్నాడు. చైనా కమ్యూనిస్టులు వ్యావసాయక విప్లవం కోసం, రైతాంగాన్ని బలపరచాలన్నాడు. కూమింటాంగ్‌ను వ్యతిరేకించాలన్నాడు. బోరొడిన్ యీ సూచనలను వ్యతిరేకించాడు, రాయ్ సూచనలను చైనా కమ్యూనిస్టులు తిరస్కరించారు. దాని ఫలితంగా చైనా పార్టీ చావుదెబ్బ తిన్నది. 1927 ఆగస్టులో రాయ్ మాస్కో తిరిగివచ్చాడు.

స్టాలిన్, ట్రాట్స్కీల మధ్య అధికారం కోసం పోరు మొదలైంది. 1927 అక్టోబరులో ట్రాట్స్కీ, జినోవీవ్‌లను పార్టీ కేంద్రసంఘం నుండి బహిష్కరించారు. స్టాలిన్‌కు అప్పుడప్పుడు హితుడే అయినా, రాయ్ యీ కొత్త పన్నాగాలను వ్యతిరేకించి, తీవ్రవాదం పేరుతో స్టాలిన్ వేసిన పథకానికి, భిన్న పథకాన్నియిస్తూ, జర్మనీలో నాజీల విజయానికిది తోడ్పడ గలదన్న భయాన్ని వ్యక్తంచేశాడు. ఆసియాలో, యూరప్‌లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ విధానాల్ని వ్యతిరేకించాడు.

1928 ఫిబ్రవరిలో రాయ్‌కి జబ్బుచేసి, మార్చి 1928కి బెర్లిన్ చేరుకొన్నాడు. స్టాలిన్ రాయ్‌మీద అప్పటికే శీతకన్ను వేశాడు. రాయ్ నూరుపేరుతో బెర్లిన్ చేరాడు.

సెప్టెంబరు 1928లో జరిగిన ఆరవ పార్టీ క్రాంగెస్ స్టాలిన్ తీవ్రవాద విధానాల్ని బలపరచటంతో, రాయ్ వాటిని బహిరంగంగా యెదుర్కొ మొదలిడినాడు.

కమ్యూనిస్టు పార్టీ పత్రికలు అప్పటివరకూ రాయ్ వ్యాసాల్ని ప్రచురిస్తూ, అంతలో మానివేయగా, రాయ్ బ్రాండ్లర్ పెట్టిన పత్రికలో అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలోని కిష్టసితిని గురించి తూర్పార పట్టాడు. దాంతో, వారికీ ఆ సంస్థకూ తెగ తెంపులు, విడాకులు జరిగినవి.

దీని అనంతరం రాయ్ మరో సంవత్సరం జర్మనీలో వుండి, చైనామీద తన బృహద్గ్రంథాన్ని జర్మన్ భాషలో వ్రాశాడు. ఆ రోజుల్లోనే ఎల్లెన్ గోష్కాల్క్‌ను రాయ్ కలిసికొన్నాడు. ఆమెగారే తరువాతి ఎల్లెన్‌రాయ్.

1930 చివరలో రాయ్ ఇండియాకు ప్రయాణమై, డిశంబరులో బాంబేచేరాడు. దేశం నలుమూలలు తిరుగాడి, మార్చి 1931లో కరాచీ కాంగ్రెసుకు హాజరైనాడు. తన నూతన వుద్యమానికి త్రీవకృషిచేస్తూ తిరిగే రాయ్‌ని 1931 జూలైలో లోగడి కొన్నారు కుట్రకేసు పేరుతో అరెస్టుచేశారు. 932 జనవరి తొమ్మిదవతేదీన 12 సంవత్సరాల శిక్షవేశారు. అప్పీలులో ఆరేళ్ళకు యీశిక్షను తగ్గించారు. జైళ్ళల్లో త్రుగ్గి రాయ్ 1936 నవంబరు 20వతేదీన విడుదల చేయబడ్డాడు.

కాంగ్రెసులో చేరాడు. 1937 ఏప్రిల్ 4వ తేదీన, యిప్పుడు 'రాడికల్ హ్యూమనిస్టు'గా నడిచే ఇంగ్లీషు వారపత్రికలు "ఇండిపెండెంటు ఇండియా" అన్న పేరుతో బాంబేలో స్థాపించాడు.

కాంగ్రెసుప్రాథమిక సంఘాలు చైతన్యయుత ప్రజాసంఘాలుగా మనగలగాలనీ, 'రాజ్యాంగసభ' ద్వారా మన రాజ్యాంగాన్ని యేర్పరచాలనీ ప్రచారం ప్రారంభించారు. 1939 జూన్‌లో రాడికల్ కాంగ్రెసు వాదుల లీగ్ స్థాపించాడు.

రెండో యుద్ధం రాకతో, 1940 డిశంబరులో రాడికల్ డెమోక్రాటిక్ పార్టీని, లేబర్ ఫెడరేషన్‌ను స్థాపించాడు. 1944ఏప్రిల్‌లో ప్రజాప్రణాళికను, డిశంబరు1944 స్వతంత్ర భారతరాజ్యాంగ ముసాయిదాను రాయ్ యిచ్చాడు. 1946లో హ్యూమనిస్టు వుద్యమ ప్రాతిపదికల్ని వేసి, 1948లో రాడికల్ పార్టీని రద్దుచేసి, రాడికల్ హ్యూమనిస్టు వుద్యమాన్ని స్థాపించాడు. 1954 జనవరి 25వ తేదీ రాత్రి మరణించాడు.

పెరరిస్టుగా ప్రారంభించిన రాయ్, జాతీయవాదిగా మారి, మార్క్సిస్టు అంతర్జాతీయవాదిగా తేలి, హ్యూమనిస్టుగా పరిఢవించాడు. దాదాపు పదునారు బాసలు నేర్చి, అందులో పదింటవ్రాయనేరిగి, యెనిమిదింట పండితుడైన రాయ్, ప్రపంచంలో ఆనేక దేశాలు మెట్టి, యెన్నో వుద్యమాల్లో తిరిగి, దేశాల, భాషల, అనుభూతులను సమ్మిశ్రంచేసి, హ్యూమనిస్టుగా రూపాంతరం చెందినాడు.

ఆదినుంచి హేతువాది; అబద్ధాల పేటగాడు. ఆత్మవిశ్వాసం కలిగి, మనోస్థయిర్యాన్ని యింతగా ప్రదర్శించిన త్యాగధనుడు మరొకరు ఆధునాతన ప్రపంచంలో

లేదు. రాయ్ ఆద్వితీయుడు. ఇంత అనుభవముగల తత్త్వవేత్తగాని, రాజకీయవాది గాని, సాంఘిక విప్లవకారుడుగాని లేడు. ఇంతటి కలుపుగోలు తనం గలవాడు లేడు. తన జీవితమే తన తత్త్వానికి నమూనా గాగలవాడు రాయ్‌కన్నా లేడు. యీ యనిలోని స్వేచ్ఛాపిపాస; సత్యాన్వేషణ, మానవతా భావుకత వుదాత్తస్థాయి నందుకొన్నవి. ఈమూడు గుణాలు ఆయనలో ముప్పేటర చేరిపోయినవి. అందుకే రాయ్, మానవ వాదతత్త్వ ప్రదీప్తి చేయగలిగి, దార్శనికుడైనాడు.

అటి రాయ్‌ని అర్థం చేసుకోటానికి, అచ్చులోనున్న వారి నూరు గ్రంథాలు, అచ్చుకావలసిన 40 వేల పుటల గ్రంథాలు మనకు శరణ్యం.

---

* మేఘాలు ఆవరిస్తే వర్షం పడుతుందని భ్రాంతి పడతాము. నాయకులు ఘింకారాలుచేస్తుంటే, మత్తేభన్యత్యం జరుగుతుందని భావిస్తాము-అవి తెల్లమేఘాలే అయి, వీరు వినాయకులే అయితే మన అంచనాలు తప్పటం జరుగుతుంది

—ఆవుల

* హేతువాదికానిది చైతన్యం కాదు. వ్యక్తిత్వం లేనిదే హేతువాది కాజాలదు. మానవత్వం ఆసరాగా వుంటే తప్ప వ్యక్తిత్వం నిలవదు. మావవత- వ్యక్తిత్వం హేతువాదం-యీమూడుసూత్రాల్ని ప్రధానంగా దృష్టిలో వుంచుకొని ఆచరణలో అన్వయం చేయ గలగాలి.

—ఆవుల

* ఎవరైనా నా అభిప్రాయాలతో ఏకీభవింపనివారు హేతుపూర్వకంగా, కారణాన్ని చెప్పి భిన్నాభిప్రాయులు కావచ్చు. అట్టివారితో నాకు తగువులేదు.

—ఆవుల

* 'అది' మావూళ్లో వుంటేనే మంచి లేకుంటే 'కామంచి' అనే వైఖరి లోకంలో ప్రాయికంగా వుంది. ఆ వైఖరి నాకు నచ్చదు. మంచికి ప్రాంతీయతలు అడ్డుగోడలు కాజాలవు. అది ఎక్కడైనా వుండొచ్చు.

—ఆవుల

* పిల్లలు ఎక్కడున్నా పిల్లలే. వారికి వికారాలు లేవు; ప్రాకారాలు లేవు; అంచులు లేవు; పరిధులు లేవు. వారిహృదయాలు కోమలంగా, పేశలంగా వుంటవి.

—ఆవుల

* స్వాతంత్ర్యం అనేది ఆదర్శంకాదు; అదిఒక ఆదర్శానికి మార్గం మాత్రమే। అదర్శం స్వేచ్ఛ.

—ఆవుల

ఎల్లెన్ రాయ్

1960 డిశంబరు 13 అర్ధరాత్రి; 13, మోహినీరోడ్డు, డెహరాడూన్‌లో ఎల్లెన్ రాయ్ హత్య చేయబడింది. 56 యేళ్ళు; అసలు పేరు ఎల్లెన్ గోష్టాల్కర్. తండ్రి అమెరికా దేశీయుడు; తల్లిది జర్మనుదేశం. ఎల్లెన్ ఫ్రాంసులో జన్మించింది చదువు సాములన్నీ జర్మనీలో జరిగినవి.

యువతిగా వుండగానే, కమ్యూనిస్టు వుద్యమం వైపుకు మొగ్గింది. దాంతో, తండ్రి యిల్లు వదలి, వేరేచోట వుంటూవుండగా, పోలీసులు వెంటబడి 'పాస్‌పోర్టు' చూపమన్నారు. యీ యిబ్బంది, ఆమె యిండియా వచ్చినదాకా ఆమెను వెంటాడుతూనే వుంది.

అంతర్జాతీయ రైతు సంస్థకు యూరపులో కార్యదర్శిగా పని చేసింది. ఆ సంబంధ పత్రికకు. సంపాదకురాలైనది. ఆ రోజుల్లోనే రాయ్‌తో ఆమెకు పరిచయం యేర్పడింది, ప్రొఫెసర్ వ్రాసిన 'గోల్డెన్ బాల్' అన్న పుస్తకాన్ని యింగ్లీషునుండి జర్మను భాషలోకి అనువదించింది. యింగ్లీషు, ఫ్రెంచి, జర్మను భాషలు బాగావచ్చు ఇతర భాషలూ వచ్చు.

రాయ్ జైలులోనుండి నవంబరు 1936లో రాగానే. ఫిబ్రవరి 1937లో ఎల్లెన్ యిండియా చేరింది. తదాది ఆమె స్వదేశం యిండియా.

"ఎందుకు యుద్ధాన్ని బలపరుస్తాము", "రాడికల్ ప్రజాస్వామ్యం", "మానవుని ప్రతిబింబంగా" అన్న పుస్తకాలు వ్రాసింది. ఎన్నో వ్యాసాలు వ్రాసింది. రాయ్ 1954లో మరణించగా, అప్పటినుండి 1960లో ఖూనీ చేయబడే రోజు వరకూ 'రాడికల్ హ్యూమనిస్టు' పత్రిక సంపాదకురాలు.

రాయ్ వున్నంతకాలం ఆమె ప్రతిభకు ఆచ్ఛాదన వుండిపోయి, ఆయన అనంతరం యెంతగానో విప్పారి, వుద్యమమే తానుగా. తానే వుద్యమంగా రూపొందింది.

వేలాదిగావున్న రాయ్ రచనలకు ఒకరూపం తెచ్చింది. 'రాయ్ రచనావేదిక' ను సమగ్రంగా తయారుచేసింది. రోజూ 16–18 గంటలు గూడా పనిచేసి, యీ ప్రణాళికను నింపింది, "అధికారం, రాజకీయాలు, పార్టీలు" అన్నరాయ్ పుస్తకాన్ని కూర్చింది.

ప్రపంచంలో 'రాజకీయ దంపతు' లున్నారు. ఆ దాంపత్యాల్లో లెనిన్ దంపతులు, ట్రాట్స్కీ దంపతులూ, గాంధీ దంపతులు, రూజ్‌వెల్టు దంపతులు లాంటి పెద్దకారు వారెందరో వున్నారు. వారెవ్వరూ రాయ్ దంపతులకు దీటురారు. యెంతటి మహోదాత్త దాంపత్యం!

ఎల్లెన్‌రాయ్ కాకుంటే, యే భారతీయ పతివ్రతో అయితే, రాయ్ యేనాడో, గతించేవాడు. ఎల్లెన్ ఆయనకు తల్లిగా, డాక్టరుగా, సహచరిగా, గృహిణిగా, కార్య దర్శిగా, శిష్యురాలుగా పనిచేసి రాయ్ మేధాశక్తికి 'వొరపురాయి'గా పనిచేసి ప్రతిభకు సువాసన తెచ్చిన పతివ్రతామతల్లి.

రచయితగా, తనకై తనకు వ్యక్తిత్వంగలది. వుద్యమ నిర్వహణలో, వుద్యమంలోని వారిని మలపటంలో రాయ్‌కన్నా దక్షురాలు-మానవత్వాన్ని పుంజీభూతం చేసుకొన్న అంతర్జాతీయ గేస్తురాలు.

చైనా గూఢచారులు డెహ్రాడూన్ చుట్టుపట్ల సాగిస్తున్న కార్య కలాపాలను కేంద్ర ప్రభుత్వ దృష్టి తెచ్చి హెచ్చరించింది. ఆమెను, సరిహద్దు గొడవల్లో పంచ మాంగదళం పొట్టన పెట్టుకొన్నది ఆ సరిహద్దు నేటి చైనావారి దాడికి నాందీ ప్రస్తావనలు.

ఆమె ద్వితీయ వర్ధంతి సమయంలో ఆమె వదలిన కృషిని పారం ముట్టించే పంతం పూనటం ద్వారా, ఆమెస్మృతిని మనం అన్వర్ధం చేసుకోవాలి.

---

* భావవిప్లవాలు అన్ని పరివర్తనలకు నాందీ ప్రస్తావనలు.

—ఆవుల

* "వెనుకబడిన జాతుల ఉద్యమమంటే సాంఘిక విముక్తి ఉద్యమంగా నేను భావిస్తాను..... వర్ణవ్యవస్థకుల వ్యవస్థగా ఓగజారి, నాలుగు వర్ణాలు నాలుగువందల కులాలుగా మారిపోయి. దేశం వర్ణాల, కులాలదేశంగా కరుడుగట్టి కూర్చుంది. ఆ పాకం సడలిపోగా. చిక్కెం కట్టిపోయింది. ప్రాయికంగా జనానీకంలో నూటికి తొంభైమందికి పైదాకా యీ మౌఢ్యం పోలేదు. ఇది పోయితీరాలి."

—ఆవుల

* విద్యలో జాతీయలేమిటి ? జాతీయలు లేనిదే విద్య. విద్యకు విజ్ఞానానికి ప్రాంతీయ పరిధులు లేవు; వుండకూడదు.

నేటి పునర్నిర్మాణం దృష్ట్యా విద్యాపీఠాలకు అంచులు మలచవలసి వుంటే అవి అప్పుడప్పుడూ చేయాలి. విద్యలో కేంద్రీకరణ పనికిరాదు. వికేంద్రీకరణ కావాలి. పుస్తకాలను జాతీయం చేసి విద్యను నులినం చేశారు. ఇంకా ఆమకిలి విద్యా రంగాన్ని వీడలేదు. విజ్ఞాలోకం, తల్లి దండ్రులు వుత్తిష్ఠతో మెలగ వలసి వుంది.

—ఆవుల

రాయ్ దంపతులు

డిశంబరు, జనవరి మాసాలు మనకు దుఃఖభాజనాలు. డిశంబరు 18వ తేదీ 1960లో ఎల్లెన్ రాయ్‌ని ఖూనీచేశారు. ఎం. ఎన్. రాయ్ 1954లో జనవరి 25వ నాటి రాత్రి మరణించాడు.

లోకంలో భార్యాభర్తలు అనేకులున్నారు. యింకా వుంటారు. అది మామూలు లోకవృత్తం కాని, గణనకెక్కిన దాంపత్యాలు, లోకాన్ని ఆకర్షించిన దాంపత్యాలు, మొత్తముమీద బహుకొద్ది. పౌరాణికంగా కొన్ని గలవు - సీతారాములు. సత్యా కృష్ణులు, నలదమయంతులు, శకుంతలా దుష్యంతులు, పార్వతీ పరమేశ్వరులు, వగైరా యిందులో సత్యలాంటిది. తప్ప తతిమ్మావి అన్నీ కేవలం భార్యలా, అందులో కొంచం తక్కువ.

రాజకీయంగా, సాంఘికంగా హెచ్చుమంది కలరు. యిండియాలో కస్తూరిబా-గాంధీలు, కమల-నెహ్రూలు. సరోజిని-నాయుళ్ళు, విజయలక్ష్మి-ఆర్. యస్. పండితుడు, కమలాదేవి-చటోపాధ్యాయులు. యిందిరా-గాంధీలు. లీలావతి-మున్షీలు. వున్నవ దంపతులు వున్నారు. వీరిలో కొందరు కేవలం భర్తలు, కేవలం భార్యలు మాత్రమే, కొందరు భర్తలను మించిన భార్యలు వున్నారు.

అంతర్జాతీయంగా, ఎలియనార్-రూజ్ వెల్ట్‌లు, జాక్వీలీన్-కెనడీలు, ఎలిజబెత్-ఆల్బర్టులు, విక్టోరియా-ప్రిన్సిఆల్బర్టులు, బియట్రీస్-వెబ్బులు. ట్రాట్స్కీ-దరపకులు. లెనిన్-కృప్స్కాయాలు, మదాము-షెంగ్‌కైషేక్‌లు, మొదలైనవారు కనబడతారు.

వీరందరిలో లీలావతి-మున్షీలు, ఏలియనార్-రూజ్‌వెల్ట్‌లు, బియట్రీస్-వెబ్బులు' ఎల్లెన్-రాయ్‌లు ప్రసిద్ధులు. అందులో రాయ్ దంపతుల వైశిష్ట్యం గణనార్హం.

వారు అంతర్జాతీయ దంపతులు. పూర్వులెవ్వరో అన్నట్లు, పనులుచేయటంలో దాసి, సంప్రదింపుల్లో మంత్రి, రూపంల్లో లక్ష్మి. రాత్రివేళ భార్యగానేగాక, కార్యదర్శిగా, డాక్టరుగా, రాయ్ ప్రాణదాతగా, రాయ్ రచనల్లో భాగస్వామినిగా, రాయ్ రూపంలో దీపంలా. రాయ్ మేధోవీధుల్లో తానొక వీధిగా మెలగిన సతీధుని-ఆయమ ఎల్లెన్‌రాయ్.

దాంపత్యానికి ఆదర్శం మరొకటి వుంటే, రాయ్ దంపతులకన్నా ఆదర్శ దాంపత్యాన్ని మనం కనుగోకలగటం కష్టం.

ఎల్లెన్ పాడే పాటలు, రాయ్‌కిగల సంగీత శాస్త్రంమీద అభిరుచికి తగినవిగా వుండేవి. రాయ్‌చేసిన లక్షలాది వుపన్యాసాల్ని ఆమెషార్ట్‌హాండులో ముందువ్రాసుకొని తరువాత టైపుచేసుకొని రాయ్ రూపకల్పనలో ప్రధమురాలైనది. రాయ్ వుపన్యశిస్తూవుండగా ఎక్కడ ఆపాలోకూడా ఆమె నిర్దేశించేది. పెన్సిలుతో టేబుల్ మీద 'టిక్' మనిపిస్తే, యింకా అయిదునిమిషాల్లో వుపన్యాసం ముగుస్తుంది. రాయ్‌కి ఎల్లెన్ కాలదర్శిగా వుండేది.

రాయ్ ఏమి ఆహారం తినాలో, యెప్పుడు తినాలో, యేయే మందులు యెప్పుడు వాడాలో, యెప్పుడు విశ్రాంతికి తరలాలో ఎల్లెన్ అనుక్షణం ప్రసరింపజేసే దృష్టివల్ల నిర్భయాలై పోయేవి

రాయ్ కమ్యూనిజం నుండి మనస్సు మరల్చుకొని, వెనక్కు జారక, కమ్యూనిజాన్నుండి ముందుకు, యింకా స్వేచ్ఛారీతుల్లోక ఆధిగమించి పోయే ప్రయత్నాల్లో ఎల్లెన్‌పాత్ర అద్వితీయము. రాయ్ భావాలకు ఆమె ఒక వరపిడిలాయి; రాయ్ తీర్చిదిద్దిన రాయి.

యింతింతన దేనికి, ఎల్లెన్ లేక రాయ్ యీ రూపంలో వుండేవాడు కాదు.

రాయ్ జైలో మగ్గేరోజుల్లో ఆమె యూరపులో వుండి రాయ్‌కిగల తీరని మానసిక దాహాన్ని తీర్చగల్గి, రాయ్ రచనలకు పునాదుల్ని వేసింది.

రాయ్‌ని హ్యూమనిస్టుగా కన్నదిగూడా ఎల్లెన్ రాయ్ అనటంలో అతిశయోక్తిలేదు.

రాయ్ 1954లో మరణించినప్పుడు, ఎల్లెన్ నాస్తికురాలే అయినా, రాడికల్ హ్యూమనిస్టే అయినా, తన హృదయాన్ని రాయ్ అస్తికలలోగూడా నిమగ్నంచేసి, వాటినొకచోట పడిలపరచి, రాత్రి 11 గంటల పరకు అక్కడ దీపముంచి, దాన్నొక రమణీయస్థలంగా, ఆమెకు హృద్వికాస కేంద్రంగా అట్టి పెట్టుకుంది. చెప్పులు తీసి అక్కడ దీపం వెలిగించేది. చాదస్తంకాని చాదస్తాన్నిగూడా రాయ్ స్మృతికోసం ఆచరించింది. రాయ్‌లో ఆమె ఒకభాగం: ఆమెలో రాయ్ ఒకభాగంగా మారిపోయారు.

రాయ్ మరణించిన తరువాత ఖూనీ చేయబడిన దాకా, నిత్యం 15, 16 గంటలు పనిచేసి, రాయ్ రచనల్ని వర్గీకరించి, టైపుచేసి, రూపకల్పన చేసిం రచయితగా రాయ్ ప్రక్కన చిన్నదిగావున్నా, రాయ్ పోగా ఆమె ఒక ధీరోదాత్తగా మూగిం దింది. సంస్కారంలో పండి, విద్యల్లో రాణించి, నాయకురాలుగా మనకి గ మగువ-ఆమె ఎల్లెన్ రాయ్.

యిక రాయ్, ఎల్లన్ పట్ల యెట్లా వుండేవాడో చిత్రించటం మరీ కష్టం.

ఎల్లెన్ ఒక పూట వంటచేస్తుంటే, తాను గ్రంధావలోకనలో నిమగ్నమై కూర్చునేవాడు. ఆమె తోటమాలినిగా పనిచేసుకుంటూ వుంటే, తాను ఆమె చుట్టూ షికారుగా తిరుగుతూ వుండేవాడు. తానొకపూట వంటచేస, గృహకృత్యాల్లో భీగ స్వామిగా వుండేవాడు.

ఎల్లెన్ వ్రజకాయిం కలది. ఎన్నడూ జబ్బూ గిబ్బూ లేనిది. ఒక్క-సారి కొంచం సు స్పిచేస్తే, రాయ్ గందర గోళం అంతదింతది కాదు. ఎల్లెన్ పూట సరిగా లేకుంటే రాయ్ కంగారు మనకు భరింపరానిదిగా వుండేది.

యీ దంపతులు మాకందరకూ తలిదండ్రులే. వారికై వారు ఆదర్శ దంపతులూ. వారి నడువడులు, నుడికారాలు లోకంన్నేతే, ఆనందం యెంతగా విహరిస్తుందో వూహింపవచ్చు.

అట్టి వారి స్మృతులకు మన జోతలు.

---

* నిలకడగల ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే పత్రికాలోకానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఉండాలి.

—ఆవుల

* పత్రికా రచన ఒకనై తిక విక్రియ. పత్రికాలోకం పతితమైతే జాతి జీవనాడుల్లో ఒక ప్రధాన నాడి దెబ్బతినిపోయి జీవితగమనం సురిగిపోయినట్లు భావించవలసి వుంది.

—ఆవుల

* ఒక దేశపు సాంఘిసంపదలు వ్యక్తం కావాలంటే, ఆ దేశానికి భవిష్యత్తు ఉన్నదో లేదో తేలాలంటే అచ్చటి విద్యా విధానాల్ని పరిశీలించి చూస్తే కథ బోధ పడుతుంది

—ఆవుల

* పాసిఫిస్టుగా నేను యుద్ధానికి వ్యతిరేకిని. అయితే యుద్ధం వచ్చినప్పుడు ప్రతిఘటించరాదనే వసిఫిస్టును కాను. మనం ఇతరుల భూభాగాలను ఆక్రమించాలని గాని, కబళించాలనిగాని, నేను కోరను; దురాక్రమణను హింసతో అవసరమైన మేరకు నేను ప్రతిఘటిస్తాను, నాది సైనిక మనస్తత్వం కాదు. ఏ పాసిఫిస్టూ సైనిక మనస్తత్వానికి చెందడు.

—ఆవుల

ప్రతిభావంతుడు, సాంఘిక విప్లవవాది

డాక్టర్ అంబేత్కర్

అంబేత్కర్ పేరు షెడ్యూలు జాతులకు పర్యాయపదంగా పరిగణించ బడేది, అట్లా 30 సంవత్సరాలపాటు జరిగింది. అంబేత్కర్ మరణించాడు కాని ఆయన ప్రారంభించిన వుద్యమం, వ్యాప్తిచేసిన వుద్యమం అనంతంగా సాగిపోవాలి. అంబేత్కర్ నిజానికి ఒక వ్యక్తిమాత్రమే గాదు, ఆయన ఒక మహోద్యమం.

అంబేత్కర్ ప్రఖ్యాత విద్యా వంతుడు, పండితుడు, లా కాలేజీలలో ప్రిన్సిపాల్‌గా వుండేవాడు. వరవడి కూర్చ గలిగిన లాయరు. అంతటితో ఆగితే ఆయనతో, మనకు ప్రయోజనమే వుండక పోవచ్చు. భారతీయ సాంఘిక తత్త్వ శాస్త్రాన్ని కూలంకష ప్రజ్ఞతో నేర్చినవాడు; నేర్వడమే కాదు. దేశంమీద వెదజల్లి. దానికి అహర్నిశలు కష్టించి, కృషిచేసిన సాంఘిక విప్లవ కృషివలుడు ఆ రంగంలో నాన్యతో దర్శనీయమేమోనన్న దీక్షాదక్షుడు.

అందరికి తెలుసు అంబేత్కర్ కేంద్రంలో శ్రామికమంత్రి చేశాడు; న్యాయ శాఖామాత్యుడై, భారతదేశమను యిండియాకు నూతన రిపబ్లికన్ రాజ్యాంగ నిర్మాతగా, నిర్మాతల్లో ఒకడుగా హిందూసంఘ ధర్మనిర్వేతల్లో ప్రథముడుగా రూపొంది "అవరమనువు" అన్న బిరుదునుగూడా పొందినాడు. అసలు ఈ బెడదంతా లేకుండా భారతీయు లందరకు సివిల్ కోడ్ నొకదాని ప్రతిపాదించిన మేలు కలుగ గలదన్న ఆదర్శ సూచనను గూడా చేశాడు. కార్మిక మంత్రిగా "భూ కాలనీ విధానాల" ప్రణాళికలను తయారుచేసి వివిధ రాష్ట్రాలలోవున్న సాగు కాదగిన భూమిని పల్లీయులైన షెడ్యూల్ జాతులకు నిచ్చుటకై కృషి ప్రారంభించాడు.

అంబేత్కర్ ప్రతిభ యిటతోటితో ఆగినదికాదు. ప్రాయికంగా డాక్టర్ అంబేత్కర్ హేతువాది. ఆదృష్టితో హైందవ, పురాణ, ఇతిహాస, స్మృతి కృతులను పరిశీలనతో పరికించి, వాటిలోని సాంఘిక, వ్యత్యాస, రూపాన్ని అవగాహన చేసుకొని, మానవుని వ్యక్తిగా, సమిష్టి జీవిగా సమాన ప్రతి పత్తులతో మనుగడ జరుగనివ్వవని గ్రహించి, అన్యాయతా వ్యవస్థల నిర్మూలనకు ప్రయత్నము సాగించి, వుద్యమాలు కట్టి, దేశ వ్యాప్తంగా నిగడించి, తానొక తిరుగుబాటు దారుగా, నై హిలిస్టుగా. వుద్యమ నేతగా, విప్లవకారుడుగా తయారై తత్వ పరిజ్ఞానం కలిగి ప్రత్యామ్నాయ మార్గాన్వేషణ చేయగనిగి కృషి బహు ముఖరీతుల్లో ప్రారంభించి, అనుమానాస్పదమైన పరిస్థితుల్లో 1956 ఏప్రియల్ 14 తారీఖున మరణించాడు.

అంబేత్కర్ తిరుగుబాటు భావ రంగంలో, సాంఘిక రంగంలో, రాజకీయ రంగంలో కుదురుకుంది. భావ రంగంలో, ఆయన అనుయాయుల్లో చైతన్యాన్ని కలిగించే దాకన్నా, వ్యతిరేకులకు నచ్చ చెప్పడానికి, బెదిరించటానికి వినియోగింప బడింది అందువల్ల, దాని ప్రభావం షెడ్యూల్లు జాతులపైన తగల వలసినంత ప్రగాఢంగా తగలలేదు. కాని, యిండియా మొత్తంమీద అన్ని మూలలవారి వుద్యమాన్ని అందుకొన్న సునిశిత కార్యక్రమాన్ని సంపాదించాడు; కొన్ని ప్రాంతల జనంలో యెంతో ప్రగాఢతను పొందారు. సాంఘిక రంగంలో న్యూనతాభావాన్ని పోగొట్టటానికి, సమతాభావాన్ని తేవటానికి యెంతగానో సాగినకృషి, కొంతకుకొంత మాత్రమే ఫలింప ప్రారంభించింది: మూటిగా ప్రతిఫలాన్ని యిచ్చినదాని కన్నా, గాంధీద్వారా 'హరిజనోద్యమానికి' నాందిగా, ప్రధాన ప్రబోధసత్తాగా పనిచేసింది. రాజకీయంగా యీ వుద్యమ ప్రాధాన్యత చాల ముఖ్యం: విశేషవంతం గూడా. అంబేత్కర్ రాజకీయాల వల్లే షెడ్యూల్లు జాతులకు ప్రత్యేక వసతులుగాని, సావకాశాలు గాని, ప్రధానంగా అబ్బినై. గాంధీజీ ఆమరణదీక్ష పూనింది, అంబేత్కర్ కోరిన్నిహక్కులు హరిజనులకు రాకుండా వుండేదానికే, ఆ పని చేయించింది అంబేత్కర్, రాజకీయంగా షెడ్యూల్లు జాతులను ఒక ప్రత్యేక శక్తిగా చేసింది అంబేత్కర్.

రచయితగా అంబేత్కర్ 'పాకిస్తాన్', "గాంధీ – కాం గెస్ అస్పృశ్యులకేమి చేశారు?" "కుల నిర్మూలనం" "అస్పృశ్యులెవ్వరు?" "శూద్రులెవరు?" మొదలైన ప్రశస్త గ్రంథాన్ని వ్రాశారు. మంచి రచన; పటుతర భావసరళి.

చివరలో హిందూగా మరణించ యివ్వగించక 'బౌద్ధుడుగా'మారాడు. లక్షలాది జనాన్ని మార్చాడు, యింకా వుంటేనో?

అంబేత్కర్ చిత్రజీవి. తిరిగి జనాన్ని సమీకరింపలేక 'పోయాడు. అయినా అది సాధ్యమయే పనికాదు, సన్నకారు జనాల సమీకరణ తేలికకాదు; రాజకీయాలలో వొడుదుడుకులు లేవని కాదు. కాని, భారతదేశంలోని నాటి నేటి ప్రతిభావంతులలో ఆయన వొకడు,

చదువుల కేంద్రంగా, సాంఘిక సంస్కరణకు ఆటపట్టుగా, ప్రతిభకువునికిగా మనిన మనిషి ఆయన సాహిత్యవ్యాప్తి, భావప్రచారం, వారి సాంఘిక సంస్కరణా శక్తి మనకెంతగానో. అవసరం. హేతుబద్ధ వివేచనాయుతప్రచారం అవసరం. డా॥ అంబేత్కర్ దేశీయ వైతాళికుడు."

---

* పెండ్లిలో నక్షత్రాల పెత్తనం, గోళాల యజమాయిషి, చంద్ర సూర్యాదుల నిమిత్తం ఏమీ లేదు. పంచాంగనియత బుద్ధులమైనన్నినాళ్ళూ యీ సాంఘిక వృత్తంలో శాస్త్రదాస్యయుగం ఖరుగుతున్నట్లే యెంచాలి. — అవుల

బాబూ రాజేంద్ర ప్రసాద్

మొదటి రాష్ట్రపతి, చివరి గాంధేయుడు రాజెన్ బాబు మరణించారు. భార్యా వియోగం నాటినుండి మరీ దెబ్బతిన్నారు. చాంపరాన్ వుద్యమం నాటినుండి ఆయన జాతీయ నాయకుల కోవలో మనినవారు. ఆయనలో నిరాడంబరత, పనిలో దీక్షావరత, వుద్యమంలో బిగువు, ఆదర్శంపట్ల అచంచలత గోచరి స్తవి.

హిందీ ప్రచారసంఘ అధ్యక్షులుగా వుండి, హిందీ రానివారు కోరనిదే హిందీని రాష్ట్రభాషగా చేయరాదని చెప్పగల సౌజన్యవంతుడు. రాజ్యాంగ నిర్మాణ సంఘాధ్యక్షులుగా వుండి, శాసన సభ్యులకు మనం 'విద్యా ప్రమాణాన్ని' పెట్టకపోవటం శోచనీయమని చెప్పిన ప్రజాహితుడు.

ఎమ్. ఎన్. రాయ్ రామఘర్ కాంగ్రెసు అధ్యక్ష స్థానానికి మౌలానా ఆజాద్‌తో పోటీ చేసిన తర్వాత, రాయ్‌కి రామఘర్ కాంగ్రెసులో నాయకుల డేరాల్లో చోటివ్వకపోతే, తానువచ్చి యిచ్చి, ఆహ్వాన సంఘానికి మర్యాద నేర్పిన హితుడు. ఆ కాంగ్రెసులోనే, దేశానికి రెండే మార్గాలున్నవి - ఒకటి గాంధేయ మార్గం, రెండవది ఎమ్. ఎన్. రాయ్ మార్గం అన్న విశిష్టత చాటగల రాజకీయ నేర్పరి.

రాయ్‌కి జబ్బుచేసినా, ఎల్లెన్ హత్యచేసినా తన బాధను వ్యక్తంచేసి, సాయపడ వుంకించిన దొడ్డ హృదయుడు.

పదవీకాలంలో ప్రధానికి, అధ్యక్షునికి మధ్య జరిగిన సందర్భాల దృష్ట్యా, వారివారి అధికారాల విధులను పునఃపరిశీలన చేయాలన్న నేర్పరి. వివాదాలకు రాకుండా - అది సహకార వ్యవసాయ సమస్య కానివ్వండి, ఆహార ధాన్యాలలో ప్రభుత్వం వ్యాపారం చేయలన్నా - దోకుడు విధానల పట్ల అసమ్మతి తెలిపిన వాడు.

పదవినుండి విరమించిన తర్వాత చైనాదాడి రాగా, టిబెట్ స్వాతంత్ర్యంపట్ల మన సానుభూతిని తెల్పి, పార్టీ ప్రభుత్వంకాక, "యుద్ధప్రభుత్వం" యితరులను గూడా చేర్చి పెట్టాలని సూచించి పార్టీరహిత భావుకతను చూపినమనిషి.

కాంగ్రెసులో చేరక ముందే వుద్యమాలు నడిపి. కాంగ్రెసుకు అపారసేవ చేసి, కాంగ్రెసులో లేకుండగనే దేశ సేవ సాగిస్తూ మరణించాడు. అక్షరాలా గాంధేయుడు కాంగ్రెసులో కిష్ట సమయాల్లో అధ్యక్షుడు, రాజ్యాంగసభకు అధ్యక్షులు. శాసన కర్తలకు అర్హతలు నిర్ణయించక పోవడం శోచనీయమన్నాడు. అధ్యక్షుని అధికారాల నిర్వచన ఆవశ్యకమని ప్రధానిచేసే దుడుకుపాలన పట్ల నిరసన తెలిపాడు. కట్టు తప్పని స్వాతంత్ర్య గరిమ చూపాడు. సరసుడు. హృదయం కలవాడు. మానవుడుగా యితరుల యీతి బాధల్ని చూడగలిగినవాడు. రాజెన్‌బాబు వ్యక్తులలో మంచి తనానికి మహోత్కృష్టవ్యక్తి.

నెహ్రూ మరణం

— ఒక శకాంతం

నెహ్రూ మరణంతో ఒక కోవ కూలి పోయింది. ఒకతరం ముగిసిపోయింది. ఒక శకం అంతమైంది.

ఏదిదేండ్లుగా నిర్విరామ కృషిచేసి, రాజకీయ రంగంలో దోబూచులాడుతూ, దొంతర్లు దొంతర్లుగా తిరిగి, పెనవేసుకుపోయినా జవహర్ లాల్ యికలేడు. జాతీయ జీవితంలో పెద్ద అగాథం యేర్పడింది. పదునేడు యేండ్లుగా ప్రభుత్వాన్ని నిర్వహించి, నడిపి, నిమ్మోన్నతాలు చూచి, చూపిన ప్రభుత్వనేత గతించాడు. దేశం జేగురు మంది, కాంగ్రెసు పార్టీ పునర్వివాహపు సావకాశంలేని వైధవ్యాన్ని పొందింది.

నెహ్రూ ప్రచారకుడు, నెహ్రూ రచయిత, నెహ్రూ నిర్మాత. నెహ్రూ నాయకుడు. నెహ్రూ సున్నితతత్వంగల సముదార హృదయుడు. నెహ్రూ పార్టీనేత. నెహ్రూ అధికార సమేతుడు. నెహ్రూ ధీరోదాత్తుడు. అట్టి నెహ్రూ యికలేడు.

జాతీయ రంగంలోకి అంతర్జాతీయాల్ని. అంతర్జాతీయ రంగంలోకి జాతీయ తను సమ్మిశ్రం చేసినవాడు నెహ్రూ. ప్రాంతీయతను వదలకుండా, విశ్వాన్వేషణ వీధకుండా, రెంటికీ ముళ్ళవేసి, ఆ ముడి విప్పని రాజనీతిజ్ఞుడు.

ప్రాక్ పశ్చిమాల వింత కలయికగా తనను తానే ఆభి వర్ణించుకున్నాడు. 'నెహ్రూ మంచి కవి, యోక్తరు' అన్నాడు ఎం. ఎన్. రాయ్. పెద్ద వారింటి బిడ్డ, కలవారి కుమారుడు, లేక లేక పుట్టిన సుతుడు. గారాబంతో పెరిగినా. కిట్టుదిట్టంతో, యింగ్లీషు ఆయాల చల్ల, యింగ్లీషు ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చాడు. ఆయన మంచి యింగ్లీషుకు కారణం ఈ ప్రాథమిక అంకురార్పణయే.

లిబరల్ వారసత్వాలు యింగ్లండులో బలీయంగా వుండి, యూరప్‌నుండి సోషలిసు భావ పరంపరలు అశేషంగా దిగుమతులు జరిగే రోజులో యింగండులో చదువుకున్నాడు. ఆ రెండు వారసత్వాలు ఆయనలో రక్తనాళ సంబంధాన్ని కలిగి వున్నవి. చివరి ఘడియవరకు ఆయనలో మేలు కలయిక కలిగి వున్నవి. ఆయనలో ద్విత్వం కనకబడటానికి కిదే కారణం, ఆయనలో యిద్దరు మనుష్యులున్నట్టు కనబడటానికిదే మూలం. ప్రజాస్వామ్యాన్ని వీడలేక, సోషలిస్టు రాజ్య విధానాలను వదలలేక, రెంటినీ కలిపాలన్న తాపత్రం దీనినుండే పెరిగి వచ్చింది. దాని రూపమే, 'ప్రజస్వామ్య సోషలిజం'. ఆయన చివరికాలపు నినాదం అదే : ఆయన యవ్వనం ధీంతో ప్రారంభమో, ఆయన అంతంగూడా దానితోనే అభ్యుదితమైంది.

1914 ప్రాంతంనుండి కాంగ్రెసుసంస్థలో, వుద్యమంలా నెహ్రూ పాల్గొంటూ వచ్చారు జనాల్లోకి వెళ్ళి విశేషంగా ప్రచారం చేశాడు. ఆయన చూచినంతమంది, ఆయన మాట్లాడినంత మందితో. బహుశ: యెప్రపంచ నాయకుడు మాట్లాడి వుండక పోవచ్చు. అందువల్ల, ప్రజల ఆక్రందన ఆయన హృదిలో ప్రతిధ్వనించటం అరుదు. దీనాలాపాలు ఆయన్ని బాగా రగిలిస్తే, ప్రజాభిరుచుల జాగృతి ఆయనలో భాగంగా వుండిపోయింది.

1914 మండి 1947 వరకు కాంగ్రెసుకు గాని, దేశానికిగాని ఆయన చేసిన సేవ మూడు రకాలు. స్వరాజ సంపాదనావశ్యకతను గూర్చి ప్రజల్ని వుద్వేగ పరచటం ప్రధానం. క్రాంగెసును ప్రజలసంస్థగా చేయటానికి కృషి చేయడం. అది మొదటది. రెండోది క్రాంగెసులో అంతర్జాతీయ సమస్యా పరిష్కారమార్గ చర్చలను ప్రవేశ పెట్టి, లండనులో ప్రచారపు ఆఫీసును పెట్టి. కాంగ్రెసుకు అంతర్జాతీయ రంగంలోని వివిధ సమస్యలతో. వ్యక్తులతో; వుద్యమాలతో దేశాలతో సంబంధ బాంధవ్యాల్ని కలుగు జేయడం. తద్వారా, తాను జాతీయవాదులలోని యేకైక అంతర్జాతీయుడుగా రూపొందడంటం మూడోది 1939లో యుద్ధ వైఖరిని నిర్ణయించే కర్తగా మారి, కాంగ్రెసు యుద్ధ వ్యతిరేకతకు వైతాళికుడు కావటం. అంతేకాక వామపక్ష పార్టీలైన సోషలిస్టు భావప్రచార సాధనాలకు మద్దత్తుదారు, ప్రచారకుడుగా తేలటం.

యింకా యెన్నో ఆయనచేసినా, యీ పైమూడున్నూ ముఖ్యమైన సన్నివేశాలు, ఆయన చేసిన ముఖ్య విషయాలు, సాధించిన ఘనకార్యాలు.

చైనాకు సహాయకంగా (చాంగ్‌కై షేక్ చైనాకు) డాక్టరు ఆటాల్ మెడికల్ దళాన్ని పంపాడు. స్పెయిన్‌లో ఫ్రాంకో ఫాసిస్టువర్గానికి వ్యతిరేకంగా ఒక యూనిట్‌ని పంపి, తాను వెళ్ళి, తన ఫాసిస్టు వ్యతిరేకతను, కమ్యూనిస్టు లోకంతో పాటు వ్యక్తంచేశాడు. కాని 1939లో హిట్లర్ మీద ఫాసిస్టు వ్యతిరేకతను వ్యక్తం చేయలేక పోయాడు 1940లో ఫాసిస్టు వ్యతిరేక దినోత్సవం చేయమని ఎం. ఎన్. రాయ్ ప్రకటిస్తే, తాను యు. పి. కాంగ్రెసు అధ్యక్షుడుగా రాయ్‌ని కాంగ్రెసు నుండి బహిష్కరించాడు. అప్పుడు కమ్యూనిస్టులోకం హిట్లర్‌తో ముద్దులాడుతుంది. 1945-46లో బ్రిటన్ మన అధికారాన్ని తమకిస్తామన్న దాకా, యుద్ధాన్ని వ్యతిరేకిస్తూనే వున్నాడు.

అయినా, జపాన్ బర్మాను ఆక్రమించిన రోజుల్లో, కాంగ్రెసు కార్యవర్గం జపాన్ పై న్యాయాన్ని మనం వ్యతికించవలసిన అవసరం లేదన్నప్పుడు, జవహర్‌లాల్ యెదురుతిరిగాడు. రాజాజీ కాంగ్రెసును వీడిపోయాడు.

యిలాంటివి యెన్నో సన్నివేశాలు కలవు. యివన్నీ నెహ్రూ వ్యక్తిత్వంలోని వ్యాఖ్యాతాల్ని రుజువు చేస్తవి. ఆయనలో యిద్దరు వ్యక్తులుంటారు. ఒకేసారి ఒకడు

'మంచి' మాట్లాడుతాడు: ఒకడు 'చెడు' మాట్లాడతాడు అసలాయన యేమి మాట్లాడేది మనకు తెలియదు, ఒకోసారి యేక కంఠంతోనే మాట్లాడుతాడు. ద్విత్వంగల యేకత్వ స్ఫూర్తిగలవ్యక్తి. మంచి చెడ్డల మేలికలయిక.

1947 నుండి 1960 వరకూ నెహ్రూ వుచ్ఛదశ, ప్రధానిగా, వచ్చిన అవరోధాలను అదుకోని ప్రతి ఒక ముఖ్యనాయకుని మరణానంతరం ఆయన బలం పెరిగి, ఆయన విశ్వరూపం దాల్చినట్లు గోరాడినాడు - ఆ మరణించిన వ్యక్తి గాంధిజీ గాని, మరెవ్వరు గాని, నెహ్రూలోవున్న శక్తులలో అదొకటి.

అంతర్జాతీయంగా నెహ్రూ ఆకాంక్షలు జాస్తి. అది కొరియా యుద్ధమైనా, సూయాజ్ కాల్వ వుదంతమైనా, అణ్వస్త్రనిషేధ సభలైనా, క్యూబా గొడవలైనా లావోస్ సమస్యయైనా తనుగబుక్కున మాట్లాడుతాడు, ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తాడు. హంగరీదురంతమైనా పాక్ నాన్ కాల్వులు, బెర్లిన్‌లో కార్మికుల మీద టాంకులను తోలినా ఆయన తొందరపడి ప్రకటన చేయడు. ఆయన కమ్యూనిష్టు సోషలిస్టు, అందువల్ల వారి అలీన విధానంలో కొంచెం విలీనం వుంది; రష్యావైపు మొగ్గుఉంది.

1954లో అయన 'పంచశీల' పధకాన్ని చైనా వారితో కలసి సంతకం చేసి, దానిమీద నమ్మకాల్ని పెంచుకొని, అందరిచేతా ప్రకటనచ చేయించాడు. దానికి నాందిగా టిబెట్ స్వాతంత్ర్యాన్ని హరించే చైనా ప్రయత్నాల్లో నెహ్రూ ప్రమత్తతతో మెలిగాడు; ఒకరకంగా పరోక్ష న్యాయంతో ఆ చైనీయుల వుద్యమాన్ని అంగీకరించాడు.

తాను ఆయా సూత్రాల్ని కాశ్మీరుకు అన్వయించటంలో వెనుకాడినాడు. ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గూడా రాజకీయపు చెత్తగడ్డలో పైరణ చేయలేదు.

ఇట్టివి మినహాయిస్తే, అంతర్జాతీయంగా ఆతనివాణి శ్రేయోరాజ్య, ప్రజాస్వామ్యవాణి, శాంతికామకుడుగా నెహ్రూ కృషి ప్రశంసార్హమైనది.

మిలటరీ కూటాల్ని గర్హించాడు. పశ్చిమ రాజ్యాల వాటి మీదనున్న దూకుడు కమ్యూనిష్టు వంగడంలో వాటిమీదలేదు, వలసరాజ్య విధానాల మీదగూడా దాడి చేశాడు. కొని, కొత్త వలసరాజ్యాల జోలికి పోలేదు.

నెహ్రూకంటే మన దేశీయ విధానాల అవసరత మీద అంతర్జాతీయ విధానాలు రూపొందక, అంతర్జాతీయ విధానాల మీద దేశీయవిధానాలు రూపొందినవి

మిగ్ విమానాలగోల ఎ. ఓ. ఏ. రేడియో వుదంతాలు వారి నడువడులకు విధానాలు కాని, తన విధానాలను తాను 1962 నుండి ఆడిన పాకిస్తాన్‌గూడా త్రిప్పి చైనాతో ఆట సాగించేసరికి దుడుకువడ్డాడు. వారిని ఉపాలాంభించాడు, అది స్వతంత్రదేశమని మరచాడు. మన విధానాలలోని ద్వంద్వత్వం యిదే ద్వంద్వత్వ విధానాల్లో నీతికి చిక్కులు బెట్టే గుణం వుంటుంది.

ఎన్ని చేసినా, అంతర్జాతీయ రంగంలో, మనదేశం పెద్దదిగనక, మనం కమ్యూనిస్టు విస్తరణ కూడని కేంద్రంలో వున్నాము గనుక, మన నెహ్రూ పెద్ద వాడుక గనక, యిండియాకు విశిష్టస్థానంవుంది. నెహ్రూ వ్యక్తిత్వంలోని ప్రభావాల ప్రత్యేకత లేకపోలేదు.

దేశం వ్యవసాయదేశం. దాన్ని పారిశ్రామిక దేశంగావడిగా చేయాలన్న తొందరకొద్దీ, ప్రణాళికల జోరు సాగించారు. అది రష్యాపూర్వంలో నడుస్తుంది. అవసరమైన చిన్నవాటిని మరచి, తరువాత యెప్పుడో చేసుకోవలసినవాటిని ముందుకు నెట్టి. విధానాల వత్తిడి చేస్తూ వచ్చారు.

ప్రణాళికల్లో వారికి ప్రగాఢ నమ్మకంవుంది. అర్థికరంగంలో రాజ్యమేక్రమేణా అన్నీ చేయాలన్నా దృఢ సంకల్పం వారిది. అది భూమిగాని, వాణిజ్యం గాని, రవాణాలుగాని, గనులుగాని, బ్యాంకులు గాని, ఇన్యూరెన్సుగాని – మరేరంగం గానీ అయినా – ఆ మేరకు ఆయన పక్కా కమ్యూనిస్టు. ఆర్థిక అధికార కేంద్రీకరణకు తోడు. రాజకీయాధికారాన్ని కేంద్రీకరించాడు. ఆయా విశేష వ్యక్తిత్వం దానికి దోహదకారియైనది. పంచాయితీ వికేంద్రీకరణ చేస్తూవచ్చాడు.

అది మహా తర ప్రణాళిక. లోపాలుండవచ్చు. ఆ కార్యక్రమం బాగాచేస్తే, ప్రజాస్వామ్య పునాదులు పడగలవు. నెహ్రూ శాశ్వతంగా ప్రజాస్వామ్యవాది.

నెహ్రూ సమకాలికులు వుద్దండులున్నారు. గాంధి, టాగూరు, రాయ్, బోసు, రాజాజీ వీరి నివరాక్కరు, పటేల్ కొందరికి నమస్కారాలు పెట్టి కొందరిని ప్రక్కకు నెట్టి, కొందరిని వారిని వారిని చేసుకొనమిచ్చి, తన మార్గాన్ని తాను మరువకుండా, చివరకు తన పదాన్నే తాను వెళ్ళుతూ వచ్చిన నైపుణ్యం నెహ్రూకు కలదు. అధికార రాజకీయాల అంచుల్ని మలచటం ఆయనకు బాగా తెలుసు మనిషిలోని చదువు, విశేష సటస్కారం, సున్నితత్వం, పూలగుణం – యివన్నీ కలిపి జాగ్రత్తగా వాడుకునేవాడు పదేళ్ళకు ముందుగా అనుకోగలడు; అనుకున్న దానికి అంచనాలు వేస్తూ ఆగగలడు

నెహ్రూతోని యిండియాకు అంతర్జాతీయంగా యెంత స్థానం కలుగుతుందనే ప్రశ్న పదేపదే వేస్తున్నారు. స్థానం తగ్గుతుంది. కాని బలాన్ని పొందవచ్చు.

నెహ్రూతోని యిండియాలోకు విగ్రహాలు యెట్లా వుంటె అనే ప్రశ్న వేస్తున్నారు. రాష్ట్రాలకు బలం హెచ్చి. కేంద్రానికి ఆమేరకుతగ్గి, ప్రజాస్వామ్య పునాదులు పెరగవచ్చు.

కాని కొన్నివిధానాలను తిరిగి మలచవలసి వుంటుంది. దేశం ఆయినిమించి ప్లాను చేయగాదు. భారీ తనాలు తగించి పునాదుల పటిష్ట కార్యక్రమం చేయవచ్చు

నెహ్రూ గొప్పవాడు. గొప్పవాళ్ళ నడకలువేరు. గొప్పను మంచితో కలవటం నేర్చుకొన్న మనకు భయం లేని భావితత్వంలో నమ్మకంవుంది. మన భవితవ్యాన్ని మనం దిద్దుకోగలం.

లాల్ బహదూర్ శాస్త్రి

తాను ప్రధాని అయినప్పుడు - నెహూర్రి తర్వాత యితడు నిర్వహింపగలడా అన్న సందేహాదోల సాగింది. లాల్‌బహదూర్ వచ్చేనాటికి దేశం సమస్యావృతంగా వుంది.

దక్షిణాదిన, ఉత్తరాదిన హిందీ భాషా సమస్య ఒకటి, సిలోన్‌లోని మన పౌరుల విషయం మరొకటి, బర్మాలో మన పౌరుల గోల యింకొకటి, నాగాభూమి వివాదం మరొకటి, పంజాబ్‌సుబా బేరం ఒకటి, చైనా రవంధూరి, పాక్ నాయకుల చేష్టలు, కాంగ్రెసులో కలకలలు, దేశ నమైక్యతవట్ల ఆందోళనలు - యీవన్నీ సమస్యలే.

లాల్‌బహదూర్ యివన్నీ పరిష్కరించలేదు. కాని, సమస్యలపట్ల నేలలిడిచి సాము చేయనన్న దృక్పథం తెచ్చాడు. పరిష్కారానికి ప్రయత్నించి, నిర్మాణాత్మక దృక్పథంతో సమస్యలు మరీ చిక్కుపడకుండా, రాటీల ధోరణికి నెట్టాడు.

అంతలో పాకిస్తాన్ యుద్ధయత్నం వచ్చింది. దానిలో సైన్యానికి స్వేచ్ఛ నిచ్చి, తాను ధృఢంగా నిర్ణయాల్నిచేసి, దేశంలో గోరాడే జాతీయవాద జంఝులకు నీరాజనాన్ని అర్పించి, ఆరేగిన జాతీయోద్రేక జ్వాలల్లో యెంతో ప్రముఖుడుగా చిత్రింపబడ్డాడు. అది వాంఛనీయ పరిణామం కాకపోయినా, తప్పక వచ్చినదాని. దాన్ని ఆపగలసత్తా, మరొక రూపంలోకి మార్చగల బలం ఆయనకు లేకపోవచ్చు.

కాని, శాంతి మార్గాంతరం అని ఆయన అంగీకరించటం ముదావహం - టాష్కంద్ రాజీ ఆయన నిజాయితీకి, శాంతికాముకత్వానికి ప్రత్యక్ష ప్రమాణం. అది ఆయన చివరిచర్య కావటం, ఆయన అంతాన్ని మహాప్రస్థానంగా చేసింది

శాస్త్రి సామాన్యుడు. నేలమీద నడవటం మొదలు పెట్టాడు. అంతకుముందు మేఘాల్లో గోరాడే విధానాలు నేలకు దిగిరా మొదలు పెట్టినయ్. వచ్చినదాన్ని వచ్చినట్లు నలుగుర్నీ సంప్రదించి, ప్రజాస్వామ్యపు నాడుల్ని పెంచేరీతిలో శాస్త్రిజీ వ్యవహరించాడు; వ్యవహరింపక తప్పదుగూడా! నెహూర్రి అంతటి పెద్దవాడు కాదు గనుక, నియంతగా వారమాదిరిగా వుండ వీలులేదు అని గ్రహించి, వ్యవహరించాడు. లాల్‌బహదూర్ నెహూర్రికపు మార్క్సిస్టు సోషలిస్టు కాడు. ఆయన గాంధీయ సోషలిస్టు. అందుకే 'జైకిస్సాన్' నినాదాన్ని యివ్వక తప్పింది కాదు. 'కిస్సాన్' మన ప్రణాళికల్లో ప్రధాన పాత్ర వహించాలని శాస్త్రి భావం. లేక, ఆహార సమస్య పరిష్కారం కాదు గదా!

లాల్‌బహదూర్ నెహ్రూ బాటలో గాటిలోబడి కొంత పయనించాడు. అమెరికా పట్ల యేదో అనిర్వచనీయమైన వ్యతిరేకం ఆయనలో వుంది. వియత్నాం విషయంలో వారి ప్రకటనలు నెహ్రూచ్ఛాయలే; కెయిరోలో, అలీనరాజ్యాల సభలు జరిగినప్పుడు కాంగో ప్రధానికి జరిగిన అగౌరవాన్ని హర్షించటంలో నెహ్రూచ్ఛాయలేవు నే. కాని, అలీనం మతం కాదు. అదొక భగవద్గీత కాదని గుర్తించటం చివరలో కొన బడసాగింది. అయితే, అలీనాన్ని మీరలేకపోయాడు. ఆగ్నేయాసియా మూలల మిత్రరాజ్యమండలి కావాలన్న బాధ వున్నా, దాన్ని విధానంగా చేయలేకపోయాడు.

శాస్త్రి, నెహ్రూ పాలించినన్ని సంవత్సరాలను, నెలలుగా పాలించుకన్నాడు.

నిరాడంబరతకు, విగర్వభావుకతకు. శక్షణ నిర్ణయ సత్తాకు నవపాయిపెట్టవి రీతికి, పొడుదుడుకులేని పాలనకు దారాలు వేస్తున్నాడు; పునాదులు పెట్టుతున్నాడు

యింతలో మరణం వచ్చింది. యిది అకాల మరణం. దానిపట్ల మా సానుభూతిని వెలార్చుతూ, వారి కుటుంబానికి మా సంతాపాన్ని అందజేస్తున్నాము.

లాల్‌బహదూర్ మార్గాలు ప్రారంభం కాకముందే ముగియటం అందరికీ బాధాకరం.

---

* యుద్ధంరాగానే, 'సత్యం, ముందు మరణిస్తుంది. తర్వాత వ్యక్తి స్వేచ్ఛవమ్మ చేయబడుతుంది. ప్రభుత్వవాక్యం, జనవాక్యం వ్యక్తివాక్యం అంటూ మామూలు రోజుల్లో వుంటవి. యుద్ధంరాకతో ప్రభుత్వవాక్యం తప్ప తతిమ్మావి రెండూ హరింపబడతై.

—ఆవుల

* యిండియాలో ఆర్థిక నెమ్మల పాలనకు అవసరం యేమిటి? మామూలు కాసనాలేచాలు, సాంఘిక దుష్టశక్తులనుండి కాపాడాలంటే; రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాన్ని 'ఆచరణలో లేకుండా చేశారు'

—ఆవుల

* రాజ్యాంగం ప్రతిసవరణ వ్యక్తికిగల యేదోవొక హక్కును హరించటమో; లేక స్వీకరించటమో జరుగుతూంది—అది స్వంత ఆస్తిల విషయంగాదీ వ్యక్తి హక్కుల సంగతిగానీ.

—అవుల

* భావాలప్రచారం, వొరపిడి జరగనివ్వండి, భవయభావం నెగ్గుతుంది.

—ఆవుల

చర్చిల్ శకం

చర్చిల్ మరణించాడు. ఒక శకం గతించింది. 64 సంవత్సరాల పాటు పార్లమెంటు సభ్యుడుగా వున్నాడు. యెన్నోసార్లు మంత్రిగా వున్నాడు. ద్వితీయ సంగ్రామంలో హాలెండు, బెల్జియం పతనావస్థలో వుండగా ప్రధాని అయినాడు తిరిగి 1951లో ప్రధాని అయ్యాడు. 1953 సాహితీవేత్తగా నోబెల్ బహుమానం పొందాడు. చర్చిల్ సర్వతోముఖప్రజ్ఞాశాలి.

సాహితీపరులో సాహితీవేత్త. రాజనీతి ధురీణులో రాజనీతిజ్ఞుడు. మిలిటరీ వ్యూహవేత్తల్లో వేత్త, రసజ్ఞుడు. చిత్రకారుడు, అంతవరకే అయితే విశేషం యేమీ లేదు. ఫాసిజానికి యెదురై, బ్రిటన్ స్వాతంత్ర్యాన్ని నిలిపిన ధీరోదాత్తుడు బ్రిటను స్వాతంత్ర్యంలో యూరప్ స్వాతంత్ర్య, స్వేచ్ఛల్ని నిలిపిన ఘనుడు యూరప్, యింగ్లండు స్వాతంత్ర్యాలతో పాటు ప్రపంచ స్వాతంత్ర్యాన్ని-ముఖ్యంగా రష్యా స్వాతంత్ర్యాన్ని-నిలిపినదిట. అతడు ద్వితీయ సంగ్రామంలో ప్రపంచ ప్రజాస్వామ్య పరిరక్షణ చేసినవాడు. మానవోత్తముడు. అతడు అస్తమించినా అతని దీప్తి అరనిది.

చర్చిల్ జీవితం అగాధం లాంటిది. వొడు దుఃఖకులు కలవు. రౌడీపోకిళ్ళు పోతూ గాలిగా తిరుగాడుతున్నాడని తండ్రి రాండాల్ఫ్ చర్చిల్, యితడు 'నాకడుపున చెడబుట్టాడు' అని తండ్రి వాపోయిన రోజులనుండి, తండ్రి 60వ వర్ధంతి రోజుననే తాను మరణించిన చర్చిల్, తండ్రి కన్నా యెంత గొప్పవాడో చూచి, చర్చిల్‌వల్లనే ఆయన తండ్రి పరిగణింప బడగలడన్నది గ్రహిస్తే. చరిత్రలో వొడు దుడుకులు బోధపడగలవు.

చర్చిల్ రాచరికాలవాది. ఒక రకంగా చర్చిల్ సామ్రాజ్య వాదికూడా! చర్చిల్ పెట్టుబడిదారీ విధానాల మనిషి. ఆ చర్చిల్‌తో మనకు పొత్తులేదు.

చర్చిల్ లాంఛనప్రాయ పార్లమెంటరీ ప్రజాస్వామ్యవాది. పార్లమెంటులో తన ప్రతిభను విస్తార జేసుకొన్న మనీషి. ప్రపంచంలోని వుదాత్త పార్లమెంటరీయులో ఒకడు.. బహుశః అంతకు మించిన చతురోక్తిగల పార్లమెంటేరియన్ లేడేమో! సిసెరో గొప్ప వక్తలంటారు. ట్రాట్స్కీ గొప్పవక్త మనకూ చాలా మంది వక్తలున్నారు. కాని, చర్చిల్ వక్తృత్వం అద్వితీయమైంది యింగ్లీషు భాషను చికిలీచేసి, నకిలీపెట్టి, కొత్త సమాసాల్ని నిర్మించి, కొత్త హొయళ్ళు చూపేవాడు యింగ్లీషు వక్తృత్వానికి ఆయన గరీయ సత్యాన్ని కల్పించాడు.

ఆయన మాటల పొంకం, భావాల సొరుకే గదా యింగ్లాండులో యేమీలేని రోజుల్లో యింగ్లండు వూపిరిని నిలిపినే. తానుప్రధాని అయిన ఘడియల్ని చేంబర్లేను దిగజారిపోయిన రోజుల్లో. హిట్లర్ కోపించి యింగ్లండును నుగ్గునుగ్గుగా బాంబులలో

పొడిచేసు యింగ్లండు మీదికి రవంధూళిచేసి, దేప్పుమాపో. మాపు రేపో యింగ్లండులో దిగి, ఒకే దీవిపొన్ని గుటకాయ స్వాహా చేస్తాడని లోకం విసుపోయిన రోజులు. గాంధీ, దయతో 'మీరు లొంగిపోండి' అని బ్రిటనులకు వుచితసలహాలిచ్చేరోజులు. దిన గండం, నూరు కాదు మానవ కోటికి కోటి యేళ్ళుగా వున్న రోజులు. చర్చిల్ ప్రధానియై 'నేను మీకేమివ్వగలను, —'శ్రమించటం. స్వేదం కార్చటం, నిర్విరామ కృషి చేయటం, రక్తం చిందించటం' తప్ప, అన్న ప్రసంగాన్ని యిచ్చాడు. ఆ ప్రసంగం యింగ్లాండును వుద్దీపనచేసి, ప్రాణంపోసి ప్రపంచాన్ని కాపాడింది. చర్చిల్ అదే మేధ. అదే ఆయస మనో స్థైర్యం. అదే చర్చిల్ చరిత్రకిచ్చిన మహోదాత్త సందేశం. అ చర్చిల్ని మనం మరువలేము

రాడికల్ పార్టీని,రాయ్‌ని, చర్చిల్‌ని కలిపి రోము రేడియో కారుకూతలుకూసే రోజులవి. మాటలతో, ధైర్యంతో చర్చిల్ యిచ్చిన రక్షణ, మానవకోటి రక్షణగా మారింది. హిట్లర్ పరాజయం, బెర్లిన్‌లో కాదు మాస్కోలో స్టాలిన్ గ్రేడ్‌లోకాదు. అది లండన్ సమరంలో, జయించినది చర్చిల్ వాణి: ప్రజాస్వామ్య బాణి.

చర్చిల్ విరామ సమయాల్లో చిత్రాలు వేస్తాడు. రంగుల కలపటం తెలుసు. అతడు రస హృదయుడు.

రచయితగా చర్చిల్, 'బాగా యింగ్లీషు వ్రాసే వారిలో ప్రపంచంలో మొదటి ఆరుగురిలో ఒకరిని' జాన్ గంథర్ అన్నమాట అక్షరాల నిజం, అతనిలో కవిత వుంది. కదలికవుంది రచనవుంది. రసంవుంది.పొంగువుంది.పొదుపువుంది. వాక్కును వశీకరం చేసుకొన్నవాడు అతవిదివశ్యవాక్కు.

ఐక్యజాతుల సమాఖ్య నిర్మాణం మీద ఆయన ముద్రవుంది. అట్లాంటిక్ ఛార్టరుతో రూజ్‌వెల్ట్‌ను, అమెరికాను యుద్ధానికి దగ్గరగా లాగినవాడు చర్చిల్, నాటో నిర్మాణంలో పాత్రకలవాడు మార్షల్ ప్లానును బలపరిచినవాడు 'యునైటెడ్ స్టేట్సు ఆఫ్ యూరప్' కావాలని కలలు కన్నవాడు కామన్ మార్కెట్‌ను బలపరచినవాడు.

మన విషయంలో మకురుమనిషి, సామ్రాజ్యాన్ని జార విడవటానికి కాదు, నేను అధ్యక్షత వహించేది' అన్నాడు. రాయ్ చెప్పినట్లు, 'తనకు తెలియదు, సామ్రాజ్యం ఆయన యుద్ధనీతి వల్లనే పోతుందని' ఆయనలో మెతకవుండి, రాజీపడితే, కాదనే బ్రిటిష్ పౌరుడులేడు. కాని ఆయన ఆమాట అనలేదు. అతడే చర్చిల్.

ఆయన మరణం నేటిదైనది. ఆయనకు నిజానికి మరణంలేదు. ప్రపంచం స్వేచ్ఛను పీల్చి గలగడం ఆయన భిక్షకూడా అని గ్రహిస్తేచాలు, ఆయన కృత కృత్యుడౌతాడు.

చర్చిల్ కుటుంబం వారికి మా సానుభూతి. ఆ పూర్ణుడికి మానివాళి.

రవీంద్రనాథ టాగూరు

టాగూరు ఉత్సవాలు దేశమంతటా ప్రభుత్వం చేసింది. దేశంలో ఉన్న 43 కోట్ల మందిలో ప్రతిఒక్కరు ఈసందర్భంలో టాగూరును గురించి మాట్లా డొచ్చు. కాదనటానికి వీల్లేదు. ఈ సంవత్సరంలో టాగూరు యజ్ఞపశువు. టాగూరు కృతజ్ఞత చూపటానికి సంవత్సర జాతర అవసరంలేదు. ఒక వారం చాలు. ఇది వరకు ప్రభుత్వం ఎద్దుని 2500 జయంతి జరిపినట్లుగా ఇదీ జరిపితే బాగుండేది. టాగూరును రాజకియాల్లోకి లాగుతున్నారు, బెంగాల్ రాజకీయాలకు, ఢిల్లీ పరిస్థితులకూ దగ్గర సంబంధం ఉన్నది. ఏదో విధంగా ప్రజలు టాగూరును చదివితే ఫరవాలేదు. అదే కావాలి. చదవకుండా మాట్లాడే దానికంటే కొంతైనా చదవటం మంచిది. అయితే ప్రభుత్వం పెద్ద పట్టణాలలో కళామందిరాలను టాగూరు పేరుతో నిర్మిస్తున్నది. ఆ పేరుతోనైనా కొంత ఉపయోగం జరుగుతున్నా ఈ ఖర్చు ప్రజలకు తెలియకుండా జరుగుతున్నది ఇక టాగూరు పరిశీలన చేద్దాం.

టాగూరు చక్కని వాతావరణంలో, పరిసరాల్లో పెరిగాడు. జమిందారీ కుటుంబం గనుక ఆర్థిక సౌకర్యాలు అమరి, 12 ఏళ్ళకే విదేశాలకు వెళ్ళి వచ్చాడు, అసక్తి ఉన్న విషయాల పై ప్రత్యేక ఉపాధ్యాయునితో చెప్పించుకొని, విజ్ఞానార్జన చేశాడు. కలకత్తాలో ఆయన చదివిన పాఠశాలలు కూడా చక్కనివి. మన ప్రాథమిక పాఠశాలల్లో, కొన్నిచోట్ల పందులుకూడా పడుకోవు. అలాంటి చోట్ల మన పిల్లలు కూర్చొని చదువుతున్నారంటే ఔచిత్య, చదువు ఏం అబ్బుతాయి?

టాగూరు చిన్నతనంనుండీ అనగా 12 సంవత్సరాల నుండీ కవిత్వం రచనారంభం గావించాడు విదేశాల్లో మిల్టన్ మొదలగు కవులు అలాచేశారు. సున్నితంగా పెరిగినవాడు టాగూరు. మనస్సువలె దేహం కూడా సున్నితమే. అదే కవిత్వంలోకి దొర్లింది. ఒకరన్నట్లుగా టాగూరు ఉపమానాల్లో కోటీశ్వరుడు. బృహత్తరంగా రచనలు చేశాడు. బెంగాల్ ప్రభుత్వం ఆయన రచనలన్నిటిని 14 సంపుటాలుగా ప్రచురిస్తున్నది.

1905 లో వంగ విభజన ఉద్యమం జరిగినప్పుడు, విద్యావిహీనుల గుంపులో చేరవద్దని టాగూరు విద్యార్థులకు సలహాయిచ్చాడు. జాతీయ వాదపు ఉద్రేకాలకు కొట్టుకుపోలేదు టాగూరు.

నోబెల్ బహుమానం రాకపూర్వం టాగూరు విషయం బెంగాల్‌లోనే సరిగా తెలియదు. అదివచ్చిన తర్వాత, ఉద్రేకంగా వీరారాధన చేశారు బెంగాలీయులు. గాంధీ రాజకీయాల్లోకి ప్రవేశింపక పూర్వమే భారతదేశాన్ని సాహిత్యంలో విదేశాలకు పరిచయం చేశాడు టాగూరు.

ముమ్మరంగా ఖద్దరు ఉద్యమం సాగుతున్న రోజుల్లో ఒకసారి ముతక గుడ్డల గాంధీ, సిల్కు దుస్తుల టాగూరు దగ్గరకు వెళ్ళి "మీరుకూడా ఖద్దరు ధరించి, నా ఉద్యమానికి అండ చేకూర్చకూడదా?" అంటే: "నన్ను కవిత్వ రచన మానుకో మంటారా?" అని టాగూరు ప్రశ్నించాడు: దానితో తిరిగి వెళ్ళాడు గాంధీ. అలా వ్యక్తుల కోసం తన ధోరణి మార్చుకునే వ్యక్తి కాదు టాగూరు.

సన్నివేశాల సృష్టిలో టాగూరు ప్రతిభావ్యుత్పన్నుడు ఒక కథలో బారిస్టరు చదువు చదివి, ఏదేశాల నుండి తిరిగి వచ్చి. అంతర్వర్ణ వివాహం చేసుకోటానికి సిద్ధపడి, ప్రేమించిన యువతి ప్రక్కన పెళ్ళి పీటలపై కూర్చొని తాళి కట్టబోతుండగా, తండ్రి వచ్చి చేయిబట్టి లాక్కెళ్ళగా మౌనంగా వెళ్ళిపోతాడు. హృదయానికి హత్తుకుపోయే యిలాంటి సన్నివేశాలు టాగూరు నవలల్లో కథల్లో అనేకం కన్పిస్తాయి.

ఇక నోబెల్ బహుమానం వచ్చిన "గీతాంజలి" గురించి వ్యక్తిగతంగా నాకు అది నచ్చలేదు ఈ విధమైన రచనల్ని మిస్టిసిజం అంటారు అంటే పురుషుడు. అరవిందుని ప్రభావం ఇలాంటిదే. వ్యక్తి అధ్యాత్మికంగా సంపూర్ణత్వానికి టాగూరు ప్రయత్నించి ఈ పురుషుడులోకి దించాడు.

టాగూరు అనేక దేశాలు సర్యటించి, ఉపన్యాసాలు చేశాడు. చివరిదశలో వ్యక్తిత్వాన్ని సేచ్ఛను గురించాడు తన సుదీర్ఘ జీవితంలో చివరకు ఏదో అసంతృప్తి మిగిలి ఉన్నట్లు ఆయన చివరి వ్యాసాల్లో స్పష్టం అవుతుంది. చివరి దశలో ఒక సమావేశానికి సందేశం పంపుతూ-రష్యా అభివృద్ధిని శ్లాఘించి, స్వేచ్ఛద్వారా అభివృద్ధి సాధించాలని కోరాడు. అయితే విడుదల వలన నియంతృత్వ ధోరణివైపు కూడా కొంత మొగ్గు చూపకపోలేదు. వ్యక్తికీ, జాతికీ, పోరాటం వచ్చినప్పుడు వ్యక్తినే గుర్తిస్తానన్నాడు టాగూరు. ఆయన జపాన్ ఉపన్యాసాలు ఈ ధోరణిలోనే నడిచినాయి.

ఆంధ్ర దేశంపై శరత్ అంతగా టాగూరు ప్రభావం లేదు. అసలు సరైన అనువాదమే లేదు. ఇకనైనా వస్తాయని ఆశించవచ్చా? దేశీయ భాషల్లో టాగూరు ప్రభావం స్వల్పం ఆలోటు తీరాలి. తీర్చాలి జాతరగాకాక టాగూరును సరిగా అర్థం జేసికో ప్రయత్నించాలి

---

* మేఘాలు ఆవరిస్తే, వరం పడుతుందని భ్రాంతి పడతాము. నాయకులు ఘీంకారాలు చేస్తుంటే, మత్తేభనృత్యం జరుగుతుందని భావిస్తాము. అవి తెల్లమేఘాలే అయి, వీరు వినాయకులే అయితే మన అంచనాలు తప్పటం జరుగుతుంది.

—ఆవుల

కవిబ్రహ్మ ఏటుకూరి

ఏటుకూరి ఆంధ్ర సాహిత్యలోకానికి చిరపరిచితులు. ఆంధ్ర ప్రజల ఆదరాభిమానములను పొందినవారు. ఇరవై సంవత్సరాలు తెలుగు సాహిత్య మాగాణుల్లో విహరిస్తూ, "కట్టుతప్పని స్వాతంత్ర్య గరిమజూపి" తెలుగు భాషకు కొత్తరికాన్ని తెచ్చిపెట్టిన విర్భయ పలనాటికవి.

నరసయ్య విశిష్టకవి. భాషాపాండిత్యం, కవితాహృదయం సమపాళ్ళుగా పొదుపు చూపిన పండితకవి, కవిపండితుడు, "భావముమించు శైలియును, భాసుర శైలినిమించు భావము" కలిగినవాడు. అతనొక కావ్యతపస్వి చేతికివచ్చినదల్లా ప్రాయక, ఒక నియమం. ఒక భావం, ఒకప్రణాళిక కలిగినవాడు. ఒక్కొక్క కృతిని ఒక్కొక్కరీతికి నిగళసూత్రంగా చిత్రించి, వెలార్చినాడు.

సుద్దులతో సాహిత్యంలో అడుగుపెట్టి "నీతి మంజరి" రచించి' రైతు గాథల్లో శ్రావ్యకవితాగాన ప్రవంతులనుంచి "క్షేత్రలక్ష్మి"ని నిగదించి, ప్రేమమయ జీవితాన్ని ఆకాంక్షించి "ప్రేమాలోకం" నిలకడగా నిగ్గుదేరిన తెనుగునుడికారంతో నింపివేసి, కథలో పాత్రల్లో, కవిత్వంలో అందెవేయించి, "మగువ మాంచాల" "నాయకురాలు" "రుద్రమ" లను స్త్రీత్వప్రాతినిధ్య ప్రతిభా విభాసినులనుగా యేర్చి, కూర్చి తెలుగు తల్లుల మగటిమచూపాడు.

సంస్కృతంలో నరసయ్య పరుసలుగా పరవళ్ళు త్రొక్కే రీతిలో రచన చేయగలిగిన సత్తాను చూపాడు.

కవిబ్రహ్మ తాను మాటిమాటికి పలనాటి వాడనన్న, అహం, మరచేవాడు కాదు. అందుకే "పలనాడవ్న డిగంత ...." అని యెంతగానో దొర్లించేవాడు.

పలనాటిని బయటకిలాగాడు. భారతాన్ని లేపతీశాడు. అది కవిత్రయ భారతం. వాగనుశాసనులు. కవిబ్రహ్మలు, ప్రబంధ పరమేశ్వరులు రచించినది, ఇది యే కైక కవి భారతం. తానే వాగను శాసనునిగా, ప్రబంధ పరమేశ్వరునిగా కవిబ్రహ్మగా రూపొంది, విజ్ఞి రాల్చినాడు. "తిక్కయజ్వతానైరహిమై" వెలార్చినాడు.

అది వుత్తరాదివారిగాథ, యిదితెలుగు జోదుల వీరగాథ, అందుకే వీరభారతం.

కవి బహుముఖ పాండిత్యాన్ని ప్రకర్షించటమే కాక, తన సాంఘికాభి రుచుల్ని మనోజ్ఞరీతుల్లో "త్రివేణిగా" చూపాడు.

అసలు తిక్కనదొట్టి పేటివరకులేని తెలుగుదనాన్ని తెలుగు భాషలో చూపిన సాహసాంకుడు. ప్రాత క్రొత్త లందుల్లముసేర్చి, తనకొల్లనిదేమి.... లేక రసస్వ

రూపాన్ని, శబ్దస్వరూపాన్ని నూతనాకృతిలో నిగదించాడు. తెలుగుకు అమూల్యమైన సేవచేశాడు. ఆయన కావ్యాకృతిలోకి తెచ్చినపదాలు, చేర్చిన మాటలు తండోప లబ్ధిగావున్నవి. అవి ఆయన నిశిష్టతను చాటగలవు. జీవద్భాషగా తెలుగుకు పరిపుష్టి తుష్టికూర్చినాడు మన నరసకవి

సమకాలక సాహిత్యరంగంలో నాలుగు కాలాలపాటు నిల్వగల్గి రచనలుచేసిన వారిని వేళ్ళమీద లెక్కించ వచ్చును. అందులో వేంకటనరసయ్య ఒకరు వారి కావ్యరచనావిన్యాసాన్ని "మగువమాంచాల"లో చూడవచ్చును, మంచాల మనోజ్ఞమైన సృష్టి. "వీరభారతం" పెద్దకోవకు చెందిన రచన; ప్రబంధికాబద్ధ రచన. ఆయీ కవిబ్రహ్మల భాషా సామ్రాజ్య సామ్యాన్ని చూపాడు. మరెన్నో ప్రబంధికలుక్షలవు. తీరని రీతిలో కవి అంతరించటం తెలుగు సాహిత్యానికే కుంటుతనం వచ్చింది

స్నేహితుడుగా వేంకట నరసయ్య వెన్నపూసలాంటివాడు. వాక్కులో కాఠిన్యత లేకపోలేదు. ఆయన వీరభారతం అసమగ్రంగానేవుంది. కవిబ్రహ్మకు వృద్ధి యెప్పుడు వచ్చి, యీ పూరణభారం పహిస్తాడో చూడవలసి వుంది.

---

* వివాహానికి మతం ప్రాతిపదికగా అనాదినుంచి వుంది అది మారాలి. మతానికి, పెండ్లికి నిజానికి సంబంధంలేదు. సివిల్ వివాహ పద్ధతులు రావాలి. దేశ పౌరులందరకు ఒకే విధమైన సివిల్ 'లా' వర్తించాలి. అప్పుడు మనదేశం పూర్వ చరిత్ర గతులనుండి బయటపడి నవీనపు రంగుల్ని తాల్చగలదు.

—ఆవుల

* ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛపునాది స్వేచ్ఛకు భావ స్వాతంత్ర్యం మూలకందం, భావస్వాతంత్ర్యానికి వికారాలు లేని వ్యక్తులు మూలం; వ్యక్తివికాసం సమాజానిరి భూష.

—ఆవుల

* వర్ణం, వర్గం, కులం, మతం, జాతి, వర్గం ఇవన్నీ కలిసి భావనలు - సంకుచిత భావనలు - వ్యక్తి అయిన మానవుని కుంచింప చేసేందుకు ఏర్పడ్డ కృతక వలయాలు. వీటిని అధిగమించాలి

—ఆవుల

* సాంఘిక శాసనాలన్నీ జనం పొందే చైతన్యంమీద ఆధారపడి వుస్తవి మనుతవి.

—ఆవుల

మనకవి కాటూరి

కాటూరి వేంకటేశ్వరరావుగారి మరణంతో పలచగాఉన్న తెలుగు పండిత కవుల కూటమి మరింత పలచబడింది. కవిగా, పండితుడుగా, పెద్దమనిషిగా కాటూరి పసిద్ధిగాంచాడు.

వయస్కుడైనా, వయస్సు ముదిరికాదు పోయింది. రుగ్మతవల్ల కవిగా అనువాదకుడుగా, శిష్యుడుగా, స్నేహితుడుగా గణన కెక్కినవాడుకాటూరి.

సమాసాలులేని, అన్వయకాఠిన్యంలేని, అర్థ విపరిణామంలేని, శ్రావ్యకవితా గానం చేయగలిగి, గురుతు మీరినకుదురు గలిన రచన చేయగలగినవాడు కాటూరి.

వ్యుత్పత్తి తక్కువగాని, ఉత్తమ శ్రేణికి చెందిన రచన చేసినవాడు కాటూరి.

గురుపుల మందిరి జంట కవిగా ప్రసిద్ధికెక్కినది. గురువుల్లో మాదిరి ఒకరు ముందు రాలిపోయారు. ఆ రాలిన కాటూరి ఆ చుట్టరికమే యిక్కడగూడా అన్వయింపగలడేమో!

జంటకవుల జీవితం గమ్మత్తుగా ఉంటుంది, ఆద్యంతాలు యీ జంట నడిస్తే అదొకరకం. కాక, కొన్నాళ్ళే నడిచి, తరువాత యెవరికి వారు వేరు వేరు రచనలు చేస్తూవుండే జంటకవులు విమర్శకుని చేతిలో చిక్కిపోతారు. కవిత్వాన్ని బట్టి జంటను విడిచేసి, విరగగొట్టిమాడవచ్చు. అప్పుడు, జంటకవిత్వాలలోని లబ్ధి జారిపోయింది ఎటూ నిలుపని జంటాబయట పడిపోతుంది,.

ఆ చిక్కి కాటూరి—పింగళ జంటలో వచ్చింది. మొదట్లో కలసి వ్రాసినవారు మధ్యలో జీలిపోయినారు. చీలి వేరు వేరు కవిత్వాలు వ్రాసుకున్నారు. విమర్శకునికి చిక్కిపోయారు.

కాటూరి మనిషి నిబ్బరంగా ఉంటాడు ప్రసన్నుడు. కవితగూడా నిలకడగా చిక్కగా, నిబ్బరంగా, ఓడు దుడుకులులేకుండా ఉంటుంది. శైలి, భావము తొణికిసలాడుతూ ఉంటవి దేన్ని యేది మించుతుందో చెప్పటం కష్టమైనంత సారళ్యతను కలిగి ఉంటవి.

"తొలకరి"ని విమర్శక శిఖామణి కట్టమంచి రామలింగారెడ్డిగారు పరిచయం చేశారు. "సౌందరనందం" తనకు తానే పరిచయం చేసుకుంది. "పౌలస్త్య హృదయం" ప్రత్యేకించి వినిపించింది. "సౌందర్యలహరి" విహారం మొదలు పట్టింది. అనువాదాలు అనువాదాలే!

కాటూరి రచనల్లో సౌకుమార్యం, ప్రసన్నతలు బారులు తీర్చి ఉంటవి, వారి కవిత్వం. ఒక ప్రచార సాధనం కాదు. వారి కవిత్వం ప్రచార కవిత్వంకాదు. అది కేవలం కవిత్వం అందువల్ల మరింత హృద్యం, వేద్యం గూడా.

పాతకు పాత క్రొత్తకు క్రొత్త గల కవి కాటూరి. సంకలన కర్తగా కాటూరి చూపిన నేర్పు నిరవశేషమైనది. హెచ్చుగావ్రాసే గుణంలేదు. వ్రాసినదానిలో గుణం చూసిగల కవిత్వజీవి కాటూరి.

అనార్కిస్టు గోరా

గోపరాజు రామచంద్రరావుగారు 'గోరా'గా ప్రసిద్ధి చెందారు. గోరాది చిత్ర జీవితం ఆయన అధ్యాపక వృత్తిలో వున్నప్పటినుంచీ వారిలోని ప్రవృత్తి లో లోపల మరిగి మరిగి కొకలుతీరి కండవారి సమాజంలోకి దూకింది.

గోరా జీవితంలోని ప్రధాన గుణం కార్యవాదిత్వం. ఆయన ఆలోచనకన్నా, కార్యాచరణకు హెచ్చు ప్రాధాన్యత ఇస్తారు - ఆలోచన చేయరని కాదు.

వారి జీవితం 'నాస్తికత'తో సాంఘికంగా ప్రారంభించింది. 'దేవుడు లేడు' రచన, వారి ఆ యుగ ధర్మాన్ని నివేదించిన ఆలోచన కార్యం. తెలుగు హేతువాద వాఙ్మయంలో ఈ గ్రంథానికి విశిష్ట స్థానంవుంది దాని తరువాత తెలుగులో గోరా గారు వ్రాసిన పుస్తకం లేదు.

'గాంధీతో నాస్తికుడు', 'గ్రామదానం', 'పార్టీలు లేని ప్రజాస్వామ్యం' అన్నవి వారి ముఖ్యమైన ఇంగ్లీషు గ్రంథాలు. రచయితగా గోరా జాగ్రత్తగా వుండరు. పని కావడం ప్రధానంగా పెట్టుకున్న రచనలు. శ్రద్ధ చూప గలిగితే బాగానే వ్రాయ గలరు; శ్రద్ధ చూపరు

గోరాగారీ యుగంలో నాస్తిక కేంద్రల్ని స్థాపించడం ప్రధాన కార్యక్రమం. దేశంలో అనేక కేంద్రాలు పుట్టినవి. గోరా ఉద్యమాల్లో ప్రజల్లో బాగా పాదుకొన్న వుద్యమం ఇది.

నాస్తిక భావాల్ని 'సంఘ' పరం చేయాలనీ 'సంఘా'న్ని పెట్టారు. 'నంఘం' చురుకయిన పత్రికగా పనిచేసింది. ఈనాడది మన మంచి పత్రికల్లో ఒకటి

దానికి 'సమత'గా రూపాంతరం జరగడంతో గోరాగారి ద్వితీయ యుగాన్ని మనం చూడవచ్చు గాంధేయ భావాలను వినోబా భావాలకు ముడిపెట్టి 'సమత'ను, ప్రాయికంగా ఆర్థిక సమతను కావాలన్నారు. ఈ రంగంలో కృషి ప్రాయికంగా విఫలమైంది. 'సమత' ఆగి పోయింది. ఉద్యమం కుంటుపడింది. 'సంఘం, సాగలేదు.

గోరాలో మూడవ యుగం పోరాట యుగం. పార్టీలు లేని రాజకీయాలను ఎం. ఎన్. రాయ్ ప్రధానంగా సిద్ధాంతీకరించాడు గోరాదాన్ని ఆచరణలోకి మలిచి. కొత్తపుంతలు సంతరించారు. ఈ ఉద్యమం వ్యవస్థితంగా మన నారంభించింది. తాత్వికంగా పార్టీలు లేని రాజకీయ భావాలను వ్యక్తీకరించడం మొదలు కావించబడింది.

కార్య రంగంలో ఇదొక సత్యాగ్రహ వుద్యమంగా తయారుచేయబడింది. దీనితో గోరా రాష్ట్ర పరిధి దాటి దేశీయ స్థాయిలో కృషికి దూకి, 'వార్ధానుండి ఢిల్లీదాకా' అన్న నినాదంతో పాదయాత్ర సాగించి గాంధీనుండి నెహ్రూదాకా

పయనించారు. అది సఫలయత్నం. దీనికి నాంది. బెజవాడ నుండి హైదరాబాద్‌కు పాదయాత్ర చేయడం. ఇది ఇప్పటికీ కార్య రంగంలో వున్న కర్తవ్య కథనం.

గోరా నాలుగో వుద్యమం 'ఆడంబర రాహిత్యం' మీద. మొన్న మొన్నటి 'హైదరబాదు సత్యాగ్రహం దీనికి నాంది. రానున్న ఉత్తరార్థం, రాగలలితంగా వుండ గలదు గోరా అసలు ఉద్యమం సాంఘిక సంస్కరణ, ఆయన కఠోరదీక్ష గలవాడు. గుడ్డలు పూర్తిగా వేయనివాడు. తన సాంఘిక వుద్యమంలో కుటుంబాన్ని ముంచిపార వేశాడు కుటుంబ జీవితాన్ని ఒక బహిరంగ జీవితం చేసి ఆ బహిరంగ జీవితాన్ని సంఘగతంగా మార్చాడు: యిది ఆయన 'ఘన'కార్యాలో ఒకటి, ఇది వారి 'అఘన' కార్యాల్లో గూడా ఒకటి.

గోరా హేతువాది కాని హేతువాది. అందుకే ఆయనలో గాంధీ మూర్తిత్వం వినోబాత త్వం, 'గోరాయిజం' కలిసి ముప్పేటలుగా గోరాడుతాయి. పైవారిలోని ధీరోదాత్తయే గాక, 'అహేతుగుణం' కూడా వీరిలో ఇంకి పోయింది

గోరాలో కొన్ని వ్యాఘాతాలు (Contradictions) వున్నవి దాని ప్రధాన కారణం ఒక్కటేవుంది వారొక సమగ్ర సిద్ధాంతాన్ని వూహించి. భావించి, మనం చేసిన తర్వాత ఆచరణకు దిగరు భాగ భాగాలుగా భావిస్తారు. భావించింది. ఆచరణకు మొదలేస్తారు. ఈ భాగావికి మరో భాగానికి పొంతనలేదని వారు చింతించరు. ఇదే వారిలోని ప్రధాన వ్యాఘాతం. దీన్ని సవరించే కృషికూడా వుండదు. ఈలోపం వారి గురువుల్లో కూడా వుంది. అదే వీరిలోనూ ప్రతిబింబిస్తుంది.

గోరా ఒక వ్యక్తికాదు. గోరా ఒక ఉద్యమం. నిరంతరం చలించే, కదిలే వుద్యమం. గోరా ఒక సాంఘిక చలన చిత్రం.

అంతేకాదు. గోరా మనకొక గొప్ప అనార్కిస్టు. అనార్కిస్టు అనగానే. కేవలం 'అరాజకవాది' గా భావించ వలసిన పనిలేదు. కాని అరాజకవాది కాకుండా పోలేదు కూడా. ఉన్నది నచ్చక, వున్నదానిమీద తిరుగుబాటుచేసి, కావలసినది సమగ్రంగా రూపొందక ముందే కార్యాచరణలో దిగి, గోరాడుట అనార్కిస్టు చేసే పని. ఆ రీతిని గోరా అనార్కిస్టు.

గోరా నిష్కర్షమనిషి, నీతిశాలి. నిరాడంబరుడు.

పరమ నాస్తికునికి షష్టిపూర్తి ఏమిటి?

గోరాకు కావలసిది సన్మానాలుకావు. ఆయన ఉద్యమాలను రూపరించి వాటికి ప్రోత్సాహాన్ని ఇవ్వడం కావాలి

గోరా చిన్నమనిషి కాని. పెద్ద కోవకు చెందినవాడు.

గోరా ఒకసంస్థ. ఒక వుద్యమం. సాంఘికాచారాలపై దుమ్మెత్తిపోసి, దూరంగా లాగివేసి, నిగర్వ సంస్కర్తగా రూపొందించిన మూర్తి గోరా. మార్పుకై నిత్యం చలనస్థాయికోరి ఆక్రందించే మనోజ్ఞ వ్యక్తి.

గోపిచంద్

కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి విప్లవజ్యోతి. ఆయన తొలిబిడ్డ త్రిపురనేని గోపీచంద్. యిద్దరూ లాయరు వృత్తిలోవున్నా, అది వారికి ప్రధాన వ్యాసంగం-ముఖ్యవృత్తి కాదు. యిద్దరికీ రచన ప్రధాన విక్రియ. ఒకరు విమర్శక, విప్లవ కవిరాజులు; యింకొకరు ప్రతిభాయుత వచనరచయిత, అంతవరకే వారి సామ్యం.గోపీచంద్ 1937 నుంచి 1950దాకారాడికల్ వుద్యమంలోవేవున్నాడు. 'ఇండిపెండెంటు ఇండియా' అన్న రాడికల్ వారపత్రికలో 1940 దాకా, అప్పుడప్పుడూ వ్రాసేవాడు. తెలుగు 'రాడికల్' పత్రికలో 1942 నుంచి 1949 దాకా వ్యాసాలు, కథలు వ్రాసేవాడు.

గోపీచంద్ తెలుగు, యింగ్లీషు భాషలు బాగా చదివినవాడు. యింగ్లీషులో చదువుజాస్తి, తెలుగులో రచన జాస్తి. గోపీచంద్ సంభాషణల్లో నిపుణుడు కాని మంచివక్తికాదు వుపన్యాసాలంటే, కొంత వెనకాడేవాడు. చర్చలకు దూకేవాడు. రచనకు ముందడుగు వేసేవాడు.

గోపీచంద్ రచనలను కథలుగా, నవలలుగా, వ్యాసాలుగా, నాటికలుగా, నాటకాలుగా చూడవచ్చు. నాటికలు, నాటకాలు తక్కువ. మాంచాల, నాయకురాలు యీకోటిలోవి వ్యాసాల్లో రాజకీయ, సామాజిక, తాత్వికరంగాలు ప్రధానం. అందులో తాత్విక రచనలు ప్రముఖాలు : పోస్టుచెయ్యని వుత్తరాలు, తత్త్వ వేత్తలు - యీరంగంలో ప్రశస్తాలు. సామాజిక రచనలుగా, 'ఉభయకుశలోపరి' వుత్తమమైనది.

గోపీచంద్ రచనల్లో రాజకీయ వ్యాసాలు తక్కువ పట్టాభిగారి సోషలిజం ముఖ్యం. యితర వ్యాసాలు యితరాలే! గోపీచంద్ నవలా రచయితగా ప్రఖ్యాతి నార్జించాడు అసమర్థుని జీవయాత్ర, పరమేశ్వర శాస్త్రి వీలునామా, చీకటిగదులు, యెన్నికైనవి. డైరెక్టరుగా రైతుబిడ్డతో కథ మొదలు పెట్టి మధ్యలో ఆగిపోయి! తరువాత ఐదారేళ్ళు ఆరంగంలోనే వున్నాడు. ప్రియురాలు, లక్షమ్మ, గృహప్రవేశం మొదలైనవి ఆయన తీసిన చిత్రాలు.

గోపీచంద్ అసలురంగం కథాక్షేత్రం కథకుడుగా- అది రాజకీయ,సాంఘిక. వైజ్ఞానిక, సాంకేతిక విషయాల్లో యేమైనా కానివ్వండి- అతను మూసపోసి, తనది గాజేసి, సిసలైన బాణీలో కథావస్తువును రంగరించి అన్ని హంగులూ తీర్చి దిద్ది సర్వాంగసుందరంగా కథను తయారు చేస్తాడు. యిందులో గోపీచంద్ సిద్ధహస్తుడు; అందివేసిన చేయి.

గోపీచంద్‌లో చక్కటి చమత్కారం! భాషాపటిమ, నాటకీరణ గుణం వున్నవి. అది కథగాని, నవలగాని, వ్యాసంగాని, పరిచయంగాని గోపీచంద్ రచనల్లో అతను హెచ్చుగా కనబడతాడు. గోపీచంద్‌ని యెరిగిన వాళ్ళు, ఆయన్ని ఆయన రచనల్లో చిరస్థాయిగా చూడవచ్చు, వినవచ్చు, "శైలి ఆ వ్యక్తియొక్క గురుతు" అనదానికి గోపీచంద్ సాక్షం: ప్రమాణం కూడాను. అది రచనలో ఆయన విశిష్టత. గోపీచంద్ రాడికల్ డెమో క్రాటిక్ పార్టీలో పనిచేసి, రాష్ట్రప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశాడు. రాడికల్ వుద్యమంతో సంబంధం వున్నన్నినాళ్లూ గోపీచంద్ ప్రధానంగా హేతువాది గానే వున్నాడు. హేతువాది నాస్తికుడు గనుక, ఆయన నాస్తికుడుగానే వున్నాడు. ఆ వుద్యమంతో సంబంధం పోయినకొలదీ ఆయనలో పరివర్తనం వచ్చి. రానురాను ఆస్తికుడైనాడు. అరవిందుని భక్తుడైనాడు. తనలోని పరివర్తననే తండ్రిలో కూడా చూడగలిగినాడు; 'వర్గైతన్యం' సడలిపోయింది

గోపీచంద్ వాక్యవిన్యాసం కోసం చాల తాపత్రయపడతాడు; శ్రమపడతాడు; తెగతిరగ వ్రాస్తాడు. రానురాను ఆగుణంమారి, రచన పలచబడింది. వేగంలో రచన చిక్కితే, ఆ పరివర్తన తప్పదు.

కాని, గోపీచంద్ యేది వ్రాసినా విశుద్ధంగా క్లిష్టతలేకుండా సూటిగా చెప్పుతాడు అట్టిగోపీచంద్‌నితన 52వ యేట మనం కోల్పోవటం మనలో ఒక మేధావిని, పెద్దను కోల్పోవటమే!

(1962)

---

* నేను నేనే; మరొకడినికానానే భావం వ్యక్తిత్వ వికాసానికి పునాది. నా వుద్దీపనలో నేను సర్వస్వతంత్రుణ్ణి అనే భావం స్వేచ్ఛా సమాజ నిర్మాణానికి ప్రాతిపదిక.

—అవుల

* కవిరాజు రామస్వామి ఒక వారసత్వానికి ప్రతినిధి తెలుగునాట వేమనతో ప్రారంభమైన సాంఘిక ప్రగతి వుద్యమంలో పూర్తిగా పేదదీరినవాడు కందుకూరి వీరేశలింగం. సాంఘిక తిరుగుబాటును సమర్థిస్తూ, ఆ వుద్యమాన్ని సర్వతోముఖంగా విస్తరిం జేసి, తాత్విక భావ పరంపరరలను బహుధా సృష్టించినవాడు కవిరాజు.

—అవుల

నే నెరిగిన రంగా

ఆచార్యరంగా పేరు నేనుగాయకం యెరిగిన దగ్గరనుండీ వింటున్నాను; నాకు వారు తెలిసి యిరవై యేళ్ళు అయింది. వారిని నేనెరిగి ఒక పుష్కర కాలంగడిచింది.

మేము కాలేజీలో చదువుకునే రోజుల్లో కేంద్ర ఎసెంబ్లీకి రంగాగారు, కోస రాజు రామయ్యగారు పోటీచేసారు. రంగాగారే గెలిచారు. కాని, గుంటూరులో ఆ ఎన్నికల్లో ఎంతో వినోదం జరిగింది. 'జమీన్ రైతు' రంగాన్ని 'స్వతంత్ర' రామయ్య గార్ని బలపరుస్తూ మాటలు, పాటలు జాతర్లు పలికించేవి. అప్పుడు రంగాగార్ని మొదటిసారిగా విన్నాను. ఆ యాసగావున్న ధోరణి, పోతనలోని పద్యాలు, రైతు గేయాలు మాస్తే. ఆహాలులోవి మీటింగే సాహిత్య గోష్టిగా, రాజకీయ రంగంగా కలసి కనపడింది. మనిషి పొట్టివాడైనా మంచిపలుకుబడి గలవాడనుకున్నాను, విద్యార్థిగా.

తర్వాత అనేకసార్లు విన్నాను. అరండల్‌పేట హాస్టలులో ఒకసారి యిష్టాగోష్టిలో పాల్గొన్నాము. మనిషిలో యేదో నిత్యంకదులు తున్నట్లు, ఆవేదనా పూరితమైనట్లు, తానేదో గొప్పమార్గాన్ని లాగే ప్రయత్నంలో వున్నట్లు నాకానాడు వ్యక్తమైంది. ఆయన చేసుకొన్న రుజువులు లోకానికే తెలుసు.

నా చిన్నతనంలో జాతీయవాద ప్రచార వీచికలు అనంతంగా అల్లరలాడుతున్న రోజులు. పెద్దల పేర్లు, జాతీయనాయకులపేర్లు 'జిందాబాద్'లతో జోడించి, గుది గుచ్చి ప్రచారించే రోజులు 'ఆచార్య రంగాకిజై' 'రైతురంగాజై' 'కూలిరంగాకిజై' 'రైతుబాంధవునికిజై' అంటూ కేకలు వూరూరా వినబడేవి, అందరికి ఒకే జిందాబాద్ అయితే యీయనకు యిన్నిరూప భేదాల్లో సంభోదనలేమీ అని బిహళత్వం యీ యనలో యేమైనావుందేమోనను కొనేవాళ్ళం. అది మా చిన్నతనం.

నేను పెరిగిన తర్వాత, వారి గ్రంధాల్ని, వ్యాసాల్ని, కరపత్రాల్ని చూతటం మొదలు పెట్టాను. అంతకుముందు నచ్చనంతగా రంగా రచయితగా నాకునచ్చలేదు. వారియింగ్లీషు పదారు అణాల తెలుగు వాడింగ్లీషులాగ కనిపించేది. వారి తెలుగు హృద్యంగంగావున్నా రాయలసీమ పొలాల్లో మొలిచి యిక్కడ చేరదీరినదిగా కన పడేది. నాకు బాగా నచ్చలేదు. ఏన్నంతగా ఆకర్షించలేదు. వారు మాట్లాడినట్లే వ్రాసే వారు. వ్రాతలన్నీ అట్లాగే వుండేవి. అందువల్ల సాహిత్యపాకం అందులో దొరకక్క పోతే; నాకు అందిన రుచి తగ్గేది.

వారు పక్వానికి వచ్చిన తర్వాత రచనలలోనైనా, ఆతొందర పోలేదు. కాని, కుదురు హెచ్చింది. అయినా రంగాగారిని నేను రచయితగా యెంచుకోలేదు. అయితే మంచి భావుకుడు.

రచనలో రాజకీయజ్ఞత జోలికిపోక, భూమినివడలక; రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనాచార్య ధోరణిలోనే వ్యాసాంగమంతా గడుపుతారు. గ్రామీణ ఆర్థికతకు అందె వేసిన చేయి; గ్రామీణ రంగంలోని సమస్యల్ని మథించి ఆకళింపు చేసుకున్న గ్రామీణ వ్యక్తి; గ్రామీణ సంబంధాల్ని అన్వయించటంలో. సమన్వయించటంలో ఆయన రచనలు, కుమరప్పలాంటి వారు పోటీపడ యత్నించినా లాభంలేదు.

రంగాగారి రచలన్నీ ఒక్కసారిగా చదివితే అదో ప్రపంచంగా వుంటుంది. దక్షిణాది కార్మిక సమస్యలు, చేనేతపుద్యమ స్థితులనుగాని నల్లజాతుల విముక్తోద్యమాల విషయంగానే వుంటాయి. ఇక రైతు సమస్యలు ఆధ్యంతాలు వుంటాయి. రైతుకు ఎక్కడ యీగకుట్టినా, రంగా నిస్వానాలు రేగుతై. అది రైతులకు తెలియవచ్చు తెలియక పోవచ్చు. వారిమీద యీగ వాలకూడదు; దోమ కుట్టకూడదు. అవే కాదు, జాతీయోద్యమ కథలు, శాంతిసభల ప్రసంగాలు వుంటాయి; గాంధీస్థానం వుంటుంది. విద్యార్థి వుద్యమాల కథలూ వుంటాయి. అదీ రంగా సాహిత్యం. ప్రాయికంగా రైతుకూలీ సమస్యలు వుంటాయి.

ఎవరెన్ని చెప్పినా చెప్పకపోయినా రంగా జాతీయకోవకు చెందిన నాయకుడు. ఆంధ్రలో నేడు ఆయనకు దీటైన నాయకుడు లేడు. ఏ గ్రామంలోనైనా, ఆయన కోసం ఆత్మహత్య చేసుకోవటానికి సిద్ధంగా వుండేవాడొకడన్నా కనీసం వుంటాడు. ఆయనకున్నంత మంది భూధభక్తులు మరోనాయకునికి ఆంధ్రలోలేరు. ప్రకాశం, పట్టాభి పెద్దలైనా, కొన్నివిషయల్లో ప్రకాశంతప్ప అన్నిటా వారు దీటుకారు.

కారణం, రంగాకు నమ్మిన ఒక ఆత్మవిశ్వాసం వుంది. తతిమ్మా వారికి అవి అంతగా లేవు. కాని రంగాజనాలు నిర్మాణం కాలేని జనాలు; చైతన్యం లేని జనాలు. అందువల్ల, వారికన్నా యెక్కువ తప్పులు చేసిన వారి మీదలేని దుమారం ఆయన మీదికి వస్తుంది.

రంగాగారు ఆకాశం గగనశూన్యం అన్నదానిలోనుండి గూడా, కొంత తైలం తీసి, రంగురాసి ఒక నిర్మాణాన్ని నిలదీస్తాడు. ఆ నిర్మాణచాతుర్యం అనంతం. అయితే అందులో చేరిన శిష్యకోటి, అవసరాల కొద్దీ అదృశ్యమౌతునే వుంటారు. క్రొత్తపుంతలకు పోతూనే వుంటారు. ఈయనాకొత్తరీతుల్లోకి వెళ్ళుతూనేవుంటారు; కథ శూన్యమైన యానం సాగుతూనేవుంటుంది.

అబ్బ ! రంగాగారెన్ని సంస్థల్ని సాగించారు !! ఎన్ని వుద్యమాలను లేవదీసారు ! ఎన్నిమాత్రం యిప్పుడున్నై ! ! కాని మనిషిలో నిరుత్సాహంరాదు! ని సభిత చేరదు. ప్రశిథోపేతంగా కొత్తదానిని చేరుస్తాడు, అది సాహసోపేతంగా చేస్తాడు. అదొక వాహిని !

అధ్యాపకుడుగా ఈ దేశంలో జీవితాన్ని ప్రారంభించినా అంతకు ముందే విద్యార్థిగానే చేనేతసమస్యలమీద దృష్టి కేంద్రీకరించాడు. అందరూ స్వరాజ్యంరావటమే, బ్రిటిష్‌వాడు పోవటమే ముఖ్యంగా యెంచి బ్రిటిష్ వ్యతిరేక జాతీయోద్యంలో పాల్గొంటే తానూ పాల్గొంటూ, రైతుసంఘాల్ని 1929 నుంచి పెట్టనారంభించాడు. రైతుకూలీ రాజ్యస్థాపన బ్రిటిష్‌వారిస్థానే జరగాలన్న నిర్మాణదృష్టి యితని ఒక్కనిలోనే పుంది. అది రంగా ప్రతిభకు తార్కాణం.

గాంధీలాంటివాళ్ళి బ్రిటిష్‌వాళ్లు పోయిన తర్వాత యేమిటి అంటే వారు వెళ్ళిన తర్వాత చూస్తామని 'స్వరాజ్యం' అన్నమాటను మబ్బుల్లో అట్టిపెట్టాడు. యం. యన్. రాయ్ స్వరాజ్యమంటే నిర్వచనాల్ని యిచ్చి నిర్మాణదృష్టిని జాతీయోద్యమంలో చూపయత్నించి గాంధీవల్ల విఫలుడైనాడు రంగాకూడ అట్లాగే కాంగ్రెసుచేత తన రైతు కార్యక్రమాన్ని అంగీకరింపచేయ్యాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు, కాని తన నిర్మాణపు పునాదులను శాఖలను అట్లాగే వుంచుకుంటూ వచ్చాడు. సంస్థకు సంబంధించిన విషయాలని యీవ్యక్తిత్వమే రంగాలోని విశేషం

గ్రామీణ ఆర్థికజీవితాలను ఆకళింపుచేసుకున్నవాడు గనక సన్నకారు రైతులు, కూలీలు, కళాకారులు యితర చిన్నకారు స్వంతవృత్తులవారంతా జనభాలో నూటికి 76 పైగా వున్నారని గ్రహించి వారల ఆర్థికత చెడకుండా బాగాబాగుపడుతూ, వారికున్న స్వేచ్ఛచెడకుండా మనగలగాలి గనుక వారిని నిలబెట్టే సాధకాశాల పరిశోధనకోసం 40 ఏళ్ళ రాజకీయ జీవితాన్ని వెచ్చించి 'స్వయంపోషక వృత్తుల'కు రక్షణ కావాలన్న సిద్ధాంతాన్ని లేవదీసాడు. అది రంగా అనుభవానికి, మేధాసంపత్తికి తార్కాణం. అది రంగా సృష్టి. అందుకనే ప్రయివేటు, పబ్లిక్ రంగాలతోపాటు ఆర్థిక రంగంలో యీ స్వయంపోషకవృత్తుల భాగంగూడా వుండాలంటారు. దాంతో ఆయన అసలుసూత్రాన్ని కని పెట్టాడు. ఆయన రాజకీయ పుటాలోచన పరాకాష్ఠ చెందింది. అది సంఘానికి ఆయన పెట్టిన భిక్ష. యిచ్చినదాం

1.1 నుంచి, రైతు కూలీలసమస్యల్నే అంగాంగీ న్యాయంగా నిర్మించి, సంస్థకావాలని తాపత్రయంవుంది. కాంగ్రెసుతో చేరికయే ముందు యిష్టంలేదు. చేరినా కాంగ్రెసునే రైతుకూలీ ప్రజారాజ్య సంస్థగా పరివర్తితం చెయ్యాలన్నతాపత్రయం వుంది. అది జరుగుతుందేమోననే అనేకవత్సరాలు గడిపాడు. కుదరలేదు.

ఒకప్పుడు అందులోనేవుండి కాంగ్రెసు శాసనసభ్యులు తనకిసాన్ పెడిమీద సంతకం చెయ్యాలన్నాడు. తర్వాత కాంగ్రెసును వదలి సంధులుదాటి కృషికార్ లోక్ పార్టీని హృద్గతరీతుల్లో పెట్టారు. అదీసాగలేదు.

కమ్యూనిష్టులు రైతులోక హంతకులు. అందువల్ల వారినోడించటానికి ఐక్య కాంగ్రెసు కట్టి ఓడించి కాంగ్రెసే కమ్యూనిష్టుగా మారడం చూచి బెంగపడి, అదీవదలి యిప్పుడు స్వతంత్రపార్టీ మహారథుల్లో ఒకడుగావున్నాడు.

ఎన్నిమారినా దానికోసరమే! రైతుకూలీ రాజ్యస్థాపన సావకాశంకోసం. వికారాలు లేకపోలేదు. కాని మనిషితత్వం రాజకీయాల్ని వదలదు అధికార రాజకీయాలకు అవసరమైన 'అవినీతి' గాని 'కుట్ర' దారీతనంగాని లేదు. అందువల్ల అధికార రాజకీయాల్లో దెబ్బతిన్నాడు. తినకతప్పదు.

అధికార రాజకీయాల్ని వదలనూలేదు. ఇక వదిలివేస్తే సాంఘిక రాజకీయాలు మిగులుచేసుకొని దానికై నిబ్బరంగా. హృద్యంగా పనిచేసుకోపచ్చు: పని ప్రధానం గాని, అధికారమే ప్రధానంకాదు అధికారరాజకీయాల్ని అధిగమించి రంగాగారు రాజకీయాల్లో వ్యవహరించాలి. చూద్దాం.

(1961)

---

* నేటి దేశరాజకీయవేత్తలలో జయప్రకాష్ అగ్రగణ్యుడు గాంధేయసోషలిస్టు. వినోబా సర్వోదయ కార్యకర్త. పార్టీరాజకీయాలను వర్జించినవాడు. కాని రాజకీయ తాపత్రయాలు పూర్తిగా పోనివాడు. గాంధీ అంతదిట్టకాదు. వినోబా అంతగా అస్త్ర సన్యాసం చేయలేదు. మాధ్యమికుడు.

—ఆవుల

* మానవత, వ్యక్తిత్వం, హేతువాదం – యీ మూడుసూత్రాల్ని ప్రధానంగా దృష్టిలో వుంచుకొని, ఆచరణలో అన్వయం చేయగలిగిన విధానాలు, తద్విధానాల ప్రచారకులు రావాలి – అదే నేటి యుగసమస్య.

—ఆవుల

* పత్రికలు జాతీయం చెయ్యడం అంటే బ్యూరలు జాతీయం చెయ్యటమే. బ్యూరలు జాతీయం చేయటంకన్న దారుణం ఏముంటుందిగా.

—ఆవుల

* విద్య, స్థానిక సంస్థలు, న్యాయస్థానాలు ప్రజాస్వామ్య సౌధానికి మూడు స్తంభాలు నాలుగో స్తంభము పత్రికాలోకం యీ నాల్గు స్తంభాల గురుతు మీదగా ప్రజాస్వామ్య పరిరక్షణ కావించాలి.

—ఆవుల

మన పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి

'Personallty's one aim end and is to be independent, fre and true'

Ibsen

చిత్తూరు పెద్దలకు పురిటిభూమి. కట్టమంచి, పూతనపట్టు, ఉదయ మాణిక్య పుర గ్రామాలు విద్యావేత్తలకు, కవులకు, రాజకీయ వేత్తలకు నిలయాలు. మన పెద్దిరెడ్డి ఉదయ మాణిక్య పురనివాసి.

1914లో నవంబరు 4వతేదీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఉదయ మాణిక్యపురంలో వుదయమందిశిరి పుట్టిననాటినుండియు, తన ప్రత్యేకతను వెలువరించుచునే వున్నారు. మదనపల్లి బోర్డు హైస్కూల్లో విద్యాభ్యాసం. థియసాఫికల్ కళాశాలలో పట్టభద్రత్వము వరకు చదువు సాములు. ఆర్థికశాస్త్రం వారికి ప్రధాన పాఠ్యభాగం. పట్టభద్రుడయ్యేటప్పటికి పరిణతి నొందిన యువకుడుగా పరిఢమిల్లినాడు.

1934లోనే కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి, జాతీయవాద మతం పుచ్చుకున్నారు. 1936లో నిడుబ్రోలులో ఆచార్య రంగాగారిచే నిర్వహింప బడ్డ ఆంధ్ర రైతాంగ విద్యాలయంలో అసలు జీవిత పాఠాలనే ప్రారంభించారు తిమ్మారెడ్డిగారు. ఆవేదనగల హృది. ఆలోచనగల మనస్సు: ఆచరణకు తమకని కార్యదీక్ష కలవాడు తిమ్మారెడ్డి.

1933-37 ల్లో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు. 1938లో రాష్ట్ర రైతుసంఘ వుపాధ్యక్షులు. ఆప్పటిఅధ్యక్షులు ఆచార్యరంగా. ధర్మిలో మనరెడ్డిగారే అధ్యక్షులు గూడా అయ్యారు.

దాంతో రంగాగారి ఉద్భూష క్రింద మగటిమ వారిన కర్షక వుద్యమ సంచాలకుడుగా తిమ్మారెడ్డి విస్ఫారినాడు. ఆ కట్టుబాట్లు, ఆ భావదీప్తి, ఆ అచంచలదీక్ష తత్పరత ఆయనలో నరనరాలోకి ప్రాకి, ఆయన దేహంలో, భావంలో భాగంగా మారిపోయినై. అవి మన పెద్దిరెడ్డి పెరిగిన రోజులు, సిద్ధాంత రీతుల్లో రూపొందిన దినాలు. అప్పటికీ. యిప్పటికీ ఆయన మారలేదు. అది ఆయనలో గమనించ తగ్గ విషయాల్లో ముఖ్యం.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంతో 1942 డిశంబరులో అరెస్టు చేయబడి 1945 జనవరి వరకు కొరాగారాల్లో - రాయవెల్లూరు, తంజావూరు - ట్రిమ్గి, బియటకు వచ్చాడు.

తరువాత చిత్తూరుజిల్లా ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులుగా విద్యారంగంలో శ్రద్ధవహించి, కృషిచేశారు. తిరిగి రంగాగారు రాష్ట్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు కాగా, వుపాధ్యక్షులుగా పెద్దిరెడ్డి వారు పీఠమెక్కారు. అంతలో రాయలసీమలో కరువు కాటకాలు. బిరువుగా తగలగా, రాయలసీమ క్షామ నివారణకమిటీ కార్యదర్శిగా, యితోధిక కృషిచేసి, వాడవాడలు తిరిగి, నిజమైన ప్రజానాయకుడుగా రూపొందినాడు.

ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా రంగాజీ కార్యక్రమాల్లో తిరిగి, జమీందారి రైతుల యిక్కట్ల బాపుటకు, రైతుస్వామ్యాన్ని యేర్పాటు చేయుటకు కృషికి మళ్ళి, గురుతుగల పనులను పొధించిరి. రంగాజీ కేక వినిపిస్తే చాలు, రణ రంగానికి దూకేవాడు తిమ్మారెడ్డిగారు. వారితో యించుమించు తాదాత్మ్యం పొందారు.

రంగాజీ కాంగెసువీడగా, వీరు కాంగ్రెసును వీడినారు. కృషికార్ లోక్ పార్టీలో ప్రధానిగా వుంటూ, మద్రాసు శాసనసభకు 1952లోయెన్నికైనారు. అక్కడే మంత్రి కావలసినవారు.

తరువాత ప్రకాశంగారి ఆంధ్ర రాష్ట్ర ప్రధమ మంత్రి వర్గంలో వ్యవసాయ, స్థానిక శాఖామాత్యుడైనాడు. తరువాత సంజీవరెడ్డిగారి మంత్రి వర్గంలో ఆహార వ్యవసాయశాఖల్ని నిర్వహించాడు. దానితో, నేటి రాజకీయాలదాకా వచ్చాము.

తిమ్మారెడ్డిగారు నిశితమైన విమర్శకులు, మంచి వక్తలు, కరకుగల రచయిత. 1931'లో 'వాహిని' ప్రతికా నిర్వహణ బాధ్యతా పండితారాధ్యుల నాగేశ్వరావుగారితో, కలసి, వహించి, తన రచనా గరిమను చూపినాడు, చెన్నూరు, దిగువ మాఘం రైతాంగ విద్యాలయాల్లో ప్రిన్సిపాల్‌గా వుండి, దక్షతతో, నిర్వహించాడు.

చిన్నతనం నుంచి నాటకాల్లో, ఆటల్లో, పాటల్లో, అగ్ర తాంబూలాలనంది నాడు, యెన్నో బిరుదులు పొందినారు కన్నతండ్రి శ్రీ అన్నారెడ్డిగారికి, పెంపుడు తండ్రి శ్రీ చెంగల్ రెడ్డిగారికి యెంతో నమస్కారాలు చూపి, గౌరవాల్ని యిచ్చి, మన్ననా పొందిన రైతుబిడ్డ.

వీరు మంత్రిగా వుండక పోవడంకాదు పని. రైతు సమాస్యాపరిష్కారంతో రైతు స్వామ్యానికి మించిన పార్టీస్వామ్యం లేదని తేల్చుకున్న కృషీవలుడు. స్వయంగా హలంపట్టిన వాడు; కాలం రుచి చూచినవాడు; తిమ్మారెడ్డి సవ్యసాచి. ఆంధ్రా పని వారినుండి మంచిపూత పొందగలదు.

(18-6-60)

బహుముఖ ప్రజ్ఞాశాలి

నార్ల

నార్ల వెంకటేశ్వరరావుగారి పేరు తెలుగునాట ప్రజలలోకి బాగా ఇంకినపేరు 'నార్ల' అంటేచాలు, నార్ల రచయిత. కాని రచయితగా కాదు నార్ల ప్రతిష్ఠ: నార్ల కవి కవిగాగాదు నార్లప్రతిభ, నార్ల నాటక - నాటికా రచయిత. నాటక - నాటికా రచయితగా గాదు నార్ల పేరు, నార్ల సంఘసంస్కరణాలాషి, సంఘ సంస్కర్తగా గాదు నార్ల నిలవడం. నార్ల విమర్శకుడు, విమర్శకుడుగా గాదు నార్ల పాదుకొన్నది. నార్ల సంపాదకుడు సంపాదకుడుగానే నార్ల తెలుగుల వెలుగు.

సంపాదకత్వం చౌకబారు వ్యాపారంకాదు సంపాదకత్వం ఒక విద్య: ఒక చదువు, ఒక జీవితం, మీసాలమీద తేనెలాంటిది కాదు. సంపాదకత్వం: ప్రగాఢ విశ్వాసప్రపూరితం, "సంపాదకుడు" అన్నది పేరు ముందు చేరినంత మాత్రాన అతడు సంపాదకుడుకాడు. బహుముఖ ప్రజ్ఞాశాలిగావున్నవాడే నిజమైన సంపాదకుడు కాగలడు. తెలుగుదేశం ప్రతిభోపేతులైన అనేకులైనసంపాదకుల్ని కన్నది, పత్రికా రచనకు తెలుగునాడు పురిటిగడ్డ, సురవరం ప్రతాపరెడ్డి, చింతామణి, ముట్నూరి కృష్ణారావు. కాసా సుబ్బారావు. కోటంరాజు రామారావు. కోటంరాజు పున్నయ్య, కుందూరి ఈశ్వరదత్తు లంక సుందరం. సి వి హనుమంతరావు, న్యాపతి నారాయణ మూర్తి, చలా సోదరులు, దేశోద్ధారక నాగేశ్వరరావుగార్ల పేరువ రవడిగా వస్తవి. నార్ల అ కోవలోనివాడు, అంతేగాక, వారిలో చాలమందికన్న నార్ల గణ్యమైన సంపాదకుడు.

సంపాదకుని కర్తవ్యం విశిష్టమైనది, ప్రజలలో అవసర విజ్ఞాన చైతన్యాలను వెదజల్లాలి. ప్రజల అవసరాలను, కోర్కెలను ప్రభుత్వానికి నివేదించాలి. ప్రభుత్వ సక్రమ విధానాలను ప్రజలకు ఎరుకపరచి ప్రభుత్వాన్ని విజ్ఞానయుతం చేస్తూ, ప్రజల కోర్కెల మన్ననకు మరల్చాలి, ప్రభుత్వాన్ని ప్రజలకు, ప్రజల్ని ప్రభుత్వానికి తెలియపరచి, తెలియజెప్పి, పనులు ప్రజాస్వామ్య పంథాలో నడిచే ట్టుచేసే మధ్యవర్తిగా సంపాదకుడు మనగలగాలి, సంపాదకుని పని "సంపాదన" కాదు. అన్వయం. సమన్వయం.

సంపాదకుడు ఒక నాయకుడు. అతడు పార్టీ నాయకుని యంత చిన్నవాడు కాదు. పార్టీ నాయకుడు సంకుచితవాది. కేవల స్వార్థి సంపాదకుడు దర్శకుడుగా పనిచేయాలి. మీమాంసకుడుగా సత్యాన్వేషణ చేయాలి, కవిగా రచన సాగించాలి, నిజానికి ధార్మికుడు చేసినంత పని చేయాలి. సంపాదకుడు సమాజాని కొక డాక్టర్

వంటివాడు. అందుకే ఒక పత్రికకు ఒకడే సంపాదకుడుగావుండి; అయన సర్వజ్ఞుని పోజు పెట్టడం అన్యాయం. కొంతకు కొంత ఆత్మవంచన. అందుకే అనేకులైన సంపాదకులుండాలి. ఆయా విషయాల్ని వారు పరిశీలించి, వ్యాఖ్యానించవచ్చు.

అట్టి మహా తర కర్తవ్యాన్ని నిర్వహించడంలో సంపాదకుల అంతస్తులు బోధపడుతూవుంటవి. సర్వతోముఖులైన సంపాదకులు. కార్యభార నిర్వర్తనలను ధీంతో దక్షతతో చేయగలరు. కానినాడు, కాని కథనమే అవుతుంది.

నార్ల దక్షుడైన సంపాదకుడు. బహుముఖ ప్రజ్ఞకలవాడు. ఆంధ్రదేశంలో నార్ల కున్నంత స్వంత గ్రంథజాలం బహుశః మరెవ్వరికీ లేదేమో; వుంటే వాతిని గురించి మనం గర్వపడదాం. లేకుంటే చింతిద్దాం. నార్లకు గ్రంథాలయం పుండడమే కాదు. ఆయన కాగ్రంథాలన్నింటితో పరిచయంకూడా వుంటుంది. వాదనకుగాని వాటి అవలోకనకుగాని జాసిగా ఉంటుంది. ఇంటి నిండా. వంటి నిండా పుస్తకాలు గిరాటు వేసినట్టు వుంటై. పుస్తకాల్ని పొందివుంటమేగాక. వాటి ప్రయోజనాన్ని గూడా నార్ల పొందుతాడు. ఆ పొందికలను మనకు అందిస్తాడు.

నార్ల సంపాదకుడుగా తెలుగు మాగాణంలో మూడు దశాబ్దాల నుండి కృషి చేస్తున్నారు. బందరులో వుండి 'కృష్ణాపత్రిక'లో గిలికినా, మద్రాసు 'ప్రజామిత్ర'లో పత్రికా రచనలో ప్రక్రియలను పొందినా 'ఆంధ్రప్రభ'లో న్యాపతివారి సరసన తన విజృంభణ మొదలిడినా, 'ఆంధ్రప్రభ'లో తానుగా మలచి, ప్రజ్వలించినా నార్లలో నిత్యం పెరిగే మనీషిని చూస్తాం, "ఆంధ్రప్రభ" తానుగా తానే "ఆంధ్రప్రభ" లేనాదినావసనుపొంది తాదాత్మ్యం నొందగలశక్తి నార్లది. అతనిపని అతనికొక దీక్ష.

సంపాదకుడుగా నార్ల గొప్పతనం 'మేకప్' గదిలోకి వెళ్ళినప్పుడు. పేజీ తర్వాత పేజీని 'ఫీచరింగ్'తో నింపేటప్పుడు చూడాలి, అదొక మరగా, యంత్రంగా వుంటాడు 'పేజీ మేకప్'లో నార్ల నార్లేసాటి, అతనద్వితీయుడు. సంపాదకీయ రచన సంపాదకుని వరపడుల్ని తెల్చుతుంది. ఆయన అంతస్తుల్ని నిర్ణయిస్తుంది. ఆయన పోకడల్ని వెలార్చుతుంది. సంఘ నాయకత్వానికి ఆయనకు గల ఆర్హతలను నిర్ణయిస్తుంది, సంపాదకీయ రచన అదొక కళ. బాగా వ్రాయబడ్డ సంపాదకీయం మంచి సాహిత్యంలో చేరగలదు. అట్టి గట్టి సంపాదకులు అరుదు. దేశవ్యాప్తఖ్యాతి నార్జించిన సంపాదకులందరు, సంపాదకీయ రచనలో ఒకొక్క రీతిని. గమనాన్ని గడించినవారే;

సంపాదకీయ రచయితగా నార్ల కొన్ని వరవడుల్ని పెట్టుకున్నాడు, మొదలు పెట్టగానే ఇది నార్ల సంపాదకీయమని తెలుస్తుంది. భాషా విషయక విశిష్టత కనబడుతుంది. గిడుగువారు కోరుకున్న 'శిష్టజన' (?) వ్యవహారికం ఈ రచనల్లో కనబడుతుంది. గ్రామీణ నుడికారం తగులుతుంది, మరొకటి భావశబలత, అసందిగ్ధ రీతి వుంది. విషయ ప్రాధాన్యతకన్నా, దృక్పథప్రాధాన్యత హెచ్చువుంటుంది

సంపాదక రచయితగా, "కాంపెయిన్స్" నడిపే గుణం నార్లలో వుంది.

ధైర్యసాహసోపేతుడైన సంపాదకుడే అవి చేయగలడు. అందులో ధీరో దాత్తులమీద కథనికట్టం తేలిక కాదు. 'ప్రజాస్వామ్యం' – ఒకటి, రెండు.... పది .... దాకా ప్రకాశం పంతులు మీద దాడి జరిపిన సంపాదకీయ గుచ్ఛం, రాజమండ్రిలాంటిచోట "ఆంధ్రప్రభ"ను తగుటబెట్టారు. వేలాది పువారంభన వుత్తరాలు వచ్చినై . పత్రిక "సేల్స్" తగ్గునేమోనన్న భయం – ఇది పత్రికా లోకానికి ప్రాణం – కల్గింది. కాని నార్ల పట్టువదలని గరిమ చూపాడు. మరొకసారి 'ఆచార్య రంగా'ను గోగినేని రంగనాయకుల్ని చిత్రించాడు, గొడవ రేగింది. చేసినది వుచితకార్యంకాదు. కాని పట్టుపీడలేదు, యధార్థాని వ్యక్తంకాగా, తిరిగి 'గోగినేని రంగనాయకుల్ని 'అచార్య రంగా' చేసి పుద్యమాన్ని వుపసంహరించారు ఇంకొకసారి. సంస్కృతమే సంస్కృతి అన్న నినాదాన్ని మతకుల ఘుమాయింప ప్రారంభించారు. "సంస్కృతి" అన్న సంపాదకీయ మాలిక మొదలుపెట్టింది. ఒకటి....నాల్గు....పన్నెండు....దాకా వెళ్ళింది. అదొక పుస్తకమే నార్ల చదువు, సంస్కారం దీక్ష: చారిత్రక, శాస్త్రీయ దృక్పథాలు కనబడతై, కదలినవారులేరు. అదలింపజాలినవారు లేరు ఎన్నికలలో 'కమ్యూనిస్టుల' మీద అలాగేదాడి సాగించారు

కాక, రాయలసీమ కరువువస్తే, రామకృష్ణమిషన్‌వారికి అప్పగించి, కార్యాన్ని సాధించాలని. 'నిధి' పెట్టి, నాటకాల్ని ప్రోత్సహించి, ఎంతో సోదర మానవబాధని పృత్తికై న కృషిచేశాడు. గోదావరి వరదలైనా అంతే మానవతా రీతుల్ని ప్రోదిచేసి పోషించుకోవాలన్న ప్రయత్నం వుంది.

సహనం సంపాదకునికిభూష 'పత్రిక' మంచి పత్రిక అయితే – సంఘానికి అద్దంవంటిదిగా వుండాలి. కాక, పార్టీ, పర, ముఠా భావుకతలకే ప్రాధాన్యత ఇస్తే అది 'పత్రిక' కాదు. ఆ జాగ్రత్త సంపాదకుడు పూనాలి. ఈ పూనిక వెలుగునిచ్చి పత్రికకు, సంపాదకునికి ప్రాశస్త్యత వస్తుంది అంటుకని సంపాదకుని కొక దృక్పథం పుండరాదని కాదు. దాన్ని పత్రికమీద పులమరాదని. "బాలెన్స్" పత్రికకు ప్రాణప్రదం. 'ప్రభ' వీడి 'జ్యోతి'ని చేపట్టిన ఘట్టాలు నార్ల సంపాదక జీవితంలో అత్యంత క్లిష్టమైనవి తన వ్యక్తిత్వాన్ని, సహచరుల వునికిని భంగపరచని రీతులలో నడిచి, సంపాదకులకు వలసిన నైతికవరవే చూపాడు.

సంపాదకుని ప్రతిభ. అతని క్రింద మెరికలవంటి వారు ఎంత మంది తయారయ్యారో దానినిబట్టిగూడా వుంటుంది. ఆందులోకూడా తెలుగునాట నార్లకుమించిన వారెవరూ లేరు

నార్ల సంపాదకుడుగా. తెలుగు జనంలో, వారిమనస్సులలో ఇంకిపోయిన మనిషిని. అది నార్లకున్న స్థానాన్ని రుజువుచేస్తుంది అది గణనీయమైన స్థానం,

పత్రిక ప్రజల కొరముట్టు, ఆ కొరముట్టును వాడే సారథి సంపాదకుడు అట్టి సంపాదకుడుగా నార్ల నిశిష్ట స్థానాన్ని సంపాదించాడు. ఆయన చరితార్థుడు,

ఆయనకు మనం సమకాలికులమవడం గర్వకారణం.

నెహ్రూ వీలునామా

1954లోనే జవహర్‌లాల్ నెహ్రూ తన వీలునామాను వ్రాసుకున్నాడు తన తదనంతరం జరుగవలసిన క్రతువులను గురించిగూడా వ్రాశాడు. నెహ్రూ ఒక రకంగా హేతువాది. హేతువాది అంటే దేవుని నిమిత్తంగా జగత్క్రియ నడుస్తుంది అని భావించనివాడు. నెహ్రూకి దేవునిలో నమ్మకంలేదు. మతాలలో, క్రతువుల్లో వారికి నమ్మకంలేదు; నెహ్రూ ప్రాయకంగా-మతప్రమేయంలేని రాజ్యంగా-ఆయన అభివర్ణిస్తూ వుండేవాడు. అమేరకు ఆయన హేతువాది. అభ్యుదయవాది.

విల్లులోనేకాదు, ఆయన రచనలో అనేకచోట్ల నెహ్రూ తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తూవచ్చాడు. మతానికన్నా విజ్ఞానశాస్త్రానికీ, గ్రుడ్డినమ్మకాలకన్నా హేతువాదానికి, పురాణాలకన్నా చరిత్రకూ ప్రాధాన్యత యిస్తూ వ్రాస్తాడు.

అందువల్ల, తన మరణానంతరం మతరీత్యా మంత్ర తంత్రాలు పెడతారేమోనని, భాండసపోకడలు పోతారని, ఆయన వారసుల గుణాల్ని యెంచి, తన అభిప్రాయాల్ని కొన్నిటిని విల్లులో పొందుపరిచాడు.

దహనం చేయమన్నాడు దేహాన్ని. ఆస్తికలను కొన్ని గంగలో మిగిలినవి దేశంలోని వ్యవసాయభూములో చల్లమన్నాడు. గంగలో ఆస్తికల నిమజ్జనము చేయటంవల్ల, మోక్షంవస్తుందని కాని, ముక్తిదొరుకుతుందనికాని కాదు గంగ వారింటి దగ్గరగా ప్రవహించేది. ప్రకృతిలోని ఒక వాహిని గంగ. వారి సంబంధాన్ని ద్యోతకంచేయటానికి ఆస్తికల్ని గంగలో నిమజ్జించమన్నాడు యిది. చేదస్తంకాని చేదస్తం: మౌఢ్యంకాని మౌఢ్యం. అయితే, విల్లులో గంగలో కలిపితే తానేమీ అపేక్షించలేడనటం ఆయనలోని హేతుత్వాన్ని వెల్లడిస్తుంది. పొలాల్లో చల్లమనటం, దేశవ్యవసాయంతో తనకున్న సంబంధాన్ని, ప్రేమను వ్యక్తం చేయటానికట. వ్యవసాయభూములమీదికన్నా, పరిశ్రమ ప్రాంతాల్లో చల్లమంటే బాగుండేదెమో !

నెహ్రూ వారసురాలు, నెహ్రూ విల్లును అలస్యంగా ప్రచురిస్తే పోయేది, ప్రజలకు తెలియకుండా వుండేది. కాని, ఒకవైపు విల్లుప్రచురించి మరోవైపు ఒకానొక మతవాది, మత నాయకుడు గతించాడన్ని హంగామా చేశారు. ఆయనకు నమ్మకంలేని ఆత్మను కల్పించారు, దానికి శాంతిచేకూర్చే మత ప్రయత్నం చేశారు. ఆయన్ని మతవాదిగా చిత్రించారు. సూదకం పెట్టారు. దేశం చేత పట్టించారు. ప్రభుత్వం సూదకం పట్టింది. ప్రధాని పదవీ స్వీకారం సూదకం దాటిన తర్వాత, అర్ధరాత్రి ఒంటి గంటకు మంత్రులి పట్టీ రాష్ట్రపతికి యిచ్చారు. నమ్మకాలప్రభావం అట్టిది.

గురువుగారికి యెటువంటి శిష్యులు దొరికారో చూచారా ?

(1964)

నా లోకి నేను

బహుజనములలో నేను. నాలో నేనుగా వుంటూ. లోకం పోకడలను ఆశ్ర యిస్తూ, అర్థం చేసికొంటూ, అన్వయిస్తూ వుంటాను. నా ఆక్రందనలు వినిపిస్తాను; నా ఆలోచనలను వివరిస్తాను.

నాలోనేనంటే, మీలోమీరన్నమాటే; అంటే. మనలో మనమన్నమాట. అందరి యాతిబాధల్ని నావిగాచూచి, నా యాతిబాధల్ని మీవిగాచూపించి, వుభయుల వాదానివృత్తి కోసం సమిష్టిగా ప్రయత్నిద్దాము. యీ సమిష్టి భావానికి సహకారం ప్రధానంగా ఉండాలి; సహ కారమంటే ప్రజల్లో చైతన్య రూపంలో వచ్చేదిగా వుండాలి; ప్రభుత్వం పంపిణీచేసే పై దార్ల సహకారంగా వుండదు.

ఈ మధ్య నన్ను చాలా సమస్యలు సంక్షోభపరుస్తున్నవి. మన మీదికి చైనా వారు తెచ్చిన యుద్ధమే కాదు. వారు కావించిన శాంతి సూచనలే కాదు. యుద్ధాన్ని మనం ఎంతవ్యర్థంగా, అవసవ్యంగా అర్థం చేసుకుంటున్నామా అనేది ఒకటి. యుద్ధం పేరుతో అత్యవసర పరిస్థితుల్ని కల్పించి, ఆ పరిస్థితుల పేర మన వారు చేస్తున్న సందర్భాసందర్భశుద్ధి మరొకటి. మనవారి పదిహేను సంవత్సరాల పాలనా వైఫల్యంగా వచ్చిన జాతీయ విచ్ఛిత్తి కార్యక్రమం. యుద్ధంతో ఒక మూలకు పోయి, జాతీయైక్యత మెరుగు బంగారమై కూర్చొన్న వైనం చూస్తూ. జాతీయై క్యతాసారధ్యాలు, కాంగ్రెసు పార్టీ వారు. ఒక వర్గంవారి నాయకుడొస్తే రెండో వరం వారు రక్షణనిధుల నివ్వక, మా వర్గ నాయకులొచ్చినప్పుడు మా రక్షణ నిధుల నిస్తామనటం వేరొకటి. ఈ రక్షణ పేరుతో వేసిన ఆత్మరక్షణ సంఘాల్ని చూచి నప్పుడు యింకొకటి. ఆఫీసర్లను అడ్డంపెట్టుకొని వత్తిడి చేసి, గర్జించి, చైనా వాడు వచ్చి దోపే యేమి చేస్తారని బెదిరించి రక్షణనిధులను వసూలు చేయటం అసలుది. ఇవన్నీ నాలో నాకు సంక్షోభ కారణాలే; తీరని సమస్యలే :

నాలో నేననుకుంటాను. మానవునికి జీవిత మనుగడ విధాన పరిశీలనకన్నా. తన అధికారాన్ని ఆరాధిస్తూ కూర్చోవటం యింత హెచ్చుగా, పెద్దల్లో గూడా యెందుకు వుంటుందీ అని. అసలు అధికారపు పిచ్చి యెందుకు కలుగుతుంది. డబ్బుని కాదని, లంచాల్ని కాదని అధికారం కోసం లోకం యెంతగా తాండవిస్తుంది. అధికార తనకు దొరకకపోయినా, దొరికినవాని చుట్టూ కైవారం చేయటం ద్వారా యీ అధి కార తృష్ణను మానవుడెట్లు తీర్చుకొంటూ వున్నాడో చూడండి. అంతే కాదు. అధి కారంలో వున్నవాడి చుట్టూ తిరిగే వారిచుట్టూ యెంతమంది ఉత్సాహంగా తారాడు తారో చూడండి. యిన్ని డిగ్రీలు దిగినా అధికారంలోని మత్తు, నిషా సుఖప్రదా

యెట్లా నిలుస్తుంది. అధికారాన్ని చూచి, విని మనం యెంతగా ఆరాధిస్తున్నామో చూడండి. యీ చూపుల్లో, యీ చేతల్లో మానవత్వం యేమయిపోతుందో గమనించండి. అధికారానికి మనం పడే పోటీల్లో, అనధికార రంగంలో యేపనికన్నా మనం పడగలమా ? మానవునికి కొత్తమతం సరికొత్తజాడ్యం అధికార తాపత్రయం. ఎన్నో త్యాగాలు చేశామని డాంబికీకరించేవారు. ఒక్కవారం అధికారాన్ని త్యజిస్తారా ?

మంచిని మటుమాయం చేస్తేనే లేక, చేయటానికో మాత్రమే రాజకీయం ప్రస్తుతం పని చేస్తుంది. మోసాలకిది నిలయంగా ఆరాటాలకిది ఆకరంగా, యెత్తుగడలకిది కూడలి ఆత్మకిది పరమాత్మగా. మానవునకిది పరమపద సోపానపటంగా వాచికునకి గారడీగా, రౌచికునకిది చిత్రపటా విష్కరణగా. అవకాశవాదికిది ఆరని పరిశోధనా కెంద్రంగా తయారైయింది. యీ తయారుకు కారణం అధికారం. ఆవాసన నరాల్లోకి యెక్కితే, కాలకూటమన్నా దిగుతుందికాని యిది దిగదు.

"రాజకీయ" మనేదే తప్పు. యీనాడది "ప్రజాకీయింగా" మారాలి. రాజకీయాలు సాంఘికాలుగా మారాలి. మారి నప్పుడు అవి ప్రజాకీయాలౌతవి.

నేటి మన ప్రధాన కర్తవ్యం. రాజకీయాలను సాంఘికాలుగా మార్చగలగటం. జనాల సమస్యను, బహుజనాల సమస్యగా చేయాలి. దాన్నే, సమస్తజనా సుఖినోభవంతుగా చేయాలి.

దానికై నలోనేను విషయ పరిశోధన చేస్తువుంటాను. దానిలో మీరూ వుంటారు. నేనూ వుంటాను. మనమందరం వుంటాము అప్పుడే సమస్యా పరిష్కార మార్గాన్వేషణ జరుగుతుంది.

---

* పత్రికాలోకం యెక్కడనైనా ప్రజల దృక్పథాలను ప్రభుత్వానికి, ప్రభుత్వ విధాన దృక్పథాలను ప్రజలకు అన్వయంచేస్తూ, యేది యేవేళ వుచితమో వుభయులకు చెప్పుతూ, లోపాలను దిద్దేవేదికగా పని చెయ్యాలి.

—ఆవుల

* మనకు మతాలవారీ 'లా' పోయి, సివిల్ లావచ్చి, దేశ పౌరులందరికీ ఒకే చట్టం అన్వయం కావాలి. అప్పుడు వ్యత్యాసంలేని శాసన రాజ్యం ప్రారంభమౌతుంది

—ఆవుల

నవ్యమానవవాద సూత్రాలు

మానవుడు సమాజానికి నమూనా (Archtype); సహకార సామాజిక సంబంధాలు వ్యక్తిలోని అంతర్గత శక్తుల వికాసాని- దోహదం చేస్తాయి.వ్యక్తి వికాసమే సమాజ ప్రగతికి ప్రమాణం. సమాజ ఉనికి కి వ్యక్తులే ఆధారం. వ్యక్తుల యదార్థంగా అనుభవించే స్వాతంత్ర్యము, సుఖ జీవనాల మొత్తంగా కాని సమాజ స్వేచ్ఛ, ప్రగతి కేవలం ఊహా కల్పితాలు. అసాధ్యములు. వ్యక్తులు అనుభవంలోకి వచ్చినదే యదార్థమైన సుఖ జీవనం. జాతి, వర్గం పేర్లతో, మానవ సమాజానికి సమిష్టి భావాని; బలిచేస్తుంది. వ్యక్తుల సుఖ జీవనం యొక్క వ్యాపారమే సమిష్టి సుఖ జీవనం.

స్వేచ్ఛాపిపాస, సత్యాన్వేషణలు, మానవాభ్యున్నతికి ప్రధాన ప్రేరకములు. స్వేచ్ఛాపిపాస అనేది, శారీరకమైన జీవిత పోరాటాన్ని మానవుడు తనబుద్ధిబలంతో ఉద్వేగంతో ఉన్నతస్థాయిలో సాగించటమే. స్వేచ్ఛాపిపాసను ప్రతిచ్ఛాయయే సత్యాన్వేషణ. ప్రకృతిని గురించి క్రమానుగతంగ పెరిగేజ్ఞానం, భౌతికము, సామాజికము, ఐన ప్రకృతి శక్తుల దౌష్ట్యంనుండి విముక్తి సాధించుటలో మానవునికి ఉపకరిస్తుంది. జ్ఞాన విషయమే సత్యం.

వ్యష్టిగా గాని, సమిష్టిగా గాని జరిగే హేతుబద్ధమైన మానవ ప్రయత్నానికి లక్ష్యం స్వేచ్ఛా సముపార్జనమే. ప్రయత్నాను గుణంగా స్వేచ్ఛ క్షణ క్షణం వికాసం చెందుతుంది. సామాజిక యంత్రంలోని భాగంగా మాత్రమేకాక మానవులుగా, వ్యక్తులలోని శక్తులు పరిపూర్ణ వికాసం పొందటానికి గల ఆటంకాలను క్రమ క్రమంగా తొలగించటమే స్వేచ్ఛ. సమిష్టి కృషిగాని వ్యవస్థ కృషిగాని ఎంతవరకు ప్రగతిశీలము, ఎంతవరకు స్వేచ్ఛా దాయకము అని నిర్ణయించటానికి ఆ సమాజంలోని వ్యక్తుల ఉనికియే సాధనం. సమిష్టి కృషియొక్క నిర్ణయాన్ని అందలి వ్యక్తులకు కలిగినా ప్రయోజాన్నిబట్టి నిర్ణయించాలి.

మానవుడు, నియమబద్ధమైన ప్రకృతినుండి ఉద్భవిస్తున్నాడు. అందుచే అతడు ప్రాయికంగా హేతువాది. హేతుత్వం శారీరక లక్షణం కాబట్టి సంకల్పానికి (Will) విరుద్ధంకాదు. బుద్ధి కుశలత, ఉద్వేగమూ (Emotion) సామాన్య శారీరక లక్షణాలుగా ;రూపించవచ్చు. కాబట్టి చారిత్రక నియతి వాదం సంకల్ప బలానికి గల స్వేచ్ఛను కాదనలేదు. వాస్తవానికి మానవ సంకల్పమే బలీయమైన నిర్ణాయక శక్తి; కానిచో చరిత్ర గతిలో హేతుబద్ధంగ జరిగిన విప్లవాలకు ఆస్కారం ఉండేదేకాదు.

హేతుబద్ధము, శాస్త్రీయమూ ఐనా ఈ నియతివాదం ప్రకృతి ప్రయోజన సిద్ధాంత మని(Teleological)గానీ, మతవాదుల కర్మ సద్ధాంతమనిగానీ, భ్రమపడకూడదు.

భౌతికవాదాన్ని పోరపాటుగా అర్థం చేసుకోవటం వల్లనే చరిత్రను ఆర్థిక శాస్త్ర పరంగ నిర్వచించటం జరిగింది. ఆర్థిక శాస్త్ర నిర్వచనంలో ద్వైత్వభావం (Dualism) ఏర్పడింది; భౌతికవాదం, అద్వైతాన్ని (Monism) ప్రతిపాదించే సిద్ధాంతం చరిత్ర గమనం నియతమైనది కాని ఈ గమనానికి గల కారణాలు అనేకం, మానవ సంకల్ప బలానికి కేవలం ఆర్థిక అవసరాలే కారణం అని చెప్పలేము.

భావోత్పత్తి శరీర ధర్మాలలో ఒకటి, పరిసరాల అనుభూతి వల్ల భావోత్పత్తి జరుగుతుంది ఒకమారు ఉత్పన్నమైన భావాలు అంతరత సూత్రబద్ధములై జీవిస్తే. సమాజ పరిణామము, భావగమనము పరస్పర ప్రభావానికి లోనవుతూ, సమానాంతరంగా పురోగమిస్తై. ఐతే, మానవ పరిణామంలోని ఏ దశలోను ప్రత్యేకించి చారిత్రక సంఘటనలకు భావ ఉద్యమాలకు మూటియైన సంబంధాలను నెలకొల్పజాలము. సాంస్కృతిక రీతులు, నైతిక విలువలు కేవలము వ్యవస్థాపిత ఆర్థిక సంబంధాల పునాదులపై నేర్పడిన భావనా సౌధాలుకాదు. అవికూడ చరిత్రచేత ఆంశికభావగమన చరిత్రలోని సూత్రాలచేత నియమితమైనవే.

స్వేచ్ఛాయుత నవ ప్రపంచాన్ని సృష్టించాలంటే సమాజ, ఆర్థికపునర్నిర్మాణ 'స్థాయిని దాటి విప్లవం ముందుకు సాగాలి. "పీడిత వర్గాల పేరుతో రాజకీయాధికారాన్ని కైవసం చేసికొని ఉత్పత్తి సాధనాల్లో సొంత ఆస్తిని రద్దు చేసినంత మాత్రాన స్వేచ్ఛ అవతరించి తీరుతుంది," అనుకొనడం పొరపాటు.

స్వేచ్ఛయే లక్ష్యం. ఆ లక్ష్య సాధనకు కమ్యూనిజంగాని సోషలిజంగాని ఎంతవరకు ప్రయోజన కారులు అనే విషయాన్ని అనుభవం ద్వారా నిర్ణయించాలి. జాతి, వర్గము, అనే ఊహామాత్ర సమిష్టి సూత్రానికి రక్తమాంసాదులు గల మానవుని బలిచేసే రాజకీయ విధానంగాని, ఆర్థిక ప్రయోగం కాని స్వేచ్ఛకు అనుకూల సాధనంకాదు. స్వేచ్ఛను నిరాకరించడం ద్వారా స్వేచ్ఛను సాధిస్తామనటం అసంబద్ధమైన విషయము. ఊహా కల్పితమైన సమిష్టి భావ పూజాపీఠంమీద వ్యక్తిని బలి చేయడం స్వేచ్ఛ కాజాలదు. వ్యక్తికి గల సర్వంసహాధికారాన్ని గుర్తింపక స్వేచ్ఛను నిస్సారమైన భావనగా త్రోసివేసే సాంఘిక సిద్ధాంతంవల్లగాని సమాజ పునర్నిర్మాణ ప్రణాళిక వల్లగాని కలిగే ఫలితాల విప్లవ ప్రాధాన్యత, ప్రగతి, చాలా సంకుచితంగా ఉంటయ్.

సమాజ రాజకీయ నిర్మాణమే రాజ్యం. రాజ్యం అదృశ్యమౌతుందనే కమ్యూనిస్టు సిద్ధాంతం కేవలం అపోహయేనని అనుభవం వల్ల తేలిపోయింది. సమాజ పరమైన పరిశ్రమలతో, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానానికి పటిష్ఠమైన రాజకీయ యంత్రాంగం అవసరం. ఆ యంత్రాంగం ప్రజాస్వామ్యం అదుపులోనున్నవుడే నవ సమాజములో స్వేచ్ఛకు రక్షణ ఉంటుంది. రాజకీయ ప్రజాస్వామ్యము, వ్యక్తిస్వేచ్ఛ పునాదులయినప్పుడే వినియోగం కొరకే ఉత్పత్తి జరిపించవచ్చు

ప్రభుత్వ యాజమాన్యంగానీ, ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానంగానీ శ్రామికుల దోపిడిని ఆపుచేయజాలవు. సంపదను సమంగా పంపిణీ చేయనూలేవు. ఆర్థిక ప్రజాస్వామ్యం లేక రాజకీయ ప్రజాస్వామ్యం అసంభవమైనట్లే, రాజకీయ ప్రజాస్వామ్యం లేని ఆర్థిక ప్రజాస్వామ్యం అసంభవం.

నియంత్రృత్వం చిరస్థాయిగా ఉండటానికే ప్రయత్నిస్తుంది. సామర్థ్యమూ సమిష్టి కృషీ, సమాజప్రగతి అనే సాకులతో రాజకీయ నియంత్రృత్వంలో అమలు జరిగేప్రణాళికావిధానం వ్యక్తి స్వేచ్ఛను నిర్లక్ష్యం చేస్తుంది. అందుచే సోషలిస్టు సమాజంలో ప్రస్తుతం భావింపబడుతున్న ఉన్నతస్థాయి ప్రజాస్వామ్యం అనుభవమౌతుంది. నియంత్రృత్వం తన లక్ష్యాన్ని తానే నిరోధిస్తుంది.

అనుభవంలో లాంఛన ప్రాయ ప్రజాస్వామ్యంలోని లోపాలు వ్యక్తమైనై అధికారం పరదత్తం (delegate) చేసే పద్ధతే, ఆలోపాలకు కారణం. ప్రజాస్వామ్యం సమర్థంగా ఉండాలంటే సర్వథా అధికారం ప్రజలపరంగాఉండాలి. తమ సర్వం సహాధికారాన్ని పటుతరంగా వినియోగించు కొనటానికి, ఎప్పుడోగాక నిత్యమూ అధికారన్ని చలాయించుకొనే సదుపాయాలను ప్రజలు ఏర్పరచుకోవాలి అణువణువులుగా విడివడియున్న పౌరులు కార్యాచరణలో శక్తిహీనులౌతున్నారు తమ సర్వంసహాధికారాన్ని వినియోగించటానికి, ప్రభుత్వ యంత్రాంగంపై స్థిరమైన అజమాయిషీ చలాయించటానికి వారికి సాధనాలు లేవు.

లాంఛనప్రాయ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, విపరీతవ్యాఖ్యానాలకులోనై ఉదారవాదం (Liberalism) నగుబాట్లపాలైంది. స్వేచ్ఛా వాణిజ్యసూత్రం (Laisses faire) మనిషిని మనిషి దోచుకోనటానికి చట్టబద్ధమైన అవకాశం కల్పించింది. వ్యక్తివాదం (Individua– lism) స్వేచ్ఛాదాయకమైనదే: కాని 'డబ్బు మనిషి' (Economic man) అనే భావం ఆ గుణాన్ని పరిహరిస్తున్నది. డబ్బు మనిషి బానిసై నాబౌతాడు: బానిస యజమానియైనా బౌతాడు మానవుని గురించి ఈ నీచభావానికి స్వస్తి చెప్పి యథార్థమైన భావాన్ని అంటే హేతుత్వం మానవుని సహజ లక్షణమని, హేతుశీలికావటంచే అతడు నీతిపరుడు అనే భావాన్ని స్థాపించాలి.

నీతి అనేది మనస్సు (Conscience) ని చేసే విజ్ఞాపన; ఇక మనస్సు అనేది అప్రయత్నంగా పరిసరాలను గుర్తించి తదనుగుణంగా వ్యవహరించే శక్తియే. కాబట్టి నీతి మానసిక స్థాయిలో జరిగే యాంత్రికమైన జీవప్రవృత్తి; అందుచే అది హేతుబద్ధము.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి నియంతృత్వం ప్రతామ్నాయం కాదు; నిర్మాణాత్మక ప్రజాస్వామ్యమే ప్రత్యామ్నాయం. అట్టి నిర్మాణాత్మక ప్రజాస్వామ్యం ఒక పిరమిడ్ ఆకారంలో వుంటుంది: దేశవ్యాప్తంగ నిర్మింపబడిన ప్రజాసంఘాలే దానికి పునాది; శిఖరంపార్లమెంటు. ఈ విధానంలో సమాజ రాజకీయ నిర్మాణం సమాజంతో సహాయోగము చెందుతుంది. తత్ఫలితంగ రాజ్యం శాశ్వతమైన ప్రజాస్వామికపు అదుపులో ఉంటుంది.

మానవుడు ఆలోచనా పరుడు; వ్యక్తిగా మాత్రమే ఆలోచనా పరుడు కాగలుగుతున్నాడు. ఆలోచనా పరుడైన మానవుడు తన ప్రపంచానికి తానే కర్త; ఇదే చరితకు ప్రాతిపదికయైన సూత్రము, ఈ సూత్రాన్ని బలపరచటమే విప్లవాత్మకమైన స్వేచ్ఛాదాయకమైన ఏసామాజికసిద్ధాంతానికైనా కర్తవ్యం, మేధస్సు ఒక ఉత్పత్తి సాధనం; అది ఉత్పత్తిచేసే సరుకం చాలా విప్లవాత్మకం. ప్రాతను నిర్మూలించగల భావాలు విప్లవానికి చాలా అవసరం. తమ సృజనా సామర్థ్యాన్ని గుర్తించి, ప్రపంచాన్ని పునర్నిర్మించాలనే దృఢసంకల్పం కలిగి బాహ్యప్రగతి చే నుత్సాహవంతులై, 'స్వేచ్ఛా మానవులతో స్వేచ్ఛాసమాజం' అనే ఆదర్శంతో ఉద్దీప్తులైన మానవుల సంఖ్య ఇతోధికంగా పెరిగిన కొలది ప్రజాస్వామ్యం సంభవం కాగల అనుకూల పరిస్థితు లేర్పడతై.

సామాజిక అభ్యుదయంలోని మూలసూత్రాన్ని పునరుద్ఘాటించటం మీదనే సాంఘిక విప్లవ విధానమూ, కార్యక్రమమూ, ఆధారపడాలి. స్వేచ్ఛ సూత్రాలను గురించి, హేతుబద్ధమైన సహకార విధానాన్నిగురించీ ప్రజలకు చైతన్యం కలిగించే నిరంతర కృషిద్వారా సాంఘిక పునరుజ్జీవనం సాధనమౌతుంది. అప్పుడు ప్రజలు పటిష్ఠమైన ప్రజాసంఘాలుగా సమీకృతులై విప్లవానంతర వ్యవస్థకు సాంఘిక, రాజకీయ పునాదులు నిర్మింపగలుగుతారు. చైతన్యవంతులయినా వ్యక్తులుసంఖ్య పెరగతూ ప్రజాసంఘాలు విస్తృతం కావడం సాంఘిక విప్లవానికి చాలా ముఖ్యం. అదేవిధంగా స్వేచ్ఛ హేతుత్వం సామరస్యం అనే సూత్రాల మీదనే విప్లవ కార్యక్రమం ఆధారపడాలి. తత్ఫలితంగా సామాజిక జీవిత విధానంలో అన్నిరకాల గుత్త పద్ధతులు, స్వార్థపరత్వాలు తొలగిపోతవి.

మానవుణ్ణి మానవుడు దోచుకునే అవకాశం తొలగిపోయే విధంగా సమాజ ఆర్థిక విధానాన్ని పునర్నిర్మించటమే సమూల ప్రజాస్వామ్యానికి ప్రధమ నిబంధన.

సమాజంలో సభ్యులైన వ్యక్తులపై వైజ్ఞానిక కళాత్మక మానవ శక్తులు వికసించటానికి భౌతిక అవసరాలు అభివృద్ధి కరంగా తృప్తి పొందాలి. జీవన ప్రమాణంలో క్రమాభివృద్ధికిహామీయివ్వగల ఆర్థికపునర్నిర్మాణమ సమూలా ప్రజాస్వామ్యానికిపునాది స్వేచ్ఛ అనే గమ్యంవైపు పురోగమించడానికి ఆర్థిక విముక్తి పొందడం అవసరం.

నవసమాజ ఆర్థిక విధానం రెండు సూత్రాలపై ఆధారపడి వుంటుంది. వినియోగం కొరకే వుత్పత్తి; మానవ అవసరాల ననుసరించి పంపిణీ, ఇక నవసమాజ, రాజకీయ వ్యవస్థ, ఆచరణలో వాస్తవికాధికారం ప్రజలకు లేకుండా అధికారం చేసే అధికారదత్త విధానం మీదగాక, ప్రజా సంఘాల ద్వారా వయోజను లందరూ ప్రత్యక్షంగా జోక్యం కల్గించుకొనే విధానంపై ఆధారపడుతుంది విజ్ఞానాన్ని విశ్వవ్యాప్త మొనర్చటంపైనే ఆసమాజ సంస్కృతి నిలబడుతుంది. అందులో వైజ్ఞానిక, సృజనాత్మక కార్యక్రమాలమీద పెత్తనం తక్కువ, వానికి ప్రోత్సాహమూ అవకాశము ఎక్కువ ఈనవసమాజం శాస్త్రీయంగా హేతుత్వంపై నిర్మింపబడినందున, ప్రణాళికాబద్ధమై వుంటుంది. ఐతే ఈ ప్రణాళిక వ్యక్తి స్వేచ్ఛయే లక్ష్యంగా తయారౌతుంది, ఈ విధంగా రాజకీయ-ఆర్థిక-సాంస్కృతిక ప్రజాస్వామ్యమైన నవసమాజం తన్నుతాను స్వచ్ఛందంగా రక్షించుకొన గలుగుతుంది.

ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని సాధించి స్వేచ్ఛా ప్రపంచాన్ని సృష్టించాలనే దృఢ సంకల్పంతో సన్నిహితులైన మానవుల సమిష్టి కృషి ద్వారా సమూల ప్రజాస్వామ్యమనే ఆదర్శం సాధ్యమౌతుంది. ఇట్టి మానవులు భావి రాజ్యవ్యవస్థలో పరిపాలకులుగాగాక, ప్రజలకు మార్గ దర్శకులుగా, మిత్రులుగా. దార్శనికులుగా మాత్రమే వ్యవహరిస్తారు స్వేచ్ఛా అనర్థానికి అనుగుణంగా, రాజకీయ ఆచరణ హేతుబద్ధమౌతుంది. అందుచే నది నీతివంత మౌతుంది. ప్రజలలో స్వేచ్ఛాశక్తి పెరిగిన కొలది, వారి కృషికి బలం చేకూరుతుంది. చివరకు, ప్రబుద్ధమైన ప్రజాభిప్రాయంపైనా, వివేకవంతమైన ప్రజా సహకారంమీదా సమూల ప్రజాస్వామ్యం అమలులోనికి వస్తుంది. అధికారకేంద్రీకరణ స్వేచ్ఛకు ఆటంకమని గుర్తించటంవల్ల సమూల ప్రజాస్వామ్యవాదులు విస్తృతమై అధికార వికేంద్రీకరణకు కృషిచేస్తారు.

చివరకు తేలిన సారాంశం ; వ్యక్తిస్వేచ్ఛను హరించకుండ సమాజ అభ్యుదయానికి దోహదమిచ్చే విధంగా పునర్నిర్మించటానికి పౌరులను విద్యావంతులుగా చేయటం ముఖ్య అవసరం. పౌరుని పౌర, రాజకీయ శిక్షణకు ప్రజా సంఘాలే పాఠశాలలుగా ఉపకరిస్తై. సమూల ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ, నిస్సంగులై తప్పుకు తిరిగే వ్యక్తులను సైతం ప్రజాహిత కార్యాలలో పాల్గొనేటట్టు చేస్తుంది.

అట్టి వ్యక్తులచేత నడపబడే ప్రభుత్వయంత్రాంగం ఒకవర్గ మరొకవర్గంపై అధికారం చలాయించటానికి సాధనంకాదు. ఆధ్యాత్మిక స్వేచ్ఛ సాధించిన వ్యక్తులుఅధికారంలో ఉన్నప్పుడే దాస్యశృంఖలాలను ఛేదించి అందరికీ స్వేచ్ఛను ప్రసాదింప గలుగుతారు.

రాడికల్ సిద్ధాంతం శాస్త్ర విజ్ఞానాన్ని సమాజ నిర్మాణంలో అంతర్భాగంగా చేస్తుంది; వ్యక్తిత్వానికీ సమిష్టి జీవితానికి పొత్తుసాధిస్తుంది, స్వేచ్ఛకు నైతిక, మానసిక, సాంఘిక ప్రాధాన్యతను చేకూరుస్తుంది; ఆర్థిక నియతివాదంలోనూ భావగమన వాదంలోనూగల గతితార్కికాలను గమనించి సమగ్రసామాజికాభ్యుదయ సిద్ధాంతాన్ని రూపొందించింది; ఆ సిద్ధాంతం ఆధారంగానే నేడు సామాజిక విప్లవానికి అవసరమైన విధానాన్ని, కార్యక్రమాన్ని నిర్ణయించింది.

"మానవుడే అన్నిటికి ప్రమాణం" (Protogorous) "మానవజాతికి మానవుడే మూలం" అనే సూత్రములనుండి 'రాడికలిజం' (Radicalism) ఉత్పన్నమైంది. ఆధ్యాత్మికంగా విముక్తిపొందిన నీతిపరులు సమిష్టి కృషిద్వారా ప్రపంచాన్ని శ్రేయోరాజ్యంగా (Common Wealth)విశ్వభ్రాతృత్వ వ్యవస్థగా పునర్నిర్మించటమే రాడికలిజం ఆశయం.

---

* అవినీతిని మరో అవినీతితో ఎదుర్కోరాదు అవినీతిని నీతితో కొట్టగలం.

—ఆవుల

* యుద్ధం కావాలని నేనుకోలేదు. యుద్ధంవస్తే నాకు యిష్టంలేకపోయినా, నా కంత భయమూలేదు. యుద్ధం కావాలని నేనంటే నేనుయుద్ధోన్మాని; యుద్ధం యెపరో తెచ్చి, నానెత్తిన పెడితే, దాన్ని చూచి నేను కంగారుపడితే నేను పిరికివాడిని. నా కండ్లలో పిరికితనంలేదు. నా రక్తంలో వుడుకు తనంలేదు.

—ఆవుల

* పూర్వం ఉన్న సాంఘిక అస్పృశ్యతస్థానే యిప్పుడు వచ్చే రాజకీయ అస్పృశ్యతను మనం తేలికగా అర్థంచేసికో వచ్చు. సాంఘిక అస్పృశ్యత నశించాలని మనం నిర్భయంగా అంటాము. అట్లాగే రాజకీయ అస్పృశ్యత నశించాలి అని మనం నిర్భయంగా అనాలి.

—ఆవుల

* మతపిచ్చి రెచ్చి మానవుణ్ణి మరగాచేసి ఆ సేతురూ వినాయకుణ్ణిగా చేస్తుంది. అడ్డం తిరగాలి. అడ్డీలు వేయాలి. యీ మత ప్రచార వాహనులకు బ్యారేజీలు కట్టించాలి.

—ఆవుల

రాడికల్ హ్యూమనిజం

హ్యూమనిజం పాతమాట, యూరప్‌లోయెన్నో దేశాల్లో హ్యూమనిస్టు వుద్యమాలు నడిచినై. యిప్పుడుగూడా అమెరికా, యింగ్లండు, యూరప్‌లో చాల హ్యూమనిష్టు వుద్యమాలున్నై నేటి హ్యూమనిష్టుల వుద్యమాలకు నాటి హ్యూమనిష్టులవుద్యమాలకు, సిద్ధాంతాలలో చాలా వ్యత్యాసంవుంది. కాని, మానవుడు మూలంగా యెంచబడటం సామ్యగుణంగావుంది.

ఎం ఎన్. రాయ్ నాయకత్వాన మనదేశంలో, రామమోహనరాయ్ మొదలైన వారిచే ప్రారంభింపబడిన భావ విప్లవ వుద్యమాన్ని తిరిగి పునరుద్దీపితం చేయటం జరిగింది రాయ్ మొదటిస్థుగా, జాతీయవాదిగా, అంతర్జాతీయవాదిగా కమ్యూనిస్టుగా, మార్క్సిస్టుగా వివిధ దేశాల్లో పాల్గొని, అనేక భాషలు నేర్చి, అనేక దేశాల ప్రజల మనఃప్రవృత్తులు అవగాహన చేసుకొని మొదటిజాత్యాభిమానం, జాతీయతను వర్జించి; అంతర్జాతీయవాదాన్ని అవతలకు నెట్టి, కమ్యూనిజాన్ని కాదని, మార్క్సిజాన్ని సంపూర్ణంగా సవరణచేసి, హ్యూమనిస్టు బాటకు వెలుగుల్ని చూప నారంభించాడు.

1944 నుండి యీ భావాలు రాయ్‌లో గోచరిస్తవి. గాంధీని విమర్శిస్తూ రాయ్‌వ్రాసిన "ప్రాబ్లం ఆఫ్ ఫ్రీడం" అన్న పుస్తకంలో యీ ప్రాతిపదికల్ని వేశాడు. 1948 డెహరాడూన్ రాజకీయ పాఠశాలలో హ్యూమనిస్టు సిద్ధాంత ప్రధాన పునాదుల్ని నిర్వచించి, ఆ తత్వ పరిశీలన సమగ్రస్థాయిలో చేశాడు. అది మే నెలలో 1948 డిశంబరులో బాంబేలో జరిగిన రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ మహాసభలో 21 సూత్రాలు (ఈ దిగువనే అవి ముద్రింపబడినై) ప్రతిపాదించి, "కమ్యూనిజానంతరం" అన్న గ్రంధంలోరాయ్ వగైరాలు హ్యూమనిజాన్ని శాస్త్రీయ పునాదుల మీద నిలిపారు.

తదను కూలంగా. 1948లో రాడికల్ పార్టీని రద్దుచేసి, రాడికల్ హ్యూమనిస్టు వుద్యమాన్ని కలకత్తా మహాసభలో ప్రారంభించారు దీనికి ముందు 15వఆగష్టు 1947లో స్వతంత్ర దినోత్సవం నాడు "నవ్యమానవ వాదం" అనే ప్రణాళికను ప్రచురించి, "కమ్యూనిస్టు మేనిఫెస్టో" ప్రచురించిన 100 సంవత్సరాలకు, నవశకారంభాన్ని రాయ్ మేధోరంగంలో చేశాడు.

ఇప్పుడు అమెరికాలో 43 "హ్యూమానిస్టు చాప్టర్లు" వున్నవి. అనగా సంఘాలు అమెరికన్ హ్యూమనిస్టు ఎసోసియేషన్ వుంది 'ది హ్యూమనిస్టు' అనే ద్వై మాసపత్రిక ఏల్లోస్ప్రింగ్స్ ఒహియో రాష్ట్రంలో వుంది

బ్రిటన్‌లో 'ది హ్యూమనిస్టు వుద్యమం విశ్వవిద్యాలయాల్లో విశేషంగావుంది. విజ్ఞ లోకంలో రస్సెల్, జూలియస్ హక్సుళే, బ్లాక్‌హామ్ మొదలయినవారు ప్రసిద్ధులు.

హాలెండులో 12,000 సభ్యత్వంతో హ్యూమవిష్టు వుద్యమంవుంది యూరపు అన్ని దేశాల్లోనూ కొంత కొంతగా వుంది

దీనికి 'ఎతికల్' సంఘాలు అనుబంధ సంఘాలుగావున్న "ప్రపంచ హ్యూమనిస్టు, ఎతికల్ ఎసోసియేషన్" స్థాపించబడింది. డాక్టర్ వాన్‌హ్రాగ్ (హేగ్) దీని అధ్యక్షులు మన దేశంలోని రాడికల్ హ్యూమనిస్టు వుద్యమం, యీ ప్రపంచ సంఘాన్ని స్థాపించిన సంస్థలో ఒకటి.

రాడికల్ హ్యూమనిజం ఒక ప్రపంచ దృక్పథం, ఒక ప్రపంచ వుద్యమం, ఒక అంతర్జాతీయ తత్వం.

ఈ దృష్టితో రాడికల్ హ్యూమనిజాన్ని పరిశీలించ వలసివుంది. ఇదొక తత్వం, రాయ్ దీని దార్శనికుడు, అంటే వారొక్కరే నిర్మించారని కాదు-అనేక చర్చల్లో యెందరో పాలొన్న వరవడుల్లో యిది కుదిరి నిర్వచింపబడింది

రాడికల్ హ్యూమనిస్టు ముఖ్య ప్రతిపాదనలేమిటి ?

తాత్వికంగా

ప్రతి రాజకీయ వుద్యమానికి ఒక సిద్ధాంత ప్రతిపాదన వుండాలి. ఆసిద్ధాంతం స్వయం సమృద్ధమై, ఒక తాత్విక దృష్టితో వుండాలి. రాడికల్ హ్యూమనిస్టు, తత్వంలో, మానవుడు వ్యక్తిగా సమాజానికి నమూనా,మూలరాయి, పునాది. వ్యక్తి వున్నారు. కాని, విడిగా వ్యక్తి తనకు తాను మనుటకన్నా. తోడి మానవునితో, సహకార సంబంధాల్ని పెట్టుకొని సహకార జీవిగా-సమాన ప్రతిపత్తి కల్గిన జీవులుగా వారందరూ మనటానికి, సమాజ వ్యవస్థను నిర్మించుకుంటాడు. అందరి వ్యక్తుల మధ్య సరియైన సహకార భావాలు లేక, వికారాలు పెరిగి, అధికార జ్వంఛణ హెచ్చి, నియంత్రుత్వాలు, పోరాటాలు పెరుగుతై. యీ వికారాల్నే, మానవ ప్రాకారాలుగా యెంచి, భ్రాంతిపడి, వాటిమీదనే సౌధనిర్మాణాలు, సాంఘిక ప్రణాళికలు వేస్తారు, ఆతప్పుల వల్లనే లోకంలో హెచ్చుచెడులు అవతరించినై.

మానవుణ్ణి తోడి మానవుడు నమ్మక, తానుతోటివానికన్నా ప్రతిభుడనని అహంకరించి, తన ఆలోచన మీదనే లోకం నడవాలని భావించి, మానవునిలోని వికారాల్ని రెచ్చగొట్టి, అధికారాన్ని చేబట్టి, నియంతలుగా తయారౌతున్నారు.

అది పోవాలంటే, మానవుల్లో నమ్మకం కుదిరే విధానం వుండాలి. మానవుడు ప్రాయికంగా హేతువాది. అందువల్లనే అతనిలోని హేతుత్వం పెరగగల విధానంలో అతను నైతిక శీలిగా వుండగలడు. నీతికి అతని హేతువేచాలదు. దేవుడు అవసరం లేదు. ప్రకృతిలో తన సంబంధాన్ని వీడని మానవుడు. యీ హేతుత్వాన్ని ప్రకృతి నుండే తన వారసత్వంగా గ్రహించాడు. తన జీవిత పోరాటాల్లో దీనినే వివేకంగా, తెలివిగా వాడుకుంటాడు. మార్చు కుంటాడు.

అందువల్ల తవపైతాను ఆధారపడి, తన భవితవ్యానికి తానే అధినేతనని, నిర్ణయక రనని గ్రహించి కృషిచేస్తాడు.

కొద్దిలో తాత్విక భాగంలో హ్యూమనిజం చెప్పేదిది.

రాజకీయంగా :

రాజకీయంగా పార్టీలు, వర్గాల ప్రతిబింబాలన్న వాదం దృష్టాన్తమేమి, కాక ప్రజాస్వామ్యానికి పార్టీలు అందుమా రెండు పార్టీలు-కావాలన్న వారి దృక్పథాలేమి, సక్రమ మైనవి కావనీ, పార్టీలు ఆర్థిక స్వార్థాలన్నా హీనస్వార్థాలను పేరేపించ గలవని, అందువల్ల రాడికల్ పార్టీని 948లో రద్దు చేసినట్లే, లోకంలోని పార్టీలన్నీ రద్దు కావాలి.

పార్టీల పుట్టుకకు కారణాలను అరసి, అది వాడి పోయెటట్లు చెయ్యాలంటే, అధికారం వల్ల పెరిగిన పార్టీలు, అధికార కేంద్రీకరణతో పుంజు కున్నపార్టీలు, అధికార వికేంద్రీకరణతో బలహీనపడగలవని భావించవచ్చు.

అధికార వికేంద్రీకరణ వల్ల ప్రజలదగ్గరకు, రోజువారిగా అధికార యంత్ర చలామణి వెళ్ళాలనీ, అట్లా ప్రజలు నూటిగా అధికార యంత్రాన్ని వినియోగించు కోగలిగితే, వికేంద్రీకరణ జరిగి, వ్యక్తివోటరుగా తన సార్వభౌమత్వాన్ని నిలుపుకో గలడనీ, అప్పుడు అధికారాన్ని దత్తతచేగవలసిన అవసరంవుండదనీ, అప్పుడు వ్యక్తి భ్రష్టుకు కాక, బలపడతాడనీ, పార్టీల రద్దును అధికార వికేంద్రీకరణను ముడిపెట్టి పరిశీలిస్తారు. పార్టీరహిత రాజకీయాల్ని ప్రచారం చేస్తారు.

శాసనాధికారం తప్ప కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు కార్యనిర్వాహకాధికారం వుండ రాదనీ, అది వికేంద్రీకృతం కావాలనీ, పంచాయతీలు రాష్ట్రంలో 15,000 చిల్లర గ్రామాల్లో కలవు. గనుక, వాటినే ప్రజాసంఘ కార్యక్రమనిర్వేదికలనుగా చేయవచ్చు నని, "రికాల్, రిఫరెండం, యినిషియేటివ్" అన్న మౌలిక ప్రజాస్వామ్య సూత్రా లను పంచాయితీల ద్వారా అమలు పరచాలనీ, అధికారాలు గ్రామ స్థాయిలో జిల్లా స్థాయిలో వుండాలని కోరుతుంది.

ఆర్థికంగా :

తాత్విక, రాజకీయ భావాను సారిగా ఆర్థికరంగంలో సహకార ఆర్థికవ్యవస్థను హ్యూమ నిజం భావిస్తుంది. జాతీయీకరణ, సంఘటనం చేయటం అంటే ప్రభుత్వ

అది పోవాలంటే, మానవుల్లో నమ్మకం కుదిరే విధానం వుండాలి. మానవుడు ప్రాయికంగా హేతువాది. అందువల్లనే అతనిలోని హేతుత్వం పెరగగల విధానంలో ఆతను నైతిక శీలిగా వుండగలడు. నీతికి అతని హేతువేచాలను. దేవుడు అవసరం లేదు. ప్రకృతిలో తన సంబంధాన్ని వీడని మానవుడు. యీ హేతుత్వాన్ని ప్రకృతి నుండే తన వారసత్వంగా గ్రహించాడు. తన జీవిత పోరాటాల్లో దీనినే వివేకంగా, తెలివిగా వాడుకుంటాడు. మార్చు కుంటాడు.

అందువల్ల తనపైతాను ఆధారపడి, తన భవితవ్యానికి తానే అధినేతనని, నిర్ణయక రనని గ్రహించి కృషిచేస్తాడు.

కొద్దిలో తాత్విక భాగంలో హ్యూమనిజం చెప్పేదిది.

రాజకీయంగా :

రాజకీయంగా పార్టీలు, వర్గాల ప్రతిబింబాలన్న వాదం దృష్ట్యానేమి, కాక ప్రజాస్వామ్యానికి పార్టీలు అందునూ రెండు పార్టీలు-కావాలన్న వారి దృక్పథాలేమి, సక్రమ మైనవి కావనీ, పార్టీని ఆర్థిక స్వార్థాలన్నా హీనస్వార్థాలను పేరేపించ గలవని, అందువల్ల రాడికల్ పార్టీని 948లో రద్దు చేసినట్లే, లోకంలోని పార్టీలన్నీ రద్దు కావాలి.

పార్టీల పుట్టుకకు కారణాలను అరసి, అది వాడి పోయేటట్లు చెయ్యాలంటే, అధికారం వల్ల పెరిగిన పార్టీలు, అధికార కేంద్రీకరణతో పుంజు కున్నపార్టీలు, అధికార వికేంద్రీకరణతో బలహీనపడగలవని భావించవచ్చు.

అధికార వికేంద్రీకరణ వల్ల ప్రజలదగ్గరకు, రోజువారిగా అధికార యంత్ర చలామణి వెళ్ళాలనీ, అట్లా ప్రజలు సూటిగా అధికార యంత్రాన్ని వినియోగించు కోగలిగితే, వికేంద్రీకరణ జరిగి, వ్యక్తివోటరుగా తన సార్వభౌమత్వాన్ని నిలుపుకో గలడనీ, అప్పుడు అధికారాన్ని దత్తతచేయవలసిన అవసరంవుండదనీ, అప్పుడు వ్యక్తి భ్రష్టుకాక, బలపడతాడనీ, పార్టీల రద్దును అధికార వికేంద్రీకరణను ముడిపెట్టి పరిశీలిస్తారు. పార్టీరహిత రాజకీయాల్ని ప్రచారం చేస్తారు.

శాసనాధికారం తప్ప కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు కార్యవర్గాధికారం వుండ రాదనీ, అది వికేంద్రీకృతం కావాలనీ, పంచాయతీలు రాష్ట్రంలో 15,000 చిల్లర గ్రామాల్లో కలవు. గనుక, వాటినే ప్రజాసమ కార్యక్రమనిర్వేదికలనుగా చేయవచ్చు నని, "రికాల్, రిఫరెండం, యినిషియేటివ్" అన్న మౌలిక ప్రజాస్వామ్య సూత్రా లను పంచాయితీల ద్వారా అమలు పరచాలనీ, అధికారాలు గ్రామ స్థాయిలో జిల్లా స్థాయిలో వుండాలని కోరుతుంది.

ఆర్థికంగా :

తాత్విత, రాజకీయ భావాను సారిగా ఆర్థికరంగంలో సహకార ఆర్థికవ్యవస్థను హ్యూమ నిజం భావిస్తుంది. జాతీయీకరణ, సంఘపరం చేయటం అంటే ప్రభుత్వ

మనలో మనం

రాయిస్టులుగా మనవయస్సు 35 ఏండ్లు. రాడికల్ లీగ్ అఫ్ క్రాంగెసు వాదులుగా మనకు 27 యేండ్లు. రాడికల్ డెమొక్రాటిక్ పార్టీగా 26 సంవత్సరాలు. ప్రజల ప్లానుతో 20యేళ్ళు స్వతంత్ర భారత రాజ్యాంగంతో 20యేళ్ళు. రాడికల్ హ్యూమనిస్టులుగా మనకు 18ఏళ్ళు. రాడికల్ పార్టీని రద్దు చేసుకున్న పార్టీరహిత ప్రజాస్వాములుగా మనకు 16 యేండ్లు, తెలుగనాట, రాడికల్, రాడికల్ హ్యూమనిస్టు, సమీక్షలు నడపటంలో 22 వత్సరాల వయస్సు కలదు. యిది మనఘనత.

రాయ్‌ని ఒక పత్రికా విలేఖరి ఫైజీపూర్ కాంగ్రెసు సభల్లో కలిసి 'మీకు ఈ దేశంలో గతం లేదుగదా....' అని యేదో అడుగబోతుంటే, రాయ్ ఉపాలిన 'నాకీ దేశంలో చాలా భవిష్యత్తువుంది' అన్నాడట.

కాని మనకు చాలా గతం ఉన్నటికి యేర్పడింది. కొంచెం స్వగతం చెప్పుకోనిస్తే, కొన్ని మాట లనాలని వుంది.

మనకొక గతం వుందా ? అదొక గతమేనా ? అసలిమనదేనా ? ? ?
మనకొక భవిష్యత్తు వుందా ? అది మనది కాగలదా ?

యింతవరకు రాజకీయంగా, ఆర్థికరంగంలో, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో మనం యేమి సాధించాము ? సాహిత్యాన్ని యేమి వుత్పత్తి చేశాము ? మన రీతులు, గీతలు, నీతులు యెట్లా వున్నవి ?

1948 యెన్నిల్లో మన పాత్రయేమి ? 1952 ఎన్నికల్లో పాత్రయేమి ? 1957 లో యేమిటి ? 62 లో యేమిటి ? 1967లో యేమి కాబోతుంది. ?

మనం మనంగా వున్నామా ? మారిపోయామా ? మార్పులేని స్థాణువులుగా నున్నామా ? మాయ్పువుంటే సంచలులంగా సాగినామా ?

మన హేతువాద వుద్యమానికిగాని, నాస్తిక వుద్యమాలకు గాని, హ్యూమనిస్టు, రాడికల్ వుద్యమాలకు గాని యేమయినా చేయగలిగామా ? చేయగలమా ?

లేక యిదంతా వొట్టి ఆడంబర పటాటోపమా ? లేక, వేషమా ? లేక, యేమిటది....?

మనం యెవరం ? మనకొక మార్గంవుందా ? వుండాలా అసలు ?

అన్న విషయాల్ని, మరెన్నో విషయాల్ని గురించి నిష్కర్షగా చర్చిద్దాం. డిశంబరులోనే, వేసవిలోనే జరగబోయే హ్యూమానిస్టు సదస్సులో నిగ్గు తేల్చుకుందాం ? మనకొక ఆదర్శం సిధానం. తత్వం వున్నవా ? ?వుంటే, ఆత్మ విశ్వాసాలూ కలవా ? వుంటే, మనం యెక్కడికి పోతున్నాము ...? వీటిమీద చర్చించండి.

(1964)

కాంగ్రెస్, కమూనిస్టు, హ్యామునిస్టుల్లో

సిద్ధాంత వైషమ్యం

అభ్యుదయం వైషమ్యంలో ఇమిడి వున్నదని ఒక వాదన. సమన్వయంతో అభ్యుదయం చేకూరుతుందని మరి కొందరి భావన. సమన్వయంలోనే వైషమ్యత యిమిడి వుంది. దీనినిబట్టే సిద్ధాంతాలనేకం రేగి, చెలరేగి, విశృంఖల విహారం చేసినై, చేస్తున్నై, చేయబోతాయి.

యీ దృక్పథం నుండిగాని, మకోదృక్పథం నుండి గాని మనసిద్ధాంతాల పరామర్శ చేసే మంచి చెడ్డలు, బాగోగులు తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు; అందరికీ బాగా అవగాహన అవుతై.

మన పాత సంస్థ కాంగ్రెస్ జాతీయతకు నిధానము. 1885 లో ప్రస్ఫుటంగా వున్నా లేకున్నా. 1905 నాటికి కాంగ్రెస్ జాతీయతను ప్రాయికంగా గ్రహించింది. తిలక్ తో చిగుళ్లవేసి గాంధీ ఆగమనంతో ప్రౌఢి చేసుకొని జాతీయ వాదం కాంగ్రెస్ సిద్ధాంతమైంది. 1910 నుండి 1947 దాకా అంతే. స్వరాజ్యం వచ్చిన తర్వాత, కాంగ్రెస్ సిద్ధాంతం, మూలంగా జాతీయ వాదమే అయినా, స్థూలంగా అంతర్జాతీయ వాదం లోకి నెహ్రూ నాయకత్వం క్రింద పరివర్తిత మైంది.

ఇప్పుడు కాంగ్రెస్ సిద్ధాంత మేమిటి అన్న ప్రశ్నవస్తే, అంతర్జాతీయవాదం మూలంగానూ జాతీయవాదంగాను స్థూలంగానూ, కలయిక చెందింది. దాంతో, గాంధీయిజంనుండి సోషలిజంలోకి వచ్చింది, నేటికాంగ్రెస్‌లో గాంధియిజం మృగ్యం నేతిబీరలోనేయి మాదిరి, పెరుగుతోటకూరలోని పెరుగు భాతి. అంటే కాంగ్రెస్ గాంధేయయుగందాటి, వర్జించి, నెహ్రూ యుగంలో ప్రవేశించటంతో సోషలిజాన్ని స్వీకరించింది.

కమ్యూనిస్టులు అసలు సోషలిస్టులు. కాంగ్రెస్ వాదులు గాంధీజాన్ని వదలి సోషలిజాన్ని స్వీకరించారు. అంతలో కమ్యూనిస్టులు కమ్యూనిజాన్ని వదలి సోషలిజాన్ని అంగీకరించారు. అది అమృత్‌సర్ కాంగ్రెస్‌లో జరిగింది. పార్టీపేరు కమ్యూనిష్టు పార్టీ మహాసభలు "పార్టీ కాంగ్రెస్"లు అంటుకని పార్టీ కాంచెం పరివర్తమై. కాంగ్రెస్‌దాకావచ్చింది, దాంతో "ప్రజాస్వామ్య సోషలిజం" ఇటు కాంగ్రెస్‌కూ అటుకమ్యూనిస్టులకూ ధ్యేయమైంది. తేడాలేని భేదం యేర్పడింది.

అయితే యింతకూ సోషలిజమంటే ఏమిటి అన్న ప్రశ్న పరంపర వచ్చింది, కమ్యూనిస్టులకు సమాధానం చెప్పటంతేలిక మాకార్ల్ మార్క్స్ను చెప్పింది: సోష

లిజం లేదా మా రష్యాలో, చైనాలో చేస్తున్నది సోషలిజం" అని వెంటనే సమాధానం చెప్పి పార్లమెంటరీ విధానంద్వారానే శాంతి యుతంగానే సోషలిజాన్ని సాధించ వచ్చుఅని చెప్పుతారు

కాంగ్రెస్ వారిలో చాలా మందికి గాంధీయిజం మీద మమకారం పోలేదు. సోషలిజంమీద గురికుదరలేదు. అయినా కాంగ్రెస్ సోషలిష్టు సమాజాన్ని వరించింది గనుక వారూ సోషలిష్టు గోత్రీకు లైనారు "నెహ్రూచెప్పుతూ వుండేదే సోషలిజం. లేదా ప్రథమ, ద్వితీయ ఏంచవర్ష ప్రణాళికా సారమే సోషలిజం లేదా మూడో పంచ వర్ష ప్రణాళిక ముసాయిదా స్వరూపమే సోషలిజం" అనవలే కాంగ్రెస్‌వారు అంటున్నారుగూడా లేదా నాగపూర్ కాంగ్రెస్ తీర్మానమే సోషలిజం. అంటే తేలికగూడా.

అయితే, సోషలిజ మంటే "వుత్పత్తి విధానాలలో, పంపిణీ క్రమంలో, మారక రంగాల్లో స్వంత ఆస్తులు వ్యష్టి స్వామ్యాలు లేకుండా చేయటం అన్నది అంతర్జాతీయంగా అందరూ అంగీకరించిన నిర్వచనం. ఇది ప్రాయికంగా ఆర్థిక నిర్వచనమే ; పోతే ఈ ఆర్థిక నిర్వచనాన్ని ఆచరణలో పెట్టే 'రాజకీయ' స్వరూపాన్ని నిరూపించటంలో తేడాలు వస్తున్నవి. కమ్యూనిస్టుల మార్గం 'శ్రామిక నియంతృత్వ' మార్గం; కాంగ్రెస్‌ది 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యం'; కమ్యూనిస్టుల భావనలో సామ్యి స్వరూపం 'వర్గరహితం'; కాంగ్రెస్ దృష్టిలో 'సర్వోదయ సమాజ' రూపం.

స్థూలంగా సిద్ధాంతాలో యిదీ రూపం నేటి అసలు సమస్య "నాయకత్వ" సమస్యే!

మూలంలో చూస్తే, కాంగ్రెస్ యింకా 'జాతి'మీద కుదురు కదల్పలేదు. కమ్యూనిస్టులు 'వర్గం' మీదనే కుదురు పెట్టుకున్నారు. ఆమూల వ్యత్యాసం మారలేదు

సోషలిజం ధ్యేయం కావటంతో అంతస్తుల్లో భేదంతప్ప ఆదిలో ఆజ్యంలేదని తేలుతుంది కమ్యూనిజం అరుణరూపు దాల్చిన జాతీయ వాదం; వారి ఉద్యమాన్ని జాతీయవాదాన్ని పునాదిగా చేసుకొనే వచ్చినై ; వస్తున్నై వచ్చిన తర్వాత అంతర్జాతీయత ప్రధానాంగంగా చిత్రణ జరుగుతుంది. కాంగ్రెస్ జాతీయతకు పరివర్తిత మౌతుంది.

ఇక హ్యూమనిజం చాలా యుగాలనుంచీ హ్యూమనిస్టు భావ సంకలన జరుగుతూనే ఉంది. పూర్వంనుంచీఉన్న సోషలిస్టు భావసంపదను మార్క్స్ - ఎంగెల్స్ లిద్దరూ "శాస్త్రీయ సోషలిజంగా" రూపొందినప్పటి అనాదినుంచీ వివిధ దేశాల్లో ఉన్న హ్యూమనిస్టు భావ. ఉద్యమ బీజాలను పరిశీలించి, ప్రౌఢివారిన

మేధోగ్రథంతో యం. యన్. రాయ్ శాస్త్రీయ హ్యూమనిస్టు" లేక "నవ్యమానవ వాదంగా రూపొందించారు. ఆయన 1905లో జాతీయ వాదిగా "టెరిరిస్టు" ఉద్యమాల్లో పాల్గొని, 914-18లో దేశ విముక్తి మన విరోధియొక్క విరోధి వల్ల చేయగల్గుదుమన్న కలలుగని దెబ్బతిని మెక్సికో విప్లవంలో పాల్గొని 1917లో రష్యా చేరి, రష్యా, చైనా విప్లవాల్లో అనుభవాన్ని గడించి, నిర్మాణ కమ్యూనిస్టుపుద్యమం పట్ల భేదాలువచ్చి. 1939-46 యుద్ధ కాలంలో "హ్యూమనిస్టు" నిర్వచనాన్ని చేసి, 1947లో "నవ్యమానవవాద పథాశికను వెలార్చాడు. కమ్యూనిస్టు ప్రథాశిక వచ్చి నాటికి మూరేళ్ళు.

స్థూలంగా పరిశీలిస్తే, జాతీయ వాదాన్ని, అంతర్జాతీయ వాదాన్ని, వర్గవాదాన్ని, సమిష్టి వాదాన్ని హ్యూమనిజం, మానవవికాసానికి యేదో రూపంలో అభ్యంతరంగా వున్నందున వర్జిస్తుంది సమాజమన్న సమిష్టికి, సంఘమన్న సమిష్టికి జాతీయన్న సమిష్టికి, అంతర్జాతులన్న సమిష్టికి, మనషున్న సమిష్టికి, మూలం "వ్యక్తిగా" వున్న మానవుడు అని హ్యూమనిజం నిర్ణయించింది దానిలో వున్న సిద్ధాంతాలతో అన్నిటితో భేదం యేర్పడుతుంది.

ఇది రాయ్ క పెట్టిన కొత్త సత్యం కాదు. పాతదే ; దాన్ని కేంద్రంగా భాసించె విధానాన్ని నేటి అవసర పరిస్థితులకై నిర్వచించారు. ఇదంతా కొత్త కాదు! కొత్తలేక పోలేదు.

హ్యూమనిజంలోని కొన్ని మూల సిద్ధాంతాలు. మానవుడు సర్వానికీ అధినేత, కర్తిమాను గత ప్రకృతి విజేత; ప్రకృతితో-తిల్లీ, బిడ్డా న్యాయంగా - బొడ్డు వూడని సంబంధాన్ని కలవాడు. మానవునిలో వున్న సహజ హేతుత్వానికి కారణం ఈ ప్రకతితో వానికి గల బొడ్డు వూడని సంబంధమే ;

మానవుడు వ్యక్తిగా, సమాజానికి, సంఘానికి మూలరాయి. మానవుడులేక సమాజం, సంఘం. వర్గం; జాతి లేవు. మనవుడు యివిలేక గూడా వున్నాడు. అయితేసంఘంలోని, సమాజంలోని, వర్గంలోని, జాతిలోని, సమన్వయ సంబంధాల వల్ల మానవుడు హెచ్చు వికాసన్ని పొందుతాడు పొందగలుగుతాడు. అవినాభావ సంబంధ బంధం.

అందువల్ల, సమిష్టి మంచికని వ్యష్టిని భంగంగా చేయకుండా, వ్యష్టిని కొలమానంగా పెట్టుకొని, సమిష్టిని సమన్వయం చేయాలని హ్యూమనిజం భావిస్తున్నది. ఇతర సిద్ధాంతాలకు, హ్యూమనిజానికి యిదే ముఖ్యమైన తేడా; యితర సిద్ధాంతాలు, సమిష్టి కోసం వ్యష్టి భంగ పడినా ఫరవాలేదని భావిస్తవి

అందువల్ల, సహకార సమాజం వుండాలిగాని, అను శాసన సమాజం పనికి రాదని హ్యూమనిజం భావిస్తుంది. దానికై, మానవుణ్ణి తోడి మానవుడు దోపిడి చేయలేని రీతిగా నిర్మాణాన్ని భావిస్తుంది. అధికార వికేంద్రీకరణం, ఆర్థిక వికేంద్రీకరణ కావాలని నిర్మాణాలను పునర్నిర్మాణం చేయాలంటుంది. అందుకే యెన్ను కోబడిన ప్రతినిధి. ప్రజలతరపు నిమిత్తుడు గనుం, వారిని దికపేహక్కు, వారి శాసనాలను మార్చేహక్కు, నూతన శాసనాలను వారిచే చేయించే హక్కుల్ని కలిగి వుండాలని ఆశిస్తుంది.

మానవుడే అంత్య సతంగా భావించి మానవుని వ్యవహారాల్లో ఆదర్శానికీ, సాధనకూవున్న అవినాభావ సంబంధాన్ని మూలంగా అంగీక రిస్తుంది.

వ్యక్తి స్వేచ్ఛ పునాదిగా నిర్మాణం జరగాలని అంటుంది. అందువల్ల కాంగ్రెస్ కమ్యూనిస్టు సిద్ధాంతాలు; సమిష్టి సిద్ధాంతం హ్యూమనిజం వ్యష్టి సిద్ధాంతం వారికి కొలమానాలు సమిష్టి. హ్యూమనిస్టుకు కొలమానం వ్యష్టి అందువల్ల సంఘానికి మూలం వ్యక్తిని గనుక వ్యక్తిని కేలద్రంగా పెట్టుకొని సిద్ధాంతాన్ని ఆ వ్యక్తి రక్షణకు' తద్వారా సమిష్టి శ్రేయస్సుకు నడవాలని హ్యూమనిజం నిర్వచిస్తుంది

పైవాటి రెండింటికి తేడాలేనిభేదం పై రెంటికీ, హ్యూమనిజానికి చుక్కెదురు భేదం.

---

* పాములకు రెండునాలికలు వుంటై. ద్విజిహ్వాలని సంస్కృతీకరించాము. మనిషికి ఒకే నాలుక ఉన్నా ద్విజిహ్వాత్వాన్ని-కాదు-బహుజిహ్వాత్వాన్ని ప్రదరిస్తున్నాడు. పాము కన్నాయిట్టి నాలుకలవాళ్లు అత్యంత ప్రమాదమౌతున్నారు. మనిషేకాదు పార్టీలకుకూడ ద్విజిహ్వాలు ఏర్పడుతున్నవి. దాంతో నాచుట్టూ ప్రపంచం కల్లోలాన్ని పొందుతున్నది. అట్టి కల్లోలాన్ని నివారించటం మనకర్తవ్యం.

—ఆవుల

* మనకు మనపూర్వులు నేర్పిన కొన్ని దుర్గుణాలు వున్నై. మనకూ, మరొకనికి విరోధంగా వుంటే వుభయులకూ సమానంగా యెవ్వరం స్నేహితులుగా వుండ వీలు లేదు, నాకే స్నేహంగా వుండాలంటాము; నాకు స్నేహంగా, నావిరోధికి విరోధిగా వుండకపోతే, నాకే విరోధిగా వారిని నిర్ణయిస్తాము యీ రోగం మనవారసత్వం.

—ఆవుల

బ్రిటన్ అమెరికాల్లో పార్టీ వ్యవస్థలు

పార్టీలులేని ప్రజాస్వామ్య సభలు జరుగు సందర్భంలో ప్రజాస్వామ్యానికి తలమానికమవి చెప్పబడు బ్రిటీ, దతనుయాయి అయిన అమెరికాల్లో పార్టీ, వ్యవస్థ యెట్లా క్రమాభివృద్ధి కాంచినదో పరిశీలించటం మంచిది.

1215లో మాగ్నాకార్టా ప్రతిపాదించగా స్వేచ్ఛా పిపాసకు ప్రాతిపదిక యేర్పడింది. 'పార్లమెంటు' అన్నమాటను మ్యాత్యూపారిస్ అన్న ఆయన 1246లో ప్రయోగించారు. 1688 నాటికి బ్రిటన్‌లో పార్లమెంటు అత్యధికారాలతో పాలన సాగించ నారంభించింది. బిల్ ఆఫ్ రైట్స్ రాగా, పార్లమెంటులో మెజారిటీ ప్రకారం నిర్ణయించి, విషయాల్ని తేల్చడం వచ్చింది. దాంతో ఓట్ల విషయిక సవరణలు, ప్రాతినిధ్య రూపనలు వచ్చినవి. 1832లో రిఫారం చట్టంతో ఓట్ల సవరణవచ్చింది. 1918 నాటికి మెజారిటీ వచ్చినవారందరికి ఓట్లు వచ్చినవి.

పార్టీ వ్యవస్థ ఓట్లవ్యవస్థతో పెరుగుదల కాజొచ్చినది; స్టూవర్టు కాలానికి బ్రిటన్‌లో విగ్స్, టోరీస్ అను విభజనగా వుండేది. దీనినుండే పార్టీలు పుట్టి వించినవి. రెండు పార్టీలు ప్రజాస్వామ్య పరిరక్షణకు అవసరమన్న భావనవీటినుండే పుత్పన్నమైనది. వాల్‌పోల్ (1670–1745) పార్టీలకు ఒకరూపం చిద్దినట్లు కనబడుతుంది. గ్లాడ్‌స్టన్ (1801–98) విగ్స్‌ను లిబరల్ పార్టీగా మార్చినాడు. డిజ్‌రాలీ (1804–81) టోరీలను కన్‌సర్వేటివ్ పార్టీగా మార్చాడు. దర్మిలా లేబర్‌పార్టీ పుట్టన్నమైనది కాబినెట్ ప్రభుత్వాలు పార్టీ ప్రభుత్వాలుగా మారినవి.

అమెరికాలో 1787–1791 ప్రాంతంలో ఫెడరల్ రాజ్యాంగ స్థాపనలో విధానం ప్రారంభమైంది. ఫెడరలిస్టు పార్టీని హామిల్టన్ (1757–1804) స్థాపించారు టామస్ జెఫర్‌సన్ (1743–1826) డెమోక్రాటిక్—రిపబ్లికన్ పార్టీ స్థాపించారు. కేంద్రత్వానికి. రాష్ట్రీత్వానికి వైషమ్యాలతో కూడి యీ స్థాపనలు జరిగినవి. ఫెడరలు పార్టీ 1830 నాటికి జితించి పోయింది. జాతీయ రిపబ్లికన్ పార్టీగా మారింది. అదే తరువాత విగ్ పార్టీగా వచ్చింది. జాక్‌సన్ (1767–1840) డెమోక్రాటిక్ రిపబ్లికన్ పార్టీకి నేటి డెమోక్రాటిక్ పార్టీగా మార్చాడు ఈయన అమెరికా అధ్యక్షుల్లో ఒకరు. పార్టీ నిర్మాణంలో కనబడే హెచ్చు పగడ్బందీతనాన్ని చేకూర్చినివాడు ఈయన.

పార్లమెంటరీ వ్యవస్థ ఒకరకంగా పార్టీలనుసృష్టించినదనివెప్పాలి. కాబినెట్ ప్రభుత్వ విధానం దానికి స్థిరత్వాన్ని యిచ్చింది. ఒక పార్లమెంటు లేక ఒక శాసన సభలోఒక నిర్ణయం జరగాలంటే మెజారిటీ ప్రకారం జరగాలి.

పార్టీలు లేని ప్రజాస్వామ్య మహాసభలు

'పార్టీరహిత ప్రజాస్వామ్యం' అన్న పదజాలం ప్రచారంలోకి వస్తూ వస్తూ వుంది. దీనికి అనేకరంగాల నుంచి సహకారం, సానుభూతి లభించగలదన్న వాతావరణం కనపడుతుంది. మాటగాగాక, క్రియగా యీ జ్ఞానం పరివ్యాప్తం కావటం అవసరం. క్రియగా వ్యాప్తిచెందక ముందు యీ వుద్యమత త్వభావం కూలంకషంగా చర్చించటం ముఖ్యం. ఆపనికోసమే 1962 అక్టోబరు 6,7 తేదీల్లో మహాసభలు జరుగుతూ వున్నవి.

కాంగ్రెసును పెంచి, పెదదానిగాచేసి, స్వరాజ్యసాధనకు దాన్ని కారమట్టుగా వాడిన గాంధీగారు కాంగ్రెసు పార్టీని రద్దుచేసి, 'లోక్ సేవసమాజ్' అనే మరొక వుద్యమసంస్థను స్థాపించటం మంచిదని భావించి దాని కార్యక్రమం అసంపూర్తిగా వుండగానే మరణించారు. 'కాంగ్రెసుపార్టీ' దానిపని నిర్వహించింది, యికఅనవసరం అని ఆయన భావించారు. రద్దు ప్రతిపాదించారు, గాంధీ పార్టీతత్వంతో కాక, సమాజతత్వంతో మాట్లాడారు వారి వారసులు గాంధీతత్వం పనికిరాదని కట్టుదిట్టాల పార్టీగా కాంగ్రెసునుమార్చారు.

వినోబాభావే గాంధీగారి శిష్యుల్లో ప్రథముడు. పార్టీరహిత ప్రజాస్వామ్యం కావాలని, గాంధీగారికన్నా విలక్షణంగా, విస్పష్టంగా చెప్పారు. కాని, వారూ, దీన్ని ప్రధాన ప్రచారమార్గంగా చేయటానికి నిరాకరించారు గాంధీతత్వాన్ని తిరస్కరించిన నెహ్రూకు దెబ్బతగులుతుందేమో నన్నభయం కలిగింది కాబోలు!

గాంధీజీకి హితుడు, వినోబాకి ఆప్తుడు జయప్రకాశ నారాయణ్ పార్టీరహిత సమాజ నిర్మాణానికి కృషికావాలని; పైవారలకన్నా పట్టుదలగా మాట్లాడి, చివరకు గ్రామరాజ్యమేవస్తే, పార్టీల ప్రసక్తే వుండదంటూ కప్పదాటు వేశారు.

గో. రా. యీ భావాన్ని వుద్యమంగా చేయటానికి హెచ్చు ప్రచారం సాగించి, ఢిల్లీదాకా పాదయాత్ర గూడాచేసి, వివిధ రాష్ట్రాలూ తిరిగి వుద్యమిస్తున్నారు.

హ్యూమనిస్టు సిద్ధాంత ప్రవక్త యమ్. యన్. రాయ్ మానవుని వికాసానికి పార్టీగూడా ఒక అవరోధంగా భావించి. 1948 లోనే రాడికల్ డెమోక్రాటిక్ పార్టీ రద్దుకు ప్రతిపాదనచేసి నచ్చజెప్పి పార్టీని రహితంచేశారు; కాంగ్రెసు పట్ల గాంధీగారు

చేయలేని పని రాయ్ చేశారు. ఒక విశాల మానవాభ్యుదయతత్వంలో 'పార్టీలులేని రాజకీయాలు' ఒక భాగంగా పరిగణించారు. అది నిజంగా ఒక అన్వయ వుద్యమంలో భాగం మాత్రమే కాగలదు. దీనికి సిద్ధాంత సాఫల్యత రాయ్ చేకూర్చినారు.

'సమీక్ష' పత్రిక పార్టీరహిత ప్రజాస్వామ్యాన్ని ప్రచారం చేస్తూ, విపుల సమాజ నిర్మాణం కోసం మానవ వాద రీతుల్లో కృషి చేస్తుంది. సమీక్ష సారధ్యాన జరిగే మనసభలో పార్టీలు లేక రాజకీయాలు మనగలవా ? అరాజకం రాదా ? కొంపలు పోవా ? అన్న ప్రశ్నలకు ఆచరణయోగ్యంగా సమాధానాలను కుదుర్చుకోవటమే గాక, దీని సిద్ధాంతపు టానుపానులు చూడవలసివుంది, అది ప్రధానం. ఎందువల్లనంటె, పార్టీరహిత ప్రజాస్వామ్య వుద్యమం కేవలం 'ఫాషన్' కోసం పుట్టింది కాదు. కుర్చీకూనిరాగాల కోసం వుత్పన్న మైనదికాదు. యిది మూలవిషయక సిద్ధాంత సంబంధం. కనుక మన సభల్లో ప్రతినిధులు కొన్ని ప్రధానాం శాలమీద చర్చ కేంద్రీకరించాలి.

తాత్కాలిక కార్యక్రమము :

(1) రాజ్యాంగంలో పార్టీవిధానాన్ని గుర్తించలేదు గనుక, పార్టీలను రాష్ట్రాల్లోగాని, కేంద్రంలో గాని ప్రభుత్వం గుర్తించరాదనీ, (2) ఎన్నికల కమిషన్ యెన్నికలు జరపటానికేగాని, పార్టీల పరగణన చేయరాదనీ, పార్టీలకు ప్రత్యేక గుర్తులు యివ్వరాదనీ, (3) పార్టీలను, పార్టీనాయకులకు అధ్యక్షులు. గవర్నర్లు గుర్తించక పార్లమెంటు, ఎసంబ్లీల నాయకులను మాత్రమే గుర్తించాలనీ, (4) పార్లమెంటులో, ఎసంబ్లీలలో బాకులవారీగా ప్రతినిధులు కూర్చొనక, నియోజకవర్గాల వారిగా కూర్చోవాలనీ, (5) శాసనసభల్లో 'పార్టీ కొరడా' విధానాన్ని రద్దుచేయాలనీ, (6) శాసన సభతీర్మానాలు అనుసరణీయాలు గనుక, పాలించేపార్టీ వారని చెప్పబడేవారి తీర్మానాలు నెగ్గక, మరోరకపు తీర్మానం నెగ్గినా, దానిని విశ్వాసరాహిత్యంగా భావించరాదని, (7) స్పీకరుని యెన్నుకున్నట్లే, శాసనసభలు, సభానాయకుణ్ని యెన్నుకోవాలనీ, అట్టివారినే అధ్యక్షులు, గవర్నర్లు ప్రధాన ముఖ్యమంత్రుల్నిగా తీసికోవాలనీ, (8) రేడియోల్లో పార్టీల పేరుతో ప్రసారాలేమీ చేయరాదనీ, (9) పరిపాలనలో పొదుపు విశేషించి తేవాలనీ, (10) బీదదేశమైన యిండియాలో మంత్రులు, గవర్నర్లు, అధ్యక్షులు ఆడంబరతలను తగ్గించి, తాము ఆయా వుద్యోగాల్లోకి రాకముందు యెట్లా నడుపుకుంటున్నారో, యించు మించు అట్లా, ఆ ఖర్చులతో వుండాలనీ, (11) కొపలాలు లేనిరాజ్యం కావాలనీ మనం ప్రచారం చేసి, తీర్మానాలుచేసి, చేయించి, పార్టీల మీద ఆధారంలేకుండా మెలిగే వాతావరణం కల్పించాలి.

యీ దృష్ట్యా మహాసభలు సమాలోచనలు చేసి, వుచిత నిర్ణయాలు చేయాలి. యీమహాసభలు మనవుద్యమంలో మైలురాయి కావాలి; మరపురాని పుంతలువేయాలి.

(అక్టోబరు 96)

నెహ్రూ సెక్యులరిజానికి విరోధకాలు ?

ప్రధాని నెహ్రూ బ్రతికుండగా పరిస్థితులు ఆద్యతన భావిలో అట్లే మారేట్లు కనిపించలేదు. అలాంటిది, ఆర్నెల్లు తిరక్కముందే, మార వనుకున్న పరిస్థితులు కదలబారి అస్పష్టంగా, మసక మసకగా కనిపిస్తున్నయ్. ఆకారాల వికారాలు ఆరంభమైనయ్.

మన రాజ్యాంగం సెక్యులర్‌గా వుండాలని మాజీ ప్రధాని ఉద్దేశిందాడు ఈ విషయంలో ఆయన తరచు హామీని యిస్తుండే వాడుకూడా. సెక్యులర్ అనేది అందరూ అంగీకరించిన విధానమై, నెహ్రూ సెక్యులరిజానికి నాయకుడుగా ప్రస్తుతించబడ్డాడు.

వేటి ప్రధాని,నెహ్రూవలె సెక్యులరిస్టుకాదు.మత కాండలపట్ల నమ్మకస్తుడు ఇటీవల ఆయన దేవాలయాలకు ప్రసిద్ధి చెందిన దక్షిణాదిన పర్యటించి, అవకాశమున్న చోట్ల దర్శనం చేశాడు. ఆయన రాజకీయాల గొడవల్లో వున్నప్పుడు ఆయన కుటుంబ సభ్యులు తదితర దేవాలయాలను దర్శించారు.

ప్రధానిగా జబ్బు పడినప్పుడు తిరుపతి దేవునికి 1500 రూపాయిలు కానుక సమర్పించినట్లు చెప్పబడింది. పై గా గుంటూరు కాంగ్రెసు సమావేశాల అనంతరం విజయవాడ నుండి తిరుపతికి ప్రత్యేక రైల్లోవెళ్ళి మొక్కు చెల్లించుకున్నారు. ఆ ప్రయాణం వలన ప్రభుత్వ ఖజానాలో డబ్బెంత ఖర్చెయిందనేది ప్రస్తుతాంశం కాదు పాలకవర్గపు అధికార పూర్వకమైన సాంప్రదాయ మన సత్వం ముఖ్యంగా గమనించ తగ్గది. నూతన పరిస్థితులను తమకనుకూలంగా వాడుకొనటం మతావేశులలోనూ, భక్తులలోనూ ముఖ్యంగా కనిపిస్తున్నది.

దేశంలో సెక్యులరిస్టులకు, మతావేశులకు ప్రధానాంశం యిటీవల పోప్ భారతదేశం వచ్చిన సందర్భాలలో ఒకటి జరిగింది. బొంబాయి మత సమావేశాల్లో ఉప రాష్ట్రపతి ప్రసంగాన్ని దిద్దటానికి ఉద్దేశించి బరోడాలో రాష్ట్రపతి ప్రసంగించారు. సెక్యులర్ రాజ్యాంగాన్ని శ్లాఘిస్తూ మత వేదికపై ఉపరాష్ట్రపతి మాట్లాడారు. అది నెహ్రూ సంప్రదాయం. కాని 'సెక్యులర్' అనేపదం అప్రియంగా వున్నదని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఉవాచ. దాని స్థానే 'వర్ణాంతర' (నాన్ కమ్యూనల్) అనే పదం బాగుంటుందన్నారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి యిరువురూ మాట్లాడి

నప్పుడు ఉపరాష్ట్రపతి తగ్గవలసి వుంటుంది. అంబేనెహ్రూఅనంతరం 'సెక్యూలర్' పదం ఢిల్లీలో అప్రియంగా రూపొందినదనమాట.

రాష్ట్రపతికి సెక్యులర్ పదం అయిష్టం. దాని పదజాలం నుండి తొలగించా లంటారు. ఎంత దురదృష్టం ఆమాటకు ! ఆ మాటలో ఇమిడియున్న భావాలు, దాన్ని ఉద్దేశించిన నెహ్రూ దురదృష్ట వంతులు !

రాష్ట్రపతి అంతటితో ఆగలేదు. ఆటంబాంబుకు పరిష్కార మార్గం కనిపెట్టా రాయన. వేదం జవాబిట. మన పక్షాన వేదం లేక చతుర్వేదాలు వున్నాయి. గనుక చైనాకు ఆటంబాంబు వున్నా ఫరవాలేదు. మనం భయపడనక్కర్లేదు. విజ్ఞాన శాస్త్రా నికి వ్యతిరిక్తంగా వేదాన్ని ప్రవేశపెట్టారు సెక్యులర్ పదప్రియత్వంపోగా, శాస్త్రా వికి వ్యతిరేకంగా మనల్ని ఆదుకోటానికి వేదాలు వచ్చినయ్. నెహ్రూను తొలగిం చారు. నెహ్రూకు మిత్రుడు, సలహాదారుడు అనుకున్న గొప్ప హిందూ పండితుడే యీ పనిచేశాడు. డా॥ రాధాక్రిష్ణన్ హైందవ తిరోగమన వాదప్రవక్త అని విస్మ రించరాదు నెహ్రూ అనంతరం, ఢిల్లీలో తనకు ఎదురొడ్డేదేమీ లేదనే ఉద్దేశంతో ఆయన ధైర్యాన్ని పుంజుకోవటంలో ఆశ్చర్యంలేదు.

ఈ కొత్త ప్రమాధాన్ని, ముంచుకొస్తున్న తిరోగమన విధానాన్ని హేతు వాదులు త్వరితంగా చైతన్య వంతులై వాస్తవాన్ని గుర్తించాలి.

---

* మనది నిచ్చెనమెట్ల సమాజం: ఉచ్చనీచాలలో అసురుసురౌతున్నది. అంద రాలతో దిగజారుడులేని నూతన సమాజ నిర్మాణం మనధ్యేయాల్లో ఒకటి.

—ఆవుల

* చేయవలసినది చేయటానికి జంకేవారివల్ల యెక్కువకీడు సంఘానికి వస్తుంది. రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా యిట్లాగ నీకు, నాకు, మనందరికి అన్యాయం జరుగుతూ వుంటుంది. యెవడి అన్యాయం వాడు చెప్పితే స్వార్థ మంటారు; వొకడి అన్యాయాన్నిగూర్చి యింకొకడు చెప్పితే నిష్కామకర్మ అంటారు.

— ఆవుల

* చిన్న పెద్దరికాలు కేమిగాని చేయనెంచినది చెప్పి, చెప్పినది చేయగలిగిన నాయకత్వం వుంటే కథాకథనవృత్తి మారుతుంది, చిత్తశుద్ధిగల రాజకీయ, సాంఘిక వాతావరణం కావాలి:

—ఆవుల

అధికారభాషగా ఇంగ్లీషే ఉత్తమం!

ఈయేటి (1965) రిపబ్లిక్ డినోత్సవం అధికారభాషగా హిందీనియూనియన్ పాలనలో ప్రవేశపెట్టింది. రాజ్యాంగంలో 17వ అధ్యాయంలో, 343 సూత్రం ప్రకారం యూనియన్ అధికారభాషగా దేవనాగరి లిపిలో హిందీ భాషను అంగీకరిస్తూ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన పదిహేను సంవత్సరాల వరకు ఇంగ్లీష్ యూనియన్ భాషగా ఉండి తీరాలన్నారు. అంతేకాక పార్లమెంటు ఇంగ్లీషు వాడకం మీద, శాసనంజేయవచ్చు.

348 సూత్రం ప్రకారం, సుప్రీంకోర్టులో, ఇతర హైకోర్టుల్లో, శాసనాలకు, ఆర్డినెన్సులకు నిబంధనలకు ఇంగ్లీషునే వాడాలన్నారు,

351 సూత్రంలో హిందీని అభివృద్ధి చేయటానికి కృషి అవసరమన్నారు. అధికార భాషవిషయమై రాజ్యాంగం అన్నది ఇది.

343 సూత్రం ప్రకారం పార్లమెంటు ఇంగ్లీషును ప్రత్యామ్నాయ భాషగా అంగీకరిస్తూ శాసనం చేసింది, ఇది యూనియన్ పార్లమెంటులో శాసన భావం.

కాంగ్రెసుపార్టీ హిందీని రాష్ట్ర భాషగా యేనాడో చేసుకుంది. 40 యేళ్ళకు పైనాటిమాట. 'హిందూస్తానీ' అని గాంధీజీ వాడటం, అమాట పనికిరాదన్న వాదోపవాదాలు జరిగినై. గాంధీజీ ఉర్దును, హిందీని సమపాళంగా ఉంచాలనీ, కొందరు హిందీనే ప్రాయికంగా వాడాలనీ వాదులాడారు. రాజ్యాంగం 'హిందీ' మాటనే వాడి, గాంధీయ పదజాలానికి స్వస్తిచెప్పింది.

ఉత్తరాదిని కొందరు భాషోన్మాదులు బయలుదేరి, నెహ్రూ నాయకత్వం మీదనే ఎంతో వత్తిడి తెచ్చి, హిందీని అధికార భాషగాచేసే విషయంలో తొందర పెట్టారు. నెహ్రూ కాదనలేక పోయినాడు. వీరే హిందూ ధర్మశాస్త్రాన్ని మార్చటానికి అడ్డంకులు పెట్టారు. వీరే ఇప్పుడు హిందీని దేశంమీద త్వరపడి అధికార భాషగా ప్రవేశింప బెడుతున్నారు.

రాజ్యాంగంలో 8వ షెడ్యూలులో, (1) అస్సామీస్, (2) బెంగాలి, (3) గుజరాతి, (4) హింది, (5) కన్నడ, (6) కాశ్మీర్, (7) మలయాళం, (8) మరాతి, (9) ఒరియ, (10) పంజాబీ (11) సంస్కృతం, (12) తమిళం, (13) తెలుగు, (14) ఉరుదు భాషలకు పొందు పరిచారు. ఇవి, ఇవన్నీ సమాన గౌరవ ప్రతిపత్తులు కలిగిన భాషలు.

ఈ పదునాల్గు భాషలు కాక ఇంగ్లీషు మనలో పాదుకొన్నభాష. ఈ దేశంలో ఇప్పుడు చదువుకొన్న వాళ్ళుగా చలామణీలోనున్న వారందరికి దాదాపు ఇంగ్లీషు

మాతృభాష. మన సంస్కారానికి, జాగృతికి, దేశంలో యే మూలకు వెళ్ళినా మాట్లాడటానికి అనువైన భాష, అది మనకు పరభాషకాదు. నిజానికి ఇంగ్లీషు మనకు పరదేహానవ జాతీయ భాష, దేశీయభాష.

అసలు విషయంలో, భాషకు జాతిలేదు. వర్ణంలేదు. వర్ణంలేదు. అది మానవ వేద్యమై ఒకరినొకరు అర్థం చేసుకోటానికి వాడుకునే కొరమట్టు. అందువల్ల, భాషలకు అంటులు, సొంటులు, ప్రాంతీయతలు ప్రవేశ పెట్టడం వాంఛనీయం కాదు, ప్రాచీనతలు త్రవ్వడం యోగ్యమైన పనికాదు. సంఖ్యా వాచకాలను ప్రసరింప జేయడం విజ్ఞమైన పనికాదు.

మానవుడెన్ని భాషలు నేర్చి, యెందరి ప్రజలను చూచి, వారి అనుభూతులను పొంద గలిగితే. అంతగా మానవతావాదిగా మనిషి మారి తీరుతాడు. ఎం.ఎన్. రాయ్ నవ్య మానవవాద సిద్ధాంతంలోకి రాగలగటానికి కారణం-అయన 16,17 భాషలు నేర్చాడు, 20 దేశాలు మెట్టాడు.

అందువల్లె భాషకు అవరోధం అజ్ఞానం తప్ప, ఆ భాష రామితప్ప వేరేమీ ఉండదు. భాషలు ప్రాయికంగా సాహిత్య భాషలుగానే మనదేశంలోనే నిలిచి పోయినై. తాత్వికత గూడా కలదు; కాని సాంకేతిక పదజాలం, శాస్త్ర సంబంధపు మాటలు. నవీన విద్యలోని పదకోశం, మనదేశ భాషలన్నింటిలోనూ కొరవడి ఉంది. దానికి కారణం, మన భాషలు చైతన్యం తక్కువ గలిగి విస్తార ప్రసార ప్రచారాలు లేకుండా ఉన్న భాషలు కావటమే. కాన ఇంగ్లీషు వివిధ ఖండాంతరాల్లో మెదిగిన భాషగనక, దానికా సౌలభ్యం వచ్చింది.

మన జాతీయ భాషల కన్నింటికి అట్టి సొరుపసంపదలు కలగాలి. కదలిక. పెంపు దికం ఉంటే ఆ సంపద అబ్బగలదు.

ఇప్పుడు మనకు ఇంగ్లీషును అధికార భాషగా తీసివేసి, హిందీని తెచ్చారు. అధికార భాషచేయవలసిన పని యేమిటి? అది యూనియన్ భాష. వివిధ రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాల్ని జరపాలి. కేంద్రం, రాష్ట్రాలు శాసనాలను ఆర్డినెన్సులను, నిబంధనలను చేయాలి. రాజ్యాంగం 348 సూత్రం ప్రకారం అవి ఇంగ్లీషులోనే ఉండాలి. మార్పులు, రాష్ట్రాల మధ్య అంగీకారం కోరీ రాష్ట్రపతి సమ్మతి మేరకు చేయవచ్చు. వివిధ రాష్ట్రాలు ఒకరితో ఒకరు చేసే ఉత్తర ప్రత్యుత్తరాల్లోనూ వినియోగపడుతుంది. కేంద్ర ఉద్యోగాల నిర్ణయంలో అదే గీటు రాయి. దేశీయ పరమైన పనులకన్నింటికీ వాడబడుతుంది; ఇప్పుడు ఇంగ్లీషును వాడుతున్నాము. పని బాగా జరుగుతున్నది.

ఇంకా కొన్నితరాల పాటు ఈ పనికి ఇంగ్లీషునే వాడినందువల్ల యెవరికీ నష్టంలేదు. ఒకరికి కష్టంరాదు, పరాయి దేశస్తులకు మనపై ఆధికారంగానీ, బలం

గానీ ఉండదు. మనదేశీయులే, ఇంగ్లీషు భాషను మనదిగా చేసుకుని, మన పాలనలో వాడుతారు. దీనిలో న్యూనత గాని. చిన్నతనంగాని, మరి యే ఇతర చిక్కులు గాని లేవు. ఇబ్బందులేమీ రావు.

కాని, హిందీని అధికార భాషగా తెచ్చినందువల్ల చిక్కులు ఉన్నై. ఇబ్బందులూ ఉన్నై. ఆ భాష అన్ని భాషా ప్రాంతాలవారికి రాని భాష; రెండు మూడు రాష్ట్రాలవారికి మాత్రం వచ్చిన భాష తతిమ్మావారికి ఇంగ్లీషు కన్నా హిందీ పరాయి భాష, కాని ఆదృష్టితో భాషల్ని చూడడం మంచిది కాదు.

కాబట్టి పరిష్కారమార్గమేమిటి ? ఒక్క విషయం హిందీభాషోన్మాదులూకూడా అంగీకరించాలి ? హిందీ తతిమ్మా దేశీయ భాషల కన్నా ప్రశస్తమైన భాష రానివారు దేశంలో మెజారిటీ అనీ, అందువల్ల ఆ భాషను ఇప్పుడప్పుడే ఇంత త్వరపడి అధికార భాషగా చేయటంవల్ల, దేశ శ్రేయస్సు దృష్ట్యా ఐక్యత విచ్ఛిన్నకర భావాలు హెచ్చుప్రబలతై అనీ, చైనా ఆటంబాంబు హడావుడిల్లో మనం దేశంలో వివాదాల్ని పెంచుకోవటం శ్రేయస్కరం కాని పని అనీ, దేశభక్తి ప్రపూరితులు చేయరాని పని అనీ, తాము చేసినా, ఇతరులు వ్యతిరేకించకూడదనటం వెర్రితనమనీ. కాని, హిందీయులు అంగీకరిస్తారా ? అంగీకరింపరు.

అందుచేత మనం వారిచేత అంగీకరింప జేయాలి ఎట్లా ? రెండు మార్గాలున్నవి. విషయ విశదీకరణ. ప్రతిఘటన. ప్రతిఘటన మద్రాసు రాష్ట్రంలో విషమస్థాయికి లాగింది. ఆత్మార్పణలు జరుగుతున్నవి. పోలీసులు కాల్చి ఒకర్ని చంపారు. ఆస్తి నష్టం కలుగుతుంది. అది నిజానికి వాంఛనీయ మార్గం కాదు. కాని, మాట వినని వారికి మనం ఏమి చెప్పాలి ? మధ్యవర్తుల పరిష్కారానికి వీలు లేదన్నారు ప్రధాని లాల్‌బహదూర్. రాజ్యాంగంలో ఉన్నదట ! రాజ్యాంగంలో ఎన్ని లేవు ! అవన్నీ ఆచరించామా ? రాజ్యాంగం మాత్రం, 1965 దాకా ఇంగ్లీషు ఉండి తీరాలి అన్నదిగాని (348 సూత్రం) తరువాత ఉండరాదని అన్నదా ? అనలేదు. అయినప్పుడీ తొందర దేనికి ? అనధికారుల వత్తిడికి అధికారులు లొంగిపోయారు. కంచెను చేలు మేస్తున్నవి.

అప్పుడు ప్రదర్శనలు, ప్రతిఘటనలు తప్పవు. రాజ్యాంగాన్ని అవసరాల దృష్ట్యా మార్చరాదా ? అదే శిలాక్షరమా ? అయితే, ఇప్పటికి 17సార్లు మార్చారే ! చాగ్లా ఇంకా మరొకసారి మారుస్తానంటున్నారే !

హిందీని అధికార భాషగా చేయడంలోని సబబేమిటి ? ఏమీలేదు. హిందీ ఇతర దేశ భాషలకన్నా విశిష్టమైనది కాదు. కాని దాని తరపు వాదన ఏమిటి ? ఒకే

ఒకమాట. దేశంలో నూటికి 40దాకా జనానికది తెలుస్తున్నది. తెలిసిన వారందరూ అక్షరాస్యులు కాదు : వారిలో నూటికి 70 మంది నిరక్షరాస్యులు. మొరార్జీదేశాయ్ ఇంగ్లీషు పనికిరాదని ఖండిస్తూ 10 సంవత్సరాలకు ఇంగ్లీషు నేర్చినవారు దేశంలో నూటికి ఇద్దరేగదా అన్నారు. అవును, తెలుగు తమిళము,హిందీ మొదలైన భాషలు వేలాది సంవత్సరాలుగా దేశంలో ఉన్నవి. వాటిల్లో ప్రజలు ఎంత కాతం నేర్చారు. ఆయా ప్రజలంతా ఆయా భాషలు మాట్లాడుతారు. కాని నూటికి 11, 12 మందికి మించి వ్రాయటం రాదే ! ఇప్పుడిప్పుడే గదా వ్రాయసగాండ్రసంఖ్య పెరుగుతున్నది. కాబట్టి, హెచ్చుశాతం ఆయా భాషల్ని ప్రజలు వ్రాయలేరు గనుక, అవి అధికార భాషలుగా పనికిరావని, మొరార్జీగారంటారా ? అనరు. వారు గానీ, యితర హిందీ యులుగాని, వాడు చెప్పేమాటలో సారాన్ని వారి సాథనలు అన్వయింప నీయరు అదే వారిలోని బలహీనత.

మార్గంలేదా ? ఉంది రాజ్యాంగంలోని 8వ షెడ్యూలులో నమోదు కాబడిన 14 భాషలను దేశీయ భాషలుగా అంగీకరిద్దాము. అన్నిటికి దేశంలో సమాన గౌరవ ప్రతిపత్తులు ఉండాలి తరువాత, అన్ని రాష్ట్రాల్లో తెలిసిన భాష ఇంగ్లీషు, దాన్ని జాతీయ, దేశీయ భాషగా పరిగణిద్దాము. అంటు, సొంటు, బాధ భాషలకు అన్వయింపజేసరంలేదు జానానికి 'పరాయితనం' లేదు. అది మొదటి మెట్టు.

ఇంగ్లీషు సర్వకాలం అధికారభాషగా ఉండవద్దు అనేవాదనతో అంగీకరిద్దాము కాని అది కొన్ని 'తరాలపాటు' అధికారభాషగామాత్రం ఉండి తీరాలి. ఆ మేరకు అవసరమైతే రాజ్యాంగాన్ని సవరణచేయాలి. అది రెండోమెట్టు.

ఇక మూడోమెట్టు. జాతీయ భాషల్లో హిందీకాని, మరి ఏ భాషగాని అధికార భాషకావచ్చునని సిద్ధాంతరీత్యా అంగీకరిద్దాము.

నాలుగోమెట్టు. జాతీయ భాషల్ని పెంచుకుంటూ పోదాము. హిందీ తమిళ్ భాషలకన్నా, ముందు అన్ని అంచులు అందుకొని, ప్రజలకు గ్రాహ్యమై, అందరికీ అందుబాటులోకివస్తే, దాన్ని 'నాడు' అధికార భాషగా అంగీకరిద్దాము. తప్పులేదు.

అధికారభాషగా ఇంగ్లీషుండే, దేశంలో ఏ ప్రాంతీయభాషకునష్టమో అర్థం కాలేదు. కాక, ఇంగ్లీషును ఇప్పుడు ఎందుకు తీసివేయాలో "అర్థం కావటములేదు." హిందీని ప్రవేశపెట్టినందువల్ల ఇప్పుడు లేని సౌకర్యం పెరగనప్పుడు, ఎందుకు దాని ప్రతిఘటనలను తిరస్కరించి, ప్రజల కోర్కెలను కాదని, ప్రజల భావాలకు విరుద్ధంగా ఎందుకు 'వత్తిడి' ప్రవేశపెట్టాలి?

ప్రజాస్వామ్య ప్రభుత్వం చేయదగిన పనియేనా ఇది? అట్టి పనిచేసిగూడా ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనిపించుకోగలదా?

ఒకరి మాటలుగాని. అభయహస్తాలుగానీ అవసరంలేదు. పార్లమెంటు శాసనాలుకావాలి. రాజ్యాంగ సవరణలు కావాలి. "మేము చేసేది చేస్తున్నాము. అయితే చెప్పుతున్నాను, వూరుకొండి" అంటే చాలదు, దానివల్ల ప్రయోజనంలేదు.

ఇంగ్లీషు, రాజన్‌బాబు అన్నట్లు, హిందీకాని రాష్ట్రాలవారు కోరినంతకాలం ఉంచాలి అదే అధికార భాషగా ఉండాలి. దానివల్ల న్యూనతలేదు. ఆత్మాభిమానచ్యుతి లేదు. భారతదేశ ప్రతిష్ఠ తగ్గదు, హిందీగాని, మరి ఏ ఇతరదేశ భాషగాని, ఆ స్థాయికి వచ్చినప్పుడు, దానిని ఇతరులు అంగీకరించినప్పుడు, అధికారభాషగా చేయవచ్చును. ఇంగ్లీషు చదువుల భాషగాఉండి పోతుంది. అదే ఏకైక మార్గం.

అంతా, ప్రభుత్వంమీద ఆధారపడి ఉంది. ఏది జరిగినా వారిదే బాధ్యత

• వెనుకబడిన జాతుల ఉద్యమంకే సాంఘికవిముక్తి ఉద్యమంగా నేను భావిస్తాను.

—ఆవుల

దేశమంటే కేవలం మట్టిగాదు. దేశమంటే కేవలం మనుజులు కాదు. కండగలిగి వుండటమే, మానవతకు కారణంకాదు చైతన్యం కావాలి నీతికావాలి నీతి హేతువుచే ఉత్పన్నమయ్యేది; హేతువాదమే నీతిఅంటే. హేతువాదికానిది చైతన్యం కాదు. వ్యక్తిత్వంలేనిది హేతువాది కాజాలడు. మానవత్వం ఆసరాగావుంటేతప్ప వ్యక్తిత్వం నిలవదు.

—ఆవుల

• మూకుమ్మడి దృష్టితో గాక, ఏసమస్యను ఆ సమస్యగా విడమరచి చూడగలిగిన మానసిక నైపుణ్యాన్ని, క్రమ శిక్షణను యువకులు నేర్చుకోవాలి.

—ఆవుల

• 'విద్య నెరుంగనివాడు మర్త్యుడే' అనే మాటల్ని నేనంగీకరించను. విద్య నెరుంగనివాడు మర్త్యుడు కాకపోడు ; కాని విద్య మనలో విలువల్ని పెంచగలిగితే, విద్యాధికులకున్న స్థానాలువేరు; వారి సంచాలకత్వంలో రాగలమేళ్ళూవేరు.

—ఆవుల

• ప్రజాస్వామ్య నిర్మాణాలు సమాజంలో పై నుండి క్రిందికిరావు: క్రిందినుండే పైకి పెరుగుతై, పెరగాలికూడా; అధికారానికి, ప్రజలకు మధ్య అంతరంతగ్గటం, మధ్య బేరగాళ్ళు లేకపోవడం ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు.

—ఆవుల

పన్నుల రాజ్యం!
మన స్వరాజ్యం!!

బ్రిటిష్ మేధావి, మహోపన్యాసకుడు ఎడ్‌మండ్ బర్క్ ప్రాతి నిధ్యంలేనిది పన్ను వుండరాదన్న నినాదాన్ని లేవదీశాడు. అందుకనే కాబోలు, ప్రతినిధులుగా వెళ్ళిన మనవారు పన్నులు వేయకపోతే, తమ ప్రాతినిధ్యం పోతుందేమోనన్న భయం వల్లనో, తమ దుబారాలకు పన్నులు వేయకపోతే డబ్బు చాలదన్న వ్యామోహంతోటో, క్రమానుగతంగా, తమ ప్రజా పరిపాలనను పన్నుల రాజ్యంగా ప్రభవింప జేస్తున్నారు. వారిని అభినందించాలో, మనల్ని మనం నిందించుకోవాలో తెలియటం లేదు.

లోగడ మనవారు, స్వరాజ్యం కావాలి. అది సురాజ్యం కావచ్చు, కాకపోవచ్చు అంటూ, మంచిపాలన కన్నా, స్వరాజ్యం మేలని వాదించే వారు. ఆ వాదాల తీరు తెన్నులు, 'సారమతిం కవీంద్రులు మెచ్చగ'. క్రమేణా జాలువారుతున్నై.

అయినదానికి, కానిదానికి కారణాలుగా చెప్పబడే 'తెల్లల గడుసు పోకిళ్ళు' అ స్తమించినవి. భానుడ స్త మించడన్న రాజ్యాలే అ స్తమించినవి. 'తెల్లవాడను గడుసరి గొల్లవాడు, పితుకుతున్నాడు మూతులు బిగియగట్టి' అన్న కవితాలోపాలకు చోటు లేదు. పితకనేర్చటం అన్నాక, తెల్లతనం, నల్లతనాల్లో తేడా లేదు. నల్లవే మరీ ముతగ్గా పితుకుతే గూడా !

ఎవరి పరిపాలనలోనైనా పన్నులు వేయక తప్పదు. ప్రజల ఆదాయంగూడా పెరగాలి, పెరిగేటట్టు చూడాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి అతిశయించాలి. తద్వారా దేశీయ ఆదాయం హెచ్చాలి. ధరలు సమంజసంగా వుండాలి. ద్రవ్యోల్బణ లేకుండా ఉండాలి. లోటు బడ్జెట రీతికాకుండా జరగాలి. సామరస్య ఆర్థిక విధానాన్ని, 'లోకాస్సమస్తా సుఖినోభవంతు' మార్గంలో దేశం, సంఘం ప్రవర్తమానాలు కావాలంటే, యీ లక్షణాలు ఆర్థిక రంగంలో రాణించాలి.

స్వరాజ్యంవచ్చి పదునాల్గుయేండ్లు గతించినై . కాలు కుదురుకొనే కాలవ్యవధి వుంది. సాకులు చెప్పవలసిన పనిలేదు. చెప్పినా వినవలసిన రీతి గూడా లేదు.

మనకు అనేక పన్నులు వున్నై ఆదాయపుపన్ను, వృత్తిపన్ను, ఇంటిపన్ను, విద్యపన్ను, నీటిపన్ను, భూమిపన్ను, మరణసుంకం, దానసుంకం, అర్థమీది పన్ను యింకా చాలా రకాలుగా పన్నులున్నై. పన్నుల భారంబాగా హెచ్చింది.

స్వరాజ్యం వచ్చినతర్వాత 105 పాళ్ళు పన్నులు పెంచబడినవని విజ్ఞుల అంచనాలు ఆదాయంమాత్రం 35 పాళ్లుమాత్రం పెరిగింది. ఇంకా పన్నుల్ని వేయాలన్న ఆలోచనలు గూడా వచ్చినై. ఆచార్య కాల్‌డర్ సలహా ప్రకారం, అధిక సంతానంమీద గూడా పన్నులు వేయాలన్న ఆలోచనలు జరిగినవట. అవునుమరి. బీదరికంమీద పన్నుగూడా వేయవచ్చు. తురుష్క సమ్రాట్ ఔరంగజేబ్ 'జిజియా' పన్ను వేయలేదా? అంతకన్నా తక్కువ వాళ్ళమామనం!! యిది గమనన్యాయం, పన్నుల సాయిలో.

పన్నులభారం ఒకయెత్తు; పన్నువసూళ్ళు చేసేవారి అధికారాలను వినియోగించే రీతులు మరొక యెత్తు, పన్నుల భారమే పెరిగిందో, లేక పన్నులు వసూలు చేసే స్థానికోద్యోగుల అధికారాలే పెరిగి, విడంబింప నారంభించినవో చెప్పడం కష్టంగా వుంది,

వ్యాపారి, వర్తకుడు, వృత్తిదారుడు రమారమి 'నిశ్చితమైన అబద్దీకుడు'గా యెంచబడుతున్నాడు. ఈమధ్య ఒక రాష్ట్రోద్యోగి మిల్లువ్యాపారస్తులిచ్చిన టీపార్టీలో మాట్లాడుతూ, మీ "కాఫీ నలుపు, మీరు నలుపు, మీ ఆలోనలు నలుపు మీ లెక్కలు నలుపు...." అంటూ కవితా పాటవాన్ని చూపించారట వడ్డాది సుబ్బరాయని పద్యం జ్ఞాపకానికి వచ్చింది: "కాళిందీనది నల్ల బింబితమహాకాశంబు నల్పందులో. కూలం బైన తమాలమాల నలుపు. ఆఘోరాహయుం నల్ల తన్మోహిన్ నర్తిలు నీవు నల్ల, నలుపుల్ ధ్యానింపగా మాలో నల్ల దొంగ...." పద్యం సంగతి అటుంచి, ఆ పెద్దఉద్యోగి, ఆ కమీషనరు చిత్తనెవి ధ్యాన్ని మనం ఏమనాలి, అట్టివాడు వుదాత్తుడైన ఆఫీసరని లొట్టలువేసే మన పాలకుల నేమనాలో తోచదు. వ్యాపారి దొంగ. వ్యవసాయకుడు దొంగ, అందరూ దొంగలై పోయారు. యథాప్రజా తథారాజా, అంటారోవారు; లేక యథారాజా తథాప్రజా అని అంటామో మనము! కాని, పాలనలోని నైతికస్థాయి ఈ రకంగావుంది. ప్రజలు దొంగలై, ప్రభువులు దొరలు కాగల స్థాయిలేదు మనకు.

అందువల్ల, సమాజంలో నైతిక విలువల్ని తారుమారుచేసే పాలన వచ్చిందని' ఆ పాలనకు విలువలు లేవని, భావించటంలో భేసబసు యేమీలేదు.

పన్నులు పెరిగినవి. వ్యాపారి, వృత్తిచారు ఆక్రందన పడుతున్నారు. జీవిత సామాన్య వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన వని సామాన్య మానవుడు అంగలారుస్తున్నాడు. పన్ను పాలనకు డబ్బు చాలటంలేదని పాలించేవాడు అదలిస్తున్నాడు. డబ్బుల అచ్చు కార్ఖానాల్లో వ్యవధి దొరక్క చస్తున్నామని ఆ శాఖోద్యోగులు గోల పెడుతున్నారు. వృత్తులు గిట్టుబాటు కావడం లేదని వృత్తిదారు; వ్యవసాయం లేదని వ్యవసాయదారు, జీతాలు చాలవని, చిన్న బడి పంతులు దగ్గరనుండి పెద్దపెద్ద

వుద్యోగులు దాకా, గగ్గోలు పెడుతున్నారు. ఇంతేకాదు, యేపనిచేసే వాడయినా తమపనిలో కుదురు తప్పిందనీ, సరిగా కథలు లేవనీ. లోగడే బాగుండేదేమోనని, అనటం ప్రారంభిస్తున్నారు.

అట్టి భావన, చంచల వాతావరణం యేర్పడినదన్న నిరాశ యెందుకుగాను, యింతగా, పెరుగుతున్నవి, అందరిలో అసంతృప్తి వుండటం. అభ్యుదయానికి మార్గమా? ధరలు పెరగడం, ప్రజల అభ్యున్నతికి సూచకమా? అన్న ప్రశ్నలు వస్తున్నవి.

ఒకనాడు, పంచదార ధరలు విపరీతంగా పెరిగి, జనం గగ్గోలు చేస్తుంటే ప్రధాని నెహ్రూ అన్నాడు గదా ఇది ప్రజల కొనుగోలు శక్తి పెరిగినదానికి తార్కాణం" అన్నాడు. రష్యాలో బూటు జోడు 500, లేక 600 వందల రూపాయిల ఖరీదు అయితే, రష్యాలో కొనుగోలు శక్తి తారాపథాన్ని చుంబిస్తున్నట్లేనా?

రాజకీయ ప్రజాస్వామ్యం సంగతి అట్లావుంచినా..తద్భవమైన 'ఆర్థిక ప్రజాస్వామ్యం' యీ విధానానికి మూలకందమైంది. కరెన్సీని పెంచి విదేశలాలో అప్పులను పెంచి, దేశంలో లోటు బడ్జెటులను విస్తరించి, ప్రభుత్వం ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని ప్రవేశ పెట్టదలుస్తుంది. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో రు 532 కోట్లున్నా, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రు 1400 కోట్లున్నా లోటుబడ్జెట్‌లతో భరిచేశారు. దాంతోనూ, ద్రవ్యోల్బణతోనూ, రూపాయి కొను గోలుశక్తి బాగా పడిపోయింది. రూపాయికి పావలాకు పైగా పడిపోయిండి. దాంతో ధరలు పెరిగిపోయినై సన్నకారు జనాలు మరీ దెబ్బతినిపోతున్నారు.

ఆహారరంగంలో యీ రగడి మరీజాస్తి. మనకు మూడుకోట్ల టన్నుల వరి, 80 లక్షల టన్నుల గోధుమ పండుతై. అది చాలదు. దిగుమతులు చెయ్యాలి; విపరీతంగా ఖర్చు అగుతుంది. ఖర్చుకు బాకీలు చేస్తున్నారు, వడ్డీలు చెల్లిస్తున్నారు. లోటు బడ్జెట్‌లు వేస్తున్నారు.

ఆర్థిక గారడీలలో పన్నులు పెంచుతున్నారు అందువల్ల స్వరాజ్యం వచ్చిన దన్న మోజుపోయి యిదంతా పన్నుల రాజ్యమన్న బాధ హెచ్చుతుంది.

ఎందువల్ల యీ బాధ కలుగుతుంది? ప్రభుత్వానికి సాంఘిక న్యాయం ముందు తలకెక్కింది. అదీ శ్రేయో రాజ్యంగా మారింది అదే సోషలిస్టు పద్ధతి అయింది. అంత్యంలో సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ అయింది. ఆసలు మొదట్లో కో ఆపరేటివ్ కామన్ వెల్తు అనుకున్నాము.

14 సంవత్సరాల్లో అయిదు అవతారాలెత్తవలసి వచ్చింది. బీదవాడు, భాగ్యవంతుడు; మధ్య తరగతివాడు, కార్మికుడు సమానంగా బాధలకు గురియై అందరూ బాధలకు లోనైతే; యీ స్వరాజ్య భానూదయం దేనికి వుపకరించేదిగా వుంది.

(1961 సెప్టెంబరు 2)

ప్రణాళికల పంట:

లెక్కలు తెచ్చిన చిక్కులు

మనది 17 యేళ్ళ స్వరాజ్యం, 15 యేళ్ళ ప్రణాళికల పంట. తలసరిఆదాయం సాలీనా 330 రూపాయలు. అంటే ప్రతిమనిషికి వచ్చే, వచ్చిన ఆదాయం కాదిది. వుమ్మడిఆదాయం కాదిది. వుమ్మడి ఆదాయాల సగటు, అంటే కోటానకోట జనాలకు నికర ఆదాయం చాలా తక్కువ అన్నమాట. జనాభాలో సన్నకారు వారిలో నూటికి 10 మంది రోజుకు 2½ నయాపైసలమీదా, బాగ బరుగుబాటు కలవారన్న వారిలోనూటికి 10 మంది రోజుకు రూపాయిమీదా, కోటీశ్వరులనే వారిలో నూటికి 5 మంది రోజుకు రు 2 37 నయాపైసలు మీద జీవనం గడుపుతున్నారు.

తలసరి ఆదాయం యిట్లావుండగా, జాతీయాదాయం చూడండి. గత 2½ సంవత్సరాల్లో నూటికి 5 పెరిగింది. ప్రపంచంలో అన్ని దేశాల పురోభివృద్ధి దీనిమీద చాలా హెచ్చు. జపానులో తలసరి ఆదాయం నాలీనా 20 శాతం; పశ్చిమ జర్మనీలో 20 శాతం, చాంగ్‌కై షేక్ ఫార్మోజాలో 7.7 శాతం వున్నవి మనవారు 1975నాటికి తలసరి 540 రూపాయల అంచనా వేస్తున్నారు. తలసరి ఆదాయం 330 రూపాయలయితే యితర వస్తువుల సంగతేమి ?

మనిషికి సగటున—అందరూ తిన్నారని కాదు—1960-61లో 16½ టన్నుల ధాన్యం వచ్చింది. 1975 నాటికి దీన్ని 23. 1 టన్నుల్లోకి పెంచాలని. అంటే 1960 లో పండిన 8 కోట్ల టన్నుల తిండి ధాన్యాలను 16 కోట్లకు పెంచాలి గదా; గుడ్డ తలసరి నేడు 15. 8 గజాలు వస్తుంది కనీసం దీన్ని 1976లో 22.1 గజాలకు పెంచాలి. అంటే నేటి 90 కోట్ల గజాలగుడ్డ, 180 కోట్లుగా పెరగాలి.

కాని, ప్రణాళికల పంటలో లెక్కలు చూడండి. 1960లో 8 కోట్ల టన్నులు తిండిధాన్యాలు పండినె. 1961లోనూ అట్లాగే వుంది. 1962లో 7 కోట్ల 75 లక్షల టన్నులే పండింది 1963లో గయిరులేదు. 36 లక్షల టన్నుల కొరత కనబడుతుంది. 1975 నాటికి పెరిగే జనాల గాధ వుండగా యెంత ముందుకు పోతామో తెలియదు :

తతిమ్మా సంగతులట్లుంచి, తిండీ, గుడ్డాసంగతుల వరకే చూస్తే యిట్లావుంది. ఎందువల్ల?

ప్రజలు పనులుచేయకనా? ఎకరానికి కష్టపడి పండించకనా? పంటలు పెరుగుతూనే వున్నవి, కాని విస్తీర్ణాలు బాగా పెరగటంలేదు. జనాలు తెగ పెరుగుతున్నారు.

ప్రణాళికల్లో వ్యవసాయానికి ప్రధాన స్థానం యివ్వటంలేదు, పరిశ్రమల గొడవల్లో పడ్డారు. ఆది మొదటికారణం.

రెండో కారణం, చేసే అర్భుగూడా మైనరు వ్యవసాయ వనర్లు పూర్తిచేసి, పెద్ద ప్రాజక్టులకు పోవలసింది, ముందు పెద్దరికాల మోజుతో కథ తలక్రిందులు చేస్తున్నారు.

మూడోది వ్యవసాయ రంగంలో శాసనాలగోల, అవ్యస్థతను తెచ్చిపెట్టి, రైతులోకాన్ని నిలకడలేని వాతావరణంలో ముంచివేస్తుంది.

దీనివల్లరగడ జాస్తియై, కుదురుతప్పి, గోలహెచ్చి గొడవ ముదిరింది. ఆరీతిపోవాలి; మూతలపుంతల ప్రణాళికలురావాలి. అప్పుడుగాని కథ సరియైన దారికి రాదు. యిప్పుడు తప్పుడుదారిన నడుస్తుంది కథ; అందుకే యింతగగ్గోలు,

(ఫిబ్రవరి 1964)

---

* సాంఘిక న్యాయం జరగాలంటే ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక ప్రజాస్వామ్యాలు ఆచరణలోకి రావాలి; కేంద్రీకృత విధానాలుపోయి, వికేంద్రీకృత నిధానాలు రావాలి. —ఆవుల

* సమాజాన్ని విప్లవారేరీతుల్లో నిర్మించటం జరగాలి. సమాజంలో వికాసం రావాలంటే, భావుకత క్రిందనుంచి పైకి రావాలిగాని, పైనుంచి క్రిందికి నియతరీతిని రాగూడదు. — ఆవుల

* మానవుడు వ్యక్తిగా వికాసాన్ని పొంది తాను భావి సమాజ నిర్మాణంలో పునాదిగా వుండగలిగిన యేర్పాట్లను మనం పరిశీలించి, గమనించుకోవాలి. నినాదాలు కృషికి ప్రత్యామ్నాయాలు కావు. —ఆవుల

* ప్రభుత్వం తనకుతానై అన్నిరంగాల్లోకి రాగూడదు. ప్రభుత్వం వచ్చినచోట సమిష్టి పేరుతో వికాసభ్రష్టత జరుగుతుంది.
—ఆవుల

* సమాజంలో పెండ్లి మనలో యిద్దరి వొప్పందంగా కంట్రాక్టుగా నడవాలి. ఒప్పందంద్దర్లలో సమాన ప్రతి పత్తి మాత్రమే వుంటుందని గ్రహించాలి. వివాహం యిద్దరి మేలికలయిక.

—ఆవుల

మారణ అణ్వాయుధాల్ని నిషేధించాలి

రష్యా అమెరికా వాదాల పరిశీలన

అణువుల బాంబులు ప్రపంచాన్ని అంతమొందించటానికి చాలదు

ద్వితీయ ప్రపంచసంగ్రామంలో జపానులోని హిరోషిమా, నాగసాకి పట్టణాలలో మొదటి అణుబాంబు ప్రయోగించినప్పుడు నాగరికలోకం కలవరపడి, దీనితో జపాను లొంగిపోయింది. ఈ మార్గాన్నే అవలంబిస్తే మానవనాగరికత సమూల నాశనంకావటంతప్ప గత్యంతరం లేదని గుర్తించింది. నాటినుండి నేటివరకు పదమూడేండ్లు అణుబాంబుల నిర్మాణ కార్యక్రమం జరిగింది. అపరిమితమైన ప్రేలుడుశక్తి తద్వారా వినాశకశక్తి కలిగిన అనేక రకాలుగా అణుశక్తి వినియోగంతో మారణాస్త్రాలను తయారుచేశారు.

మొదట్లో ఈ మారణ యంత్రోత్పత్తిలో అమెరికాది పైచేయిగా కొన్నాళ్ళు నడిచింది: ఇప్పుడు అమెరికా రష్యాలవద్ద బోలెడన్ని అణు ఆయుధాలున్నాయి. ఇద్దరికి ఇంచుమించు సమానబలం కలిగివుండటంతో, ఇద్దరికి విపరీతమైన భయాందోళనలు కలిగివుండటం సహజం. 1941 లో యం. యన్. రాయ్ ఈ అణుబాంబుల ప్రస్తావనచేస్తూ, రష్యా అమెరికాలవద్ద సమానంగా ఆయుధాలుచేరితే, ఉభయులకు కలిగే భయంవల్లనే, అసలు యుద్ధమే ఆగవచ్చును అనిఅన్నాడు. యుద్ధం ఆగినా ఆగకపోయినా, ఇప్పుడు ఉభయ దేశాలకు పున్న విపరీతమైన భయం గమనింపతగింది.

మనకందరకూ తెలిసినవిషయమే! మొదటిప్రపంచయుద్ధాంతిమంలో టాంకులు బాంబులు ప్రవేశపెట్టబడినవి. ద్వితీయ ప్రపంచయుద్ధం ఆ రెండాయుధాల విజృంభణతో ప్రారంభమై, తృతీయ ప్రపంచ సంగ్రామమేవస్తే రాకెట్‌చే పంపబడిన హైడ్రోజను బాంబుతో ప్రారంభమై, మరొక మారణాయంత్ర ప్రయోగంతో యుద్ధం ఆగక మానవజాతి సంపూర్ణ వినాశనంతో యుద్ధం అంతమౌతుంది. నేటి యుద్ధశక్తులు, ఉభయత్రా, మనుష్యనేర్పిన గుణపాఠంయిదే.

కాబట్టి, అణుశక్తివల్ల చేయబడిన ఆయుధాల విషయం పరిశీలించునపుడు, వాటి సంపూర్ణ నిషేధ విషయంకాక, వేరుచర్యలు అసలు విషయాన్ని మరుగుపరిచే విగావుండి, ఫలప్రదం కాజాలవు.

ఆయుధ విసర్జన సమస్యనుగూర్చి అగ్రదేశాలని పిలువబడే రష్యా, అమెరికా బ్రిటన్, ఫ్రాన్సుదేశాలు ద్వితీయ ప్రపంచ సంగ్రామ అనంతరం యెన్నోసార్లు చర్చించి యెన్నో ప్రతిపాదనలనుచేసి, చివరకు తేలనివ్వకుండా చేస్తూవచ్చిన కథను, మనం గ్రహించాము.

ఈ సమస్యను గురించి వాస్తవికదృష్టితో పరిశీలించాఁంచే, యుద్ధానంతరం కొన్ని దేశాలను యీ అగ్రదేశాలు ఆక్రమించి తమపలుకుబడిని విస్తరింప చేసుకొనుటకు అనేక కుట్రలను చేసినేటికి జర్మనీ దేశంలాంటి పెద్దదేశాన్ని గూడా రెండు ప్రయ్నాలుగాచేసి, సమస్యలను ఆయాదేశాల ప్రజలు నిర్ణయించుకొనుటకు సావకాశం యివ్వకుండా చేస్తున్నవి. ఆస్ట్రియాకు మొన్న మయోధ్యనే యుద్ధవిరమణసంధి చేశారు. దానిక్రై రష్యా ఒక షరతుపెట్టి, ఆస్ట్రియా తటస్థదేశముగా వుంటేనే యుద్ధ విరమణ జరుగుతుందని పట్టుపట్టింది.

ద్వితీయ ప్రపంచయుద్ధానంతరం ప్రపంచంలో ప్రధానంగా రెండు మిలటరీ శక్తులు తేలినై, అవి రష్యా అమెరికా. ఆ రెండుదేశాల కైసన్నాలలో మెలిగే చిన్న దేశాలు, ఉపగ్రహదేశాలు అనేకంగా తయారైనై, ప్రపంచం రెండు ముఠాలుగా వుండిపోయే పరిస్థితులు వచ్చినై. బ్రిటన్, ఫ్రాన్సు దేశాలనుండి "మూడవశక్తి" వాదనలు బయలుదేరినా, మన్నన్నలోకి రాలేదు. యింతేకాక ప్రపంచంలో జరిగేశాస్త్ర పరిజ్ఞానానికి సంబంధించిన పరిశోధనలుగూడా యీ రెండు దేశాలలోనే విశేషించి జరుగ నారంభించినవి. శాస్త్ర పరిశోధనగూడా, శాసనాల నిర్వహణమాదిరిగానే నియంతృత్వ దేశాలలో ప్రజాస్వామ్య దేశాలలోకన్నా సాంద్రంగా జరగటానికి వీలున్నది.

ఆటం ఆయుధాలరాకతో అసలు యుద్ధశాస్త్రంలోనే సమూలమైన మార్పు రావలసివచ్చింది. యుద్ధాలవల్ల విప్లవాలు వర్ధిల్లుతై అన్న సిద్ధాంతం కలిగిన కమ్యూనిస్టులుకూడా, యుద్ధవ్యతిరేకులై ఖరీ కాకపోయినా, యుద్ధానుకూలవైఖరిని మాత్రం ధైర్యంతో ప్రవర్శింపలేకున్నారు. కాని రష్యా శాంతిసభలద్వారా శాంతిపావురాల యెగురు వేతలద్వారా నెహ్రూ లాంటి ప్రచారకుల ద్వారా అమెరికా కంటె తాను తనపట్ల అనుకూల వాతావరణాన్ని సృష్టించుకుంది. కాని హంగేరీలాంటి సంఘటనలు ఆ సృష్టిని భంగపరచినై.

రష్యా సాలీనా తనబడ్జెటులో 20 వేలకోట్ల రూపాయలు మిలిటరీకి ఖర్చు పెడుతుండి. దీనిలో అణుశక్తి అభివృద్ధికి జరిగే ఖర్చువుండదు. అది యెన్నికోట్లని మనకు తెలియదు అమెరికా 27వేల కోట్లదాకా సాలీనా మిలిటరీలక్రై హెచ్చిస్తుంది, వారి అణుపరిశోధనలకు అయ్యే ఖర్చుకూడా లోకానికి తెలుసు. ఈ రెండుదేశాలు శాంతిని గురించి మాట్లాడితే, రాజకీయాల సంగతి యెట్లావున్నా, యెవరికితోచే అభిప్రాయాలు వారికితోస్తై.

కాని యీ రెండు దేశాల ప్రతినిధులు అప్పుడప్పుడు నిరాయుధీకరణను గురించి ఆటం ఆయుధాల అంతర్జాతీయ కంట్రోలును గురించి ప్రస్తావించడం కద్దు, ఒకరు చెప్పిన సూచన. తలలోఉండా రెండవవారు సూచనలు చేస్తూ వుండటం చివరకు పర్యాయత తేలకపోవడం పరిపాటి అయిపోయినది. లోగడ జరిగిన శిఖరాగ్ర చర్చల్లో కూడా అంతర్జాతీయ కంట్రోలు సమస్యపై చర్చలు విఫలం కాక పోయినా ఫలించలేదు. అమెరికా అధ్యక్షుడు చేసిన "ఆకాశ పరిశీలన" ప్రతిపాదనను రష్యా ప్రధాని అంగీకరించలేదు. దాని తరువాత అంతకుముందు అనేక చర్చలలో అనేక ప్రతిపాదనలు వచ్చినై. రాజాజీ లాంటివారు అమెరికాకు యీ ఆటంబాంబులు తమకై తాము మానవలసిందని విజ్ఞప్తి చేశారు. నేటివరకు దాని ఫలితం మొన్న కృశ్చేవ్ నాయకత్వాన జరిగిన ప్రకటనలో కొంతగా వ్యక్తమైంది.

నేటిసమస్య. రష్యా ప్రధాని తమకై తాము ఆటంబాంబుల ప్రేలుడు నిలిపి వేస్తామని ఒక ప్రకటనచేస్తూ, ఒకవేళ అమెరికా నిలుపుదల చేయకపోతే, తిరిగి తామూ, ప్రేల్చితామన్నారు. అమెరికా అధ్యక్షుడు ప్రతిసూచిక ప్రసంగంచేస్తూ, ఆటంబాంబుల ప్రేలుడు ఆగినంత మాత్రాన లాభమేమిటి, ఆటమాయుధాల యుత్పత్తే నిషేధించాలి అని ప్రకటనచేస్తూ, "శాంతికై అణుశక్తి" అన్న తమ పూర్వ విజ్ఞప్తిలోని శాంతి పథకాన్ని అంగీకరించ వలసిందిగా రష్యా నాయకుల్ని హెచ్చరించి, ప్రేల్చుట ఆపటం కూడా తాములోగా సూచించిన అంతరాయ కంట్రోలు విధానంలోకి తప్పక రావలసి వస్తుందని విజ్ఞప్తిచేశాడు. ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ ఉభయుల సూచనలు ప్రశంసార్హాలన్నాడు.

ఈ వాదోప వాదాల్లో, పూర్వచరిత్ర దృష్ట్యా పరిశీలిస్తే, అంతా రాజకీయపు చెత్తుగడగానే కనబడుతుంది. రష్యా యీ మధ్యకాలం ఆటంబాంబుల ప్రేలుడు తనిఖీలు చేసింది. అమెరికా కొన్నిచేసి, మరికొన్నిటికి తేదీలు నిర్ణయించుకుంది. రష్యా మొగ్గి వెంటనే యీ ప్రేలుడు ఆపాలి. లేకపోతే నేను తిరిగి ప్రారంభిస్తానంటుంది. ఇది రాజాజీవాదన ప్రకారం పూర్తిగా నైతిక విధానంకాదు. మంచి యెప్పుడయినా మంచేనని నెహ్రూ వాదించాడు. కాని రాజకీయాల్లో ముందు వెనుకల పరామర్శని బట్టి ప్రతి సంఘటన విలువ వుంటుంది. వాదన యెట్లావున్నా మనకు, తరువాత లోకానికి కావలసింది అణుశక్తిని యుద్ధ యంత్రాల్లో కాకుండా, ఆటం హైడ్రోజను బాంబులలోకి కాకుండా, విధ్వంసక రాకెట్ నిర్మాణంలోకి కాకుండా మానవోభ్యున్నతికి నేడు విద్యుత్ శక్తి వినియోగ పడినట్లే వినియోగం కావాలి. దానికి వీలుగానేడు నాయకులు చేసే ప్రతిపాదనలను అన్వయించి కార్యాచరణకు దారితీయాలి. పోటీ వల్లగాని, ప్రగల్భ ప్రసంగముల వల్లగాని, తేలే విషయం కాదు. రష్యాగాని అమెరికా గాని తమ శాంతి కాముకత్వాన్ని ఆచరణలో చూపాలి. యిద్దరూ ఒకేసారి చూపవలసిన అవసరంలేదు. రష్యా చూపకపోతే అమెరికాగాని, అమెరికా చూపక పోతే రష్యాగాని చేసి చూపవచ్చు.

యుద్ధ వ్యతిరేకత విధానంగా వుండాలి; యుద్ధానుకూల ప్రచారం చేయకుండా వుండటం మాత్రమే కాదు. కేవలం ఒక ఆటం ఆయుధాలనే కాక, మామూలు దాడి యుద్ధానికి వుపయుక్తమైన ప్రతి ఆయుధాన్ని నిషేధించాలి. ఆపని అగ్ర రాజ్యాలతో మొదలుపెడితే చిన్న రాజ్యాలు అందుకోవచ్చు. నేడు ప్రపంచంలో ప్రథమ ద్వితీయ శ్రేణికి చెందిన దేశాలు మాత్రమే. 200 వేల కోట్ల రూపాయలు మిలిటరీకి ఖర్చు పెడుతున్నాయి. యీ దారుణ వ్యయాన్ని ఆపి మానవుని శాంతి అవసరాల కోసం ఖర్చుపెడితే ప్రపంచంలో ఆకలి, అవిద్య, ఆర్థిక న్యూనతలను చాలాభాగము తగ్గించవచ్చు. యీ పనికి ముందు ప్రారంభించినవారు యెంతైనా మహోత్కృష్ట కార్యం చేసినవాళ్ళు అవుతారు. వారే నిజమైన శాంతికాములు. శాంతి మనుష్యునిలోని మానవత్వాన్ని బయటకు తీస్తుంది; యుద్ధం మనిషిలోని రాక్షసత్వాన్ని వెలికి లాగుతుంది. యిక ప్రపంచ నాయకులు మానవులుగా వ్యవహరిస్తారో రాక్షసులుగా వ్యవహరిస్తారో చూడవలసివుంది.

---

* శ్రమను తగ్గించి, విశ్రాంతినిచ్చే మార్గాలుకావాలి. విద్య అందుకు సాధనం; శాస్త్రీయదోరణిలో ప్రబలించటం అవసరం. అది స్వేచ్ఛకు దోహదం చేస్తుంది. స్వేచ్ఛఅంటే, సంఘంలో సమానావకాశాలు కల్పిస్తూ, మనిషిని మనిషిగా చూడగలగటం.

* సంప్రదాయం అంతమై, నవ్యత్వం ఆరంభం కావాటానికి, వ్యక్తివికాసానికి, బహుళత్వానికి తోడ్పడే సరికొత్త నృత్యాలు, లలితకళలు, సాహితీరంగ సాధించాలి.

—ఆవుల

* నియంతృత్వం ద్వారా ప్రజాస్వామ్యాన్ని చేరలేము; ప్రజాస్వామ్యం పేరుతో అదినిజమైన ప్రజాస్వామ్యంఅయితే నియంతృత్వాన్ని స్థాపించ వీలులేదు.

—ఆవుల

* ప్రజల, ప్రభుత్వాలమధ్య తాబేదారులు ఈ రాజకీయ పార్టీలు. వాటిలో ప్రజాస్వామ్యం ఎండమావులలో నీరు లాంటిది.

—ఆవుల

* యుద్ధం మానవ ప్రకృతికి విరుద్ధం. మానవుడు హేతుశాలి. అందువల్ల ప్రాయికంగా శాంతివాది. అందువల్ల అశాంతిని శాంతిగా మార్చాలని తాపత్రయ పడతాడు. మానవునిలో మానవత్వం దీనికి కారణం. మానవప్రవర్తనకిది గీటురాయి.

—ఆవుల

సంప్రతింపుల రాజకీయాలు

అంతర్జాతీయ రాజకీయాలు రకరకాలుగా మారుతూ చిత్ర విచిత్ర పరిణామాల్ని దాల్చుతూ వుంటై. యిప్పుడు కొన్నాళ్ళుగా, సంప్రతింపుల రాజకీయాలు ప్రాధిమ వారుతున్నై. జనీవాలో అంధోనీ ఏడెన్ బ్రిటిష్ ప్రధానిగా వున్నప్పుడు, సాగించిన రాజీల సమావేశాలనుండి, 'జినీ వాస్పిరిట్' అన్న భావసరళితో, సంప్రదింపుల రాజీయుగం వచ్చింది.

మికొయాన్ అమెరికా వెళ్ళాడు. నిక్సన్ రష్యా వెళ్ళాడు. కృశ్చేవ్ అమెరికా పోతున్నాడు. ఐసెన్ హోవర్ మాస్కో వెళ్ళుతాడు. ప్రయాణాలలోని సంప్రదింపులకు, సమావేశ సంప్రదింపులకు తేడాలువున్నా, మొదటిది రెండో దానికి దారితీయవచ్చు. మొదటిరకపు ప్రయాణ సంప్రదింపులవల్ల హెచ్చు ప్రయోజనం వుంది. లాంఛన సమావేశ సంప్రతింపులలో కొన్ని చిక్కులున్నవి. లాగుడు. వక్రోక్తి, భాష్యకాండ, ప్రచారధోరణి, బేరాల బిగింపులు వుంటై ప్రయాణ సంప్రదింపులు కొంచెం ఛలోక్తితో, పట్టువిడుపులతో వుంటాయి,

కాని, యెన్నిచెప్పినా, అసలు ప్రధానంగా ప్రచారం మీద మోజు కలిగికథలు నడుస్తున్నవి విపరీతమైన వుపాలంభనలతో మాటలు గడుస్తున్నవి.అసలు నమ్మకాలు తక్కువ: భయం జాస్తి, నిర్మాణాత్మక సూచనలు కొద్ది, దంభ ప్రలాపాలు హెచ్చు: నమ్మకంతక్కువ, భయం జాస్తి, అనుమానం హెచ్చు, ఆప్యాయత లేదు.

కాని, అన్నీవున్నట్టు నటన జరుగుతుంది. అమెరికా వారు తక్కువ మాటాడుతారు; రష్యా వారు హెచ్చుగా మాట్లాడుతారు. అయినా, యిద్దరిలో, యిద్దరి మనస్సుల్లో పెద్దషఱులు వున్నవి. అదే తగవులకు కారణం, అదే యింత ఆక్రందనకు ఆకరం. అయినా, పెరిగిన మబ్బులు వీడాలి; రేగిన దుమారాలు ఆగాలి. అసలు తగవులు: 1) జర్మన్ సమస్య. 2)ఆయుధాల తగ్గింపు(అణువులఆయుధాలతో సహా), 3) ఐక్యజాతుల సమాఖ్యద్వారా పరిష్కార మార్గాన్వేషను ఇంతకు మించి పెద్దగా సమస్యలు లేవు. విరుద్ధ కారణాలు, సిద్ధాంత సంబంధాలు, ప్రాయికంగా, అధికార రాజకీయ దుమారబంధాలు, అందువల్ల యెన్నిసార్లు కలిసినా, యెన్ని సంప్రదింపులు చేసినా, ఆ అధికార బంధాలమీద యేమైనా కొంచెం ఆంక్షలు స్వయంగా, స్వంతంగా పెట్టుకోగలిగితే కొంతకు కొంత సంబంధం కార్యక్రమాల ఆచరణల సౌరు సంపదలు కనబడతై. లేకపోతే, శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు !

యీ ఆంక్షల్ని ఒకరిమీద ఒకరు పెట్టలేదు; ప్రయత్నిస్తే యుద్ధమే పర్యవసానం: ఒకరిపై ఒకరి ఆంక్షల్ని యెవరిమీద వారు పెట్టుకోవటానికి స్వంత నిరోధాలు వుంటై వున్నై: అవే అడ్డంకులుగా వున్నవి.

అవి పోవటానికి, మొదటి మెట్టు నాయకులలో వలె, విషయ ప్రచారం ప్రజలలో కావాలి. దానికి యీ ప్రయాణాలు, యీ సంప్రదింపులు నాంది భావంగా పనికివస్తవి. అందుకే వీటిని శాంతి కాముకులు ప్రోత్సహించాలి. (21-8 59)

"మహా యుద్ధానికి స్వాగతం"

వినోబా భావే ఉవాచ

"ప్రపంచ మహాసంగ్రామం రావడానికి సిద్ధంగా వున్నదనీ, ఎవరును, భయపడవలసిన పనిలేదు-అశాంతిసంక్షోభంవల్ల ఏ సమస్యా పరిష్కారం కాదని విశాల విశ్వానికి తేల్చిచెప్పడానికే అదివస్తుంది-అందువల్లనే నేను మహాయుద్ధానికి స్వాగత మివ్వదలచుకుంటున్నాను. దాని పరిణామస్వరూపంగా ప్రపంచం తిన్నగా నావద్దకు వచ్చి తల వంచుకుంటుంది. నేను ఓడిపోయాననీ, నాకు అహింసా పాఠాలను గరపవలసిందనీ వినయ విధేయతలతో ప్రార్థించుకుంటుంది. అప్పటికిగాని విజ్ఞానానికీ హింసకూ, మధ్యవున్న సంబంధం తెగిపోదు;" — వినోబా.

పైవాక్యాలు, స్వాగతవచనాలు మావికావు; వినోబాగారివే! అనువాదంకూడా మాదికాదు, 'భూదానము, పత్రికలోనిది — సెప్టెంబరు 12వ తేదీసంచికలోనిది. వినోబాజీతో గాని, భూదానపత్రికతోగాని, భూదాన కార్యకర్తలతోగాని వాదు పెట్టుకోవాలని మాసంకల్పంకాదు; వీలైనంతవరకు, వివాదుపెట్టుకోకుండా, అంగీకారం వున్న అంశములమేరకే కలుపుగోలుగా వుండి, అనంగీకారభాగాల్లోన్ని భావతీవ్రతను తగ్గించుకోవాలని, సమన్వయదృక్పథంతో వీలున్నంతవరకు కృషిచేయాలని మా అభిప్రాయం. కాని, పై విషయాలను చదివి, దిగ్భ్రాంతి చెందక తప్పినదికాదు. వినోబాజీ — వారిసిద్ధాంతము లెట్టావున్నా — శాంతికోముడని, యుద్ధవ్యతిరేకి అని, యుద్ధాల రాకకన్నా, నివారణకే వారు అహోర్నిశం పనిచేస్తారన్న భావంమాలో పాదుకుని వుంది; అది నేడు పటాపంచలైంది.

వినోబాజీ మహాయుద్ధాన్ని ఆహ్వానిస్తున్నారు. కారణాలు రెండు చెప్పారు. (1) యుద్ధం రావటానికి సిద్ధంగా వున్నదనీ (2) యుద్ధానంతరం తమవద్దకువచ్చి, తలవంచుకుని ప్రపంచం అహింసా పాఠాలను గరప వలసిందని ప్రార్థించుతుంది. అందువల్ల యుద్ధాన్ని వినోబాజీ ఆహ్వానించి, స్వాగతం చెబుతున్నారు.

కాబట్టి, యుద్ధం అనివార్యంగా తోచినందున, యెటూ తప్పనట్లు వుందిగనుక దాన్ని ఆహ్వానిస్తున్నారా? లేక, తప్పనిసరిగా వచ్చే — రానున్న — యుద్ధంవల్ల "ప్రపంచం తిన్నగా తమ దగ్గరకువచ్చి ప్రార్థించుకుంటుంది," గనకనే, స్వాగతమిస్తున్నారా? పర్యవసానం వినోబాజీ భావించినట్లు 'ప్రపంచం వారిదగ్గరకు' రాక, 'వారివి ప్రార్థించక' పోయినప్పటికీ యుద్ధాన్ని వినోబాజీ ఆహ్వానిస్తారా? పర్యవసానం వారనుకున్నది కాకపోయినా, మరేదైనా, మరీ హింసాత్మక ప్రపంచాన్ని

సృష్టించినా, వినోబాజీ యుద్ధానికి స్వాగత మిస్తారా? అని ప్రశ్నలు మమ్మల్ని బాధించటం మొదలు పెట్టినై.

ఆసలు యుద్ధం అనివార్యమా? అన్న మొదటి ప్రశ్నకు సమాధానం గూడా రావలసివుంది. యుద్ధం మా అంచనాల ప్రకారం అనివార్యంకాదు; నివార్యమే! యే హైడ్రొజన్ బాంబులు యుద్ధజ్వాలల్ని ప్రేరేపించినవో, ఆ బాంబులే యుద్ధం రాకపోవటానికి కారణాలు గూడా కావచ్చునని మా అభిమతం. యుద్ధం యే రెండు దేశాలకో కావాల్సివచ్చినా, యుద్ధవ్యతిరేక భావంతోవున్న దేశాలే హెచ్చుగనక, యుద్ధంరాదని, రానివ్వరని మా సంకల్పం; రాకూడదని మా ఆశాభావం.

ప్రపంచం, మహాయుద్ధం లేకపోతే తిన్నగా తమ వద్దకువచ్చి తలవంచదు గనక, అట్లావచ్చి తల వంచితేగాని, విజ్ఞానానికీ హింసకూ మధ్యవున్న సంబంధం తెగిపోదు గనక, యుద్ధం వచ్చితీరవలసిందేనా?

యిది వినోబా నిర్వచనమా? భగవద్గీత భాష్యమా? చావందే మోక్షంరాదు గనక, మనిషి చావాలి; యెంత తొందరగా చస్తె, అంత త్వరగా మోక్షం వస్తుంది గనక అంత మంచిదని, ప్రతివాణ్ణీ, త్వరగా సంహరించటమూ ఒకసిద్ధాంతమే గనక, అదే, మానవకోటికి శరణ్యమయితే, ఒకణ్ణి పరిహరించి పోకార్చినవాడల్లా, ఒకరికి త్వరలో మోక్షాన్ని అంతంచేసిన వాడౌతాడు గనక, బ్రతికినవాడికన్నా, చచ్చినవాడు మేలై, అందరికన్నా, చంపినవాడు మోక్షానికి యితరుల్ని పంపినవాడుగా గౌరవార్హుడైతే బాగుంటుందని, వాదన న్యాయబద్ధంగా నడచి పోవలసిందేనా?

వినోబాజీ యేమంటారు? శాంతిప్రయత్నాలు చేసి యుద్ధాన్ని రాకుండా చేసే వారుగానీ, వాయిదాపడేటట్లు చేసేవారుగాని, యుద్ధాన్ని తెచ్చిపెట్టిన వారికన్నా వినోబాజీకి విరోధులని గాని, అసలు అహింసా శాస్త్రన్యాయానికి విరుద్ధంగా వున్నారనిగాని అనకతప్పదేమో!! ఇదియేమిన్యాయమయ్యా అంటే, 'యుద్ధం' శాంతి న్యాయమనీ, 'శాంతి' యుద్ధ వ్యతిరేక న్యాయమనీ చెప్పక తప్పదు. యీ వక్ర మార్గమార్గమే, మన జీవితపథానికి అహింసా మార్గమా? ఇది గాంధీయమార్గమా? లేక, కేవలం వినోబాజీ మార్గమేనా? అసలిదొక మార్గమా?

కమ్యూనిస్టులు, యుద్ధాలవల్ల విప్లవాలు, విప్లవాలవల్ల కమ్యూనిజం వస్తుందని సిద్ధాంతీకరించి, యుద్ధాలను వాంఛిస్తూ, లెనిన్‌గారి పుస్తకం పఠిస్తూ యుద్ధం శ్రామిక నియంతృత్వానికి మార్గముగా భావిస్తారు, అదే శాంతిమార్గం అంటారు.

వినోబా సూక్తికీ, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు "యుద్ధం" విషయంలో తేడా యేముంది? అయినా యెందుకుండాలి తేడా? పృథయులూ చాలా విషయాల్లో ఒకటే!

పెట్టుబడిదారుడు, బాగా లాభాలకోసం, యుద్ధం రావాలని కోరుకుంటాడు. యుద్ధం వ్యాపారలాభాలకు నిధానము. తమ సిద్ధాంతాలకు లాభం వస్తుంది గనుక యుద్ధం రావచ్చుననే వినోబావే, కమ్యూనిస్టులకూ, పెట్టుబడిదారికీ వ్యత్యాసాన్ని చూపటం దేనికి?

గాంధీగారు. 'యుద్ధం శాంతికిమార్గం' కాదని, "శాంతి యుద్ధానికి మార్గం" కాదని, ఆశయాలు, ఆశయాల్ని సాధించేమార్గాల విషయంలో పరిశీలనచేసి చెప్పినారు. వినోబాజీ యీ గాంధీభావాలకుతిలోదకాలిచ్చి యుద్ధం అహింసా వ్యాప్తికివనికి వస్తుందని ప్రవచించాడు. వినోబాజీకిగాంధీ గురువుగా రాసో కాదో!

యెవరేదైనా, కాకపోయినా, యుద్ధాలవల్ల శాంతి పెరుగుతుందని భావించిన వినోబాజీ భావన వాంఛనీయం కానిది; అప్పుడు. అమెరికానో, రష్యానో యుద్ధానికి కారణంగా విమర్శించటంలో జ్ఞానం మేముంది? వినోబా యిక యుద్ధదూతగా, ప్రవక్తగా గురుతింప బడాలి. ఎవరు చస్తేనేమి, "నాసిద్ధాంతాలకని నావద్దకు లోకం వస్తే చాలు" నన్నదే మన విధానమైతే మనకూ, మన విధానాలకు యెంతతొందరగా, స్వస్తివాచకాలు పాడుకుంటే అంత మంచిది!

(1968 అక్టోబరు)

---

* వ్యక్తిగావున్న మనిషిని లేక మనిషిగావున్న వ్యక్తిని సమాజానికి మూలంగా అంగీకరించాలి. మానవుణ్ణి సర్వానికి కొలమానంగా, అదినేతగా చేయాలి. మానవేతర శక్తుల్ని తీసివేసి, మానవుని భవితవ్యం మానవుని కృషిమీదనే వున్నదని విశ్వాస పూర్వక కృషికి మనం దిగాలి. ఉమ్మడిని తగ్గించి, వ్యక్తిత్వాన్ని పెంచాలి.

—ఆవుల

* పార్టీ రాజకీయాలు, అధికారరాజకీయాలు; అవకాశవాద రాజకీయాలు. అధికార రాజకీయాల స్థానంలో సాంఘిక రాజకీయాలకు ఉద్యమించాలి.

—ఆవుల

* ఉత్పత్తిని లాభానికికాక ప్రయోజనానికిగామార్చాలి. దోపిడివి వర్జించి, సహకార సంబంధాల్ని పెంపొంద చేయటం మన ముఖ్య కర్తవ్యం.

—ఆవుల

* ఒక సమస్యను పరిశీలించేటప్పుడు వుత్పన్నమయ్యే విషలయాపట్ల ఎలాంటి రాగద్వేషాలు చూపక నిష్పాక్షికంగా శాస్త్రీయ పంథాలో చూడాలి

—ఆవుల

కమ్యూనిస్టు సామ్రాజ్యవాద చైనా

రష్యావిప్లవం నెగ్గినప్పుడు పెట్టుబడదారీ సామ్రాజ్య వాదులు రష్యామీద దాడి సాగించి, రష్యాను, రష్యా విప్లవాన్ని నలిపివేయ ప్రయత్నించారు. యిండియాలో ప్రజాస్వామ్య విప్లవం నెగ్గుతుందేమోనని కమ్యూనిస్టు సామ్రాజ్యవాద చైనా, యిండియామీద దాడి ప్రారంభించింది చరిత్రలో యిదొక చర్విత చర్వణగాధ.

ప్రపంచ జనాభాలో మూడోవంతు, సుమారు 100 కోట్లు చైనా, యిండియాల్లో వున్నారు. వారిమధ్య పోరు యుద్ధంగామారింది. యుద్ధం ముదిరితే, ప్రపంచపు మనుగడకే కీడుతప్పదు; మనదేశం దానికి రంగ మౌతుంది; మనజనం రంగరింపబడతారు.

మనం చైన కమ్యూనిస్టుపాలనను అక్టోబరు 1949 లోనే, అందరికన్నా యెమరెదురుగాపోయి గుర్తించాము. ఐక్యజాతుల సమాఖ్యలో చేర్చమని నాటినుండి నేటిదాకా కైవారంచేశాము. చైనా నాయకుల్ని మనదేశం పిలిచి; జెనీవాపంపి; బాండుంగుకు తరలించి, వారికి గౌరవ ప్రతిపత్తులకోసం మనకన్నా కృషి రష్యా గూడా చేయలేదు. వారితో 1954 లో 'పంచశీల' ను ప్రచురించి; విపరీతంగా ప్రచారించాము. ఫార్మోజా వారిదేనని గట్టిగా చెప్పాము. కొరియా లో చైనా మీద యీగ వాలనివ్వలేదు; యిండో చైనాలో, వియత్ నామ్‌లో వారికే తొలిప్రసాదం పెట్టించాము. చైనాకే గాక, వారి కమ్యూనిజానికి మర్యాద చేకూర్చాము.

అట్టి మన యిండియామీద కమ్యూనిస్టు చైనా యెందుకు దాడి సాగించింది? అందులో గడ్డిపోచ మొత్తవని 'ప్రాంతంకోసం యెందుకీ సాముసాగించింది? కారణాల్ని తేలికగా చెప్పవచ్చు; (1) ఆసియా నాయకత్వం ఇండియాకు దక్కుదల అయ్యేస్థితి వచ్చిందని; అది కాకుండా చేయటానికి, (2) యిండియాలో ప్రజాస్వామ్య నిర్మాణం సరిగా జరిగి పూర్తి అయితే, చైనావారి కమ్యూనిజానికన్నా, దేశ సౌభాగ్య పునర్నిర్మాణానికి యిండియా విధానమే మేలని ఆసియా-ఆఫ్రికా దేశాల్లో నమ్మకం కుదిరిదే, చైనా కమ్యూనిస్టులు దెబ్బతింటారు గనుక, (3) యిండియాను తోకమెలవేయగల బలం తనకున్నదనీ, అట్లా మెలవేస్తే యిండియా లొగి 1954 నుండి వూరుకున్నదనీ, అందువల్ల తనకెదుర్లైనా, లొంగకున్నా యితర ఆసియాలోని

చిన్నదేశాల సంగతి యింతేనని చూపి, ఆయాదేశాల్ని లొంగదీయగలిగినందువలన, (4) కమ్యూనిజాన్ని యిండియామీద రుద్దటానికి యింతకన్నా మార్గంలేదనీ —

యిండియాను 1954 నుండి నంజుతున్నా ఎనిమిదేళ్ళు సహించి, దేశంలో రక్షణకు సిద్ధంకాని జాగర్తలో యిండియా వున్నదని గూడా గ్రహించి, శాంతి మంత్రాల వల్ల రక్షణ జరగదని చైనా వారు మనకు రుజువు చేశారు.

కొరియాయుద్ధం జరిగే రోజుల్లో, యిండియాని "సామ్రాజ్యవాదులపరుగుడు కుక్క" అని చైనావారు తిట్టారు. నెహ్రూ అమెరికాలో తొలిసారి సంచారంచేసే టప్పుడు 'సామ్రాజ్య వాదుల బూట్లు నాకే' రకం అని నీచంగా పెకింగ్ రేడియో ప్రసారించింది యీమధ్య. పత్రికలూ, వారి రేడియో యిండియా బూర్జువాదేశమనీ, విస్తరణవాదుల దేశమనీ, బ్రిటిష్‌వారి వలసరాజ్య సామ్రాజ్యానికన్నా పెద్దదేశాన్ని చేయాలన్న ఆతురతకలదని, ప్రజలసహకారంలేని పెనురాక్షసిగా చిత్రించారు. బహుశః, రుచితగుల ప్రారంభించి వుండవచ్చు.

చైనానాయకుడు మావోసెటుంగ్ మార్క్సని ఒకటి వుంది. ఆవాదన ప్రకారం, యిండియాకు స్వరాజ్యం వచ్చినా స్వేచ్ఛాదేశం కాదని, కమ్యూనిస్టులు దాన్ని స్వేచ్ఛాదేశంగా చేయాలనీ, యీ లోగా తెలంగాణాలో జరిపినలాంటి గోరిల్లా యుద్ధాలు జరుగుతూ వుండాలనీ, యిది బూర్జువాదేశం గనక శ్రామిక విప్లవం రావాలనీ. యిండియా, సామ్రాజ్యవాదులు ఏకజాతి గుంటనక్కలనీ, వారి వాదం; వారి సిద్ధాంతం, ఆ సిద్ధాంతాన్ని బల పరచేవర్గం కమ్యూనిస్టు పార్టీలోని రణదివేపర్గం.

మావోవాదంలో మరొకఘట్టం వుంది. అది చైనా చరిత్రను వారిపిల్లలకు నేర్పే పద్ధతి. ఆ చరిత్రలో; (1) నేపాల్‌ను 1898లో, సిక్కిమ్‌ను 1890లో, భూటాన్‌ని 1865లో, అస్సాంని 1826లో, బర్మాని 1886లో మలయాని 1895లో బ్రిటన్‌లోగడ చైనానుంచి కాజేసినదనీ (2) తాయ్‌లాండును 1904లో ఆంగ్లో-ఫ్రెంచివారు కాజేశారనీ (3) వీట్ నాం, లావోస్, కంబోడియాలను 1885లో ఫ్రాంసు కాజేసినదనీ; (4) 1895 పెమ్‌వ్యాన్ జపాను కాజేసినదనీ ఆయా ప్రాంతాలన్నీ చైనాకు రేపోమాపో దక్కవలెననీ విద్యార్థులకు చెబుతున్నారు. నల్లమందు యుద్ధాలకాలంలో (1840–1919) యీ ఆక్రమణలు తమపై జరిగినవని మావో వాదన.

మావోసెటుంగ్ రష్యానాయకత్వం అంగీకరించదు. నెహ్రూ అన్నా, అమెరికావారన్నా విపరీత ద్వేషం అందుకని, వారిపట్లో మనభూభాగాల్ని 50,000 మైళ్ళకు మించి మాపాను ఇదేమటంటే, చాంగ్‌చైనా వారి పటాలని. పొరపాటున ముద్రింపబడినవని చౌ ఎన్‌లై నెహ్రూకు వ్రాస్తూవచ్చారు.

1918లో మావో వ్రాస్తూ, 'రాజకీయాధికారం తుపాకితో పెరుగుతుంది. తుపాకితో నిలుస్తుంది.' అన్నారు. 1939లో వ్రాస్తూ, 'చైనాలోని భాగాలను సామ్రాజ్య వాదులు ఆక్రమించారు, అవి కొరియా, బర్మా, భూటాన్, నేపాల్, అన్నాం (విట్‌నాం, లావోస్, కాంబోడియాలు), వాటిని తిరిగి చైనా గ్రహించటం, చైనా జాతీయ ఆశయం' అన్నాడు ఆ ఆశయాన్ని యెట్లా నెరవేరుస్తున్నాడో చూడవచ్చు. ఒకప్పుడు స్టాలిన్ అన్నాడు, 'కమ్యూనిస్టులపాలనలేని దేశాలనంటినీ విముక్తి చెయ్యాలని మావోకి స్టాలిన్ అన్న: కృశ్చేవ్‌కి చైనా సోదరులు, యిండియా స్నేహితులు. చుట్టరికాల సొంపు, వాటి యింపు యిట్లావుంది:

చైనావారి వారసత్వాలు యిట్లావున్నవి. వారినినమ్మి. 'చీన్-హిందీ భాయ్ భాయ్' అంటూ నెహ్రూ యేమరచి, మతిమరచి ప్రణారించారు. ఆ "చైనా-హిందీ ప్రేమసంఘం"వారు యుద్ధం విషయంలో యింత వరకుకిమ్మనలేదు. ఆ ఆఫీసులు మూయబడలేదు:

నెహ్రూ ప్రసంగాల్లోనూ వినోబా ప్రచారంల్లోనూ, చైనావారి సామ్రాజ్య వాదాన్ని, విస్తరణవాదాన్ని ఖండించారు. కాని, వారి కమ్యూనిజంతో దీనికి సంబంధంలేదని 'శంకరమాయ' తిరిగి ప్రచారం మొదలు పెట్టారు దీనిలో అర్థంలేదు.

చైనావారిది, నెహ్రూ అన్నట్లు సామ్రాజ్యవాద విస్తరణ అయితే, అది కమ్యూనిస్టు సామ్రాజ్యవాదమే అవుతుంది. రష్యా ప్రక్కనున్న దేశాల్ని యెన్ని టిని పొట్టనపెట్టుకొని, తన సామ్రాజ్యాన్ని విస్తరించలేదు! చైనా ఆదారినేపోతుంది. పాపం వాడు సోదరులు, ఏకోదరులు. వారి వుదరాలు నిండితే, అప్పుడు స్నేహితుల సంగతి చూస్తారు: ఆవుదరాలు నిండటానికి స్నేహితులే అవసరమైతే, "ఆత్మార్పణ మస్తు" అంటూ ఏకోదరులు, వుదరాల్ని సవరిస్తారు.

అందువల్ల, మనం దీర్ఘకాలిక యుద్ధమని జాగ్రత్తపడాలి, త్వరలో ఆగినా ఆగవచ్చు. ఎసంగతీ, వచ్చేవేసవిలోగాని తేలదు అందువల్ల జాగ్రతపడాలి, బాహ్య శత్రువు కమ్యూనిస్టుం వానిని "అవశ్యము గెల్తుమనంగాదు" వారికి దేశంలో సోదరులున్నారు - ఏ కోదరులు. వారికైన ప్రణాళికలు వారివి: మనకైన ప్రచారం మనది.

జాతీయజీవితం సందిగ్ధావస్థలోవుంది. మనం యీ ప్రజాస్వామ్య యుద్ధంలో నియంతృత్వశక్తుల్ని జయించాలి. నియంతృత్వశక్తులు బయటా, యింటా, ప్రభుత్వంలో - మూడింటా వున్నారు. ఆశక్తులమీద ప్రజాస్వామ్యశక్తుల సమీకరణ వుత్తిష్ఠతాపూరితంగా జరగాలి ప్రపంచంలో ప్రజాస్వామ్య రక్షణకిది తుదియుద్ధం. ఆ భారానికి తగినశ్రద్ధ, చైతన్యం, నిజాయితీలను ప్రజ ప్రదర్శించాలి.

(1962)

మద్యనిషేధం - పొరపొచ్చ

చైనావారు తెచ్చిన యుద్ధోద్ధతి హెచ్చుగా, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా, మధ్య నిషేధం రద్దు చేయడం మంచిదని, రమారమి శాసనసభల అభిప్రాయంకొగా, ముఖ్యమంత్రు లందరూ నిషేధాన్ని తొలగించాలనీ, కొకున్నా సడలించాలనీ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. వుత్తరప్రదేశ్ శాసనసభ కొంత సడలింపు కార్యక్రమాన్ని గూడ తీసుకుంది. దక్షిణ ప్రాంత ముఖ్యమంత్రుల సమాఖ్య యీ విషయాన్ని కన్యాకుమారీ కేంద్రంలో చర్చించి, కేంద్రం వారి పట్టుదలను పరిగణించి, తలఒగ్గింది

రాష్ట్ర శాసన సభల. ముఖ్య మంత్రుల అభిప్రాయాన్ని ఖాతరుచేయక, నిరాకరించి, 'మధ్య నిషేధం' అమలులో వుండవలసిందేనని 'గాంధేయభావం'తో గట్టిగా గద్దరించి, విధాన నిర్ణయాధికారం వారిదిగా చేసుకొంటున్న కేంద్ర పెద్దలు దుబారిం చారు- రాష్ట్ర ముఖ్యులు యధావిధిగా తలయొగ్గారు.

కాని, రాష్ట్రాల్లో పన్నుల భారాలు, ధరల చిక్కులు, బంగారు పనివారయిక్కట్లు, వంటలు దెబ్బతింటాయి-యివన్నీ చూచిన పాలకులభావం వేరుగావుంది. కేంద్ర పుటాజ్ఞల జోరు ఒకరకంగా వుంది. యిది ద్వంద్వ ప్రభుత్వంలా కనబడినా, కేంద్ర నియంత్రుత్వమే నెగ్గుతున్నదని స్పష్టం అవుతుంది.

మధ్యనిషేధం విఫలమైంది. మంత్రులు ఒంటరిగా మాట్లాడినప్పుడు, శాసన సభ్యుల్ని కదలించినప్పుడు వారు, ప్రభుత్వోద్యోగులు, మధ్యశాఖాధికారులు, పోలీసులు, డాక్టర్లు లాయర్లు-యిదంతా యెందుకు ప్రజలలో అన్ని వృత్తులవారిలో యేకాభిప్రాయం దేనిమీదన్నా వున్నదంటే, అది మధ్య నిషేధం విఫలమైనదని అంగీకరించటంలో వుంది. సత్యానికి చోటివ్వని గాంధేయులు, గాంధీగారి పేరునుమాత్రం తారకనామం క్రిందకు మార్చుకొని, దాచుకంటున్నారు. గాంధివంటే, యీ వైఫల్యాన్ని గుర్తించి, సత్యాన్ని తొలగించుకోండి, నాకు పట్టదని మూతి బిగించేవాడు.

కొందరు మధ్యనిషేధం వుండితీరాలని వుపవాసాలకు దిగుతున్నారు. తిరిగి ప్రచారంచేసి, త్రాగుడు మాన్పటం మంచిదిగాని యీ వుపవాసాల వల్ల జరుగగలదేమి? సాంఘిక శాసనాలన్నీ జనం పొందే చైతన్యంమీద ఆధారపడి నడుస్తవి; మనుతవి.

మధ్యనిషేధాన్ని తొలగించని వారు ధైర్యం లేనివారు ; వాస్తవాన్ని చూడ లేనివారు ; యధార్థాన్ని పాటించ లేనివారు. పరిపాలకు లట్టి వారైనాడు-పొయిల్ని దానుల్ని చేసే పాలనలో బడ్డాము.

అత్యవసర పరిస్థితి-వ్యక్తి సేచ్ఛ

యుద్ధం రాగానే, సత్యం ముందు మరణిస్తుంది. తర్వాత వ్యక్తి స్వేచ్ఛవమ్మ చేయబడుతుంది. ప్రభుత్వ వాక్యం జనవాక్యం, వ్యక్తివాక్యం అంటూ మామూలు రోజుల్లో వుంటవి. యుద్ధం రాకతో, ప్రభుత్వ వాక్యం తప్ప తతిమ్మావి రెండు హరింపబడతై.

కాని, మనం యుద్ధంలేని, యుద్ధంకాని అత్యవసర పరిస్థితుల్లో వున్నాము. పూర్తి యుద్ధం జరిగేటప్పుడు, విరోధి ఆగుబ్బుగా అలుముకొని దేశాన్ని ఆక్రమిస్తున్నప్పుడు, జాతీయ రక్షణ ప్రధాన సమస్యయైనప్పుడు, వ్యక్తులు, ప్రభుత్వవాక్యాన్ని యెదిరించే స్థాయి పోతుంది. కాని, ప్రభుత్వం ఫడత్వాన్ని పొందినంతవరకూ, ప్రజాస్వామ్య గుణాన్ని పెంచుకుంటూ పోవచ్చు. బ్రిటనులో 1939 యుద్ధంలో ఫాసిస్టు నియంతృత్వాన్ని యెదుర్కొనటం, మరో నియంతృత్వ స్థాపనతోకాక ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనవల్ల యెదుర్కొన్నారు. అక్కడ గూడా కొంతకుకొంత వ్యక్తి వాక్యం మందకొడికట్టినా, జనవాక్యం ప్రజాస్వామ్యంగా ప్రభుత్వ స్థాయిలో పరిఢవించింది.

కాని యిండియాలో నియంతృత్వ సిద్ధాంతాలుగల పాలన కదురు కొంటుంది. అందువల్ల, వారు మామూలుగా చేయలేని, అమలు పరచ వెరచిన కార్యక్రమాల్ని అత్యవసర పరిస్థితులదృష్ట్యా ఆచరణలో పెడుతున్నారు. బంగారు బండారం,అదనపు శిస్తుల చట్టాన్ని అమలు చేయడం చూడండి. వీటిల్లో వ్యక్తివాక్యం, జనవాక్యం వీడిపోయి ప్రభుత్వవాక్యం అమలులోనికి వచ్చింది. దానికి ప్రత్యామ్నాయ నామమే నియంతృత్వం.

యిండియాలో ఆర్డినెన్సుల పాలనకు అవసరమేమిటి ? మామూలు శాసనాలే చాలు, సాంఘిక దుష్ట శక్తులనుండి కాపాడాలంటే ! రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాల్ని 'ఆచరణలో లేకుండా చేశారు' చైనాకు, మనకూ తేడా లేకుండా చేశారు.

యుద్ధ కాలంలో మరో మార్గపు సూచన' చేసే అధికారం ప్రతి తలగల వానికీ వుండాలి. అది జనవాక్యంగా మారగానే ప్రభుత్వం తలవగ్గి, దాన్ని స్వీకరించేదిగా వుండాలి. ఆ వైఖరిని ఆమోదించని పాలన మనది. విస్సన్న చెప్పినదే వేదంగా నడిచే రాజ్యం మనది.

యుద్ధం వ్యక్తి స్వేచ్ఛను రక్షించేదిగా వుండాలంటే మిశ్రమప్రభుత్వం, లేక పార్టీరహిత ప్రభుత్వం వుండాలి. అప్పుడు వివిధ దృక్పథాలకు పరిగణన యేర్పడుతుంది.

బలవంతపు బంగారు :

ఆర్డినెన్సు బంగారం మీద పడింది. ఆశ్చర్యంలేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా కేంద్రపు పాలకుల దృష్టి బంగారం మీద వుంది. మూడోప్లానులో 'యితర పద్దులనుండి జనులు' వేసికొన్న మొత్తాలు బంగారంమీద కళ్ళతోనే వేశారు. అత్యవసర పరిస్థితులు లేకుంటే, ప్రభుత్వానికి ధైర్యంలేదు. కాని, యుద్ధంపేరుతో, అత్యవసర పరిస్థితుల తెరవెనుక గాని బంగారాన్ని బంధించారు. ముమ్మూలు విధానాలను యుద్ధంపేరుతో చేయటం శోచనీయం.

బంగారం ప్రభుత్వానికి అవసరం ప్రభుత్వ కరెన్సీ వేటకు బంగారపు నిల్వలకు సన్నిహిత సంబంధం వుంది. మనం ఆ కోవలోని దేశంలో వున్నాము. కరెన్సీ మితిమించి బంగారపు నిల్వలను చూచుకోనకుండా వేయరాదు. వేస్తే, అదనపు, కరెన్సీ పెరిగిపోయిఁ ధరలు కప్పు దాటిపోయి, వస్తువులు అమ్మకానికే దొరక్కఆర్థిక మాంద్యంరావచ్చు ఆ ఛాయలు మనకు దాపురమైన స్థితిలో వున్నాము

విదేశాల్లో బంగారం విలువతక్కువ; మనదేశంలో యెక్కువ. అందువల్ల బెటినుండి బంగారం దేశంలోనికి రావచ్చునేగాని. బంగారంబెటికిమనదేశంలోనుండి పోదు, దానివల్ల కరెన్సీ విక్రయింపబడటంతప్ప, మారకపు నగదులో అచ్చివుండదు.

లెనిన్లేఖ బంగారాన్ని గూర్చి వ్రాస్తూ, తన ప్రభుత్వాలే అంతటావస్తే బంగారంతో "పాయఖానీ దొడ్లు" కట్టిస్తానన్నాడు. అంతదురుసు మన ప్రభుత్వానికి లేకున్నా నీ మెడలో తాళిగూడా నేను చెప్పిన పాళ్ళ బంగారంతో కట్టుకో అంటున్నారు. ఆర్డినెన్సు పాలసలో రేపు ఆ తాళి కట్టేవాణ్ణి మేమే నిర్ణయిస్తామంటారేమో!

బంగారం అన్ని తరగతులో కాస్తోకూస్తోవుంది. అది కుటుంబ ఆర్థికతకు అవసరంగావుంది. హెచ్చుగావుంటే పరిమితినిపెట్టి, నిల్వలను తెలుపమని గరిష్ఠాన్ని పెట్టి, అదనపు బంగారాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసుకోవచ్చు. ధరల స్థిరీకరణ చేయవచ్చు. అది చేయరు.

22 వన్నెలస్థానే 14 వన్నెల బంగారం యిచ్చారు వెండిరూపాయిపోయి, నేటి నిర్జీవపు రూపాయివచ్చినట్లు కాని, బంగారపుపనిలోవున్న లక్షలాది పనివారల జీవనాలు పొయినై. ప్రత్యామ్నాయంగా యేమీలేదు. చేసినా నామమాత్రమే పుస్తకాల జాతీయకరణ తర్వాత యేమివృత్తి చూపారు? మద్యనిషేధంతర్వాత యేమి వృత్తిచూపారుఁ మద్యనిషేధంతర్వాత యేమి చూపారు? ఏమీలేదు. ఎవరిచావు వారు చావటమేఁ యిప్పుడూ అంతే! నిరుద్యోగుల్ని పెంచే విధానాలమీద ప్రభుత్వపు మోజు సోషలిజంమీద మోజులాంటిది.

'నూరు పూలు విరిశాయి'

ఒకానొక దేశంలోగాని, ఒకానొక ప్రాంతంలోగాని 'నూరుపూలు విరిశాయి' అని గాని, 'పచ్చతోరణం నిత్యకళ్యాణం'గా వున్నదనిగాని అనగానే, సంతృప్తితో కూడిన స్వేచ్ఛా వాయువులు పరవళ్ళు త్రొక్కుతున్నవని భావిస్తాము. కాక, పచ్చ తోరణం నిత్యకళ్యాణంగా వుండాలి, లేక, నూరుపూవులు విరియబూయాలి అని అంటే, రానున్నకాలానికి దానినొక నినాదంగా మాత్రమేయెంచి భవిష్యత్తులో జరగ బోయే పరిణామాలకోసం ఆశతోచూస్తాము

ఒకదేశంలో క్రొత్తపధానువర్తన ప్రారంభమై, 'ఒక నూతన నాగరికత నిర్మాణం' అవుతుందని విని, చదివి, మాటిమనం ఆనందాన్ని పొందుతాము. పరివర్తన చెందుతాము కాని, ఆ'నూతన నాగరికత' పరొక సామ్రాజ్యవాదంగా రూపొంది, 16, 18 దేశాల స్వాతంత్ర్యాన్ని హరించి, 6½ లక్షల మైళ్ళ భూభాగాన్ని 9½ కోట్ల జనాభాలను తన చెప్పుచేతల్లోకి లాక్కొని తన వంగడంలోకి ప్రజలతోబాటు కీలుబొమ్మల్నిగా చేస్తే, మనవుద్వేగాలన్నీ నశిస్తవి మన ఆనందాలు క్రుంగిపోతవి, మనం వరివర్తన చెందకపోగా, 'అదిమాకు దాపురించకుండావుంచేవాలి'నని మన పూనికలు మనంచేస్తాము.

కాక, మరొక దేశంలో "నూరుపూలు విరిశాయి" అని విన్నప్పుడు, అందులో ఆ దేశం మన సరిహద్దు దేశమై 60 కోట్ల జనాభాను కలిగి 97 లక్షల మైళ్ళ భూభాగం కలిగిన దేశమైనప్పుడు, మనం యెంతగానో ఆహ్లాదాన్ని పొందుతాము. మనతోపాటు అదీ సామ్రాజ్యవాద పాపపుట్టనలనుండి, వలసరాజ్య దోపిడీలనుండి విముక్తమైనపుడు మనకు మరీ సంతోషం కలుగుతుంది.

మనం పుభయులం "భాయిభాయీలుగా" ఉండాలని కోరుకొంటాము. 'పంచశీల ప్రతులము కావాలని తాపత్రయ పడతాము. పొలిమేరల్లో తగవులు లేకుండా, అమెరికా కెనడా పొలిమేరల మాదిరిగా కావలాలు లేని విధానంతో, నడవాలని అనుకుంటాము.

కాని, ఆదేశంలో ఆ పాలనా విధానంలో 'నూరుపూలు విరిశాయా?' అని ఆతురతతో పరిశీలిస్తాము :

నూరుపూలు విరిశాయి అంటే, అది స్వేచ్ఛాయుత వాతావరణంగా వుండి తీరాలి. స్వేచ్ఛ లేనిచోట, స్వేచ్ఛకు సంకెళ్ళు, నీతిక చిక్కులుపడేచోట, నూరు పూలు పూయవు. పూలే పూయనప్పుడు 'పరియ బూయటం' అనేది లేనేలేదు.

ఆ దేశీయులంతా ఒకే 'జాతి' వారు కారు. అత్యధిక సంఖ్యాకులు హాన్నులు. మంగోలు, హూ్యాస్, టిబీటను, ముఘల్స్, మాసోస్యాన్, ఛంగ్స్, చంగ్ చియాన్, కోరియన్స్ మొదలైన జాతులువారు ప్రత్యేకమైన చరిత్రలు కలవారు. కాని, మెజారిటీవారిమార్గమే శరణ్యంగా నియమించేస్తే, నూరుపూలు విప్పారవు. యేజాతి ప్రత్యేక విశిష్టత ఆ జాతిది. కాని, ఆ దేశంలో కధ నియతంకావాలి. దాన్ని మార్క్సిస్టు నియతివాదంగా మీరు భావించినా సరే!

ఆ దేశంలో స్వరాజ్యానంతరం కళలు, సాహిత్యం యెట్లా వున్నాయోచూస్తే పూలు పూసేదీ పూయందీ తేలుతుంది. ఆ నాయకుడంటాడు: యీ రంగంలో మన దృక్పధం, రాజకీయంగా, కళాత్మకంగా వుండాలి. సాహిత్యంలో, కళల్లో పార్టీతత్వం పార్టీ విధానాలు' ప్రబలాలి. అంటే, పార్టీ విధానాలు సారిణీకాకుంటే, అది సాహిత్యము కాదు, అట్టిది కళాకాదు అన్నాడు. యిక సాహిత్యాన్ని గురించిగాని, కళను గురించిగాని మరొక తత్వవేత్త యిట్లా అన్నాడనేమాట ఆ దేశంలో వినబడ కూడదు. యిక యెట్టిపూలు యెన్నిపూలు పూస్తయ్యో చూడండి.

యీ శావాస్యంలో మనుష్యుల్ని మూడు రకాలుగా భావించారు: వుత్తమ, మధ్యమ, నీచాధికారులుగా. ఆ దేశంలోగూడా మనుష్యుల్ని ఆ నాయకుడు మూడు రకాలుగానే భావించి, భాగించాడు: "విరోధులు, మిశ్రపాలనలో సహకరించేవారు, మనప్రజలు" అన్నాడు. ప్రజల్లో మనప్రజయి వేరు. మన ప్రజల్లో మనతో అంగీకరించనివారల్లా "లోని విరోధులు" తతిమ్మావారు బయటి విరోధులు. లోనివిరోధుల్ని కనిపెట్టి పసిగట్టి, లేకుండాచేయాలి. వారు. విషవృక్షాలాంటివారు. మంచి పూల చెట్లు బ్రతకాలంటే విషవృక్షాల్ని, యితర మొక్కల్ని కొట్టిపారవేయాలి; జనాన్ని గూడా అంతె అని ఆనాయకుడు "కాంట్రడిక్షన్స్" అన్న తనవ్యాసంలో, సాహిత్యం మీద తన గోష్ఠిలో వువాచించాడు.

'మనది ప్రజల ప్రజాస్వామ్య నియంతృత్వం' అన్నాడు ఆ నాయకుడు. 1957లో వారన్న సిద్ధాంత కౌముది ప్రకారం, "ప్రజలకు ప్రభుత్వానికి వైరుధ్యాలు వుంటవి." వైరుధ్యాలున్నమేరకు ప్రజల్ని ప్రభుత్వం సూటిగా భక్షించాలి. అప్పుడు, మంచిపూలు పూస్తవి; మంచి ప్రజల మనసులు విప్పారుతవి. మొదటి దశాబ్దాంలో ప్రభుత్వం కొంతమంది ప్రజల్ని తినవలసి వచ్చింది; వారి సంఖ్య రమారమి 8½ లక్షలు. దాంతో యెన్నిపూలు వికసించినవో!

నాలుగైదు పార్టీలతో మిశ్ర ప్రభుత్వమంటూ ఆ దేశంలో పెట్టారు. నాయకత్వంగానీ విధానాలుగానీ అన్నీ ఆ నాయకునివే, ఆ పార్టీవే. కాని, ప్రచారానికి మిశ్రమప్రభుత్వం పనికి వస్తుంది. ఒకేఒక పువ్వు పూస్తుంది: ఒకేఒక పువ్వు విరుస్తుంది.

నూరుపూలు పూయ్యాలంటే, రచయితలు తమవ్యక్తిత్వాన్ని తాము వమ్ము చేసుకోకుండా వ్రాయగలగాలి. వ్రాస్తే, అచ్చుకావు వాసినట్లు తెలిస్తే. యావ్రాయస గాంద్రను విషపు మొక్కలలో జమకట్టి శల కత్తిరిస్తారు ఎవరి రచనను వారు అచ్చు వేసుకోరాదు యెవరి పత్రికలను వారు పెట్టుకోరాదు. యెవరి సమావేశాల్ని వారు యేర్పరచు కోలేరు. యెవరు సంఘాల్ని వారు పెట్టుకోలేరు అన్నీ ప్రభుత్వం చెయ్యాలి; ప్రజలు అంతటా అనుసరించాలి. కథ యావత్తు ఈను శాసన పర్వంగానే నడుస్తుంది అధికారం విరియబూస్తుంది.

కమ్యూన్లను పెట్టింది ఆదేశం, భోజనాల్ని సంఘపరం చేసింది. ప్రభుత్వం వండుతుంది. వడ్డిస్తుంది. ప్రజలు కేవలం భోజనం చెయ్యటమే! యెవరితిండి వారు తిననుగూడా వీల్లేదు.

లోకంలోని యిజాలన్నీ ప్రభుత్వానివిగా చేశారు. యే యింట్లో యెవర్ని పెట్టేదీ ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. సమిష్టి నిద్రలలోకి లోకాన్ని నియతంచేసి, మూసకట్టు తున్నారు. అమెరికా మీద ద్వేషం, యిండియా మీద ద్వేషం, పశ్చిమ రాజ్యాలమీద ద్వేషం, రష్యామీద ద్వేషం-ద్వేషించటాన్ని ఒక కళగా రూపొందిస్తున్నారు ఆ దేశంలో, ఆ నాయకత్వం క్రింద.

"లడక్ మాది, నేపా మాది, బర్మా మాది అస్సాం మాది, యిందోచైనా మాది, కాంబోడియా మాది, మలయా మాది" అన్న పాఠాల్ని పిల్లలకుచెప్పి, చరిత్ర నేర్పి వాటిని సంపాదించటం దేశభక్తిగా మంత్రిస్తున్నారు. ఆక్రమణ దేశభక్తికి ప్రత్యామ్నాయంగా ముదిరి కూర్చుంది.

ఆ దేశం ఆ నాయకులు మనదేశంలో వేలాదిమైళ్ళ భూభాగాన్ని ఆక్రమించారు. మనబిడ్డల్ని వేలాడిగా యెదానపెట్టుకున్నారు. ఆక్రమణ ఆపరు. యిప్పుడు ముందుకు రావటం లేదు; వెనక్కిపోరు పైగా మనమే వారి ప్రాంతాల్ని ఆక్రమించామని దేశ దేశాల్లో చెప్పి వస్తున్నారు.

రేగే ఆకలి బాధలకు యుద్ధాన్ని మరో మార్గంగా మాపుతున్నారు యికపూలు వికసిస్తాయో. ముకుళించుకు పోతవో, చూడాలి.

'విప్లవం తన సంతానాన్నిపొట్టన పెట్టుకుంటుందని ఒక సామెత వుంది. ఆదేశంలో పొట్టన పెట్టుకున్న వారిసంఖ్య కోటికి దగ్గరకువేరుతూ ఉండగానూ పూలు వికసించాలన్న వాదాన్ని నాయకుడు తెచ్చినంతలో, కొందరు తమ మనోగత భావాల్ని బయటపెట్టి. వుచ్చులో చిక్కారు-తలెత్తిన పూలుకత్తిరింప బడినవి- వనం నిష్కంటకం చేయబడింది.

ఆ దేశం మనమీద దాడిచేసి, మనభూమిని ఆక్రమించిన కమ్యూనిస్టు చైనా: ఆ నాయకుడు మావోసేటుంగ్. ఆ దేశంలో పూసేపూవులేదు; పరిసే మొగ్గలేదు; అది నియంతలు విశృంఖల విహారం చేసే గెచ్చపొదల రాజ్యం. (1964)

మన సరిహద్దు యుద్ధాలు

బ్రిటిష్‌వారితో తగాదా పరిష్కారంతో మనకు స్వరాజ్యం వచ్చినది. స్వరాజ్యంలో - యిండియా, పాకిస్తాను లుత్పన్నమైనై. ఆ పరిష్కారంతో వచ్చిన రొండు స్వతంత్ర దేశాలు, ఒకొనొక అపరిష్కృత సమస్యగా ఒకరిచే చెప్పబడు కాశ్మీర్ సమస్య మీద. సరిహద్దు యుద్ధానికి దిగినై. దిగటమే కాదు, కధ ముదరి గొట్టుకొంటున్నై. నష్టకష్టాలకు గురి యౌతున్నై. లాభ. లేని కృషి; ప్రయోజనం లేని పని.

కాశ్మీర్ సమస్య తేలితే యీ యుద్ధంలేదు. కాశ్మీర్ సమస్యను వుభయ దేశాలూ తేల్చలేదు. 18 యేండ్ల నుండి రాజుతూనేవుంది. యీ మధ్య కొన్ని సంధర్భాలు జరుపబ తూ వున్నై; కాశ్మీర్ యిండియాలో భాగమని మనమూ, కాదని పాకిస్తానూ; అనుకుంటున్నాము. సమస్య తరచు ఐక్యజాతుల సమాఖ్యలో 1947 నుండి వస్తూనే వుంది, కుదరని రాజీ ప్రతిపాదనలు వస్తూనేవున్నై. అది చివరకు నరిహద్దు మిత్రుల (2) కృషి ఫలితంగా, మన సంబంధాల దిగజారుడు ఫలితంగా, యుద్ధంలోకి ముదిరింది.

మనకు కాశ్మీర్ మనదిగనుక,యితర భూభాగం పాకిస్తాన్ వారిది అవసరం లేదు కాశ్మీరు వారికి కావాలంటున్నారు కనక, వారికిస్తే యుద్ధం అవసరంలేదు. శాంతి కుదురు తుంది.

మొత్తానికి శాంతి కుదరలేదు; యుద్ధం వచ్చింది. యీ యుద్ధాన్ని యెవరు తెచ్చి పెట్టారు ? కాశ్మీరు తెచ్చి పెట్టింది.

ఎవరు ఆక్రమణ ప్రారంభించారు ? పాకిస్తాను ఆక్రమణ ప్రారంభించిందని మనము, మనము ప్రారంభించామని పాకిస్తాను. పశ్చిమ దేశాలు వుభయులకు దగ్గరగా రాక, దూర దూరంగా గోరాడుతూ వున్నై; మనం పోరాడు కోటం వారికిష్టంలేదు. కాని, మనలో యెవరినీ "దోషి" అని. మనం ఒకర్ని ఒకరం అనుకొంటున్నంత తేలికగా, వారన లేకపోయి, మిన్నకున్నారు. యిద్దరికీ సహాయాల్ని ఆపుతామన్నాయ; రాజీ కుదరాల్సిందే అంటున్నారు.

రష్యా, కాశ్మీర్ యిండియాలో అంతర్భాగమేనన్నది. అది కృశ్చేవ్ కృతం. దానికే నేడు రష్యా అంగీకరించింది. కాని, యీ యుద్ధంలో మనలో యెవరు "ఆక్రమణ" ప్రారంభించారో,చెప్పకుండా ఆగాల్సిందే అంటున్నారు.

అగ్నేయ ఆసియా దేశాల్లో, జపాను తప్ప, యితర దేశాలేవీ, సూటిగా మాటాడలేదు యిండోనీషియా వ్యతిరేకిస్తుంది మనలను,పాకిస్తాన్ని బలపరుస్తుంది.

అరబ్ దేశాలన్నీ శాంతి ఆవసరం., యుద్ధం మంచిదికాదు, మేము చొత్యం చేస్తాము, మిన్నకుండండి అంటున్నవి. నాజర్ పాత్ర పాకిస్తాన్ పాత్ర ప్రాయి కంగా యిది. టర్కీలాంటి దేశం, యికాన్ పాకిస్తాన్‌కు సైన్య సహాయం చేస్తు న్నవి అదెంతైనా కావచ్చు.

దక్షిణ అమెరికాలోని దేశాలు, ఆఫ్రికాలోని యితర దేశాలేమీ పట్టించుకో లేదు. ఫ్రాంసు యుద్ధం వచ్చింది కాదనటంకన్నా ముందుకుపోలేదు. జర్మనీ పాకి స్తాన్‌కు వారు తోలే రవాణా ఆయుధాల్ని ఆపారు.

యిక చైనా, "పాకిస్తాన్‌మీదయిండియా ఆక్రమణ యుద్ధం ప్రారంభించింద'ని మొదలు పెట్టింది. సిక్కిం సరిహద్దులో మన మేదో మిలిటరీ స్థావరాల్ని పెట్టామని హుంకరించి, సైన్యాల్ని మోహరించి, మనకు తాఖీదుల నిస్తుంది. మూడు రోజుల్ని యింకా మూడు రోజులకు పెంచింది.

లాహోర్ పతనానికి ముందు (పతనం కొన్నాళ్ళల్లో సంభవంగా తోస్తుంది' చైనా పాకిస్తాన్‌తో మనకు జరిగే యుద్ధంలో పాకిస్తాన్ పక్షాన దిగితీరాలి. అదినా అంచనా; ఎందుకని ?

పాకిస్తాన్‌ను యింతదూరం తెచ్చింది చైనా. దక్షిణ వియత్ నామ్‌లో మాదిరిగా వేలాది పంచ మాంగ దళాన్ని కాశ్మీరులో దింపించింది చైనా, యిప్పుడు లాహోర్ పతనమైతే, పాకిస్తాన్ నైతికంగా పరాజయాన్ని పొందినట్లే ; దాన్ని కాకుండా చేయటానికి చైనా కృషి చేయాలి; సిక్కింగోల అదే!

లేక, చైనా దిగదేమో అంటారా ? దిగితీరాలి. చైనా రాజకీయాలు బాండుంగ్ సభల నాటినుండి, ఆగ్నేయ ఆసియాలో, మన దేశం చుట్టూగూడా యెవరూ మనకు గాకుండా పోయే విధానాన్ని సాగించి, జయం పొందింది. యిండొనీషియాను ఐక్య జాతుల సమాఖ్యనుండి విడలాగింది. కొన్నాళ్ళల్లో పాకిస్తాన్ని గూడా లాగివేస్తుంది. ఆ యా దేశాలన్నీ తన చెప్పుచేతల్లో వుండాలంటే చైనా పాకిస్తాన్ పక్షంగా యుద్ధంలో దిగితీరాలి. లేక పోతే, యీ చైనా రాజ్యాలన్నీ చైనాను వదలి, తిరిగి యిండియావైపుకి మొగ్గుతే, అ ప్రమాదాన్ని చైనా భరించదు.

ఐతే, పాకిస్తాన్ కోసం చైనా తిరిగి యిండియా మీద దురాక్రమణ సాగిస్తే. మనకు రొండు రంగాల యుద్ధంతటస్థ మౌతుంది, మనం నెగ్గాయించుకోగలమా? మనకు పరాయి సహాయం వస్తుందా ?

మనం యేకైకంగా నెగ్గాయించుకోలేము. మనకు సహాయం రాగలదు. అదిఅమెరికా నుండే భారీయెత్తున రాగలదు.

కాని, అమెరికా మాటిగా మనకు మిలిటరీ సహాయం చేస్తే, రష్యా రుస రుసలు ప్రారంభించుతుంది. కాబట్టి, అమెరికా సహాయాన్ని ఐక్య జాతుల సమాఖ్య ద్వారా, తీర్మానరీత్యా జరిగించితే, కమ్యూనిష్టు రష్యాకు ఆత్మ శాంతి కాగలదు. అప్పుడా సహాయం, లాంఛనప్రాయంగాకాక, భారీయెత్తున రాగలదా ? రాగలదు ! కొరియాకు వెళ్ళలేదా అక్కడగూడా ప్రచ్ఛన్న పోరాటం చైనాతోనే కదా జరిగింది.

అప్పుడు అమెరికాయే కాక, పశ్చిమ దేశాలన్నీ - ఫ్రాంసు లాంటిది తప్ప- మనకు బాగానే సహాయంచేస్తవి.

కాని, మన సైన్యాలు చాలనిస్థితి వస్తే విదేశీ సైన్యాలు, ఐక్యజాతుల సమాఖ్యద్వారా అందవలసినన్ని అందుతవా ? అది రేషనింగులో పడుతుందా ?

కాక, అమెరికా మాటిగా జోక్యం చేసుకుంటే యేమౌతుంది ? అప్పుడు రష్యాకు రుసరుసలు పెరిగి, తాను చైనా మాటలనే పల్కవచ్చు. అప్పుడు పంచ మాంగదళ చర్యలు మనకు హెచ్చవచ్చు,

యీ రకంగా, రానున్న యుద్ధగరిమ, బహుభంగుల భావింప వీలుగావుంది.

మన దేశంలో దక్షిణాదిన కృషి యెక్కువ చేయాలి. మనం యుద్ధరంగంలో వుండము. అందువల్ల మనం యుద్ధానికైన కృషిని, త్యాగాలను యెక్కువగా వస్తు రూపంలో, పంచమాంగ దళ నిర్మాలన రూపంలో చేయాలి, దానికై సిరసం కల్పంతో కృషిచేయాలి. "సివిల్ డిఫెన్సు మన వంతుగా యెంచి పటిష్టపరచాలి.

ఉత్తరాదిన జననష్టం, ఆస్తి నష్టం తప్పదు. నిబ్బరతకు కృషికుల్ని పైకి పంపాలి; సైన్యాలలో చేర్చాలి. అక్కడ నుండి దక్షిణాదికి అక్కరపడిన వారిని కొచ్చి, రక్షణయివ్వాలి.

అంత తీవ్రత వస్తే, జాతీయ ప్రభుత్వం పెట్టాలి పంచ మాంగ దళాన్ని త్రుంచి నరికి వెయ్యాలి. దేశ స్వాతంత్ర్యాన్ని ప్రజా స్వేచ్ఛను నిలబెట్టుకోవాలి. పోటికై యెట్టి త్యాగాలనైనా చేయాలి.

---

* హ్యూమనిజం ప్రజలలో నమ్మకంకలిగి మానవకోటి మీద విశ్వాసంతో, సత్యాన్వేషణకు శాస్త్రజ్ఞానం అవసరమని భావిస్తూ, సాహిత్యంద్వారా, కళలద్వారా, శాస్త్రవిజ్ఞానం, తత్త్వ విద్యాలద్వారా నైతిక ధార్మిక విలువలను గ్రహించి, జీవిత సమగ్రత్వాన్ని పొంద ప్రయత్నిస్తుపది. —ఆవుల

* భావానికి బింబం వున్నది. భావానికి రెక్కలు వున్నవి. భావము పదార్థం. భావము ఒక్కసారి జన్యంకాగా దానికై అదేమనగల నైజాన్ని కలిగి వుంటుంది అన్నపర్థభావుకత కలిగినవాడు శాస్త్రీయ పరిశీలుడు.

—ఆవుల

వ్యాఖ్యల్లో వార్తలు

భావే దేశభక్తులు ;

వినోబాభావే గాంధీ శిష్యుడేగాక, వారి మితవాదశాఖా ప్రతినిధి; నెహ్రూ గాంధీ శిష్యుడు, తీవ్రవాదశాఖా ప్రతినిధి. అందుకే వారిద్దరినీ, వ్యష్టి సత్యాగ్రహాల ప్రతినిధులనుగా గాంధీ నిర్ణయించారు.

ఆనాటి వినోభా యీనాటి (1961) వినోబా కారేమో ; నేడు వినోబా తీవ్ర వాదేమో ; ఏల్వాల్ సభలోని కార్యక్రమానికి, కమ్యూనిస్టు సమిష్టి వ్యవసాయ కేంద్రాలకు తేడాలేదు

చైనా మనదేశంమీద దాడిచేసి ఆక్రమణలు సాగిస్తుంటే "యీ ఆక్రమణకు కమ్యూనిజానికి యేమీ సంబంధంలేద"ని భావేప్రచురించారు. నెహ్రూగూడ యీ వాదాన్నే అంగీకరించారు – కమ్యూనిజంతో సంబంధంలేని సామ్రాజ్యవాదంగా చైనాను నెహ్రూ అభివర్ణించారుగదా!

యీ మధ్య భావేని కమ్యూనిస్టులు కలిసి మాట్లాడారు. వారు, "చైనా దురాక్రమణ వ్యతిరేకులు, వారిని దేశద్రోహులనకండి" అని భావే బోధామృతాన్ని చిలి రు. నాల్గుమాసాలు దాటింది. యిప్పుడు, "దేశద్రోహులనకండి" తీసివేసి, "కమ్యూనిస్టులు దేశభక్తులు" అని వారికి సర్టిఫికేట్ యిచ్చారు.

భావే, నెహ్రూ దేశభక్తులు. కమ్యూనిస్టులూ దేశభక్తులు ; వారలమధ్య యెట్టి తేడాలేదు – దేశభక్తి విషయంలో సుమండీ ! కాబట్టి, కమ్యూనిస్టులలో చైనాకు అనుకూలవర్గం వున్నదని కమ్యూనిస్టుపార్టీవారనేదితప్పు. మన కమ్యూనిస్టు లందరూ దేశభక్తులేనని భావేవువాచ, కమ్యూనిస్టుల్లో చైనాకు మద్దతుదారులుండటం మిథ్య అంటారు భావేగారు

భావేగీతా శిష్యులు. భాష్యకారులు. మా యీవాదాన్ని కాదనవి వ్యాఖ్యాతలు. వారి మతమాయల పులుముడు రాజకీయాల్లోకి యెందుకు తెచ్చి పులుమటారో తెలియకుండావుంది దేశశ్రేయస్సు దృష్ట్యావారిట్టి దుష్ప్రచారం చేయకుండావుండటం మంచిది, అందరూ దేశభక్తులే ; జాగ్రత్త ;;

ప్రజాసోషలిస్టు పార్టీ ;

ప్రజాసోషలిస్టు పార్టీ అనేక అవతారాలు పొందినపార్టీ. కాంగ్రెసు సోషలిస్టు పార్టీగాపుట్టి, సోషలిస్టు పార్టీయై, కిస్సాన్‌మజ్‌దూరుల కలయికపొంది ప్రజాసోషలిస్టు పార్టీయైనది.

దీని నాయకులలో మెసానీ స్వతంత్రలో చేరాడు. జయప్రకాశ్ సర్వోదయలో కలిశాడు. నరేంద్రదేవు గతించాడు లోహియావేరే పొయ్యిపెట్టుకున్నాడు. అచ్యుత పట్వర్ధన్ ఆశ్రమంలో ప్రవేశించాడు. పాతకాపులో అశోకమెహతాఒక్కడే ఉన్నాడు. ప్రపుల్లఘోష్ ముసలివాడైనా, పార్టీకి కొత్తవాడు.

యీ పార్టీ మొదటినుంచి నెహ్రూ భక్తులతో కూడివుండేది — దీన్ని నెహ్రూ నీడగా యెంచేవారు నెహ్రూ యీ పార్టీలో కలతలుపెట్టి చీల్చినపుణ్యం కట్టుకొన్నాడు.

ఇప్పుడిది బలమైన పార్టీకాదు. అఖిల భారత పార్టీ అయినా, సిద్ధాంతరీత్యా, సోషలిజానికి కట్టుబడి, ప్రజాస్వామ్య సోషలిజం ధ్యేయంగా కలిగినది కావటంతో నెహ్రూవాసనలు కలటగూడా కావటంతో, కాంగ్రెసుధ్యేయం సోషలిజంగా మారటంతో సిద్ధాంతరీత్యా దిగ్భ్రమలో పడినపార్టీ. అంగీకృతరంగాల్లో సహకరించి అనంగీకార ప్రాంతాల్లో, పోట్లాడాలన్న విధానాన్ని పాలించే పార్టీపట్ల మెహతా రూపొందించాడు.

దాంతో లోహియా చీలిపోయాడు. ఇప్పుడు ప్రభుత్వానికి సంపూర్ణ వ్యతిరేక ధోరణిరాగా, యీ కార్యక్రమం కూడదని మెహతా, ఘోష్‌లు భేదభావం పొందారు మూకీభావం అన్నారు. మూతి బిగించారు. ప్రక్కకు తొలగినట్లే కాంగ్రెసులో చేరినా ఆశ్చర్యంలేదు.

దీని భవిష్యత్తుతిరిగి కల్లోలితమే; మెహతా పోతే లోహియాతో రాజీకి రావచ్చునుగూడా. సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ తిరిగి కలియవచ్చు. దానివల్ల తాత్కాలికబలం చేకూరవచ్చు.

రాజకీయంగా యిది మంచి శిఖండిగా వుండిపోయే లక్షణాలే జాస్తిగావున్నవి 1967 యెన్నికల్లో యిది మరణించవచ్చు.

మెహతా పాత్రమాత్రం శోచనీయస్థితిలో పడింది. వారు మంత్రికాగలరు; అయినా సంతృప్తిలేని సంచాలకత్వం అవుతుంది.

(జులై 1967)

కామరాజ పథకం :

దీని మూలము సంజీవరెడ్డి ప్రతిపాదిక. సంజీవరెడ్డిగారధ్యక్షులుగా వుండి, వదేళ్ళమేరకు మంత్రులుగా వున్నవారు వాటిని వదలి, కాంగ్రెస్‌పార్టీ పనిచేయాలంటే దేశం వూకొట్టలేదు. ఎందుకంటే, ప్రధాని నెహ్రూ కదలలేదు గనుక.

తర్వాత, యుగోస్లావియా మంత్రివర్గకాలం మీద పరిమితిపెట్టి రాజ్యాంగాన్నే చేసుకుంది.

యిప్పుడు కామరాజ్ నాడార్ కొందరు పార్టీ పనికోసం పదవుల్ని త్యాగం చెయ్యాలన్నాడు. దాన్ని నెహ్రూ మద్దతుతో, పెద్ద జాతీయ ప్రణాళికగా చేశారు. నెహ్రూ యీసడిస్తే, దమ్మిడీకికరగాకుండా పోయేదే: కాని, నెహ్రూ వయస్కుడు పొందే తాపత్రయంలో పడటంతో, కామరాజ పధకానికి తన రాజనీతిలో ఆశ్రయ మిచ్చాడు దాంతో కామరాజు కాంగ్రెసు అధ్యక్షుడైనాడు.

కామరాజు పధకాన్ని అమలుపరిచేది నెహ్రూ. కొందరి మంత్రుల్ని తొలగ మన్నారు. కాని, పార్టీలో వారేమిచెయ్యాలో కామరాజు పధకంలోలేదు; నెహ్రూ కది అవసరంలేదు. కొందర్ని తొలగమన్నాడు, వారు తొలిగారు. అంతే జరిగింది. ఆతొలగింపులో ఒక యిష్టుణ్ణిగూడా విడనాడాడు. అది కామరాజు పధకంలోనీ నెహ్రూత్యాగం. అతడు లాల్‌బహదూరుశాస్త్రి.

ఎందుకు ఆయన్ని తొలగమన్నాడు? అవసరమైతే పోటీ కాంగ్రెస్ అధ్య క్షుడుగా తన తరపుమనిషిగా ఉండాల్సివస్తే మంచిదనీ మొరార్జీకి ప్రతిగా అట్టిపెట్టు కొన్నాడు లాల్‌బహదూరుశాస్త్రి నెహ్రూ జేబురుమాలులాంటివాడు మంచివాడు. కాని బింటు.

తిరిగి ఆయన్ని లోపలికి లాగాలనిప్లాను. యిది కామరాజు పధకానికీ నవరణ ప్లాను ఇది నెహ్రూమార్గం. కామరాజు ప్లాను ఫలితంగా తోలగినవాణ్ని తిరిగి చేరిస్తే, కామరాజుప్లాను విఫలమైనట్లు. దానికికామరాజే వొప్పుకున్నా.విఫలమైనప్లేనా: అవునుగూడా: నెహ్రూ కామరాజును గూడా వెర్రివాణ్ని చేస్తాడుగూడా!! నెహ్రూ యిజాని కట్టి కితి మాదుపేరు. నెహ్రూది అంటులో అరితేరిన విద్య.

ఫిబ్రవరి 1964

రాజ్యాంగ సవరణలు

వచ్చిన పంద్రెండు వత్సరాల్లో, రాజ్యాంగాన్ని 16వ సారి మారుస్తున్నారు. ప్రతిసవరణ వ్యక్తికిగల యేదోవొక హక్కును హరించటమో, హ్రాస్వీకరించటమో జరుగుతుంది— అది స్వంతఆస్తుల విషయంగానీ, వ్యక్తి హక్కుల సంగతిగాని.

యీసారి వచ్చిన సవరణ దేశరాజ్యాంగ మూలస్వరూపాన్ని మార్చేదిగా వుంది. మన రాజ్యాంగంలో "ఫెడరల్" గుణంవుంది. అంటే, రాష్ట్రాలకు ప్రత్యేక అధికారాలు కలిగి, ఆ హక్కులతో వివిధ రాష్ట్రాలు కలసి ఒక ఫెడరల్ (కేంద్ర) సమాఖ్యను యేర్పరచుకొన్నవని అర్థం. అంటే, మూలం రాష్ట్రాధికారం; దాన్ని సమన్వయించటమే ఫెడరల్ అధికారం. అందువల్ల, రాష్ట్రాధికారం హెచ్చు, కేంద్రాధికారం తగ్గుగావుండేది ఫెడరల్ రాజ్యం.

కాని మనవారు జాతీయ సమైక్యతపేర, రాజ్యాంగాన్ని "ఫెడరల్" స్థాయి నుండి "యూనిటరీ" స్థాయికి పరివర్తింపచేస్తున్నారు. అంటే, రాష్ట్రాధికారాలు తగ్గి, కేంద్రాధికారం హెచ్చి, కేంద్రమే ప్రధాన యూనిట్‌గా మార్పు చేయడం రాష్ట్రం యిక ప్రధానయూనిటుకాదు.

పూర్వంలోగూడా, రాష్ట్రాలకు విడిపోయే అధికారంగూడ వుండాలనీ. అది "కాన్ ఫెడరేషన్"గా వుండాలనీ ముస్లింలీగ్ అనగా, కాదు "ఫెడరేషన్"గావుండా లని కాంగ్రెసు 1935 నుంచి వాదించేవారు. రష్యారాజ్యంలో వివిధరాష్ట్రాలకు విడి పోయే అధికారాన్ని యిచ్చారు. అమెరికన్ రాజ్యంలోగూడా రాష్ట్రాలకు ఆ అధి కారం వుంది. కాంగోలో మొన్నజరిగిన వివాదం యీరంగానికీ సంబంధించినదే।

మన సంగతి ; యీసారి సవరణలో రాష్ట్ర, కేంద్ర యెన్నికల్లో అభ్యర్థులు "దేశ సమైక్యతను భిన్నంగా మాట్లాడము" అని ప్రమాణం చేయాలి, తద్భిన్నంగా చేస్తే సభ్యత్వం పోవటమేగాక, యితరశిక్షలూ వుండవచ్చు. యిది మిషమారి. సవ రణదృష్టి ద్రావిడమున్నెత్రకజగంమీద వుంది. దక్షిణాది, లేక ద్రావిడనాడు విడి పోవాలన్న వారి నినాదానికి యీ సవరణవచ్చింది. అర్థరహితం. ప్రతి నినాదానికి ఒక సవరణ చేస్తామా ?

భాషారాష్ట్రాలు చేశాము. చేసిన తర్వాత తప్పుగా జరిగిందని బాధపడ్డారు. పడినవారు. మరేమీ చేయలేక ఊరుకొన్నారు. ద్రావిడరాజ్యమనేది యేదైనా వుంటే ద్రావిడభాషా ప్రాంతమందై యుండవలెను. తెలుగు, కన్నడ, తమిళ, మళయాళీ భాషలు ద్రావిడభాషలు, యీ నాలు భాషారాష్ట్రాల ఫెడరేషన్ ద్రావిడనాడు అయితే వాన్ని కాదనకుండా యిష్టపడేవాళ్లే జాస్తిగా పాలించేవారిలో వున్నారు. కాక, అవి దేశంనుండి విడిపోతవని అంటే, అందరూ భయపడినా, అది జరగనివని అని అందరికీ తెలుసు.

దానికి రాజ్యాంగసవరణదేనికి ; మద్రాసులో తప్ప ఆవాదానికిబలం తతిమ్మా మూడురాష్ట్రాల్లో లేదుగదా ; ఏందుకీకంగారు ; ప్రచారంచేపి తప్పని చెప్పరాదా ; మాటతో కాదేమోనని కొరడా యెత్తినట్లేగదా ; కొరడాలు రాజ్యమెట్లా సజావుగా మనగలదు ; భావాల ప్రచారం, వొరిపిడి జరుగునివ్వండి; బలీయభావంనెగ్గుతుంది.

(ఏప్రియల్ 1963)

నెహ్రూ రాష్ట్రంలో కోలాహలం :

వుత్తరప్రదేశ్ నెహ్రు రాష్ట్రం. కాశ్మీరునారు పుట్టినది, వుత్తరప్రదేశ్ వారు మెట్టినది, రొంటిలోనూ రొమ్ము కుంపటిగా వుంది.

యీ సారి యీ గోలా-కాదు-కోలాహలం, అసాధారణమైనది. లక్నోలోవున్న శాసనసభకు, అల్లాబాదులోని హైకోర్టుకూ వివాదం రేగింది. ప్రజాస్వామ్యాని కిశాసన

సభలు, న్యాయస్థానాలు ప్రాణక్రియలు. రెండూ వున్నత సంప్రదాయాలతో వర్ధించ వలసినవి. ఒకరి అధికారం, రాజ్యాంగ బద్ధంగా, సర్వాధికారంతో శాసనాలను చేయడం మరొకరి అధికారం అట్టి శాసనాలు చేజింగా రాజ్యాంగ బద్ధంగా వున్నవా అని పరిశీలించటం. యీ పరిశీలనలోని విశిష్టత ప్రజల స్వామ్యములు యెచ్చటా ప్రభుత్వంచే హరింప బడకుండా కాపాడటంలో కలదు. ప్రజాస్వామ్యంలో న్యాయస్థానాలు ప్రజలకు అంగరక్షణ. ఆరొండింటికీ పోరు ఘోరమైంది. అందువల్ల జౌచిత్య భంగం కలిగింది. యిది శ్రేయో రాజ్యాని ముసలంక్రింద లెక్క.

యీ వివాదం యింతదూరం రానివ్వరాదు ఒకవైపు శాసనసభ వారి తీర్మానాలు. అవన్నీ యేకగ్రీవాలు. మరోవైపు హైకోర్టుకు జడ్జీలందరూ ఫుల్ బెంచిగా కూర్చొని యేకగ్రీవపు వుత్తర్వులు. విజ్ఞలోకమే వికావికలై చూస్తుంది.

ఏమిటీ నాదులోను కీలకం. రాజ్యాంగంలో 211 సూత్రంలో 'వారి విధి నిర్వహణ విషయకంగా వారి నడతను గురించి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను శాసనసభలు చర్చించరాదు' అని కలదు. 212 సూత్రంలో, "కోర్టులు శాసన సభలలోని కార్యక్రమా విధులను గురించి క్రమతను గూర్చి చర్చించరాదనీ, శాసన సభల్లో కార్యక్రమ నిర్వహణ, క్రమశిక్షణ బాధ్యతలు, విధినిర్వహణలు కోర్టులకు అతీతంగా వుంటవి" అని వున్నది.

ప్రజాస్వామ్యపు మూలకంచాలు, యెకీ రెండోదాని వైపుకు అశ్రద్ధగా మొగ్గరాదని తాత్పర్యము ఒకరి హక్కులోనికి- నిర్వహణ రంగంలో మరొకరు చొరవ చేయరాదు.

కమ్యూనిస్టులల్లో ముసలం :

మనదేశ సరిహద్దులలోనున్న కమ్యూనిస్టు చైనా, 1954 నుంచి సరిహద్దుల్ని ఆక్రమిస్తూ, కొస్తకొస్త నంజుతూ కూర్చుంది. 1967లో దాడి జరిగినట్లు మనదేశ ప్రభుత్వం ప్రకటన చేసింది

అప్పటినుంచీ విదేశ మాతృత్వం కల కమ్యూనిస్టుల్లో గోల రేగింది. సహజంగా వారి సానుభూతి వారి మాతృదేశమైన చైనామీదనే వుంది. కాని, చైనా-రష్యా వివాదల వల్ల, మనదేశంలోని వారు చైనా రష్యా వర్గాలన్న మిషగా చీలినట్లు కనపడింది. కధ మొదిరింది.

ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు కేంద్ర నాయకత్వం మీద దాడి ప్రారంభించారు. జలంధర్‌లో సమావేశాలు జరుగుతాయని, యిక దేశంలో రెండు కమ్యూనిస్టు పార్టీలు రాగల సావకాశం కలదనీ తెలుస్తుంది. చౌ ఎన్‌లే మనవారి నాయకుడు మావోసేటుంగ్ వారి గురువు. కృశ్చేవ్ మీద గురిపోయి వారిపత్రికల్లో దుబారిస్తున్నారు. యిప్పుడు బహిరంగంగా తెగబడ్డారు. యిక ముసుగులో గుద్దులాట లేదు. బహిరంగ పోరాటం డాంగేని బ్రిటీష్‌వారి యేజంటుగా చిత్రించారు. అసలు సంగతి ఒకరు మాస్కో-భక్తులు, మరొకరు చైనా భక్తులు, స్వంతదేశభక్తులంటూ లేరు.

ఏమిటి వీరితగవు ? రాబోయే అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థకిది నాందీ ప్రస్తావనగా వుంది అది యీసారి ఆఫ్రికాలో జరగవచ్చు- ఆధ్వర్యం చైనాదే ఉంటుంది.

పైకి చెప్పే కారణాలు అసలు కారణాలు కావు. చీలిక తప్పదు. సిద్ధాంత సంబంధమైనది కానట్టు చేస్తున్నారు. మాస్కో, పెకింగ్‌లు లెనిన్ అంగీకరిస్తారు. పెకింగ్ అదనంగా స్టాలిన్‌నే అంగీకరిస్తుంది. పెకింగు కమ్యూనిస్టులు "చైయిండియా వివాదాల్లో" మనది రైటు కాదంటున్నారు చైనాది తప్పని గూడా అనరు. మాస్కోవర్గం చేసింది కొన్ని విషయాల్లో తప్పు అని అంటారు. అదీతేడా. లేకపోతే, చెప్పతగ్గతగ్గవు సిద్ధాంత రీత్యా లేదు.

కొని యెందుకీ తగవు ? నాయకత్వం కోసం ! కాకపోయినా, డాంగే-రణదివే తగవు మొదటినుంచీ వున్నదే కదా ! అది యీసారి యీ రూపంలోకి వచ్చింది

దీని పరిగిణింపులేమి ? రాష్ట్రంలో చీలికలు పెద్దవౌతవి. శాసనసభలో మార్పులు వస్తవి. జనాల్లో కలవరం పెరుగుతుంది. పత్రికల్లో చెడరాసుకుంటారు. అంతర్జాతీయ పరిణామాల్ని కొలవటానికి వీలు చిక్కుతుంది. 'మితవాద, అతివాద' అన్నమాటలకు అర్థంలేదని తేలుతుంది. క్రమశిక్షణ అసలు లేకున్నా, మిక్కుటంగా వున్నా ఒకే పర్యవసానం వస్తున్నట్లుంది. మాలో చీలికలు, యితర పార్టీల్లో మాదిరిగా వుండవన్నది నిత్యమైన అసత్యంగా తేలింది. యింకా యెన్నో నూతనాంశాలీ వివాదంలో బయటపడతై.

(ఏప్రిల్, 1964)

చైనాబాంబు ;

బాంబులు ప్రేల్చటం ఖర్చుమారిపని. 100 కోట్లకు తగ్గని ఖర్చుఅవుతుంది. యూరప్‌లో డీగోల్ నాయకత్వాన ఫ్రాంసు, ఆసియాలో మావో-సె-టుంగ్ నాయకత్వాన చైనా, జెనీవా అణ్వాస్త్ర నిషేధ సూచనలు, మాస్కో సంధిని తిరస్కరించినై.

రష్యా, అమెరికా, బ్రిటన్‌లను చూచి, "మీకు కల అణుశక్తి మాకు వల దంటున్నారు. యిది స్వార్థం. మేమూ ఆశక్తి సంపాదించి, నష్టమార్గాలకు వాడము. మమ్మల్ని నమ్మండి. లేకుంటే మిమ్ము యెందుకు మేము నమ్మాలి" అని డీగోల్, మావోల వాదం. పైగా, అణ్వస్త్రాల్ని పేల్చినా, మానవకోటి నష్టపడదన్న బుద్ధి జాడ్యవాదానికి మావో వూతం యిస్తున్నాడు. డీగోల్ అంతదాకా పోడు. ఎంత చెడ్డా సైనికుడు. ఆపదల నెరిగినవాడు.

"మురుగులో చెయ్యిపెట్టితే దుర్గంధం చేతికిఅవుతుందిరా" అంటే, "అయినా కడుగుకుంటా"ననే రకం మావో.

మావో బాంబువల్ల మనం బెదరకుండా వుండ వీలులేదు. కొలంబో ప్రతిపాదనలను అంగీకరించని, 49 వేల చదరపుమైళ్ళ భూభాగాన్ని మనదానిని ఆక్రమించిన వానిని ఐక్యరాజ్య సమితిలో చేర్చమని నెహ్రూ నీడవాదం సాగించారు మనవారు. అన్ని స్వతంత్ర రాజ్యాలకు ప్రవేశం కావాలన్న వాదన అర్థవంతంగాను, యుక్తివంతంగాను వుంటుంది.

మన రక్షణకు కృశ్చేవ్ రష్యా బాగా సాయంచేయ నారంభించింది. రాబోయే కృశ్చేవ్ కృతి అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభల దృష్ట్యా యీ సాయంగాని, మన రక్షణమంత్రి చవాన్, మన రాష్ట్రపతి వెళ్ళినప్పుడు, కృశ్చేవ్ మించిన సరళ భావం చూపాడు. అది కృశ్చేవ్ పతనాని కొక కారణం.

అప్పటికే కృశ్చేవ్ కథ నిర్ణయమైనట్లు, వారి పతనం మావోకి తెలిసిన, ఆ సమయానికే బాంబు వేసినట్లు కనబడుతుంది.

కాబట్టి యిండియా విధానాల్ని జాగర్త చెయ్యాలి. మెత్తమాటల నాగరికత కుదరదు తటస్థులు గట్టిగా వలదని తీర్మానంగూడా చేయలేకపోయారు. మన రక్షణ తీరిగి తరచ చూడాలి.

(నవంబరు 1964)

కృశ్చేవ్ పతనం :

స్టాలిన్ తక్కువ మాట్లాడి యెక్కువ ప్రచారం సంపాదించేవాడు. కృశ్చేవ్ యెక్కువ మాట్లాడి ప్రచారం సంపాదించాడు స్టాలిన్‌భయ పెట్టి రాజ్యరమని యేక వంగడం చేశాడు. కృశ్చేవ్ భయం, భక్తి రెండూ ఆచరించుకోగలిగాడు స్టాలిన్ని రొండోసారి చంపాడు కృశ్చేవ్. కాని స్టాలిన్‌కు రాజకీయమరణం, శారీరకమరణంతో వచ్చింది. కృశ్చేవ్ బ్రతికివుండగానే మరణించాడు. రాజకీయ మరణం శారీరక మరణానికన్నా ముందువచ్చింది. బ్రతికివుండగా మరణించే వారి బాధలు అనంతాలు.

"విప్లవం తనసంతానాన్ని తాను పొట్టను పెట్టుకుంటుంది" అని ఒక సామెత వుంది. రష్యాలో విప్లవం వచ్చింది. యెందరినో విప్లవనాయకులను పొట్టన పెట్టుకుంది,

ట్రాట్స్కీని దేశ బహిష్కృతుడ్ని చేసి, చంపినదాకా స్టాలిన్ నిదరబోలేదు. స్టాలిన్ని తిరిగి, తిరిగి చంపినదాకా కృశ్చేవ్ నిదరబోలేదు స్టాలిన్ యింకా యెందరినో పొట్టన పెట్టుకున్నాడు. బుఖారిన్. జెనీవీవ్, కామినీవ్, రాడెక్‌లను మొదటి పంక్తి లో హరించాడు. 80 లక్షల రైతుల్ని హతమార్చాడు. యెందరినో పార్టీలోని వారలను పనిచేశాడు.

కృశ్చేవ్ మొదటి కదులుకి బెరియాని తీన్నాడు. మాలెంకోవ్‌ను, మాలటాఫ్‌ను, కగనోవిచ్‌ని, వారషిలావ్‌ను, బుల్గానిన్‌ను శారీరక మరణంకాని రాజకీయ మరణం పాలు చేశాడు. తనకిప్పుడదే జరిగింది. పతన తారలు, పతనంలో వుంటారుగాని, చ్యుతంకారన్నది కృశ్చేవ్ వరవడి. అది స్టాలినిస్టు బాటకాదు. లెనినిస్టు బాట కాబోలు. అది కృశ్చేవ్ బాట, వారి రీతి.

కృశ్చేవ్ రాకతో కమ్యూనిస్టు వంగడంలో రెండు వర్గాలు క్రమక్రమంగా వచ్చినై - స్టాలిన్ బాటగాళ్ళు, కృశ్చేవ్ వర్గీయులు. చైనా రష్యాల తేడాలు దృఢమై పోయినవి; యింకా ముదిరే యత్నం కనబడుతుంది. కృశ్చేవ్ పతనంలో చైనా కుట్ర నెగ్గింది. కృశ్చేవ్ పతన సమయానికే చైనా తన మొదటి యాటంబాంబు విజయాన్ని ప్రకటించింది.

పోలండు నాయకుడు గోములాకా అన్నాడు. "యేంసంఘటన జరిగి, కమ్యూనిస్టు కూటాలు దగ్గరకు రాగలవో ఆ సంఘటన యెంత పెద్దదైనా, మాకు ఆనందకరం" అంటూ కృశ్చేవ్‌పతనం పట్ల తన ఆమోదాన్ని తెలియపరిచాడు. కమ్యూనిస్టులోకం కృశ్చేవ్ పతనానిక విస్తుపోయింది. యీ వుదంతం చైనాకు తెలిసినట్లుంది.

కృశ్చేవ్‌ను ప్రాణంవుంచి, చంపాలంటే తేలికపని కాదు. కాని బహా తేలిగ్గా అయిపోయింది. కృశ్చేవ్‌లో నియంతృత్వం. ప్రజాస్వామం కలసి వున్నవి. స్టాలిన్‌లో ఒక్కటే వుంది- అది నియంతృత్వం. లెనిన్‌లోని కొన్ని గుణాలు కృశ్చేవ్‌లో వున్నవి. ఒక్క తూర్పు జర్మనీని తప్ప, తూర్పు యూరపు దేశాలను, రష్యాను నియంతృత్వంతోపాటు ప్రజాస్వామ్య చ్ఛాయలలోకి- కాదేమో- పార్టీ స్వామ్య చ్ఛాయలలోకి తీసుకెళ్ళాడు. పార్టీ నాయకత్వం లెనిన్ భావం. కమ్యూనిజంలో గూడా లిబరల్ వార సత్వాలు వుండవచ్చన్న భావాన్ని ప్రోదిచేసినవాడు కృశ్చేవ్.

తాను సర్వాధికారిని గనుక, సర్వాధికారంలో స్వేచ్ఛకు చోటు వుండవచ్చు నని భావించాడు. కుట్రలేగింది. చైనా నెగ్గింది. అధికార దురహంకారులు - మికోయాన్, బ్రెజ్నేవ్, కోసిగిన్- మొదలైనవారు- మూడో రకం శ్రేణి నాయకులు- పెత్తనానికి వచ్చారు. వీరికి మావో పేటుంగ్ దాస్యం తప్పదు. ముందు పశ్చిమ దేశాలలోని కమ్యూనిష్టులను సంప్రతించినట్లు చేసి, చైనాతో రాజీపడి, తామేదో ఘన విజయాన్ని సాధించినట్లు నటిస్తారు. తర్వాత చైనా నాయకత్వాన్ని అంగీకరిస్తారు. అంతలో చైనాలో ముసలికారు దెబ్బతినగా, కథ తిరిగి మళ్ళుతుంది

సహజీవన విధానానికి వదులు పట్టింది యుద్ధంవల్ల విప్లవాలన్న విధానానికి విజయం వచ్చింది... అదీ కృశ్చేవ్ పతనంలోని అంతరార్థం.

పశ్చిమ దేశాల్లో కమ్యూనిజం దెబ్బతిని, తూర్పు దేశాల్లో వడుపు యెక్కువ చేసుంది. దాంతో యిండియాకు ముసలం హెచ్చుతుంది. మనం గమనించవలసింది అదే.

యూరపు కమ్యూనిష్టులందరు విసుపోయారు. అమెరికావారూ అంతే ! మన వారికి తూ తా తెలియలేదు. టిటో గగ్గోలు పడ్డాడు అతని కెంతో నష్టం. కృశ్చేవ్ టిటోమీద బాగాఆధారపడి, మార్పుల రీతినిగమనించాడు. రష్యా చైనా వైపుకు క్రమశః మొగ్గుతుంది. ఆ మేరకు మనకు నష్టం. కొంత కష్టం. తటస్థుల్ని నెమ్మనయితి కాదుకదా !

(నవంబరు 1964)

జయప్రకాశ్ సూచనలు :

నేటి దేశ రాజకీయ వేత్తలలో జయప్రకాశ్ అగ్రగణ్యుడు. గాంధేయ సోషలిస్టు వినోబా సర్వోదయ కార్యకర్త. పార్టీ రాజకీయాలను వర్జించినవాడు. కాని రాజకీయ తాపత్రయాలు పూర్తిగాపోనివాడు. గాంధీ అంత దిట్టకాడు: వినోబా అంతగా అస్త్రసన్యాసం చేయలేదు, మాధ్యమికుడు.

కాశ్మీరు విషయంలో, రష్యా సైనిక వస్తుసహాయంలో ఆయన కొన్ని అభిప్రాయాల్ని వ్యక్తంచేశాడు. యీ మధ్య చేస్తున్నాడు పాకిస్తాన్ పాలకుల్ని కలిశాడు. అబ్దుల్లాతో చర్చించాడు. అందుకని ఆయన్ని హిందూలోకం ఆడిపోసింది; కత్తికట్టింది. అయనరక్షణకే చిక్కురాదొడగింది.

ఏమిటీయన అభిప్రాయాలు: చైనాతో రాజీపడండి. పాకిస్తాన్‌తో రాజీపడండి. యిదీఆయన కోరిక. మార్గాంతరాన్ని ఆయన దృష్టిలో చెప్తాడు. కాశ్మీరుకు ప్రత్యేక వునికి యివ్వటం తప్ప మార్గం లేదేమోనన్నాడు చైనా ఆక్రమిత భాగాల్లో కొన్నిటిని ఆదేశానికి కొలు క్రిందయిచ్చే యేర్పాట్లు సూచించాడు.

దేశంలో జాతీయవాదులుగా, దేశభక్తులుగా, హిందువులుగా నమోదైన కొందరు బయలుదేరి జయప్రకాశ్‌ను అరెస్టు చేయమన్నారు. భావదాస్యానికిది పరిది. ఆయన అభిప్రాయాల్ని తప్పని, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రుజువుచేస్తే పోతుంది. వారికి ప్రత్యామ్నాయ ఆలోచనలేదు కాశ్మీరు మాదేనంటంవినా, అంచే పాకిస్తానుతో తరతరాల వివాదం కలిగి వుండటం మినహాగా, వారికి ఆలోచనలులేవు తగవువల్ల తగవు పరిష్కారంకాదు. మార్గాంతరంలేదు ఎవరన్నా యేదన్నా సూచన చేస్తే, దాన్ని విచారించకుండా తిట్టిపోయడం తప్పలేని వాతావరణం, ఫాసిజానికి దగ్గరదారి.

జయప్రకాశ్ రైటుకావచ్చు, కాకపోవచ్చు. అదికాదు పరిశీలనాంశం దేశంలో యీ అంధజాడ్యం ప్రబలటం ప్రమాదకరం. యీ గుడ్డి శక్తుల విజృంభణ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. విమర్శను విదళించే వాతావరణాన్ని ప్రక్షళన చెయ్యాలి.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ వ్యాఖ్యలు :

నెహ్రూ మనరాజ్యాన్ని "సెక్యులర్" రాజ్యంగా చెప్పేవాడు. అప్పుడు అందరూ మనది "మతేతర" రాజ్యంగాచెప్పి, పాకిస్తాన్ రాజ్యాంగం "మతప్రాతిపదికల" రాజ్యాంగం అని మనదాన్ని మెచ్చేవారు.

నిన్న బాంబేలో రోమన్ కాథోలిక్ సభల్లో ప్రసంగిస్తూ వుపరాష్ట్రపతి డా॥ జకీరు హుస్సేన్ "మనది సెక్యులర్ రాజ్యాంగ" మన్నాడు. బరోడాలో మాట్లాడుతూ రాష్ట్రపతి బహుశః, ఈ క్రైస్తవమహాసభలను మనస్సులో పెట్టుకొనే కాబోలు "సెక్యులర్ అనేమాట వుచితంకాదు అపార్థానికి తావలంగావుంది, నాన్‌కమ్యూనల్ రాజ్యాంగం అనటం సబబు" అన్నారు. "మతేతరాన్ని" "కులేతరంగా" మార్చారు. వైదిక తత్త్వజ్ఞుడుగా చెప్పబడే రాధాకృష్ణపండితు డిప్పుడీ నిర్వచనాన్ని ఇవ్వటంలో 17 సంవత్సరాల నెహ్రూ నిర్వచనాలు బ్రద్దలై పోయినవి, మటుమాయమైనవి.

నెహ్రూ వుండగా రాధాకృష్ణగారీ మాట అనలేదు. అనలేకపోయి, నేడు మొదలు పెట్టారు. రాష్ట్రపతికీ వుపరాష్ట్రపతికీ తుదరలేదు కాని రాజ్యాంగ దృష్ట్యా రాష్ట్రపతి ప్రథముడు. నెహ్రూని యింత త్వరలో, ఆరుమాసాలు నిండకముందే, చంపుతారని యెవరూ భావించలేదు.

రాష్ట్రపతి సర్ సి. పి. రామస్వామయ్యర్‌తో యేకీభవించాడన్నమాట. వారికి అనాదిభావాన్ని నెహ్రూ ప్రతిబంధకంపోతే యివ్వాళ చెప్పాడు. సెక్యులరిజానికి

దుర్దినాలు వచ్చినవి. నెహ్రూ వారసులు జాగరూకులు కావాలి హేతువాదులు జాగృతి పొందాలి. మతోన్మత్తులు యేరూపాల్లో పరిఢవిల్లుతుందో చూడాలి.

విద్యలో కేంద్రీకరణ ; భాగ్లా అలోచనలు ;

భాగ్లా విద్యామంత్రి అయినతర్వాత, విద్యారంగంలో వికేంద్రీకరణ ప్రబలి గలదని భావించాము నిజానికి; చిల్లర మల్లర కమిటీలను రద్దుచేసి, జాతీయ రంగంలో యింగ్లీషుభాషకు గల అవసరాన్ని వుగ్గడించి_ కొన్నిఅవసరమైన పనులను, ప్రచారాన్ని ఆయన చేశాడు. దానికి మేము ఆయన్ను అభినందిస్తున్నాము. వారా కృషి సాగించాలి.

పోతే, కేంద్ర ప్రభుత్వానికి విద్యారంగంలో రాజ్యాంగం యిచ్చిన అధికారాలు చాలవు. విద్యను రాష్ట్రాలకు కేంద్రానికి సమాన ప్రతిపత్తిగల "వుమ్మడి లిస్టు"లో చేర్చాలన్న ప్రచార దుమారాన్ని లేవదీశారు. అది వాంఛనీయం కాదు.

పాఠ్యపుస్తకాల జాతీయకరణంతోనే ప్రభుత్వం "తలల తాకట్టు" విధానాన్ని అమల్లోకి తెచ్చి, ఆ బేరంలో తమది గుత్త వ్యాపారంగా చేకూర్చింది. గుత్త వ్యాపారాలు పనికి రావనే వారి గుత్త వ్యాపారమిది!

రాష్ట్రప్రభుత్వాలమీద కేంద్రప్రభుత్వానికి నమ్మకం యెందుకు పోయిందో, భాగ్లా ప్రతిపాదనల్లో తెలియటం లేదు. కేంద్రప్రభుత్వం యీ 17 సంవత్సరాల స్వరాజ్య పాలనలో కాపలసినంత కేంద్రత్వాన్ని విద్యా రంగంలో గూడా తెచ్చి పెట్టింది.

లోగడ అఖిలభారత విద్యా విధాన సభలు జరిగితే, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వారివారి అనుభవాల్ని పోల్చి చూచుకొని, నూతనాంశాల్ని పరిగణన చేసుకొనేవారు ఆ అనుభవాల్ని పురస్కరించుకొని వివిధప్రాంతాలల్లో మార్పులేమైన అవసరమేమో చూచుకొని, ఆయామార్పుల్ని చేసుకొనేవారు యివ్వుడు సభల్లో కేంద్ర మంత్రిగారి వారి సలహాదార్ల ప్రసంగాలు వినటం తప్ప, సమావేశమైన వివిధ రాష్ట్రాల విద్యావేత్తలు వాని అనుభవాలను పురస్కరించుకొని ప్రణాళికలు వేయటం లేదట.

వివిధ రాష్ట్ర విద్యామంత్రుల సమావేశాలు జరుగుతుంటే! వాటిల్లో గూడ ప్రధాని, కేంద్ర విద్యామంత్రి వారి ధోరణిలోకి రాష్ట్రాల్ని మలచటానికే ప్రయత్నం చేయ నారంభించారు.

అవిగాక యు. జి. సి. (విశ్వ విద్యాలయాల గ్రాంటు కమీషన్) వారూ కేంద్రత్వాన్ని రాష్ట్రాలమీద వత్తిడిగా అంటిస్తున్నారు.

యివి చాలక ఛాగ్లా గారికి రాజ్యాంగ సవరణ కావాలట. ముందు రాజ్యాంగం చూద్దాము. రాజ్యాంగంలో అధికారానికి సంబంధించి మూడులిస్టులున్నై . యూనియన్ లిస్టు 97 సూత్రాలు కేంద్రాధికారం రాష్ట్ర పట్టిలో 66 సూత్రాలు రాష్ట్రాధికారం. వుమ్మడి లిస్టు 47 సూత్రాలు_కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల జాయింటు హక్కులు.

విద్య రాష్ట్రలిస్టులో 11వ సూత్రంకాని, కేంద్ర లిస్టులోని 63, 64, 65. 66 సూత్రాలకు వుమ్మడి లిస్టులోని 25వ సూత్రానికి అది లోబడి వుండాలి.

63 సూత్రంలో కాశీ, అలిఘర్ విశ్వవిద్యాలయాలు, కాక పార్లమెంటు శాసనం ద్వారా నిర్ణయించిన యితర జాతీయ విద్యా సంస్థల విషయం వుంది. శాంతినికేతన్ అట్లాగే శాసనం ద్వారా తీసుకున్నారు.

64, 65 సూత్రాల్లో శాస్త్రీయ, సాంకేతిక విద్యాలయాలను గూర్చి వుంది. కేంద్ర మూల్యంతో నడపబడి వృత్తివిద్య సాంకేతిక, శాస్త్ర రంగాల కళాశాలలు కేంద్ర అధీనంలోనే వుండటాన్ని గురించి వుంది.

66వ సూత్రంలో, పై విద్యా రంగాలలో ప్రణాళికలు, సమన్వయం, రిసర్చి వగైరాలు కేంద్రానివి

వుమ్మడి లిస్టులో 25వ సూత్రంలో, వృత్తి, సాంకేతిక రంగాలలో కార్మికుల తరిఫీదు కలదు.

పై చిన్నపారు కేంద్ర సంబంధం తప్ప విద్యల్లో_ఎలిమెంటరీ, సెకండరీ, విశ్వవిద్యాలయాల్లో_బాధ్యత యావత్తూ రాష్ట్ర ప్రభుత్వానిదే ।

ఛాగ్లా జ్యూరిస్టు. నైపుణ్యం గల న్యాయ మూర్తి జిన్నా ఆఫీసులో పెరిగి వచ్చినవాడు. కేంద్రం సలహాలనిస్తే చాలదన్న ధోరణిలోపడి, వారికే నడిపే అధికారం కావాలని ప్రచారం సాగించాడు. ముమ్మరంగా వోటు కోసం ప్రచారం చేస్తున్నాడు. పంజాబును వొప్పించి, మొత్తం తొమ్మిది రాష్ట్రాలు అంగీకరిస్తే తాను రాజ్యాంగ సవరణ ప్రతిపాదిస్తానంటున్నాడు. విద్యను రాష్ట్ర లిస్టు 11వ సూత్రం నుండి వుమ్మడి లిస్టుకులాగి తన వంగడంలోకి తీసుకోవాలని. దీనిక్కల్లా విద్యలో యిప్పటికే వమ్ము అయిపోయే స్వయం నిర్ణయ గుణం పోయి, కేంద్రత్వం వస్తుంది అది దేనికి ?

తమ చేతుల్లో అధికారం వుంటే, తమ యిష్టంవచ్చినది చేయవచ్చు, లేకపోతే రాష్ట్రాలకు నచ్చచెప్పాలి. చాగ్లాగారు నైపుణ్యంగల ప్లీడరు. బాగా నచ్చచెప్పవచ్చుగదా ! కాదు. అధికారం కావాలి.

యిది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కోర్టులు మొన్న యీ మధ్య మాస్కో వెళ్ళి, ఆవిద్యారంగాన్ని సోదూర పొగడివచ్చాడు. కేంద్రీకరణ కావాలన్న మనస్తత్వాని కావూరు మంచి కూడలిగదా :

రాజ్యాంగ సవరణలను వ్యతిరేకించి, ప్రజాస్వామ్యగుణాన్ని విద్యారంగంలో రక్షించాలి హ్యూమనిస్టులు దీనిపై సెమినార్లు ప్రతిపాదించి, చర్చ జరిగేటట్టు చెయ్యాలి.

విజ్ఞలోకం తల్లి దండ్రులు వుత్తిష్ఠతతో మెలగవలసి వుంది. జాతీయవిద్యను రూపొందించమన్నారట. విద్యలో జాతీయతేమిటి ? జాతీయతలేని విద్య. విద్యకు విజ్ఞానానికి ప్రాంతీయపరిధులు లేవు: వుండకూడదు నేటి పునర్నిర్మాణదృష్ట్యా విద్యా విధానాలకు ఉంచుట మలచవలసి వుంటై? అవి అప్పుడప్పుడూ చేయాలి విద్యలో కేంద్రీకరణ పనికిరాదు. వికేంద్రీకరణ కావాలి. పుస్తకాలను జాతీయంచేసి విద్యను మలినం చేశాము. ఇంకా అమకిల విద్యారంగాన్ని వీడలేదు. కొత్తవి ఇంతలో మరెందుకు ?

(1965)

కాశ్మీరం-అబ్దుల్లా

అబ్దుల్లా కాశ్మీరు నాయకుడు. కాశ్మీరు ప్రజల అభిప్రాయం" కాశ్మీరు యిండియాలో భాగంగావుండాలా లేదా, అన్న విషయంపై తీసికోవాలన్న" వాదనను చేస్తున్నాడు. కాశ్మీరు ప్రజలు "ప్రత్యేక కాశ్మీరుకు" వోటు చేస్తారని వారి అభిప్రాయం.

దాంతో మన దేశంలో అంగీకారంలేదు. వ్యతిరేకత గూడా వుంది. కాశ్మీరును యిండియాలో కలపటానికి చర్యలు తీసికొంటున్నారు. అది ప్రభుత్వపరచర్యలే గాని, ప్రజాపరచర్యలు కావు.

కాశ్మీరు మనకు యిరుకు సమస్య. కొరుకుడు పడని సమస్య. వివాదాలకు ఆరకమైన సమస్య. పరిష్కారం లేని సమస్యగా మారింది. జయప్రకాశనారాయణ, అబ్దుల్లా, రాజాజీ, హ్యూమనిస్టులు మొత్తమే కొన్ని ప్రత్యేకత సూచనలను చేశారు. తతిమావారు, ప్రాయికంగా అక్కడి ప్రజానీకంతో నిమిత్తం లేని పంధాలనే త్రొక్కుతున్నారు.

అబ్దుల్లా రగడ, కాశ్మీరు రగడం. దేశంలో మతశక్తులు కొన్ని ప్రాదుర్భావం చెంది, జయప్రకాశ్, రాజాజీ, అబ్దుల్లాలను జాతీయ విద్రోహుల్నిగా జమకట్టి అరెస్టు చేయాలన్నారు. ఆభావానికి జాతీయతగా పేరు పెట్టారు. యిది మత వాదాని కన్నా నీచమని వారికి తోచలేదు; తోపచేయటానికి ప్రయత్నాలూలేవు.

మనం సూచించే మార్గమిది. కాశ్మీరు యిండియాలో భాగం కావటానికి, కాకపోవటానికీ, కేవలం ఇండియా వారి, పాకిస్తాన్ వారి భావాలే చాలవు. అఖిల కాశ్మీరు ప్రజలు ఒక నిర్ణయం చేయాలి; వారిని చేసుకోనివ్వాలి యిప్పటివరకు అట్టి సదవ కాశం ఆ ప్రజల కివ్వలేదు; యిప్పటివరకు జరిగే ఆలోచనలన్నీ, ఢిల్లీలో, కరాచీలో జరిగేవి తప్ప, కాశ్మీరు ప్రజలవికావు.

వీలై నంత శాంతి యుతంగా కాశ్మీరు సమస్య పరిష్కారం కావాలి. దీని మీదనే యిండియా– పాకిస్తాన్ భావాలు ఆధారపడి వున్నవి. యిండియాతో పాకిస్తాన్ సంబంధాలు బాగుపడితీరాలి. లేకుంటే, పాకిస్తాన్ చైనా వైపుకు మొగ్గటమే గాక, మనకు మరొక యుద్ధభూమిగా తయారౌతుంది. అప్పుడు మనం, రెండు రంగాల్లో పోరాటం చేయవలసి వస్తుంది. అది ఆవాంఛనీయం.

కాబట్టి మార్గాంతరమేమిటి? యిండియా వైపు వారి పాలనలోని. పాకిస్తాన్ వైపు వారిపాలనలోని కాశ్మీర భాగాలకు ఒకే యెన్నిక జరగాలి. పాకిస్తాన్ భాగంలోని యెన్నికను పాకిస్తాన్, యిండియా భాగంలోని యెన్నికను యిండియా జరుపుకోవాలి. అవసరమైతే ఐక్యజాతుల సమాఖ్య సహాయం పర్యవేక్షకునిగా పొందవచ్చు. అట్లా యెన్నికైనవారందరూ సమావేశమై, కాశ్మీరు భవితవ్యాన్ని నిర్ణయించాలి. ఆ నిర్ణయానికి అటు పాకిస్తాన్ యిటు యిండియాలు అంగీకరించాలి. అప్పుడు అఖిల కాశ్మీరు ప్రజలు వారి ప్రతినిధులద్వారా స్వేచ్ఛాయుత నిర్ణయం చేసినట్లు అవుతుంది.

ఎప్పుడో కాశ్మీరు అసెంబ్లీ నిర్ణయం చేసిందనటం వుచితం కాదు. నేటివరకు జరిగే పార్లమెంటు శాసనాలన్నీ, 'జమ్మూ కాశ్మీరులకుతప్ప'అని చేయబడుతున్నవి. కాశ్మీర్ మనదేశ రాష్ట్రాల్లో ఒకటిగా పాలింపబడటంలేదు. లాల్ బహదూర్ ప్రభుత్వం కొన్ని చర్యల్ని తైకొన్నది.

హిందీభాషా వివాదం, కాశ్మీరు వివాదం — వుత్తరాది హిందువుల సమస్యలై కూర్చొన్నవి. వాటిని గట్టిగా పరిష్కరించడానికి హేతుపూర్వక నిర్ణయం చేయటానికి కేంద్రప్రభుత్వం భయంతో మునిగి తేలుతుంది. అది నిజానికి ప్రభుత్వం భయం కాదు; ప్రభుత్వాన్ని నడిపే కాంగ్రెసు పార్టీ భయం. పార్టీ వుత్తరాదిని దెబ్బతింటుం

దేమోనన్న భయమే యీ జాప్యానికి, యీ మోసానికి, యీ అప్రజాస్వామిక దృక్ప థానికి కారణం. కాంగ్రెసు పార్టీ వుత్తరాది హిందువులను తృప్తిపరచటం కోసం యీ రగడల్ని చేస్తుంది.

ఆ అగ్రహానికి కొరముట్టుగా అబ్దుల్లామీద అక్కసును ప్రదర్శిస్తున్నారు. కాశ్మీరు సమస్యను అబ్దుల్లా లేకుండానే పరిష్కారం చేసుకోవచ్చు — కానీ, ప్రజా స్వామ్య రీతిలోతప్ప పరిష్కారం కాదు.

పరిష్కారమైతే (1) రెండురంగాల్లో మనకు యుద్ధం నివారింపబడుతుంది. (2) చైనామీద కేంద్రీకరింపవచ్చు. (3) కాశ్మీరులో 500 కోట్లకు పైగా మన ధనాన్ని వృధా చేశాము. ఆ వ్యయం యికనైనా తగింపవచ్చు. (4) పాకిస్తాన్ యిండియా సంబంధాలు మెరుగైతే, అగ్నేయాసియాలో పరిస్థితుల్ని శ్రద్ధచేసి, కమ్యూనిస్టు ప్రభూదాన్ని నిర్మూలింపవచ్చు. ప్రజాస్వామ్యానికి పునాదుల్ని పెంచవచ్చు.

(ఏప్రిల్ 1965)

భారత యుద్ధంలో రైతుపర్వం

మాకు పార్టీలమీద అసక్తిలేదు; గ్రూపులమీద అనురక్తిలేదు. టూకవుమ్మడి నిర్ణయాలమీదగాని, సమిష్టి సంభావ్యతల మీదగాని, మాకు నమ్మకాలులేవు. నిర్మాణ పద్ధతులకు పునాదులు, జాతీయ వాదుల భావించునట్లు "జాతి" అన్న సమిష్టిని ప్రధానంగా యెంచటంగానీ; కమ్యూనిస్టు-సోషలిస్టు వామ భావుకులు యెంచునట్లు 'వర్గం' అన్న సమిష్టినే ప్రధానంగా తీసుకోవటంగానీ చేయము. అన్ని విలువలకు ప్రధానము, నిదానము, అయిన నిర్మాణపు యూనిట్ 'వ్యక్తి' అన్న ప్రకృతి భాష్యపు విధానాన్ని మేము అంగీకరిస్తాము. వ్యక్తి వికాసాన్ని పరిమాణంగా యెంచి, కొల మానం మొదలు పెడతాం-అందుకు అన్వయాభావం కుదురు విధానాన్నే అనగా, యే 'సమస్య' పట్ల ఆ సమస్యను గూర్చిన సమన్వ యా భావంతో మా విధానాన్ని యేర్పరచుకొని, ఐక్యభావుకత కలిగిన వారితో — అస్పృశ్యతా భావాన్ని వర్జించి- సహకరింప యత్నిస్తాము; సామరస్యం కోసం కృషి చేస్తాము. "సమస్య" పట్ల మా వైఖరికి కలిసినవారితో ఆ సమస్య మీద దూరంగా వుంచాము. కలిసిన వారితో కలిసి పనిచేస్తాము.

అవకాశవాదుల కిది అర్థంకాని సిద్ధాంతంగా తోచవచ్చు; అధికార తృష్ణాపరుల కిది అందని మార్గంగా కనబడవచ్చు; కానీ, హేతుత్వాన్ని, వ్యక్తిత్వాన్ని, మానవ త్వాన్ని సమన్వయించగల మార్గంగా, కొంతకు కొంత ఆలోచించినగాని, భావించిన గాని. మధించి చూచినగాని అందదు.

రైతు లోకం తెలివతక్కువది. జాగృతిలేదు, నాయకత్వం మందకొడిమేళం. వుద్యోగంలేదు, నిర్మాణంలేదు. యిప్పుడు రైతు లోకానికి, అంటే రైతు కూలీ లోకానికి నాయకత్వం కావాలి. లెనిన్ అన్నాడు. రైతులు యిసుకలాంటివాళ్ళు; సంఘటిత పోరాటం చెయ్యలేరు; కాబట్టి వారంతా ఆపద్ధాతికాకతప్పదని.

యెందుకో ప్రధాని నెహ్రూ, గాంధీని వదలి, లెనిన్ బాటలో పయనం చేస్తున్నాడు. మొదటి పంచవర్ష ప్రణాళికలో 2069 కోట్లకు 700 కోట్లు వ్యవసాయానికికేటాయించి,నొక్కు వ్యవసాయం మీద వుంచి, ద్వితీయంలోని 6080 కోట్లలోవ్యవసాయానికి900,కోట్లుమాత్రమే కేటాయించి నొక్కు పరిశ్రమలకుతోలాడు. తృతీయంలో మరీ ఆధ్వానంగావుంది. నొక్కు కచ్చితంగా పరిశ్రమలకే పోయిండి.

ఇట్లాగే సాంఘిక న్యాయమనీ, అధికోత్పత్తి అనీ, ప్రభుత్వ వ్యాపారమనీ రష్యా మొదలుపెట్టి, 61 లక్షలమంది రైతుల్ని పొట్టన పెట్టుకుంది. 1960 నాటి యిండియా 1932 నాటి రష్యాగా వుంది. కాణిచి, గాంధీజాన్ని కాంగ్రెసు వర్జించి. రష్యాచైనా బాటల్నినెహ్రూ అనుగమించటమే.

అందువల్ల, వేటిపండి 1965దాకాభారతయుద్ధంలో 'రైతుపర్వం' నడుస్తుంది; రైతుల్ని ప్రభుత్వం తినటమో, ప్రభుత్వ విధానాల్ని రైతులు మార్చటమో తేలాలి. మధ్యమార్గంలేదు. అదీ నేటి యుగధర్మం.

(—o—)

"నా చుట్టూ ప్రపంచం"

నా చుట్టూ ప్రపంచం నిత్యంపాతత్వంతోపాటు, ఒకవిధమైన నూతనత్వం కలిగి నడుస్తూ వుంటుంది. ఒకచోట జరిగినదే మరోచోట జరిగితే, ఒకేమనిషి ఒక దాన్ని బలపరచి, రెండోదాన్ని కాదంటాడు. జగత్తుమారే లక్షణాన్ని కలిగివుంది. బ్రిటిష్ మంత్రి అడగోంలో చిక్కి కరాబుచేయగా, ఉపఎన్నికల్లో గెలిచిన లేబర్ పార్టీ, పాలించేపార్టీని రాజీనామా యివ్వమన్నది అదేవిధంగా, ఉపఎన్నికల్లో దెబ్బ తిన్న మనదేశంలోని పాలించేపార్టీని రాజీనామా యివ్వమన్నది. పేట్రియాట్ పత్రికకు ఒకటి రుచించి మరొకటి గర్హనీయమైంది. బుద్ధిజాడ్యజనితోన్మాదాన్ని మరేమంటాము! నాచుట్టూ జరుగురీతుల్లో రీతిలేనితనం యిదేగామరి!

మనగనులమంత్రి (గనివంటి చుట్టాలనుకలిగినమంత్రి కె. డి. మాళవ్యా) డబ్బుతో కూడిన కుంభకోణంలో తగుల్కొన్నాడు ముంద్రాహాసన తగిలిన టి.టి కృష్ణమాచారి; కోలుకోటానికి సంవత్సరాలు పట్టింది. అందుకని, అతివాదులంతా మాలవ్యాను రక్షించాలని, న్యాయమూర్తుల తీర్పును అన్యాయంగా రహస్యక్రీడగా మార్చారు.

పాలనా తీతంలో, డబ్బువిషయాల్లో, రహస్యమేమిటి? పాలన ప్రజలది; పార్లమెంటుద్వారా అదిజరుగుతుంది. యిందులో ఒకరికొకరి మధ్య ప్రత్యేక ప్రణయ గాధలేమీ వుండరాదు. ప్రజాస్వామ్యంలో రహస్యం తక్కువగా వుంటుంది.

మాళవ్యాది గచ్చపొదలాంటి వుదంతం. ఎన్నోవిధుల అందులో నిమజ్జనం పొందినవి. గచ్చపొద లాగితేనేగదా, బాదరాయణులు ఉగివచ్చేది పురాణాల్లోని బాదరాయణ సంబంధాలే యిటువంటివి. మాళవ్యా కమ్యూనిష్టు. మీనన్ కమ్యూనిష్టు. ఇదరూ ఒకేవర్గంవాడు. యీ వర్గాధిపత్యంకోసం అనాటపు పోరాటాలు జరుగుచున్నవి. కాంగ్రెసులో కమ్యూనిష్టు అధిపత్యం కోసం పోరాటాలు సాగుతున్నవి.

ప్రజాస్వామ్య దేశాలలో, పార్లమెంటు ఆ స్వామ్యానికి గుండెకాయ. పార్లమెంటు కన్నా పెద్ద అధికారి వుండరు; ప్రభుత్వాలు పార్లమెంటులో ఒకభాగానికి ప్రతినిధులు మాత్రమే. అందువల్ల ప్రజావాణికో బలైది పార్లమెంటులో జరిగేవాదోపవాదముల చైతన్యయుత నిర్ణయాల మీద, పార్లమెంటు జనాన్ని తనతోపాటు వ్రైన రంగాల్లోకి నడుపుకుపోతూ వుండటం మీద ఆధారపడి వుంటుంది. ప్రజాస్వామ్యంలో పార్లమెంటుకు తెలియని రహస్యం అన్యులకు తెలియరాదు — అయితే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యేదిగాక, మరింక పెద్ద అయినా అవ్వాలి! పార్లమెంటరీ ప్రజా స్వామ్యంలోని హెచ్చుతగ్గులంటవిది. దాన్ని నిలబెట్టటం మీదనే ప్రజాస్వామ్యగుణం వర్ధిల్లుతుంది; తృణీకరించిన మీద దెబ్బ తింటుంది.

మరో విషయం. ఒక న్యాయమూర్తి ఒక తీర్పునో, ఒక రిపోర్టునో ప్రధానికివ్వగా, ప్రధానే ఒక మంత్రిని రాజీనామా చేయమన్నాడు. అంటే, మంత్రిచర్యలు న్యాయమూర్తి దృష్టిలో అనర్హమని తేలి వుండాలి. తేలినప్పుడు, పార్లమెంటుకు అవి తెలియజేయటం శోభనీయం. మంత్రి చర్యలు అనర్హమని కాకపోతే, వారి రాజీనామాయే అనవసరం కాబట్టి పార్లమెంటుకు తెలియనిమంత్రి ప్రవర్తన వుండటం పార్లమెంటుకు గౌరవప్రదంకాదు. పార్లమెంటుకు గౌరవప్రదంకానిది ప్రధాని, అందులో నెహ్రూకి, చేయరాదు. మంత్రిని కాపాడటం అవసరమయినా, కాకున్నా, పార్లమెంటు గౌరవాన్ని కాపాడటం ప్రధానం.

నెహ్రూకి యీ ప్రజాస్వామ్య దృక్పథాన్ని మన్నించి, మూళవ్యా రిపోర్టును పార్లమెంటు ముందుంచ గలరని భావిస్తున్నాను. ఆ రిపోర్టు రాకపోతే, యెన్నో వూహలకు, అపోహలకు అడ్డు విలయం కావచ్చు. బహుశా ఆ రిపోర్టువస్తే, యింకా కొంతమంది మంత్రులు దెబ్బతింటారేమోనన్నది ప్రధానమైన సందేహం. ఆ సందేహనివృత్తి ప్రధాని చెయ్యాలి.

అప్పుడు నా చుట్టూ పార్లమెంటరీ ప్రపంచం సంశయ నివృత్తి పొంది, ప్రజాసామ్య చావుబతుకులతో నిండి, పింపిసలాడుతూ నిక్వాణిస్తుంది. అనిక్వాణం ప్రజల విజయ దుందుభిగా మనం గ్రహిస్తాము. ప్రజామత్తైయిక జాగృతి పింపిసలాడుతూ నడవిరావాలి. (28-6-63)

* * * *

నాకున్న స్వార్థాన్ని నా త్యాగంగా మూపటానికి నేను ప్రయత్నించేస్తున్నాను. ఆ నా ప్రయత్నాన్ని నన్ను స్వార్థంతో కూడిన వానిగా వాసిగా చిత్రించి, నీమీద నా మెరుగును మూపించుకొంటున్నాను. నీవూ, నాకన్నా తక్కువవాడివి కాదుగాని, నామాడికిగానే ప్రయత్నిస్తూ, నన్ను స్వార్థంతో కూడిన వాణిగా చిత్రిస్తున్నావు. సమాజంలో యీ చిత్రణ నిత్యం జరుగుతూవుంది. ఇది అవినీతికి ఆకరమైన సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. యీ అవినీతిస్థాయి మన రాష్ట్రంలో పరాకాష్ఠచెంది, రాజకీయ అధికార దుర్మార్గంగా రూపొందింది. దాన్ని దూరాన వుండి పరిశీలిస్తుంటే, చిత్రవిచిత్రంగా మన సమాజాన్ని చూడవచ్చు.

ఒక ఆయన్ని రాష్ట్రంనుంచి, పార్టీ అధినేతగా పంపితే, రాష్ట్రంలో ఒకపదవి కాళీఅయింది. దానికి యధోచితరీతిని ఆక్రమించాలని పోటీదార్లు వచ్చి ముగ్గులో కుర్చోబెన్నారు ఎవరికీ నిక్కచ్చిగా బలంకలదన్న ధైర్యంలేదు. వీరిద్దరూ హుంకరించి, బేరాలు సాగించి, సారాలనెరిగి, రాజీలకు దిగారు. రాజీగా వుభయుల అంగీకారాన్ని పొందినట్లు వున్న ఒకర్ని తెచ్చుకొన్నారు.

వ్యక్తికి వ్యక్తిత్వంలేకపోతే, మరోవ్యక్తిత్వాన్ని మనమీదరుద్ది, మనలో వ్యక్తిత్వాన్ని భాసింపజేసినట్లు నటించి, తానుమనకు గుమతుమీరిన నాయకుడై

కూర్చుంటాడు. మన రాష్ట్రరాజకీయాల్లో జరిగిన పని అది: అది, నేటికి కదలికలో పడగా, అందరికీ అర్థమై, అధికారణాలు వ్యర్థమై కథ అడ్డంతిరిగినట్లు కనబడుతుంది.

ఈ కథ వారిపార్టీకి చెందినదికాదు; ప్రభుత్వానికి సంభంధించినది: ప్రభుత్వం ప్రజల ఆస్తి, దాన్ని కస్టోడియం చేసి అధికారం యేరాజకీయ పార్టీకి లేదని మనం, తటస్థులం మనం, ఒక కలవరాన్ని పుట్టించాలి. వ్యతిరేక పక్షాలవారూ, నిర్మొహమ్మిత్తంగా కూర్చోకుండా, యీ బిడాయి, యీ అడాయి ఆపి ప్రజల సొత్తు దుర్వినియోగం కట్టి పెట్టమనాలి. రెండు నెలలుగా యీ జాడ్యం మరీ మితిమించిపోతుంది. యీనెలల్లోమంత్రులు తిన్న జీతం లాగిన భత్యాలు, ప్రజల మండి దోపిడీగా భావించాలి. వాపసు చేయించాలి; పార్టీ కుమ్మిలాటలలో తిరిగినన్నాళ్ళూ జీతాలు తీసుకోరాదు; భత్యాలు కొట్టరాదు. యీ విషయంలో ప్రజల్లో అలజడి అవసరం. రద్ది చేయటం మంచిది. యీజాతరలు అప్పుడు కొని కట్టుబడవు.

దీనికై వెంటనే శాసనసభలు పిలిపించి, ప్రత్యక్షపార్టీలనుకొన్నవాళ్ళు, వీరి నడవడులకు "ఎడ్మానిషన్ మోషన్" (మందలింపు చర్య) తీసుకోవటం అవసరం. దీన్ని గవర్నరుకువ్రాయాలి, ఆడిటర్ జనరల్‌కు వ్రాయాలి, రాష్ట్రపతికి వ్రాయాలి. వారి పార్టీలతో, అందలి గోలలో మనకు నిమిత్తం లేదు. మన నిమిత్తమల్లా ప్రభుత్వంతోనే. ప్రపల వ్యవహారాల్ని, పక్షాన్ని పెంచుకోవటానికి తప్ప అంతమేరకు మించి, ప్రభుత్వం చేయటంలేదు. ప్రభుత్వం నిలిచిపోయింది దీనికి కారకు లెవరో ప్రజలు తెల్చుకున్నారు కాని: చెప్పరు, చెప్పలేరు, చెప్పనవసరంలేదు, ఎన్నికల్లో చెప్పుతాం అంటారు. అది లౌకికం అవుతుందిగాని, నీతి కాదేమో: అయినా నేటి పితిలో అంతకన్నా ప్రజలు ముందుకి వెళ్ళరేమో !! వారందరూ ఒక మంత్రి వర్గమనీ, మనలను పాలించాలనీ, వారిది సమిష్టి బాధ్యత అనీ, మనం అర్థంచేసుకునేది యేలాగా ?

ఆ పరిస్థితులే లేనప్పుడు, మంత్రాంగాన్నితరిమివేయటం తప్ప, మారాంతరం లేదు కదా ? మంత్రులెవరన్న ప్రశ్న మనకు అనవసరం: అసలు వార్ల పేర్లు నాకే తెలియను గూడా తెలియవు.

ప్రజలకు కావలసింది, యీ పార్టీలు కాదు; యీ ప్రభుత్వాలు కావు మంచి ప్రభుత్వాలు కావాలి. వున్నవి మంచివి కావని తేలిపోయింది, తెలిన సత్యాన్ని తేటపరచుకోవటంలో జాప్యంచేసినికి ? నిజంమరుగక పాలు చేయవలసిన పని లేదు; నీతికీ చిక్కాలు పెట్టవలసిన స్థితిలేదు. వున్నదున్నట్టుగా చూద్దాము.

(14-10-70)

* * * *

నా చుట్టూ ప్రపంచం విచిత్రమైంది. మనం యెవరికోసం ప్రభుత్వాలు చేసి, గొప్ప పంతాలు పట్టి మంత్రాంగాలు చేసి, గొప్పగా కృషి చేస్తామో వారే మన మీదికి ఆక్రోషంతో పడిచినప్పుడు నా చుట్టూ ప్రపంచంలో వికారాలు హెచ్చుగా భావిస్తాము. వారు, మన సమస్యల్ని అర్థం చేసుకోక పోవటంతో మరీ చికాకుగా వుంటుంది. అందులో కొందరు లభిస్తే, మూగనోము పట్టితే, పరిహాసానికి విషం బూసినట్టగుతుంది. మనం, వూబిలో వుండి, మనకృత వూబిలోనుండి, బయటపడి, మనం విషయం కాలేదనుకొంటూ బయటపడటం చూసే దిగులు గూడా వేసుంది.

మొన్న 'మోషీ'లో జరిగిన తృతీయ ఆసియా-ఆఫ్రికా దేశాల మహాసభా సందర్భం చూస్తే మనచుట్టూ వున్న ప్రపంచం యెన్ని వినూత్న వికారాలతో పరిఢవిల్లుచున్నదో అర్థం చేసుకోవచ్చు. మనం అపహాస్యపు పాలైతిమని కొందరూ, కాదు విజయవంతమైతిమని కొందరూ నిర్వచిస్తున్నారు.

యీ సభలు బాండుంగ్ సభలనుండి వారసత్వంగా జరుపబడుతున్నై. బాండుంగ్ సభలు, మనం లోగడ నడిపిన ఆసియా సభల వారసత్వాలు, మనంలోగడ జరిపిన ఆసియా సభలు, అంతకు పూర్వం జపాను నడిపిన ఆసియా అభివృద్ధిప్రాంత సిద్ధాంత వారసత్వాలు.

యీ సభలన్నీ జాతీయవాద ప్రేరితాలు, జాతీయ వాదం సంకుచిత సిద్ధాంతం. కాని, వెనుకబడి, పారతంత్ర్యంలో నున్న దేశాల జాతీయత దారి కొంచం వేరు. స్వతంత్ర దేశాలజాతీయత ముదిరినకొద్దీ ప్రమాద భరితంగా పరిణమిస్తుంది. ఫాసిజం అట్టి పరిణామాల్లో ఒకటి. సామ్రాజ్యవాదానికి మూల సిద్ధాంతం జాతీయవాదమే. అంతర్జాతీయ వాదంగా బయలుదేరిన కమ్యూనిజం, లేక సోషలిజం గూడా దిగజారి జాతీయవాద కమ్యూనిజంగా సోషలిజంగా రూపాంతరాన్ని పొందింది. జాతీయ వాదంలోని సంకుచితతత్వం, కమ్యూనిజంలోని నియంతృత్వం కలిసి సంమిశ్రం పొందుతున్నవి.

ఆసియా ఆఫ్రికా జాతుల, లేక, దేశాల సభల అవసరమేమిటి ? వీరల సంఘటిత కార్యక్రమం, యే ప్రమాదాన్ని యెదురుకోటానికి అవసరం ? వీరల సామ్య సమస్యలేమిటి ? అన్న ముఖ్యప్రశ్నలు వుదయిస్తవి. కమ్యూనిష్టులు, ఆ తాలూకు యింగువగట్టిన గుడ్డలవారూ యీ సభలకై, విశేషంగా తాపట్టాడుతున్నారు. ఎందుకు పశ్చిమ దేశాలను, అమెరికాను తిట్టి, రష్యాచైనాలను పొగడటానికి. ఆసియా మీదగాని, ఆఫ్రికామీదగాని ఎవరో యుద్ధం చేసే భయంలేదు ఆసియాలో యేదేనా ప్రమాదంవుంటే అది చైనావలన రావలసి వుంది, వచ్చివుంది. యీ ప్రమాదాన్ని తప్పుకోటానికిగాను మోషీలో సమావేశం జరగలేదు. ఆసియా, ఆఫ్రికా దేశాలకు సంబంధించిన వుమ్మడి సమస్యలను పరిష్కరించటానికీ కాదు. ఆర్థిక సంబంధాల పెంపకానికీ కాదు. మరెందుకీ సమావేశం ప్రపంచ శాంతిసభలు, కార్మిక సభలు, రచయితల సభలు యెందుకు జరుగుతున్నవో, యీసభలూ అందుకే జరిగినట్టువుంది.

పథాసభ నెదటిన కార్యక్రమాన్ని బటిమూ చే. ఆ సమావేశం అరరహితంగా జరిగి, అర్థరహితంగా ముగింపినట్లు దోతీకమౌతుంది. మన ప్రతినిధుల నిష్క్రమణ కార్యక్రమంచూ స్తే మొదట్లో చెనా సర్కసు బాగాపని చేసినట్లు కనబడింది క్రమేణా కథ మారినట్లు, తేలిండి కారణం,మనవారి తెలిపికన్నా, సోవియట్ రష్యా వైఖరి యీ రకపు కదలికలవల్ల జరిగిన మార్పు కనబడుతుంది.

చెనా దాడి చేయలేదు. ఇండియాయే దాడి చేసింది అన్న అభిప్రాయాన్ని లోకంలో చాలామంది కలిగివున్నట్లే. యీ సభవ్యక్తం చేసింది. దానివల్ల, ఆయా దేశాల్లో మనం చేసిన ప్రచారం, అర్థ రహితమెపోయి యుద్ధంలో మనకు లభించే చిక్కులు గూడా లోకానికి అర్థం కాలేదనట్లే మనం సిగ్గుతో తల వంచుకోవాలి.

యీ సభలో చైనా దాడిమీద తీర్మానంతేకుండా జరిగింది. ఏజెండాలోగూడా ఆ విషయం రాలేదు. జాతీయ వాదులంతా, అభ్యుదయంకోరి, కమ్యూనిస్టు చైనా ప్రచారాన్ని గుటుక్కున మింగి కూర్చున్నారు. మన ప్రతినిధి వర్గ నాయకుడు సభా సమావేశ కర్తల ద్విజిహ్వాత్వాన్ని గురించి విస్తుపోయాడు. వారి పాత అనుభవం యీ కమ్యూనిస్టుల కుట్రకు చాలలేదు. శాంతి, సామ్రాజ్యవాదుల కుట్రలు తటస్థ విధానం మొదలైనవి జోరుగా చర్చింపబడినవి. కొన్ని దేశాలనురానివ్వలేదు. కొందరిని వారి దేశసమస్యల్ని గురించే మాట్లాడనివ్వలేదు. తీర్మానాన్ని తిరగ తోడటం, త్రిప్పి వ్రాయటం మామూలుగానేజరిగినవి.

యివన్నీ కమ్యూనిస్టు వర్గంలోని పెద్దదేశాల్ని ప్రీతిచేయటానికే జరిగినవి. అంతేకాక, కమ్యూనిస్టుకూటమిలోనే, విబేదాలు పొడసూపి, ఆయా వర్గాల్లో చైతన్యరహితస్థితి యేర్పడటంకూడా జరిగింది. ఏకతాటిని నడపాలన్న మాస్కో ప్రయత్నం రద్దయిపోయింది, చైనా ప్రతినిధులకుట్రలు సాగకుండా పోలేదు.

చైనావర్గంమీద తిరుగుబాటుచేసి, మన ప్రతినిధివర్గం సభనుండి వెడలిపోయింది. సోమాలీ ప్రతినిధులమీద తిరుగుబాటుచేసి కీన్యా ప్రతినిధులు సభనుండి వెడలిపొయారు. మలయా ప్రతినిధులను రాకుండా, చైనా, యిండోనేషియా ప్రతినిధులు చేశాడు. సభ విఫలమైందనటానికి, యింతకన్నా యేమి కావాలి. మాస్కో, పెకింగ్‌లు వారివారి వ్యవహారాల మంజూరుకు వాడబడే వేదికగా మాత్రమే యీ ఆసియా, ఆఫ్రికా దేశాల మహాసభ పనికి వచ్చినట్లు కనబడుతుంది. వారిదగ్గర లక్షలు లక్షలు ఖర్చుపెట్టి, బాజా భజింత్రీలను మోపించుకుంటున్నారు నాజర్ ప్రభావం దీనిమీద జాస్తిగానే ఉంది. యీ సభ అంతర్జాతీయ కమ్యూనిస్టుల కొరమట్టుగా పనిజేస్తుంది.

అందువల్ల పెదపెద పేరతో మెలిగే పంస్థలు, తపాళా బంట్రోతులుగా కొందరి మొత్తాలమట్టూ తిరిగి యేట్లా పని చేసేది నా చుట్టూ ప్రపంచం వ్యక్తం చేస్తుంది. వ్యక్తమైన యీ వక్రస్థితిలో లోకాన్ని యింతగా సంక్షోభ పెడుతున్నవి.

(7-3-65)

లోకంలో, వస్తు గురించి నేను విశ్లేషించుకొని విమర్శించుకోవటంకన్నా, ప్రకృతిని విమర్శించటం జాస్తి. అది ప్రకృతి సిద్ధంగావున్నట్లుంది. కాని ప్రకృతి మారింది కాదు. మానవుని ప్రవృత్తిమారేదీ మారినట్లు కనబడదు. కాలావృతం కాక మానడు. ఆత్మవిమర్శవుంది, పరవిమర్శ గూడా కలిసి నడిస్తే, కథా కథన రీతికి అందం వుంటుంది.

అదేకాదు, లోకాన్ని నేను అపహాశిస్తే లోకంలో నేనూ ఒకణ్ణిగనుక, నన్ను నేనే అపహాశించుకున్నట్లవుతుందిగదా ! అంతమాత్రం స్వగతస్థాయి వుండవద్దా ? వుంటే, లోకానికిన్ని చిక్కుల్ని మానవుడు తెచ్చి పెట్టుకుంటూడా ? అందుకే మానవుడు ప్రాయికంగా వివేకి అయినా, వాతావరణవాసనా బలంచేత, జాస్తిగా అవివేకిగానే వర్తిస్తాడు; వర్తిస్తాను. ప్రకృతిజూచి అపహాశిస్తూ వుంటాడు.

ఇటీవున్న మానవుడు కొన్ని ప్రమాణాలకు లోనై నడయాడక తప్పదు. పార్లమెంటు, కోర్టుకు లోనై శాసనసభలు నడచితీరాలి. దేశంలో అధికార తాపత్రయ దుమారం జుంయ్యూళి చేస్తుంటే, శాసనసభలముందు, మంత్రులముందు ప్రజానీకం ఆగగలదా అనిపించింది. కాని, యీ అధికార కేంద్రాలకు గూడా లంకుశాలు వున్నవని గత మాసంలో కోర్టువారు కనువిప్పుచేశారు.

విద్యామంత్రులే, కదలిక వారి, రవాణామంత్రులయ్యారు. కదలక హెచ్చు జరిగి దేశంలో కలవరం పెచ్చుపెరిగింది. రక్షణకొరకు ఆక్రందనలు రేగినై. మంత్రాంగపు తంతులలో న్యాయానికి స్థానంలేక, తమ తమ కోర్కెలే శాసనాలుగా భావించే సందర్భాలు తేర్పడినై.

దాంతో కథరచ్చకెక్కింది. కోర్టుకెక్కింది. యెవరి దృష్టిలో వారిన్యాయాన్ని కోర్టుకు విప్పి చెప్పుకున్నారు. రవాణామంత్రి చెప్పాడు. రవాణాదారులు చెప్పారు. ఒకరి మీదనొకరు నీలాపనిందలు వేసుకున్నారు. ఎవరి ఆర్భాటి వారు చేశారు.

కోర్టు - న్యాయస్థానం, ధర్మస్థానం-పరికించి, పరిశీలించి-తీర్పు చెప్పింది. మంత్రుల వ్యత్యర్థాలను త్రోసివేసింది. త్రోసివేయటమే కాదు, ఆ చర్యలు పక్షపాత భూయిష్ఠాలని నిర్ణయించింది. అంతేకాదు, మంత్రి యైనంతమాత్రాన, వారు చెప్పిందే వేదంకాదు, వారు చెప్పింది హేతుబద్ధంగా. న్యాయంగా వుంటే చలామణి ఔతుంది, వారికీ మరొక వ్యక్తికీ మాముందు తారతమ్యంలేదు-అందరు వ్యక్తులూ మాకొకటే" అన్న తీరుగా తీర్పునడిచింది.

ఇది ప్రధానం. రవాణా వాదాల్లో యెవరు నెగ్గారా అన్నదికాదు. మాకు యీ నిర్ణయం ప్రాతఃప్రదం. మంత్రులు ప్రజలకొరకుగానీ, ప్రజలకొర్కెలు మంత్రుల కోసంకాదు. మంత్రి నిమిత్త మాత్రుడు; అతనికీ, అతను పాలించుతున్నాననుకొనే సామాన్య పౌరుడికీ, వ్యత్యాసం లేని న్యాయస్థానాలువున్నై.యింకా చాలగా వున్నై అనేదే ప్రధానాంశం.

ఎంతమంచి తీర్పు. న్యాయముద్ర నీతిముద్ర. న్యాయం జరగటమేకాదు.

న్యాయం జరిగినట్లుగా కనబడాలన్నారు పెద్దలు. న్యాయంచేయకుండా, చేసినట్లు కన పడాలని కాదు అన్నదివారు. అది నేటి మనన్యాయం.

న్యాయస్థానాలు అధికారబధితలం పటంలోలేని, రంగాలు గనుక, యిచ్ఛట విశమింప వీలగుచోట్లు. న్యాయా న్యాయ విచారణలో వ్యక్తుల, వుద్యోగముల అర్హతానర్హతలు త్యాద్యాలు వ్యక్తమైనవి; స్పష్టికరింపబడినవి.

ఇదే కాదు, యిటీకుమందు పత్రికా లోకాన్ని చెరిచి, చదువుకొన్నవారిని చదువుకోనివారిని కలవర పెట్టిన, అర్థరహితమైన 'నానావతీ కేసు' విషయంలో గూడా, సుప్రీమ్ కోర్టు, ఆ మాటలోని అర్థాన్ని ప్రతివ్యక్తికీ అర్థం అయ్యేటట్టు చేసి, గవర్నరు శ్రీ ప్రకాశ్, పెద్దల సలహామీద యిచ్చిన వుత్తర్వు, చట్ట విరుద్ధమనీ, న్యాయశాఖ హక్కులను 'కార్యవర్గశాఖ' ఆక్రమించి అతిక్రమించుట యగునని తీర్పుచెప్పి, గవర్నరు తమహక్కుల్నిమించి వ్యవహరించారని వ్యక్తంచేశారు.

కార్యవర్గశాఖ అంటే చివరి అర్థములో మంత్రులు. మంత్రుల వారి క్రింది వారల, చర్యలు వారి వారి యిష్టానుసారం వుండవీలులేదనీ, అవి పరిశీలనకు లొంగి న్యాయశాఖవారి అన్వయానికి కట్టుపడాలనీ నానావతీ కేసు, ఖరమరలేకుండా రుజువు చేసింది. దానికి వారిపనివారు నిర్వహించికున్నా. సుప్రీమ్ కోర్టును మనం ప్రశంసించవలసినదే; మాదేశం మా మంత్రులది మాత్రమే కాదు, యింకా ప్రజలకు కొంత హక్కు వున్నదని కోర్టులే తేల్చగలుగుతున్నవి.

అంతేకాదు, అంతకుమందు జరిగిన జీవితభీమాపంపకేసులో- టి. టి కృష్ణమాచారి పాత్రను, మంత్రిగా పరిశీలించి. న్యాయస్థానం - ప్రధానికెంత తలనొప్పియైనా-అది చెప్పదగినంత బాగాలేదనీ, యెసుమన్నవనీ కచ్చితంగా చెప్పింది. దాంతో వారు రాజీనామా నిచ్చి అజ్ఞాతంలో అణిగి వున్నారు. రాజుతున్నారు.

కోర్టు ప్రభావం అట్టిది; న్యాయస్థానల్లో న్యాయం అట్టిది. అది రాజకీయం కాదు. అది ధర్మశాస్త్రం.

యీ తీర్పుల రాకతో అంధ్రావనిలో ఒకస్పష్టమైన వాతావరణం యేర్పడింది. అందులో రావాణామంత్రి రాజీనామాతో యీ పరిణామానికి పరాకాష్ఠ యేర్పడింది.

జనంలో, ప్రభుత్వం అన్నా, మంత్రులన్నా, ఎం. ఎల్. ఏ లన్నా ఒక రకమైన భయం యేర్పడింది. ఆ భయాన్ని గురించే రాజాజీ గోలబెట్టుతున్నాడు. ఆ భయం దినదినాభి వృద్ధి చెందుతుంది;

శాసనాలు చేసేవారైనా, శాసనభాష్యాన్ని నిర్వచింపగలిగింది హైకోర్టు మాత్రమేనని మరువరాదు ప్రజా స్వామ్యానికి శాసనాల దృష్టితో జరిగే పాలన మూలం. అది మనరాష్ట్రంలో గుర్తుకుతెచ్చే తీర్పుల్ని యిచ్చిన-సహజంగా యిచ్చిన హైకోర్టును అభినందిస్తూ, ముక్కోటి ఆంధ్రుల భవిష్యత్తానికిది 'శ్రీరామ రక్ష'గా మనగలదని భావిస్తున్నాము. (10-3-61)

* * * * *

అధికారంలో వుండాలన్న తాపత్రయం నాకెంతగా వుంటుందో, నా ప్రక్కవాడికీ అంతగానే వుంటుందనీ, నాకూ నాఅధికారానికీ మధ్యయెవరైనా అవరోధాల్ని పెడితే, నాకెంత అక్కసుగా వుంటుందో, ప్రక్కవాడికీ అట్లాగే వుంటుంది అని తోచకపోవటంలోనే, అధికార తాపత్రయంలో మజావుంది. అధికారం అంధుణ్ణి చేస్తుంది; అత్యధిక అధికారం కేవల అంధుణ్ణి చేస్తుంది. అధికారం చెడగొడుతుంది; అత్యల్పాధికారం సమూలంగా చెడగొడుతుందనేది, యిదివరకేనిర్ధారించాము.

యెవరో ఒక కవి అన్నారు, ప్రేమగుడ్డిది అని-కామాతురులకు లజ్జగాని, భయంగాని లేదన్నారు యింకొకరు. నేడది, అధికారంపట్ల ప్రత్యక్షర అన్వర్థంగా కనబడుతుంది. అయితే ప్రేమ గ్రుడ్డితనమేగాని, అధికారానికి 'దాహం' వుంది. దాహానికి మించిన జాడ్యం మరిలేదు.

ఆ దిక్కు ప్రజల్లోని చైతన్యం; ప్రజల్లో చైతన్యం బదులు భయంవచ్చింది; చైతన్యం చచ్చింది. జాగృతిరావాలి. భయం పోవాలి. మంత్రుల్ని గింజుకుల్ని నిలవేసి అజ అడిగే ప్రజారావాలి; అటువారు కావాలి.

నిద్రాణంలో వున్న, భయకంపితులై యున్న ప్రజానీకాన్ని- "వీరగంధము తెచ్చినారము, వీరు లెవ్వరో తెల్పుడీ. వీరగంధమునూని పోదుము, మెడనువైతుము పూలదండలు" -అంటూ మేలుకొల్పులు పాడగలిగిన చైతన్యకాములు, విప్లవ మూర్తులు, దేశభక్తులు కావాలి. తిరిగి మానవుల్ని మానవుల్నిగా చూచి, చైతన్యపరచి, లేవదీసి, కాళ్ళమీద నిలబెట్టి, అవసరంతలు పొగొట్టి, అదువు అజల నెరిగిన మానవుల్ని తయారుచేయగల్గిన వుద్యమాలు, నాయకులు పెద్దలు, తత్త్వవేత్తలుకావాలి.

ఎవరాజోదుడు? అది నేటి భారతావనికి ప్రశ్న. దేశం మాత్రం గొడ్డుపోలేదు. దేశంలో యింకా జీవసత్వాలున్నవి. దేశమంటే కేవలం మనుజులుకాదు. కండకలిగి వుండటమే మానవతకు కారణంగాదు. చైతన్యంకావాలి. నీతి కావాలి. నీతి హేతువు చేత వుత్పన్నమయ్యేది; మతగంధాల్ని వలించినందువల్ల వూడిపడే ధర్మము కాదు. హేతువాదమే నీతి అంటే ; హేతువాది కానిది చైతన్యం రాదు. వ్యక్తిత్వంలేనిది హేతువాది కాజాలడు. మానవత్వం అనేరావుంటే తప్ప, వ్యక్తిత్వం నిలవదు.

అందువల్ల "మానవత, వ్యక్తిత్వం, హేతువాదం" -యీ మూడుసూత్రాల్ని ప్రధానంగా దృష్టిలో వుంచుకొని, అవసరాలతో అన్వయం చేయగల్గిన విధానాలు, తద్విధానాల ప్రచారకులు రావాలి- అదే నేటి యుగ సమస్య.

(17-3-91)

* * * *

Blank page

అవుల గోపాలకృష్ణమూర్తి

జననం : 29-4-1917 మరణం : 6-9-1966

పుట్టింది తెనాలి తాలూకా మూల్పూరులో. ప్రముఖ న్యాయవాదిగా తెనాలిలో నివాస మేర్పరచుకొని 1954 లో పురపాలక సంఘాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రముఖ హేతువాది, భావ విప్లవ వాది, రాజకీయ వ్యాఖ్యాత, సాహిత్య విమర్శకుడు.

ఆంగ్లంలో, తెలుగులో మాధుర్యాన్ని ఒలికింపజేసేవక్త. సాంఘిక సంస్కర్త. ప్రతిభ, చైతన్యం కలిగి మూడు దశాబ్దాల పాటు ఆంధ్రదేశంలోని విజ్ఞాన వికాస ఉద్యమాలకు ఆటపట్టుగా మనిన మనీషి. 1963 లో అమెరికా ప్రభుత్వం ఆహ్వానంపై పర్యటించి అన్ని కోణాలనుండి పరిశీలించి "నా అమెరికా పర్యటన" గ్రంథాన్ని అందించిన మేధావి.

ఎం. ఎస్. రాయ్
అంబేద్కర్
నెహ్రూ
రవీంద్రనాథ్ టాగూరు
రాజన్ బాబు
గోపీచంద్
గోరా
ఆచార్య రంగా

నార్ల మొదలైన ప్రముఖులపై "ఏ.జి.కె" వ్రాసిన పద చిత్రణలు, మరికొన్ని వ్యాసాలు, వ్యాఖ్యానాలు గల విలువైన గ్రంథం – "నాలో నేను".

Check List

Book Number	CP03014	Date	6/7/20
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	CI, 2, 121,		
Missing Pages			
Prepared	Mounika	Scanned	Jeeva Mounika
BOOK SIZE	H - 7.2 W 5.1	Pages	133